Vol. III
Book No. (3)

30th March, 1982
(Tuesday)
9 Chaitra, 1904 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral answers to questions.	283
2.	Short notice questions and answers.	15
3.	Matters under rule 329 :	
	(1) Police firing at Bandameedi Kothapalli, Madanapalle Tq.	345
	(2) Cheating of a shepherd of Ramayampet Tq. Medak dist.	351
	(3) Fast by the lecturers of Polytechnic Colleges.	359
	(4) Irregularities In conducting Medical examinations in Osmania University.	360
4.	Announcement re:- Message from the Chairman Legislative Council.	362
5.	Business of the House.	363
6.	Calling attention matters :	
	(1) Short supply of irrigation water in Mahboobnagar under Rajoli Banda diversion scheme.	364

(Contd. on 3rd Cover)

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
at Sahaja Printers, Hyderabad.
1987

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Ninth Day of the Eleventh Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 30th March, 1982

The House met at Half-past Eight of the clock
(MR. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

Mr. Deputy Speaker:- To-day there are number of questions, postponed questions and Short-Notice questions, postponed Short Notice Questions, notices under rule 329 and rule 74. So, I would request the Members not to exceed two supplementaries for each question. Kindly bear with me.

Sri M. Venkaiah Naidu:- Except important ones.

Mr. Deputy Speaker:- Now Question No. 81.

CONSTURCTION OF BRIDGE ACROSS RIVER MANAIR NEAR SIRICILLA

81—

*8664 - Q. - Sarvasri Ch. Rajeswara Rao (Siricilla), Poola Subbaiah (Markapur) and D. China mallaiah (Indurthy) :- Will the Minister for Roads and Buildings be pleased to state :

a) Whether it is a fact that the construction of the bridge acorss river Manair near Siricilla in Karimnagar District has been stopped for the last over three years;

b) If so, the reasons therefor; and

c) the steps proposed to be taken up by the Government to complete the bridge:

The Minister for Roads & Buildings (Sri M. Manik Rao):-

a) Yes Sir.

* An asterisk before the name indicates confirmation by the Member.

b) The work was executed for some time but suspended by the Contractor raising certain claims. The Arbitrator has been appointed.

c) The Department has persuaded the Contractor to resume the work, pending finalisation of arbitration proceedings. The Contractor did not resume the work. The Superintending Engineer (R & B), Karimnagar suspended the contract of the main bridge portion under clause 61 of A.P.D.S.S. Thereupon, the contractor moved the Sub-Court at Karimnagar in December, 1981. The Department could not proceed further in view of the injunction order of the Sub-Court, Karimanagar on 26-12-1981.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- కాంట్రాక్టరు పని ఆపివేసిన నాటి నుండి కోర్టు ఆర్డరు ఎచ్చేవరకు ఎంత కాలం అయింది? ఈ మధ్యలో ప్రభుత్వము ఏమి చర్య తీసుకొన్నది? కాంట్రాక్టరు మీద ప్రభుత్వము తీసుకొన్న చర్య ఏమి?

శ్రీ ఎం మాణిక్‌రావు :- దీని విషయం రాజేశ్వరరావు గారికి తెలుసు, కాంట్రాక్టరు పని ఆపేసిన నాటి నుండి డిలే జరగడం వాస్తవము.

There are no two opinions about that.

ప్రభుత్వము వర్క్ సఫర్ కాకుండా, ఆర్బిట్రేటర్‌ను ఎపాయింట్ చేయడం, ఆర్బిట్రేటర్ రిపోర్టును ఫయినలైజ్ అయ్యేవరకు పనిని ప్రారంభించవలసిందిగా కంట్రాక్టరును ఆడిగినప్పటికి, కంట్రాక్టరు వచ్చి పని ప్రారంభించలేదు. కాంట్రాక్టరు 5 లక్షలు అడ్వాన్సు కావలెనని, సైట్ యివ్వాలని, అది ఇవ్వాలని ఇది ఇవ్వాలని చాలా తగాదాలు పెట్టారు.

There is delay on the part of the Contractor and I accept the delay. I am not defending. I feel sorry for that.

ఈ తగాదాలు ఏమిటో నేను, రాజేశ్వర రావు గారు ఇద్దరము వెళ్ళి చూశాము.

I am equally interested in this as Mr. Rajeswara Rao.

I understand the sentiments of Mr. Rajeswara Rao. But the Court's injunction...

Mr. Deputy Speaker :- Hope it is not limited to Mr. Rajeswara Rao and yourself.

Sri M. Manik Rao :- This benefits two taluks and the road is isnvolved.

Sri M. Venkaiah Naidu :- What is involved ? It is the Minister who is involved in the delay.

శ్రీ ఎం. మాణిక్‌రావు :- వారిది ఎంత అవేదన వుందో నాకూ అంతే వుంది.

I am not involved. I think, he will bear with me. The delay has happened and I am at it.

శ్రీ పూల సుబ్బయ్య:- మొదట్లో ఆగ్రిమెంటు ఎంటర్ అయ్యేటప్పుడు కండిషన్స్ పెడతారు కదా. ఆ కండిషన్సులో ఈ అడ్వాన్సు యివ్వడమనేది లేనపుడు 7 లక్షలు అడ్వాన్సు యివ్వాలని కాంట్రాక్టరు ఎందుకు క్లెయిమ్ చేశాడు ? దాన్ని ఎందుకు కర్బ్ చేయలేదు ?

That is the failure of the Government.

శ్రీ ఎం. మాణిక్‌రావు :- మొత్తము ఫెయిల్యూర్ లేదు. హాఫ్ ఫెయిల్యూర్ మాత్రమే అయింది.

LEVY OF TOLL GATE FEES AT MANGALAGIRI BRIDGE

82—

*8028(D)-Q.—Sarvasri K. Satyanarayana (Vunguturu) and M. Omkar (Narasampet):- Will the Minister for Roads and Buildings be pleased to state :

a) Whether the Government levied toll gate fee at Mangalagiri Bridge recently;

b) If so, the schedule of rates for various category of vehicles there;

c) Whether the Government is aware that the traffic is being jammed on the National Highways for a long time and for many times a day and the serious resentment of the public for heavy toll gate fees; and

d) If so, the remedial steps the Government propose to take ?

Sri M. Manik Rao :-

a) Yer Sir,

b) A statement is placed on the table of the House.

c) Yes Sir,

d) The Government have suspendee the collection of fees. In the meanwhile the Government of India have abolished the collection of Tolls on Road Over Bridges on National Highways.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE IN REPLY TO PART OF

Sl. No.	Particulars of vehicles	Fee for bridges costing more than Rs. 25lakhs and udto Rs. 50 lakhs	Fee for bridges costing more than Rs. 50lakhs and upto Rs. 100 lakhs	Fee for bridges costing more than Rs. 100 lakhs
1.	Motor Cycle, Scooter or any other two-wheeled mechanically propelled vehicle.	0.50	0.50	0.50
2.	Motor car, taxi jeep pick up van, station wagon, tempo-auto-rickshaws. three wheeler Scooters, or other autodriven light vehicles-without trailer.	2.00	2.00	2.00
	With trailer	3.00	3.00	3.00
3.	Bus, truck other heavy vehicles including truck trailer combinations-laden with goods/passengers.	6.00	8.00	10.00
	Unladen	3.00	4.00	5.00
4.	Other mechanically-propelled vehicles not mentioned above like mobile cranes dozers, earthmovers, road rollers, etc. loaded or unloaded,	6.00	8.00	10.00

NOTE : (1) When the same vehicle has to cross the bridge more than once in a day, the user shall have the option to pay one and half times the above rates while crossing the bridge in the first trip itself.

(2) The following vehicles shall be deemed to be vehicles having V.I.P. symbols.

President and Vice-President of India, Central and State Ministers, Leaders of Opposition in Lok Sabha/Rajya Sabha/State Legislatures having the status of Cabinet Minister, Government/State Governors/Executive Councillors/Speakers/Chairman of Central and State Legislatures, Foregin dignitories on State Visit to India, Foreign Diplomats stationed in India using cars with C. D. symbols.

శ్రీ కొరటాల సత్యనారయణ :- మంగళగిరి బ్రిడ్జి దగ్గర టోల్‌గేట్ రుసుమును వారు చెప్పినట్లుగా సస్పెండు చేశారు. వారిచ్చిన స్టేట్‌మెంటులో 25 లక్షలకు పైగా ఖర్చుఅయిన బ్రిడ్జిదగ్గర టోల్‌గేటు రుసుము వసూలుచేస్తున్నామని అన్నారు. కాని 25 లక్షలకు లోపల ఖర్చు అయిన బ్రిడ్జిలపైన కూడా ఆరుగా పెద్దలంది పాము దగ్గర టాల్‌గేటు రుసుమును వసూలు చేస్తున్నారు. అక్కడ ట్రాఫిక్ జాం వల్ల ఎంతో కాలము ఆగవలసి వస్తున్నది. దీన్ని మొత్తాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—నేషనల్ హైవేలో సెంట్రల్ గవర్నమెంటు వారి రేట్స్ వేరుగా వున్నాయి. 25 వేల దానిమీద టోల్‌గేట్ పెట్టారు. ఒక నెలలో లక్ష 81 వేల రూపాయలు వచ్చాయి. మొత్తము ఖర్చు 74 వేలు వచ్చింది. ఒక సంవత్సరానికి పాటలో 74 వేలు వచ్చింది. 74 వేలకు ఆఫర్ వచ్చింది. గౌరవ సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే మనము పెట్టిన డబ్బు మరల మనకే వస్తుంది.

They are again giving this amount to the State Government. It is in the interest of the State Government.

దీనికి పెద్ద ఇస్యూ అయి, ట్రాఫిక్ జామ్ అయి, లా ఎండ్ ఆర్డరు, చివరకు కలెక్టరుకు కూడా చెప్పడం పెద్ద ఇస్యూగా అయిపోయింది. ప్రభుత్వము వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని ఎప్రోచ్ అయింది. వారు అనేది ఏమిటంటే వైలీ సస్పెండ్ చేశారా

I think, they have been suspended by this time.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : ఈ టోల్‌టాక్సు అనే పద్ధతికే స్వస్తిచెప్పవలసిన అవసరం చాలా ఉంది. ఎందుకంటే ప్రయాణికులు అందరూ కూడా యీ విషయంలో

8-40 a.m.

చాలా యిబ్బందిపడుతున్నారు ప్రభుత్వం వారు యీ రోడ్లకు గాను చాలా డబ్బు ఖర్చు పెడుతున్నారు. మిగతా టాక్సేషన్ ద్వారా భర్తి చేసుకొని యీ రోడ్లపైన ఉన్న టోల్ టాక్సును తీసుకోవడం అనే సిద్దాంతాన్ని రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తారా ? ప్రతీ చోట కూడ సివిల్ పరిపాలనలో చాలా న్యూసెన్సు తీసుకురావడానికి యీ టోల్ టాక్సు ఉపయోగపడుతోంది.

శ్రీ ఎం. మాణిక్‌రావు : మొదలు న్యూసెన్సుగానే ఉండేది. కాని యిపుడు అందరూ అలవాటుపడిన తరువాత యిది సెన్సుగానే తయారు అయింది కాని న్యూసెన్సు ఏమీ లేదు గౌరవసభ్యులు కరీంనగర్ విషయంలో అడిగారు దానికొరకు 45 లక్షల రూపాయలు పడుతున్నదని చెబుతున్నాను. స్టేట్ హైవేస్‌లో యీ రోడ్లకు గాను ఖర్చు చాలా అవుతున్నది. నాకు యిచ్చిన ఎలాటుమెంటు 30 కోట్లు మాత్రమే. నేను 70 కోట్లు యీ రోడ్ల, భవనాల నిర్వహణకు కావాలని అనుకుంటున్నాను. తరువాత యీ టోల్ టాక్సు మొత్తం దేశంలోనే ఉంది. అంతేకాకుండా మొత్తం ప్రపంచంలో యీ టోల్ టాక్సు ఉంది

In advanced countries like United States, millions and millions of dollars are being collected.

దీనిరూపంలో 100 వంతులు డబ్బు వసూలు అవుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మంత్రిగారు చాలా మంచి ఉపమానం చెప్పారు. The Hon. Minister is following his Leader, Sir.

ఈ అవినీతి ప్రపంచం అంతటిలోనూ ఉందని ఇందిరాగాంధీగారు అన్నట్లు ఆవిడ అడుగుజాడలలో యిపుడు మంత్రిగారు కూడా యీ టోల్ టాక్సు మొత్తం ప్రపంచం అంతా ఉందని చెబుతున్నారా :

శ్రీ ఎం. మాణిక్‌రావు : మంచిపనులు ఏ దేశంలో చేసినా మనం కూడా వాటిని అనుసరించడంలో తప్పులేదు.

శ్రీ జి. మల్లికార్జునరావు :- ఏ వెహికిల్‌కు ఎంత టోల్ టాక్సు వెయ్యాలనేది గవర్నమెంటు రూల్సు ఏమైనా ఉన్నాయా ?

శ్రీ ఎం. మాణిక్‌రావు : గవర్నమెంటు యీ రేట్లు ఫిక్స్ చేసి ఏనౌన్స్ చేసినది గెజిట్ పబ్లికేషన్ అవుతుంది.

UNANIMOUS ELECTIONS OF SURPANCHES AND PANCHAYATI SAMITHI PRESIDENTS

:83—

*8522-Q.—Sarvasri N.S.N. Reddy (Visakhapatnam) and K. Govinda Rao (Anakapalli):—Will the Minister for panchayati Raj be pleased to state :

a) The number of Sarpanchas and Panchayat Samithi presi dents elected unanimously in the Election held in the months of May/ junc, 1981 in the state ;

b) The amount of expenditure incurred towards awards to gether with the expenditure incurred for the elections.

The Minister for Panchayatiraj (Sri Ch. Ram Bhupal Reddy):—

a) The number of sarpanchas elected unanimously are 6353 and the number of Panchayat Samithi Presidents elected unanimously are 12 in the Panchayati Raj Elections held in the months of May/ june, 1981 in the State.

b) The total amount of expenditure incurred towards cash awards is Rs. 3,29,65,000/- A total amuont of Rs. 16,80, 10,000/- was released to the District Collectors and to the Panchayati Raj Department during 1981—82 in the State for the conduct of Panchayati Raj Elections.

శ్రీ కె. గోవిందదావు :- కేష్ ఎవార్డులు యింకా ఈ పంచాయతీలకు యివ్వ వలసిన బాలెన్సు ఏమైనా ఉందా ? అన్ని పంచాయితీలకు ఈ కాష్ అవార్డులు రిలీజ్ చేసారా ?

శ్రీ సిహెచ్. రాంభూపాల్‌రెడ్డి :- అన్ని పంచాయితీలకు ఈ ఎవార్డు కొరకు డబ్బు రిలీజ్ చేసాము.

శ్రీ కె. వెంకట్రామయ్య :- ఈ కేసు ఎవార్డులు యునానిమస్‌గా ప్రెసిడెంటు ఎలక్టు అయిన పంచాయితీలకు డబ్బు కేటాయించినపుడు ఆ యవార్డుల డబ్బు గ్రామాలలో మురుకుదొడ్లు కట్టడానికి వినియోగిస్తే మంచిది. ఆ విధంగా ఖర్చుపెట్టాలని చెప్పి ఈ పంచాయితీలకు సలహా యిస్తారా ?

శ్రీ సిహెచ్. రాంభూపాల్‌రెడ్డి :- గ్రామ పంచాయితీలలో ఖర్చు విషయంలో ఆ గ్రామాలతో ప్రాయారిటీస్ ఏ పనులకు ఇవ్వాలో చూచుకొని గ్రామ సర్‌పంచ్‌లు నిర్ణయించుకుంటారు. అందువల్ల ప్రయారిటీ మీద యిది డిపెండు అయిఉంటుంది.

REGULARISATION OF SERVICES OF EMPLOYEES WORKING IN DIST. VILLAGE DEVELOPMENT BOARDS

84—

*8901-(T)-Q.—Sri V. Sanyasi Naidu (Elemenchili):- Will the Minister for Marketing and Rural Development be pleased to state :

a) Whether the Government propose to regularise the services of the employees who were taken through the Employment Exchange and working in district, Village Development Boards;

b) If so, when? and

c) If not, the reasons therefor?

The Minister for Rural Development (Sri Paladugu Venkata-Rao:-

a) & b) The District Rural Development Agencies are autonomous bodies to be registered under the Societies Registration Act. The services of their employees recruited through Employment Exchanges will be regularised by the Agencies after the rules governing their services are issued. The question of framing model rules for adoption by the District Rural Development Agencies is under active consideration.

c) Does not arise.

SPENDING OF HUGE AMOUNT TOWARDS CONSULTATION FEE ETC., FOR A DOCTOR BY S.S.I.D.C.

85—

*8744-Q.- Sri M. Jayaramulu (Wanaparthy):- Will the Minister for Small Scale Industries be pleased to state.

Question :

a) Whether it is a fact that an amount of Rs. 2,04,023.00 has been spent by the Small Scale Industrial Development Corporation during 1979-80, towards consulting fees etc., for the visit of Dr. Mohan from Indian Institute of Management;

b) the break up figures of the amount towards consulting fee, D.A. and other expenses; and

c) the benefit derived by the Small Scale Industrial Development Corporation by spending such a huge amount?

The Minister for Small Scale Industries (Sri V. Venkateswara Rao) :

a) Yes, Sir. But a sum of Rs. 50,000/- was borne by the National Small Industries Corporation and the balance amount of Rs. 1,54,023/- only was met by the Andhra Pradesh Small Scale Industrial Development Corporation Limited.

b) A statement is placed on the Table of the House.

c) The benefits derived by the Corporation and the Small Scale Industries cannot be evaluated in a short span of one year, as the study conducted by the Indian Institute of Management included selected range of industries manufacturing variety of products and made several recommendations.

The break-up of the amount incurred towards the study is as follows :

I. Consultancy fees paid to the Indian Institute of Management. Ahmedabad :

		Rs.	Rs.
1)	Ist Instalment released on 31-7-79	15 000-00	
2)	2nd Instalment released on 29-1-80	10,000-00	
3)	3rd Instalment released on 8-8-80	25,000-00	50,000-00

II. Reimbursement expeofnses incurred by Dr. M. Mohan, Professor of Economics and Marketing, Indian Institute

		Rs.	Rs.
	of Management, towards engaging Research Staff for Collection of Data, secretarial help, travelling and other incidental expenses of the Research Staff :		
1)	Salaries :		
	No. of research staff employed 8 persons for 13 months.	72,931-918	
2)	Staff Travelling Expenses :		
	For 8 persons for 13 months.	6,127-10	
3)	Printing and Stationery :		
	Stenciling, Stationery, final record typing, plastic covers etc.	9,618-25	
4)	Miscellaneous Expenditure:	3,090-67	91,768-00
III.	Travelling, Boarding, Lodging and other local incidental expenses paid to Professor M. Mohan.		
1)	D A. for 112 days @ Rs. 350/-per day.	39,159-70	
2)	Air Fare : Ahmedabad/ Bombay/ Hyderabad/Bangalore/Madras/Delhi/ Allahabad.	9,036-90	
3)	Conveyance (Local and out station) places visited		

		Rs.	Rs.
	Hyderabad/Bombay/Delhi/ Madras/Bangalore.	6,508-45	
4)	Hotel accommodation at Hyderabad/Bombay/ Bangalore/Madras/Delhi.	7,549-95	62,255-00
			2,04,023-00

శ్రీ ఎం. జయరాములు : అధ్యక్షా మంత్రిగారి సమాధానంలో రాష్ట్రీ లఘు పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ వారు 2 లక్షల 4 వేల 23 రుపాయలు డాక్టర్ మోహన్‌గారి మీద ఖర్చు పెట్టారని చెప్పారు. ఆ డబ్బు డాక్టర్ మోహన్‌గారి మీద ఎందుకొరకు ఖర్చుపెట్టారు. ఆయనమీద ఖర్చుపెట్టిన డబ్బు ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ఖర్చుచేస్తే బాగుండేది కదా? మనము అసలే డబ్బు లేదని బాధ పడుతూ యీ డబ్బు ఎందుకొరకు డాక్టర్ మోహన్‌గారిమీద ఖర్చుపెట్టవలసివచ్చిందో మంత్రి గారు శలవిస్తారా?

శ్రీ పి. వెంకటేశ్వరరావు: కార్పొరేషన్ బోర్డు ఆఫ్ డైరెక్టర్సు రిజల్యూషన్ పాస్ చేసిన తరువాతనే దానికి అనుగుణంగా ఆ డబ్బును నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు, అహమ్మదాబాదు వారితో సంప్రదించి ఖర్చుపెట్టడం జరిగింది. ఈ డబ్బు ఖర్చు పెట్టడంలో డాక్టర్ మోహన్‌గారి సలహా మేరకు ఇండస్ట్రీస్‌లో పని తీరు బాగుపడుతుందని ఆ నేషనల్ ఇనిస్టిట్యూట్‌వారు సలహా యిచ్చిన మీదట డాక్టర్ మోహన్‌గారికి మొత్తం కాకుండా ఆ ఇనిస్టిట్యూట్ వారికి ఆ డబ్బు సిబ్బంది డి.ఏ,టి.ఏ. లకు యితర ఖర్చులకు యివ్వడం జరిగింది. దానిప్రకారం 8 మంది ఎం. బి. ఏ. క్వాలిఫికేషన్ వారికి 18 మాసాలు వేతనాలు యిచ్చి పనిచేయించుకున్నందుకుగాను యీ 2 లక్షా, 4 వేల 23 రుపాయలు ఖర్చు అయినది.

శ్రీ పూల సుబ్బయ్య : ప్రశ్నలోనికి మంత్రిగారు సమాధానం చెబుతూ "benefits derived by the Corporation and the Small Scale Industries..."

రెండు లక్షల 4 వేల 23 రుపాయలు ఖర్చుచేసాము అన్నారు. ఏదైనా ఉపయోగకరమైన పని అయితే యింకా ఎక్కువ మొత్తమునే ఖర్చు చేయవచ్చును. కాని ఆ ఖర్చువల్ల వచ్చిన లాభం ఏమిటి అనేది ఎసెస్ చేయవలసి ఉంటుంది. డాక్టర్ మోహన్‌గారు చేసినది ఏమిటి? దానిమీద అధికారులు తీసుకున్న చర్యలు ఏమిటి? రాబోవు కాలంలో మోహన్‌గారు చేసినదానికి ఫలితాలు ఉంటాయంటే ప్రభుత్వం యీ డబ్బు దుర్వినియోగము చేసినట్లు కాదా? దీనికి ప్రభుత్వం ఏమినమాధానం చెబుతుంది?

Sri V. Venkateswara Rao :- The salient features of the recommendations are : The registration procedure also is studied and certain recommendations are made. In this, the Indian Institute of Management recommended that in the present scheme, the Corporation's Technical Inspector should inspect production before registration and see whether it is according to the specifications The Corporation should follow the Tamilnadu system, either according to ISI specifications or specifications made on the test in the laboratories

11-50 a.m.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం: తెలుగులో చెప్పమనంటే. ఇందాకటి నుంచి ఇంగ్లీషులోనే చెబుతున్నారు.

శ్రీ పి వెంకటేశ్వరరావు : సాధ్యమైనంతవరకు తెలుగులోనే సమాధానం చెప్పాలనే ప్రయత్నం చేస్తున్నాను. ఇంగ్లీషులో చెప్పాలనే మోజు లేదు. కొన్ని టెక్నికల్ పదాలు వాటిని ఆ విధంగా చెబితేనే అర్థం అవుతుంది. టెండర్ కాలింగ్ అనే దానిమీద రికమెండేషన్ చేశారు. కాన్ఫిడెన్షియల్ యిన్‌కాంపిటెంట్ కొటేషన్స్ యివ్వడంలో దాని పద్ధతి ప్రకారంగా కొన్ని రికమెండేషన్స్ చేశారు Rate contract system, price data collections, reduction in delay in release of payments.

విషయాల మీద క్షుణ్ణంగా 18 ఘాసాలు విచారణ జరిపి కొన్ని సిఫార్సులు చేశారు. కొన్ని ఎడాప్ట్ చేయడం జరిగింది. మరి కొన్ని పరిశీలనలో ఉన్నవి. వాటిని కూడ ఎంత త్వరలో అమలు పెట్టడానికి వీలు ఉంటే అంత త్వరగా పెడతాము.

శ్రీ పూల సుబ్బయ: కొండను త్రవ్వి ఎలుకను పట్టారు అంటారు. ఎలుకను కూడ పట్టలేదు. రేట్ కాంట్రాక్ట్‌కు రెండు లక్షల రుపాయలు ఖర్చు పెట్టేటప్పుడు టెక్నికల్‌గా ఎస్ ఎస్.ఐ.డి.సి.ని అభివృద్ధి చేయడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి? వారు యిచ్చిన రికమెండేషన్స్ ఏమిటి?

Sri V, Venkateswara Rao:- Not only rate contract system, price data collections and besides these, marketing and promotion advisory cell-these are the various recommendations they have made. For example, under Advertisement, promotion advisory Cell, Indian Institute of Management recommended that the Small Scale Industries in Andhra Pradesh due to lack of awareness of the needs and for effective and meaningful communication, are not able to sell

their products properly. Therefore the Indian Institute of Management has recommended that the Corporation should render immediate service to Small Scale Industries by setting up Advertisement Promotion Advisory Cell to advise the Small Scale Industrics on the need for advertising and promotion, designing and advertisements and display of samples and advertising the sale promotion, publicise the services available under the Marketing Assistance Scheme of the Corporation and also explore the possibilities of arranging and exhibiting the display of expertise especially the new products. These are recommendations.

శ్రీ కె. గోవిందరావు: ఇప్పుడు వారు చదివినటువంటివి అన్ని కూడ సామాన్యంగా ఏ. ఎమ్. కి. అయినా చేయగలిగిన విషయాలుగా కనిపిస్తున్నాయి. మనం పెట్టిన ఖర్చుకు, మనం పొందిన లాభానికి

Is it commensurate with each other? That is the point.

Sri V. Venkateswara Rao:- This expertise whatever they have given us, will give fruits in the long run, and not immediately.

DEATH OF A PERSON IN POLICE CUSTODY AT MAREDPALLY POLICE STATION

86—

*9139-Q.-Sarvasri M. Venkaiah Naidu (Udayagiri) Ch. Rajeswara Rao (Sircilla) M. Omkar and Bachinder Rao (Secunderabad Contonment SC):- Will the Chief Minister be pleased to state:

a) whether it is fact that one Mr. D. Narasimha died in police custody at Maredpally Police Station of Hyderabad:

b) whether it is a fact that Sri Narasimha died on account of police torture; and

c) whether the Government have ordered judicial enquiry into this matter?

ముఖ్యమంత్రి (శ్రీ బి. వెంకట్రామ్) : (ఎ,బి,సి) శ్రీ డి. నరసింహాను 9.1.1982 తేదీన మారేడుపల్లి పోలీసు స్టేషనుకు తీసుకురావడం జరిగింది. అదే రోజు పగలు 2.15 నిమిషాలకు ఇన్‌స్పెక్టరు ప్రొసీజరు కోడు 41వ విభాగం క్రింద కెయిం నెం. 8/82లో కేసు నమోదు చేశారు. 9/10.1.82 తేదీ రాత్రి దాదాపు గం. 1.55లకు చాతీలో తీవ్రంగా నొప్పి వచ్చి, మైకం కమ్ముతున్నట్లుగా శ్రీ నరసింహా చెప్పాడు.

వెంటనే ఆయనను గాంధీ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళడం జరిగింది. ఆయన మరణించినట్లుగా అక్కడ తెలియజేశారు.

పోలీసుల ఆధీనంలో ఉండగా శ్రీ నరసింహా మరణించినందువల్ల హైదరాబాదు, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు ద్వారా మెజిస్టీరియలు విచారణ జరపాలని ఆదేశించడం జరిగింది. విచారణ జరుగుతుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :- శివ తేదీన పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు అని చెప్పారు. అంతకు మునుపే అతనిని తీసుకువచ్చి పోలీసు కష్టడీలో పెట్టారు ఆ తరువాత కొట్టి చనిపోయిన తరువాత కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి ఆ విషయం కప్పిపెట్టి రొటీన్‌గా యిచ్చిన దానిని చదువుతున్నారు. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వల్ల న్యాయం జరగదు కనుక న్యాయవిచారణ జరిపించడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా ?

శ్రీ బి. వెంకట్రామ్ - గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అంతకుముందే పోలీసు స్టేషన్‌కు తీసుకుపచ్చారు అనే విషయం వారికి తెలిసి ఉండవచ్చు గాని నాకు అయితే తెలియదు. నాకు ఉన్న రికార్డ్స్ బట్టి చెపుతున్నాను. వారికి యింకా ఆథెన్‌టిక్ యిన్ ఫర్మేషన్ ఉంటే నాకు పాస్ ఆన్ చేస్తే విచారణ చేయిస్తాను. ఇక్కడ మాత్రం అతనికి ఉన్నటువంటి జబ్బువల్ల అతను హాస్పిటల్‌కు పోయే దారిలో చనిపోయాడు అనే విషయం చెపుతున్నారు. ఈ విషయం ఎంక్వయిరీలో వున్నది సఫిషియంట్‌గా లేకపోతే ఆలోచన చేయాలి. ఎంక్వయిరీ రిపోర్ట్ వచ్చినాక I don't like you to say that it is not going to be a good enquiry or proper enquiry, whatever it is.

తప్పకుండా తగిన విధంగా ఈ విషయంలో దర్యాప్తు జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్ ఓంకార్ :- ఈ విషయాలు వచ్చినప్పుడల్లా పోలీసువారు తప్పుడు సమాచారం యిస్తూ ఉండడం, మంత్రులు అది వల్లిస్తూ ఉండడం మామూలు అయింది. పోస్ట్‌మార్టమ్‌లో అతని పంటిమీద దెబ్బలుగాని, లోపలఉన్న గాయాలుగాని ఏవీ బుజువు కావడానికి వీలులేని విధంగా తారుమారు చేయడానికి సకల ప్రయత్నాలు జరిగిపోయినాయి. పోస్ట్‌మార్టమ్‌లో ఏమి వున్నదో తెలియదు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్‌లో ఏమి వున్నది ? అతను నేరస్థుడు కావచ్చు. ఏదైనా కావచ్చు. ఒక మనిషిని పట్టుకు వెళ్ళి పోలీసు స్టేషన్‌లో చిత్రహింసలు పెట్టి చంపారు అనేది వాస్తవం. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ పోలీసు వారి చర్యలు కప్పిపుచ్చుకొనే ముసుగు తప్ప ఏమికాదు. నేషనల్ పోలీసు కమిషన్ చెప్పిన దానిలో జుడిషియల్ ఎంక్వయిరీ తీసుకోవాలనే వున్నది. ఇప్పటికైనా జుడిషియల్ ఎంక్వయిరికి అంగీకరిస్తారా ?

శ్రీ బి. వెంకట్రామ్ :- పోస్ట్‌మార్టమ్ సర్టిఫికెట్‌కు సంబంధించినంతవరకు అది కెమికల్ ఎగ్జామినర్‌కు అన్నీ పంపించారు అని అంటున్నారు. పోస్ట్‌మార్టమ్ సర్టిఫికెట్ యిక్కడ లేదు. మెజిస్టీరియల్ ఎంక్వయిరి కోసం పంపించి ఉండవచ్చు. ఒక విషయం మాత్రం మనవి చేస్తున్నాను. ఇక్కడ నాకు ఉన్న యిన్‌ఫర్మేషన్ బట్టి ఆ రోజు ఎక్కడైతే వారిని పట్టుకొన్నారో ఆ పట్టుకొన్నచోట అప్పటికే పబ్లిక్‌కు వారికి ఘర్షణ జరుగుతున్నట్లు, పట్టుకొన్నప్పుడు కొంతమంది పబ్లిక్‌తో దెబ్బలుతిన్నట్లు యిన్‌ఫర్మేషన్ వున్నది. ఒక్కమాట మాత్రం ఓంకార్‌గారికి మనవిచేస్తున్నాను. ప్రతి మెజిస్టీరియల్ ఎంక్వయిరి కూడ కరెక్ట్‌గా ఉండదు అనే ఎసంప్షన్ న్యాయం కాదు. పోలీసు వారిని రక్షించడం కోసం మెజిస్టీరియల్ ఎంక్వయిరి ఉంటుందనే అపోహ సరికాదు. కొన్ని సార్లు ఎవరైనా పొరపాటు చేస్తారేమోగాని అన్నీ అదేరకంగా ఉంటాయనుకోవడం మంచిది కాదు. ఈ విషయంలో దర్యాప్తు జరిగిన తరువాత సక్రమంగా జరిగిందా లేదా అనే విషయం మెజిస్టీరియల్ ఎంక్వయిరి అయిపోయి రిపోర్ట్ వచ్చిన తరువాత ఫర్‌దర్‌గా యిన్‌ఫర్మేషన్ ఎలిసిట్ చేయడంకోసం తప్పకుండా తగిన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. పోలీసు కష్టడిలో పోలీసువల్ల అతను మరణించినట్లుగా తెలిసినట్లయితే క్షమ దృష్టితో చూసే విషయం లేదు. ఇవన్నీ అర్థం చేసుకోకుండా ఒక నిర్ణయానికి రావడం సరికాదని, గౌరవ సభ్యులు అంగీకరిస్తారని అనుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :- పాయింట్ ఆఫ్ ఆర్డర్, ముఖ్యమంత్రిగారు మొదట ఒక సమాధానం చెప్పి, ఉపప్రశ్న వేసినప్పుడు యింకొకటి తద్ విరుద్ధంగా సమాధానం చెప్పడం సరైనది కాదు. వారి దగ్గర ఉండే సమాచారాన్ని అందజేసే విధంగా మనం రూల్స్‌లో పెట్టుకొన్నాము.

He said that Narasimha died because of some pain in the chest and he was taken to the Hospital where he died.

అని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు ఓంకార్ గారు చెప్పిన తరువాత యింటర్‌ప్రిట్ చేస్తూ వారికి ప్రజలు కొట్టినందువల్ల దెబ్బలు తగిలినాయి, చనిపోయారని నా రికార్డ్‌లో వున్నదని ముఖ్యమంత్రిగారు తెలియజేస్తున్నారు.

If the public had beaten him, he would have been taken away straight to the Hospital.

అట్లా సెల్ఫ్ కాంట్రడిక్టరిగా వున్నది.

శ్రీ బి. వెంకట్రామ్ : గౌరవసభ్యులు నేను చెప్పిన సమాధానాన్ని అర్థం చేసుకోకపోవచ్చు. లేదా నేను అర్థం అయ్యేటట్లు చెప్పకపోవచ్చు.

There are two points of time. The first one is at the point of time when he was taken to custody and the second is at the point of time when he was taken to the Hospital

ఎక్కడైతే అతనిని కష్టడిలోకి తీసుకొన్నారో అక్కడకు ఈ కాన్‌స్టేబుల్స్ వెళ్ళినప్పుడు ప్రజలు గుమిగూడి అల్టర్‌కేషన్స్ చేస్తూ ఉండే సమయాన కాన్‌స్టేబుల్స్ వెళ్ళి అతనిని పట్టుకొన్నట్లు ప్రజలు దెబ్బలు కొట్టినట్లు తెలుస్తున్నది పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చిన తరువాత రాత్రి గం 1.30 ని. లకు ఛాతిలో నొప్పి వున్నదని చెప్పినప్పుడు వానిని హాస్పటల్‌కు తీసుకు వెళ్ళాలని అనుకొన్నారు. వారు కొట్టిన దెబ్బల వల్ల చనిపోయారు అని చెప్పలేదు; అతనిని అరెస్ట్ చేసినప్పుడు ఉన్న పరిస్థితి చెప్పాను. ఇది రెండవ సారి ఓంకార్‌గారు అడిగిన ప్రశ్న కు చెప్పాను. వెంకయ్యనాయుడు గారికి చెప్పినప్పుడు అతను ఏ పరిస్థితులలో హాస్పటల్‌కు తీసుకు వెడుతూ ఉండే చనిపోయాడో చెప్పాను. ఇవి రెండూ పాయింట్ లింక్ అయి ఉన్నాయి. పాయింట్ ఆఫ్ టైమ్ ఈజ్ డిఫరెంట్. ఓంకార్‌గారికి చెప్పినది ఎట్ ది టైమ్ ఆఫ్ అరెస్ట్. వెంకయ్యనాయుడు గారికి చెప్పినది ఎట్ ది టైమ్ ఆఫ్ బియింగ్ లిఫ్టెడ్ టు హాస్పటల్.

10 a.m.

శ్రీ ఎం. ఓంకార్ : ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్, సర్, అతను అచ్చితంగా పోలీసు స్టేషన్‌లో చిత్రహింసలకు గురై చనిపోయినాడనేది నిర్వివాదాంశం. ఇప్పుడు మాజిస్టీరియల్ ఎంక్వయిరీ అనేది పోలీసు వారియొక్క చర్యను కప్పిపుచ్చుకోవడానికి వేసినటువంటిదని - ఇది నేను అనే మాట కాదు - నా అభిప్రాయం కూడా అదే- నేషనల్ పోలీసు కమీషన్ వారు అఫిషియల్‌గానే చెప్పారు- పోలీసు స్వాధీనంలో ఒక వ్యక్తి చనిపోయినప్పుడు జుడిషియల్ ఎంక్వయిరీ జరపాలనేది వారి బలమైన రికమెండేషను; అది లేకపోతే, న్యాయం జరగదు ఇప్పటికి అయిదు నెలలైంది, ఇంక ఎప్పుడు ఎంక్వయిరీ జరుపుతారు.

Sri B. Venkattam :- I will call for the records and examine the whole case and take a decision. I know the anxiety of the Hon. Member. I assure that there should be a proper enquiry in the matter.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- చిత్రహింసలకు గురై చనిపోయినాడనే ఆరోపణతోనే ఆ ప్రాంత ప్రజలు పెద్దయెత్తున ప్రదర్శనకూడా జరిపారు. ధ్వంసం చేస్తు చేశారు. పోలీసు స్టేషన్ ధ్వంసం చేశారు. అది పత్రికలలో కూడా వచ్చింది. ప్రజలు కొట్టడం కాదు, పోలీసు వారు విపరీతంగా కొడుతుంటే దానిపై ప్రజలు ధ్వంసం చేశారు. పత్రికలలో వచ్చింది. ఇవన్నీ సత్వరమంగా గమనించే మాజిస్టీరియల్ ఎంక్వయిరీకి

జరుగుతున్నదా ? విట్ నెసెస్ వస్తున్నారా ? ఇప్పటికి ఎన్ని సార్లు విచారణ జరిగింది ? హియరింగ్ పూర్తయిందా ?

శ్రీ బి. వెంకట్రాం :– నాకు వున్న సమాచారాన్నిబట్టి మాజిస్టీరియల్ ఎంక్వయిరీ విట్‌నెసెస్‌ను పిలవడం, ఆదంతా ఆ ప్రాసెస్‌లో వున్నది.

He is actively progressing with the enquiry.

I will be taking into consideration all the aspects.

ప్రజలు ప్రదర్శన చెయ్యలేదని కాదు, ప్రదర్శన చేశారు. దానికి సంబంధించిన విషయాలన్నీ గమనంలోకి తీసుకోబడతాయి.

UNAUTHORISED IRRIGATION IN H.L.C. OF THUNGABHADRA PROJECT IN ANANTAPUR DIST,

87—

*9390-Q:—Sri K. B. Chennamallappa (Rayadurg) - Will the Chief Minister be pleased to state:

a) The extent of area under unautherised Irrigation in H.c.l. of Thungabhadra Project in Anantapur District particularly in Rayadurg taluk;

b) the period from which this has been going on;

c) whether there is any proposal before the Government to to regularise this unauthorised ayacut by taking up relocalisation programme;

d) if so, when it will be completed; and

e) if not, the action proposed to be taken by the Government to arrest this unauthorised ayacut?

శ్రీ బి. వెంకట్రాం :–

(ఎ) 1981 ఖరీఫ్‌లో తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ 1 వ దశ క్రింద అనంతపురంజిల్లాలో అధికృత సాగుక్రింద ఉన్న మొత్తం విస్తీర్ణం 2207 ఎకరాలు. రాయదుర్గం తాలూకాలో అనధీకృత సేద్యం క్రింద ఉన్న భూమి 56.54 ఎకరాలు. అది పుటుకుర్తి, నాగలాపురం, కలగనూర్లి గ్రామాలకు మాత్రమే వ్యాప్తమై వున్నది.

(బి) నాగలాపురం గ్రామంలో అనధికృత సేద్యం 1975 నుంచి జరుగుతున్నది.

(సి) అనధికృత సాగును క్రమబద్ధం చేసేందుకు ప్రతిపాదన లేవీ ప్రభుత్వ పరిశీలనలో లేవు. గుర్తించిన పంట విధానానికి నీటిపారుదల, పారుదల ప్రాంత అభివృద్ధి, రెవెన్యూ శాఖలు ఇంకా తుదిరూపం ఇవ్వవలసి ఉన్నది.

(డి) ఉత్పన్నం కాదు.

(ఇ) గట్టి పర్యవేక్షణ ఏర్పాటు చేయడం, పోలీసు కేసులు నమోదు చేయడం, రెవెన్యూ శాఖకు తెలియపరచడం ద్వారా అన్ని కాలువల క్రింద అనధికృత సాగును ఆరికట్టేందుకు చర్యలు తీసుకోబడ్డాయి.

శ్రీ కె.వి చెన్న మల్లప్ప :- రాయదుర్గం తాలూకాలో జరుగుతున్న అనాథరైడ్ కల్టివేషన్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పిన భూమివిస్తీర్ణం 56 ఎకరాలన్నది ఆ వివరం సరికాదు. అది తప్పు. కావాలంటే, ముఖ్యమంత్రిగారుగాని, వారు ఎవరినయినా పంపితే వారుగాని అక్కడకువచ్చి చూడవచ్చు. దాదాపు 600 ఎకరాలవరకు ఆ నిధంగా జరుగుతున్నది. అలాగే బి-కి వారు చెప్పిన సమాధానం కూడా. ఇది కాల్వలకు నీళ్లు వదిలినప్పటినుండి. అంటే మొట్టమొదటి నుండి జరుగుతున్నది. అక్కడ మా వారు వున్నారు. మాకూ ఇన్‌ఫర్‌మేషన్ వుంది. లోకలైజేషన్ చెయ్యాలని రైతులు అప్లికేషన్ యిచ్చారు పొర్లపల్లి రిజర్వాయరు పూర్తి అయ్యేంతవరకు ఇది చెయ్యమని, బాన్ వున్నదని కూడా చెప్పడం జరిగింది. అక్కడ వున్న ఇంజనీర్లు తప్పుదోవ పట్టిస్తున్నారు. దానికి సంబంధించి సాక్ష్యాధారాలు కావాలంటే నావద్ద వున్నాయి. అక్కడ వున్న ఇంజనీరు చాలా మేధావి. ప్రభుత్వం చెప్పినా, ముఖ్యమంత్రిగారు చెప్పినా వినే పరిస్థితిలో లేరు ఆయన మేధాశక్తిని నేను శంకించడం లేదు. ఆయనను కైలాసానికి డెప్యూటేషన్ పంపిస్తే అక్కడ వున్న గంగను భూమి మీదకు తీసుకువచ్చే శక్తివుంది. ఒప్పుకుంటాను. కాని, వారిని అక్కడే వుండనివ్వండి ఇక్కడ కాదు, అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా, మీకు తెలుసు. అందులో రాయదుర్గం చాలా అట్టడుగున వున్న ప్రాంతం. అక్కడ శాశ్వత కరువు నివారణకు సంబంధించి, నీళ్లు తెచ్చే ప్రయత్నంలో మేము వుంటే-మా తాలూకాలో హెచ్.ఎల్.సి పోతుంటే, 600,700 ఎకరాల వరకు, లెవెల్ పర్మిట్ చేసినా ఆయన ఒప్పుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారు చర్య తీసుకుని, యీ సభలో యిటువంటి లెవెల్ పర్మిట్ చేసే లైన్సుకు లోకలైజ్ చేయిస్తానని హామీ యిస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం :- గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నకంటే, యిచ్చిన సమాచారమే ఎక్కువ వుంది. వారు ఆ సమాచారంతో కూడిన వివరాలు నాకు యిస్తే తప్పకుండా అది పరిశీలన చేసి, తగిన న్యాయం చేస్తాను.

శ్రీ కె. బి చన్నమల్లప్ప :- అధ్యక్షా, యీ వివరాలు మీద్వారా వారికి అంద జేస్తున్నాను.

శ్రీ కె. వెంకట్రామయ్య :- అనంతపురం జిల్లాలో హెచ్.ఎల్.సి చాలా ముఖ్య మైనది. ప్రజలు, రైతులు, పశువులు అంతా దీనిపై ఆధారపడి వున్నారు. ఇప్పటికి ఎండలు చాలా ఎక్కువైనవి. అనంతపురం జిల్లాలో నీళ్లు యింకిపోతున్నాయి. చన్న మల్లప్పగారు చెప్పినట్లుగా అక్కడ ఇంజనీర్ల రాజ్యం అయిపోయింది. అక్కడ ముఖ్య మైనవి మూడు చెరువులున్నాయి. ఎర్రదిమ్మవాగు చెరువు, పాత కొత్త చెరువు, గుత్తి చెరువు. ముఖ్యమంత్రిగారికి దరఖాస్తు పెట్టినప్పుడు, పెడితేనే నీళ్లు వస్తున్నాయి. చెన్నా రెడ్డిగారి కాలంలో ఒకసారి, అంజయ్యగారి కాలంలో ఒకసారి, ఇప్పుడు మళ్ళీ ఒకసారి బెగ్గింగ్ బౌల్‌తో ప్రతిసారి యిదే విధంగా అడుక్కోవలసి వస్తున్నది, నీళ్లు వున్నప్పటికి, దారి వున్నప్పటికి యివ్వడం లేదు. ఈ మూడు టాంక్సుకు సంబంధించి తప్పని సరిగా లోకలైజ్ చేస్తేతప్ప మాకు నీళ్ళు రావు. ఇప్పుడు బావులు ఎండిపోతున్నాయి. గోపర్ధనరెడ్డిగారు వచ్చినప్పుడు కూడా చెప్పడం, వారు చూడడం జరిగింది. ఈ తుంగ భద్ర-హెచ్.ఎల్.సి నుంచి యీ మూడు చెరువులు నిండితే తప్ప అక్కడ వుపయోగం లేదు. ముఖ్యమంత్రిగారికి అన్నీ తెలుసు దీనిపై చర్య తీసుకుంటారా ? అని అడుగు తున్నాను.

శ్రీ బి. వెంకట్రాం : గౌ. సభ్యులు చెప్పిన సలహాలు మనసులో వుంచు కుంటాము. అవసరమైతే, వారింకా ఏమైనా నాకు వివరాలు యిస్తే తగిన న్యాయం చేస్తాను. ఆ ప్రాంత శాసనసభ్యుల సమావేశం కూడా ఏర్పాటు చేసి, ఆ జిల్లాలో- ఆ ప్రాంత ప్రజలకు సంబంధించిన యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని మనవిజేస్తున్నాను.

శ్రీ కె. బి చెన్న మల్లప్ప : అధ్యక్షా,...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వారు న్యాయం చేస్తామన్నారు...

(ఇంటరప్షన్ బై శ్రీ వడ్డె రంగారావు)

శ్రీ బి. వెంకట్రాం : వడ్డె రంగారావుగారు అంత ఉద్రేకంగా మాట్లాడవలసిన అవసరం లేదు. న్యాయం చేస్తామంటే-ఇల్లీగల్‌గా కల్టివేట్ చేసే విషయంలో, తగిన చర్య తీసుకోవలసి వుంటుంది. వూరికే స్లోగనింగ్ పనికి రాదు. నేను దానిపై వివరంగా ఆలోచన చేసి, వారికి న్యాయం కలుగజేస్తాను-అంటే అర్థం - వారికి నీళ్లు అందాలి; వారికి ఖచ్చితంగా నీళ్లు అందడానికి, చివరివరకూ అందడానికి ప్రయత్నం చేస్తామని అర్థం-సప్లిమెంటరీ ప్రశ్నకు యిటువంటి మేజర్ ఇస్యూకు సంబంధించి యింతకంటే చెప్పడం కష్టం, న్యాయం చేస్తామని చెప్పినందుకు దానిని, గౌ. సభ్యులు ఎక్సిప్టియేట్

చెయ్యవలసి వున్నది. రంగారావుగారు దీనిని ఫరిగా అర్థం చేసుకోవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ABOLITION OF INSTITUTION OF VILLAGE OFFICERS

88—

*9079-Q.-Sarvasri (Raydrug):- M. OMkar (Narasampet) and K. B. Channa Mallappa:- Will the Minister for Revenue be pleased to state :

a) wheiher it is a fact that Government are contemplating to abolish the Institution of village officers;

b) if so, whether there is any alternative proposal to replace the present village Administration;

c) whether there is any proposal to pay terminal benefits to the village officials in the event of their replacement; and

d) if so, the details thereof?

రివెన్యూ శాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్దనరెడ్డి) :

(ఎ) లేదండీ. పొరుగు రాష్ట్రాలలో వాడుకలో వున్న గ్రామ పరిపాలన వ్యవస్థను పరిశీలించేందుకు ఒక ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

(బి,సి,డి) ఈ ప్రశ్నలకు తావు లేదు.

10 a.m.

శ్రీ ఎం ఓంకార్ :- పొరుగు రాష్ట్రాలలో ఏ పద్ధతి అమలులో ఉంది ? దానిని పరిశీలించడానికి ఎవరిని నియమించారు ? వారు ఎప్పుడు పోతారు ?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- గ్రామాధికారులు, గ్రామ పరిపాలన గురించి మంచి అనుభవం కల్గిన రెవిన్యూ శాఖలో డిప్యూటీ సెక్రెటరీగా ఉన్న నరసింహారావు గారిని పోయి ఇతర రాష్ట్రాలలో ఎట్లా ఉన్నది పరిశీలించాలని చెప్పాను. ఇప్పటికే పోయి ఉండవలసింది. తొందర్లోనే వెడతారు.

శ్రీ ఎం. ఓంకార్ :- ఇతర రాష్ట్రాలలో ఏ పద్ధతి అమలులో ఉందని అడిగాను.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- అది తెలుసుకోడానికే అయన పోతున్నది—

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :- ఈ ప్రశ్న చాలా కాలంగా వస్తున్నది. గ్రామాధికారులు గ్రామ సీమల్లో ప్రజలపై పెత్తనదారీ విధానాన్ని చెలాయించడానికి ఎక్కువ ఉపయోగపడుతున్నారు. రెవెన్యూ వ్యవహారాలు చూడడం కంటె. ఈ పద్ధతి పాతుకుపోయి ఉంది. ఇదివరలో కర్నాటక ప్రభుత్వం ట్రాన్స్‌ఫరబుల్ ఉద్యోగాలు చేసిందని చెప్పారు. ఆ పద్ధతి చేసి మూడు నాలుగు పంచాయతీలను గ్రూప్ చేయడమో లేక పంచాయతీకి అధికారాలు ఇవ్వడమో—ఏదో విధంగా చేసి గ్రామాలలో జరిగే దమన కాండ లేకుండా చూస్తారా ? దీనికి ఎక్కువ డబ్బు కూడా అక్కర లేదు.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- డబ్బు సమస్య కాదు. ఇతర రాష్ట్రాలతో తీసుకున్న చర్యలు ఏమిటి ? వాటివల్ల వచ్చిన ప్రయోజనాలు ఏమిటి ? ఇంతవరకు ఉంటున్న పద్ధతిలో సాధక బాధకాలు ఏమిటి ? ఇవన్నీ తెలుసుకోకుండా ఏదో ఒకటి ప్రవేశపెట్టి తరువాత ఇబ్బందులు పడడం కాదు. రాజేశ్వరరావు గారు చెప్పిన విషయాలు కొన్ని యథార్థమని నాకూ తెలుసు.ఏమిచేస్తే విలేజ్ ఎడ్మినిస్ట్రేషన్ బాగుపడుతుందనే మొత్తం మీద ఆలోచించాలి.

శ్రీ కె. బి. చెన్న మల్లప్ప :- పూర్తిగా పరిశీలించకుండా ప్రస్తుతం ఉన్న వ్యవస్థ రద్దు చేసే అభిప్రాయం లేదని చెప్పినందుకు అభినందనలు. భవిష్యత్తులో ఈ పోస్టులను రద్దు చేస్తే వారికి ఏదైనా పెన్షను, నష్టపరిహారం ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- రద్దు చేసినప్పుడు ఆ విషయం ఆలోచిస్తారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి :- ఈ వ్యవస్థ రద్దు చేస్తారా, చేయరా, అనేది ప్రతి సారి శాసన సభలో వస్తున్నది. మిగతా రాష్ట్రాలలో ఏమి చేస్తున్నారో చూస్తున్నాం అంటున్నారు. కొన్ని రాష్ట్రాలలో గ్రామాధికారులు లేరు. ప్రతి సంవత్సరం విలేజి ఆఫీసర్ల పోస్టులు కండక్ట్ చేస్తూ ఎంతో మందిని ప్రొడ్యూస్ చేస్తున్నారు. మరొక ప్రక్క దీనిని తీసివేస్తాం అంటున్నారు. తొందరగా నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :- కంఫల్సరీగా వ్రాయాలని లేదు పోస్టులు. ఇష్టంవున్న వారు వ్రాయవచ్చు. ఆ ట్రైనింగ్ ఐనంతమాత్రాన చేత ఉద్యోగాలు ఇవ్వాలని లేదు.

శ్రీ పూల సుబ్బయ్య :- గతంలో చాలామంది రెవెన్యూ మంత్రులు ఈ విషయం మీద సమాధానం ఇచ్చారు. కర్నాటకలోని పద్ధతి అమలు చేద్దామా లేక గ్రూప్‌వైజ్ చేసి ఎఫ్‌డిసి కేటరు వానిని వేయడమా అనేది చాలాసార్లు వచ్చింది. తప్పకుండా కర్నాటక పాటరన్ స్టడీ చేస్తున్నామని వారి ప్రిడిసెసర్ చెప్పారు. ఎవరు వచ్చినా, రెడ్డి వచ్చే, మొదలాడమన్నట్లు ఉంటున్నదే తప్ప. ఇదమిద్ధమైన చర్యలు తీసుకోరం లేదు. ఇందులో రాజకీయాలున్నాయా ? ఈ గ్రామ పెత్తనదారీ విధానం వల్ల ప్రజలు బాధ పడుతున్నారు. దీనిని తొలగించడానికి ఇదమిద్ధమైన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :- బాధలున్నాయి వాటి పరిష్కారానికి ఆలోచించే ఉద్దేశంఉంది. ఇదివరలో చర్చించడం జరిగింది కాని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వద్ద దాఖలా లేదు. సుబ్బయ్యగారికి ఆ విధంగా చెప్పడం అలవాటు.

I have gone through the records.

It was only discussed here.

శ్రీ పూల సుబ్బయ్య :- నేను రుజువు చేస్తాను.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :- వెనుకటి మంత్రిగారు ఉన్నప్పుడు ఏమి జరిగింది నేను రికార్డు తెప్పించి చూసాను. నాకు ముందున్న మంత్రిగారు కర్నాటకు వెళ్ళి స్టడీ చేసి చెప్పడం జరిగింది కాని ఈ విధంగా నిర్ణయం తీసుకుంటున్నామని అనలేదు. మంత్రిగారు స్టడీ చేయడానికి విలేజి లెవెల్‌కు వెళ్ళి ఆఫీసరు స్టడీ చేయడానికి భేదం ఉంటుంది కనుక మా ఆఫీసరు వెళ్ళి స్టడీచేసి వస్తారని చెప్పాను. ఊరికే కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేయడం మంచిదికాదు. Village unit is an important unit I always consider it so సాధక బాధకాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి సెట్‌రైట్ చేయవలసి ఉంది. గ్రామ లెవెల్‌లో ఉండే బాధలు నాకు తెలుసు.

MISAPPROPRIATION OF LAND REVENUE BY VILLAGE MUNSIF OF AKULATHAMPARA VILLAGE IN KOTTUR Tq.

89—

*8321-Q.-Sarvasri V. Narasimha Rao, (Kottur) D. Seetharamulu (Narasannapet) and K. Rajaratnam (Palakonda):- Will the Minister for Revenue be pleased to state :

a) whether it is a fact that the Village Munsif of Akulathampara village in Kottur taluk, Srikakulam district is involved in misappropriation of land revenue;

b) whether the enquiry is completed against him; and

c) if so, the amount misappropriated by him and the action taken by the Government ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :

(ఎ) అవునండీ.

(బి) ఆయనపై విచారణ ఇంకా కొనసాగుతున్నది.

(సి) రూ. 280 40 పైసల మొత్తం దుర్వినియోగం చేసిన విషయంపై విచారణకు సంబంధించి ఆయనను సస్పెన్షనులో ఉంచడమైంది. అటుపిమ్మట రైతులు రు. 84.78 పైసల మొత్తానికి ఆయన ఇచ్చిన రసీదులను దాఖలుచేశారు. ఈ మొత్తం కూడా దుర్వినియోగం చేసినట్లుగా కనుగొనడం జరిగింది. వాస్తవంగా ఎంత మొత్తం దుర్వినియోగం అయినది నిర్ణయించవలసి ఉన్నది.

శ్రీ సి హెచ్. విరల్ రెడ్డి:- ఫిర్యాదులు ఎప్పుడు వచ్చాయి? ఎన్ని రోజులుగా విచారణ జరుగుతోంది? ఈ విచారణ ఎప్పుడు పూర్తి అవుతుంది? వారిని ఎప్పుడు సస్పెండ్ చేస్తారు? ఎప్పటికి న్యాయం చేకూరుతుంది?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : ఫిర్యాదులు వచ్చిన తేదీ నాకు తెలియదు. ఆయన్ను 18-5-75న సస్పెన్షన్‌లో పెట్టారు. మరల ఒక పిటిషను వస్తే చర్య తీసుకుని 14-5-81వ సస్పెన్షన్‌లో మరల ఉంచడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి : విచారణ ఎప్పటికి పూర్తి అవుతుంది?

Sri N. Janardhan Reddy:- The matter is in the Commissione's court. I will ask the Commissioner to expedite.

APPOINTMENT OF LOCAL PEOPLE AS PERSONNEL MANAGERS IN PUBLIC AND PRIVATE SECTOR COMPANIES

90—

*8353-Q.- Sri G. Vedantha Rao (Duggirala):- Will the Minister for Major Industries be pleased to state :

a) Whether the Government are aware of the fact that a number of States have reserved the managerial positions in Personnel Department of Public Sector and Private Sector Companies in their States to the local people;

b) if so, whether our State would take steps to earmark certain managerial positions in Personnel Departments in the Public and Private Sector Companies; and

c) whether the State Government is aware that the organisations like ICRISAT, VST, IDPL, NFC, ECIL, DMRL, BHEL, HMT, Torsan Products, Coromandal Fertilizers

etc, are not employing local people as Personnel Manager/ Personnel Officers resulting in serious miscarriage of justice to the local people?

భారీ పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :

(ఎ,బి) ఇతర రాష్ట్రాల్లలో పర్సనల్ శాఖలో యాజమాన్యపరమైన స్థానాలను స్థానిక వ్యక్తులకు రిజర్వు చేసిన విషయం ప్రభుత్వానికి తెలియదు. పర్సనల్ అధికారుల నియామకానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం చేసిన ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగులో ఉంది.

(సి) రాష్ట్రంలోని కొన్ని సంస్థలలో రాష్ట్రం వెలుపలి వారు పర్సనల్ మేనేజర్లుగా ఉన్నారనే విషయం రాష్ట్రప్రభుత్వానికి తెలుసు.

శ్రీ జి. వేదాంతరావు : నిరుద్యోగ సమస్యతో ప్రజలు చాలా బాధ పడుతున్నారు. ఇక్రిసాట్, బిహెచ్ఇఎల్, ఐడిపిఎల్ వంటి సంస్థలలో పర్సనల్ ఆఫీసర్లు ఎవరున్నారో తెలియడంలేదు సిగ్గుపడవలసిన విషయం. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటారా?

9-20 a. m.

శ్రీ ఎం. బాగారెడ్డి :- ఈ ప్రశ్న లేబర్ అండ్ ఎంప్లాయిమెంటు డిపార్టుమెంటును అడగవలసివుంది. వారు 2, 3 రోజులకు పూర్వమే నాకు పంపడము జరిగింది. గౌరవ సభ్యులు కూడ ఆ డిపార్టుమెంటునే అడిగారు. వారిచ్చిన ఇన్ఫర్మేషనేని తీసుకొంటాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- లేబర్ అండ్ ఎంప్లాయిమెంటుకు వేస్తే హెవీ ఇండస్ట్రీస్‌కి ఎలా వెళ్ళినది ? తెలుగు వారిలో అర్హత వున్న అధికారులు వున్నారు. వారికి అవకాశము ఇవ్వడానికి ఎందుకు పరిశీలించకూడదు ? ఏ పి.ఐ.డి.సి. యాన్సిలరీ యూనిట్ పెడితే ఛార్జెస్ వున్న నాన్ తెలుగువారిని ఎం. డి. గా వేశారు. తెలుగువారినే నియమించటానికి పరిశీలన చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :- వారు చెప్పిన విషయము కూడ ప్రభుత్వము పరిశీలిస్తుంది. 28-1-78 నాడు కాంప్రెహెన్సివ్ బిల్లును ప్రవేశపెడతామని గవర్నమెంటు ఆఫ్ ఇండియాను కోరాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుంచే ఆక్టు చేస్తున్నామని, రాష్ట్రప్రభుత్వం చేయవలసిన అవసరము లేదని యింకా ఆలోచించి చెబుతామని 18-2-78 నాడు మనకు తెలియచేశారు. దాని తరువాత కరెస్పాండెన్సు జరగలేదు. దీనిని పరిశీలించి, లేబర్ అండ్ ఎంప్లాయిమెంటు వారికి చెబుతాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియల్ కోసము చాల పరిశ్రమ లను పెట్టుతున్నాము. ఏదైనా పరిశ్రమ పెట్టడానికి పూర్వము కేంద్రము రాష్ట్ర ప్రభుత్వమును కన్సల్ట్‌చేసి ఇక్కడి వారినే పెర్సొనల్ ఆఫీసర్‌గా వేయాలని చెబుతారా?

శ్రీ ఎం. భాగారెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పినట్లు కేంద్రప్రభుత్వముతో చెప్పడము జరుగుతున్నది. వేరే రాష్ట్రాలలో ఏమి జరుగుతున్నదో తెలుసుకోవాలని చెప్పాను.

శ్రీ హూల సుబ్బయ్య :- బి కి సమాధానమిస్తూ కేంద్రప్రభుత్వ ఆలోచనలో వుంది అన్నారు. మన ప్రభుత్వము వారికి ఎప్పుడు పంపించినది. చాల కాలముగా కేంద్ర ప్రభుత్వ ఆలోచనలో వుండుటవల్ల మన రాష్ట్ర ఎంప్లాయిమెంటు పొజిషన్‌కి అన్యాయం జరుగుతున్నది కదా. విశాఖ స్టీలు ప్లాంటులో ఈ ప్రాంతానికి చెందిన పెర్సొనల్ ఆఫీసర్ కాకపోవుటవల్ల మన రాష్ట్రములో ఎంప్లాయిమెంటు పొజిషన్ పోరగా వున్నది. ఈ ప్రాంతానికి చెందినవారినే పెర్సొనల్ మేనేజరుగా వేయడంలో ఎందుకు విపలత చెందినారు ?

శ్రీ ఎం. భాగారెడ్డి :- 28-1-78 నాడు లెటరు నం. 2895 ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. వారి ముందు వుంది. వారే ఒక ఆర్డరును ప్రవేశ పెడుతున్నట్లు 18-2-78 నాడు ఒక కమ్యూనికేషన్ వచ్చింది.

L. A. Q. POSTPONED FROM 19-3-1982

28—

DRINKING WATER AND LABOUR ORIENTED SCHMES IN MAHABOOBNAGAR DISTRICT

*8038-(J) Q-Sarvasri Srinivasa Rao (Nagarkurnool) and Narsimlu Naidu (Maktal):- Will the Minister for Rural Water Supply be pleased to state :

a) Whether the Goverment have received detailed Samithi-wise proposals for drinking water and Labour Oriented Schemes from the Collector, Mahaboobnagar district in the month of January, 1981;

b) the amounts required to execute the above proposals; and

c) the action taken on those proposals ?

గ్రామీణ నీటివరఫరా, యువజన సేవలశాఖామంత్రి (శ్రీ. సోమశేఖరరెడ్డి) :

ఎ. మహబూబునగర్ జిల్లా కలెక్టరు నుండి కూలీ ప్రాతిపదిక పథకాలకు సంబంధించి అందిన ప్రతిపాదనలు భారత ప్రభుత్వానికి పరిశీలనకోసం పంపడమైనది. కాని మహబూబ్‌నగరు జిల్లాలో మంచినీటి ఇబ్బందిని తొలగించడానికి నిధులను మంజూరుచేయమని కోరుతూ మహబూబ్‌నగరు కలెక్టరు నుండి ప్రతిపాదనలు 1981 ఫిబ్రవరి నెలలో అందాయి.

బి. వివిధ మంచినీటి పథకాలను చేపట్టేందుకు రు 100.85 లక్షలు రూపాయలు మంజూరు చేయవలసిందిగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు కోరారు.

సి. మహబూబ్‌నగరు జిల్లా కలెక్టరు కోరిన మేరకు 1981 ఫిబ్రవరి నుండి 1982 ఫిబ్రవరి కాలంలో కరువునిధి నుండి రు 65.75 లక్షలు రూపాయలను రెవిన్యూశాఖ మంజూరు చేసింది.

శ్రీ ఎం. శ్రీనివాసరావు: ఎస్టిమేట్స్ ఆధారము చేసుకొని కలెక్టరు 1 కోటి 35 లక్షలు అడిగితే 65 లక్షలు మాత్రమే యిచ్చారు. మిగతా డబ్బును పంపించే ఏర్పాటు చేస్తారా? ఈ సంవత్సరము కూడ నాగర్ కర్నూలు మొదలైన ప్రాంతాలు వర్షపాతము లేని ప్రాంతాలుగా ప్రకటించిన దృష్ట్యా మంచినీటికొరకు డబ్బును కేటాయించే విషయము ఆలోచిస్తారా?

9-2 శ్రీ పి. గోవర్ధనరెడ్డి: మహబూబ్‌నగర్ జిల్లాలో కరువు వున్న విషయాన్ని ప్రభుత్వము గుర్తించే ఈ సంవత్సరము 29 లక్షలు రిలీజ్ చేయడము జరిగింది. 1982-83 బడ్జెటు పాస్ అయిన తరువాత పి.డబ్లు.ఎస్. స్కీములకు, బోర్ వెల్స్‌కి డబ్బు మంజూరు చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుంది.

శ్రీ కె. వరదారెడ్డి: వరంగల్లు జిల్లానుంచి కూడా సమితులు లిస్టులు పంపించడం జరిగింది. వాటికి కూడా బేక్‌అప్ చేస్తారా?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ డి. చినమల్లయ్య: మంచినీటి సమస్య రాష్ట్రవ్యాప్తముగా వున్న సమస్య కరీంనగర్ జిల్లా కలెక్టరు 2 కోట్లు కావాలని కోరినారు. ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: మహబూబ్‌నగర్ జిల్లా గురించి ప్రశ్న అడిగారు. సమాధానము చెప్పాను. రాష్ట్రములోని చాలా జిల్లాలలో కరువు పరిస్థితులు వున్నాయి. ఇన్ఫర్మేషన్‌ని పంపించమని కలెక్టర్లను కోరాము. వారు పంపించారు. నేను ఈ మధ్య మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం ప్రాంతాలు తిరిగాను. మంచినీటి యిబ్బంది లేకుండా చర్య తీసుకొంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ జయరాములు : ఫుడ్ ఫర్ వర్క్ క్రింద, ఎన్.ఆర్.ఇ.పి. క్రింద బావుల ప్రత్యేకము మొదలుపెట్టి ఆపివేశారు. వాటిని పూర్తి చేయడానికి డబ్బు రిలీజ్ చేసే ప్రతిపాదన ఏమైనా వుందా?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి : నేను ఈ మధ్య మహబూబ్‌నగర్ వెళ్లినపుడు శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు, జిల్లా కలెక్టరుతో మాట్లాడడం జరిగింది. ఈ విషయాన్ని జయరాములుగారు నా దృష్టికి తెచ్చారు. నీటి సప్లయి లేని గ్రామాలలో చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి : కొన్ని ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. డబ్బు పంపుతున్నామని మంత్రిగారు చెబుతున్నారు. ఫండ్స్ వర్షా కాలము మొదలైన తర్వాత వస్తాయా? సమితి పరిధిలో కొంత డబ్బు పెడితే వెంటనే ఫండ్స్‌ని రన్ అవ్ చేయడానికి పని మొదలు పెట్టడానికి వీలు అవుతుంది. ఆ విధమైన ఏర్పాటు చేసి.మంచినీటి ఎద్దడి తీరుస్తారా ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి : మంచినీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వము నుంచి నిధులు వచ్చిన తరువాతనే మొదలు పెట్టవలసిన అవసరము లేదు. వెంటనే మొదలు పెట్టండి, డబ్బు యిబ్బంది లేదు అని కలెక్టర్లకు ఆదేశాలు యివ్వడం జరిగింది. కలెక్టర్లు చర్య తీసుకొంటున్నారు. ప్రజలకు మంచి నీటి యిబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకొనడము జరుగుతున్నది.

ఎమ్. వెంకటేశ్వరరావు : నందిగామ, కంచికచర్ల మొదలైన మెట్టప్రాంతము లోని 50 గ్రామాలలో మంచి నీటి ఎద్దడి ఏర్పడినది. సగము పనులు, నాలుగవ వంతు పని చేసి ఆపివేశారు. వాటిని వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంతాలలోని ప్రజలకు మంచినీరు ఆయినా దొరికే అవకాశము కల్పిస్తారా ?

శ్రీ పి. గోవర్ధన రెడ్డి : ఈ జిల్లా, ఆ జిల్లా అని కాదు. ఆంధ్రదేశంలో 9-30 ఎక్కడ నీటి ఎద్దడి వున్నా అక్కడ నీరు సప్లయి ప్రభుత్వం చేస్తుంది. ముఖ్యమంత్రి గారు కూడా ఆ విషయంలో దీక్షతో వున్నారు. మంచి నీటి సప్లయి జరుగుతుందని హామీ ఇస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రాం : గోవర్ధనరెడ్డిగారు అన్ని జిల్లాల కలెక్టర్లనుండి రిపోర్టులు తెప్పించామని చెప్పారు. అన్ని జిల్లాలలో వున్న మంచి నీటి కొరత విషయంలో తగిన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో పోయిన క్యాబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చించడం జరిగింది. ఇమీడియట్ నెసిసిటి. అంచే ఎండాకాలం వచ్చింది కనుక వెంటనే చేయవలసిన పనులు, లాంగ్ రేంజ్ లో చేయవలసిన పనులువున్నాయి. ఇమీడియట్ నెసిసిటీ

కోసం ఎంత డబ్బు కావాలి అని మంత్రిగారిని అడగడం జరిగింది. దానికి కావలసిన డబ్బు మంజూరు చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్థికమంత్రి, ఆయనా చర్చించుకున్నారు. వెంటనే రెండు కోట్లు రిలీజ్ చేసి తరువాత దానికి మూడు కోట్లు ఎలోకేట్ చేయడం జరిగింది అని వారిద్దరూ నాతో చెప్పడం జరిగింది. తక్షణ చర్యలకు అన్ని జిల్లాలలో ఏ విధంగా చేస్తే బాగుంటుందనే విషయం వారిద్దరూ చర్చించుకున్నారు. ఈ నీటి సమస్య రెండు విధాలుగా వుంది. తక్షణం చేయవలసినది. లాంగ్ రేంజ్‌లో తీసుకోవలసిన చర్యలు ఇవి ఆలోచనలో వున్నాయి. నేను ఈ విషయాన్ని ఎన్. డి.సి. మీటింగులో కూడా ప్రస్తావించడం జరిగింది. దీనికి ప్రత్యేకంగా నిధులు కావాలని కేంద్రాన్ని కోరడం జరిగింది. గౌరవసభ్యులందరి మనస్సులలో వున్న ఆవేదనను ప్రభుత్వం నోటుచేసుకొని చర్య తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. చిన మల్లయ్య : వాటిని అమలు చేసేముందు సభ్యుల అభిప్రాయం తెలుసుకుంటారా?

శ్రీ బి. వెంకట్రాం : ఈ విషయంలో కేవలం కలెక్టర్ల మీదనే ఆధార పడటం మంచింది కాదు. వారి దృష్టిలోనికి రాని సమస్యలు కూడా కొన్ని వుండవచ్చు. కనుక గౌరవ సభ్యులు తమ తమ నియోజకవర్గాలలో వున్న సమస్యలను ఈ సమావేశం అయ్యేలోపు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా సమగ్రంగా ఆలోచించడం జరుగుతుంది

9-4

L. A. Q. POSTPONED FROM 23-3-1982

SANCTION OF EX-GRATIA TO TEN YEAR OLD GIRL WHO LOST HER RIGHT HAND DUE TO WRONG INJECTION IN NIZAMABAD GOVERNMENT HOSPITAL

*8901-(I)-Q-Sri Sultan Salahuddin Owaisi (Charminar):- Will the Minister For Health & Medical be pleased to state :

a) Whether it is a fact that the right hand of a ten year old girl by name Tabbasum Sultana R/o Bheemgal Tq., District Nizamabad was affected by posion as a result of a wrong injection given on 31st July, 1981 by Dr. Narasimloo of Nizamabad Government Hospital;

b) Whether it is also a fact that her right hand had been amputated by Nizamabad Government Hospital Doctors on 17th August 1981;

c) if so, the action taken against the erring doctors by whose negligence the girl became lunatic; and

d) whether any ex-gratia has been sanctioned to her; if not, the reasons therefor ?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్‌మోహన్) :-

(ఎ) నిజామాబాదు జిల్లా, భీమ్‌గల్లులో వైద్యాధికారిగా పనిచేస్తున్న డా॥ నర సింహులు తబస్సుం సుల్తానా కుడి రెక్కకు 31-7-1981 వ తేదీన ఎటోకైమైసిన్ ఇంజక్షన్ ఇచ్చారు. దానివల్ల ఆమె కుడి రెట్టకు విపరీతంగా మంట, వాపు, చల్లదనం వచ్చింది. అందుమీదట ఆయన స్వయంగా నిజామాబాదు హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం ఆమెను తీసుకొచ్చాడు. ఆ అవయవాన్ని కాపాడేందుకు, రక్తప్రసారాన్ని మెరుగుపరచేందుకు సాధ్యమైన చర్యలన్నీ అక్కడ తీసుకొన్నారు.

(బి) అవునండీ.

(సి, డి) డా॥ నరసింహులును నిజామాబాదు జిల్లా నుండి శ్రీ కాకుళం జిల్లాకు బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టరు విధి నిర్వహణలో ఉపేక్ష చేశాడన్న విషయాన్ని విచారించే నిమిత్తం వైద్య విద్యా అదనపు డైరెక్టరు డా॥ కె. ఆర్. ప్రసాదరావును విచారణ అధికారిగా నియమించారు. ఆయన నివేదిక అందవలసి ఉంది.

شکریہ اے مدن موہن۔ اس واقعہ کا تعلق نظام آباد سے ہے۔ وہاں ڈاکٹر نرسملو جو بھیلی تعلق کے ذواخانہ پر کام کر رہے تھے۔ تبسم سلطانہ نامی لڑکی کو ایک انجکشن دیا جو وہاں علاج کے لئے لائی گئی تھی۔ اس انجکشن کی وجہ سے اس کے بدن میں جلن ہونے لگی اور خون کی روانی بھی کم ہوگئی۔ ایسی صورت میں ڈاکٹر نے اس لڑکی کو ساتھ لے کر ضلع ہاسپٹل گئے تاکہ اس کا وہاں علاج ہوسکے لیکن وہاں معقول علاج نہیں ہوسکا اور یہ مشورہ دیا گیا کہ عثمانیہ ہاسپٹل لئے جایا جائے۔ لیکن عثمانیہ ہاسپٹل پہنچنے تک لڑکی کے ہاتھ میں خون کی روانی بند ہوچکی تھی۔ اس لئے اس کا سیدھا ہاتھ کاٹنا پڑا اس تعلق سے شکایت ہوئی اور معلوم ہوا کہ اس میں ڈاکٹر کی لاپرواہی نہیں ہے۔ لیکن میں اس جواب سے مطمئن نہیں تھا۔

چنانچہ اس وجہ سے کچھ دن پہلے میں نے ایوان میں یہ بات بتائی تھی اور میری درخواست پر ہی یہ سوال ملتوی کیا گیا تھا۔ میں نے اسٹیشنل ڈائرکٹر

کو دوبارہ انکوائری کے لئے لکھا۔ اور اس خیال سے کہیں شہادت متاثر نہ ہو اس ڈاکٹر کا تبادلہ سری کا کلم کیا گیا۔

شری امان اللہ خان۔ جو غلط انکوائر کیگئی اس کے تعلق سے آپ نے کہا کیا۔ کسی کا تبادلہ کرنا کوئی سزا تو نہیں ہے۔ اس کو معطل کر کے دوبارہ انکوائری کروانا چاہئے تھا۔ اور انھوں نے غلط انکوائری کی ہے۔ ان کے خلاف ثادیبی کاروائی کرنا چاہئے۔

شری اے۔ محمد موہسن۔ میں نے یہ نہیں کہا کہ جو انکوائری ہوئی وہ غلط تھی۔ میں نے یہ کہا کہ میں خود اس انکوائری سے مطمئن نہیں تھا۔ اس لئے دوبارہ انکوائری کے احکام دئے گئے۔ معطل کر کے انکوائری کرنے کے متعلق جو کہا گیا اس تعلق سے میں یہ کہونگا کہ جب تک الزام ثابت نہ ہو کاروائی کو آگے بڑھانا ٹھیک نہیں ہوگا۔

శ్రీ ఎం. ఓంకార్ :- పది ఏండ్ల అమ్మాయి డాక్టరు మీద తీసుకోవలసిన చర్య యింకా ఆలస్యం చేయకుండా సమగ్ర విచారణ జరిపించండి. అయితే ఆ అమ్మాయికి ఏదైనా ఎక్స్‌గ్రేషియా పేమెంటు చేశారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :- ఎక్స్‌గ్రేషియో పేమెంటు అనే దాని విషయం ముఖ్యమంత్రి గారికి వ్రాస్తాను. వారిని రిక్వెస్ట్ చేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ :- ఏ నిధి నుండి అయినా యిప్పించండి.

Sri B. Venkatram : That is where, I hope we should stop. Mr. Sundar Ramaiah stated that we should stop as it may influence the mind of the Judge. They should have noticed this. I understand what he said. There should have been enough precaution. So he wanted to impress on it.

re : Firing by the police on 11-1-1982 at Bandameedi Kothapalli H/o Thummagutta Village, Madanpalle Tq.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఇదేమి బాధండి ? మా మనసుకో వుండే విషయాలను ముందే రీడ్‌చేస్తే ఇదేమి పద్ధతి ? ముఖ్యమంత్రిగారికి మాత్రము అ కాశము, ఆమాత్రము అనుభవముంటే నిన్న ఎందుకు ఆ విధంగా జరుగుతుంది ?

శ్రీ బి. వెంకట్రాం :- అట్లా కాదు. నిన్న ఎందుకు అట్లా జరిగిందని అంటే మొన్న ఎందుకు మీకు అట్లా జరిగిందని నేను అడిగితే ? ఎందుకీ విషయాలు. జయాపజయాలు వాటికి కారణాలు ఎన్నో వుంటాయి. ఆ విషయాలు ఇక్కడ వద్దు.

(బెల్)

మనసులో వున్న విషయాలను తెలుసుకుంటే కూడా మీకు తప్పయితే ఎట్లా ? మీరు చెప్పింది విని అర్థముచేసుకొనే శక్తి వుంటే సంతోషపడాలి. మీరు చెప్పకమునుపే మీలో వున్న విషయాలను మేము చెబితే యింకా సంతోషపడాలి మీరు. ఎందుకు, టైం వేస్ట్ కాలేదు కాబట్టి. ఆదీ తప్పు, ఇదీ తప్పు మొద్దులాగా వుండాలని అంటే అది నాచేత కాదు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- అట్లా ముఖ్యమంత్రిగారిని మేము ఎందుకు అంటాము. నా సమస్య అది కాదు.

Atleast here is a Chief Minister responding negatively or positively. ఫలితం తెలుసుకొనే శక్తి వుంటే ఆది వుపయోగించుకోవచ్చుకదా! అని అంటున్నాను. I am not commenting on the yesterday's result.

ఆ కామెంట్ ఎలాగూ చేశారు. స్పీకర్‌గారూ, ఇంత చిన్న విషయానికి, ఇంత పెద్ద శక్తి ఉపయోగించడం, దీనిని సీరియస్‌గా తీసుకోవడం ఇది ప్రభుత్వముయొక్క పాలసీనా ? జూదము ఆడకూడదనేది ప్రభుత్వ వుద్దేశమా ? జూదాన్ని అరికట్టడం ప్రభుత్వ వుద్దేశమైతే, హైదరాబాదులో వుండేవారికి గుర్రపు పందేలలో పాల్గొనేదానికి, ఇంకా మిగతా ప్రాంతాలలో అనేక వ్యవహారాలు జరుగుచుండడం మనకందరికి తెలుస్తూనే వుంది. మరి వారినేమి చేయలేదే ? ఆడే గ్రామప్రాంతాలలో ఆ రోజు పండుగ రోజున సరదాగా కోడిపందేలు ఆడుతూ వుంటే ఇంత పెద్దెత్తున పోలీసు బలగము అక్కడకు పోయి, నలుగురు [illegible]వడానికి కారణభూతులు కావడం ప్రభుత్వము యొక్క వైఖరి ఇంతేనా ?

re : Firing by the police on 11-1-1982 at Bandameedi, Kothaplli H/o Thummagutta Village, Madanapalle T.q

Sri B. Venkataram : I would like to request the hon. member to stop as it may reflect upon the enquiry.

Sri M. Venkaiah Naidu : Then I can go and speak before the Judge to-morrow.

10-30 a. m. శ్రీ బి. వెంకట్రామ్ : ఈ హౌస్‌లో యీ డిస్కషన్ వద్దని నేను చెప్పను. కాని Let the Judicial enquiry be over. I hope the hon'ble Member will appreciate it.

తరువాత అన్ని ఆస్పెక్ట్స్ కూడా జడ్జి మనసులోకి తీసుకుంటారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఎవిడెన్స్ ఫ్రాబ్రికేట్ చేసే విషయంలో వద్దైనా యీ హౌస్‌లో డిస్కస్ చేయడం కాగుండదు.

Sri M. Venkaiah Naidu: He said he will take into consideration after enquiry is over;

అంటే కోర్టులో వ్యవహారము జరుగుతూ ఉంటే ఎవిడెన్సు మార్పు చేయడానికి కానీ సభలో చెప్పిన మాటలవల్ల మార్పు జరుగుతుంది అంటే పొరపాటు అవుతుంది కాని ఫాక్ట్స్ చెప్పడంలో యిక్కడ తప్పులేదు. ఆ విషయం కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు.

Mr. Deputy Speaker: Members cannot refer to any matter on which a judicial decision is pending. At the same time don't go beyond your purview. This is I am bringing to your kind notice.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :- ఇక్కడ ఫాక్ట్స్ నేరేట్ చేయడానికి సభ్యులకి హక్కు ఉన్నది. ఇంతవరకూ యిటుకంటి వాటిపైన యీ హౌస్‌లో డిస్కస్ చేయడం జరిగింది. కాని ఒక విషయం ఏమిటంటే ఎంక్వయిరీ చుండేదానిని ప్రిజుడీస్ చేయకూడని మాట నిజమే.

I am not telling anything about it. Enquiry should not be prejudiced. Narration of facts can be done.

ఇక్కడ ఫాక్ట్స్ చెబుతున్నారు కాబట్టి బాధపడవలసిన అవసరంలేదు.

re : Firing by the police on 11-1-1982 at Bandameedi Kothapalli H/o Thummgutta Village, Madanapalle Tq.

re : Cheating of a shepherd of Thotigunta Village, Ramayampet tuluk, Medak district by one Sri Rajireddy and beating by the Police at jai praja Bhavan subsequently.

Mr. Deputy Speaker : I agrie with you and the Chief Minister also is agreeing.

శ్రీ పూల సుబ్బయ్య :- ఇటువంటి వాటి విషయంలో ఈ సభలో ఎన్నో రూలింగ్స్ స్పీకర్ యిచ్చారు. అందువల్ల ఫాక్టులు చెప్పే హక్కు సభకు వుందని మనవి చేస్తున్నాను. కాని ఈ మదనపల్లి ఫైరింగ్ విషయం జుడీషియల్ ఎంక్వయిరీలో వున్నందున ఫాక్టులు చెప్పవచ్చు కాని ప్రిజుడిస్ చేసి చెప్పకూడదు. కోయిలకుంట్ల కేసు విషయంలో లుక్కుడ స్పీకరు రూలింగ్ యిచ్చారు.

re : (2) Cheating of a shepherd of Thotigunta village, Ramayampet taluk. Medak district by one Sri Rajireddy and beating by the police at Jai Praja Bhavan subsequently.

శ్రీ జి. లచ్చన్న :- అధ్యక్షా, ఈ రూలు 329 క్రింద వేసి చెబుతున్న ముఖ్య విషయంలో ఏమి జరిగిందంటే మహారాజుకు చెప్పుకుంటే మరి రెండు దెబ్బలు కొట్టండి అని అర్థరు వేశాడుట. ఆ సామెత ప్రకారం జంగంపల్లి చినమల్లయ్య అనే పేద గొర్రెలకాపరి మెదక్ జిల్లాలోని రామాయంపేట గ్రామవాసి లక్ష్మిదేవిపల్లి గ్రామానికి తనకు వున్న 121 గొర్రెలను 700 రూపాయల నగదుతో వెళ్ళడం జరిగింది. ఆ ఊరిలో వున్న రాజారెడ్డి అనే గ్రామ పెద్ద ఉన్నాడు. ఆయన వద్ద ఈ గొర్రెలకాపరి తన వద్ద వున్న 121 గొర్రెలు 700/- రూపాయల నగదు ఉంచగా ఆయన తన వద్ద వున్న 30 గొర్రెలకుకూడా ఈ చినమల్లయ్యను మాదమని చెప్పడం జరిగింది. కొంతకాలం గడిచిన తరువాత ఈ చినమల్లయ్యకు డబ్బు అవసరం వుండి నా డబ్బు నాకు కావాలి, దొరా, నేను యింటికి పంపుకోవాలి; నాకు పని వుంది అని అడుగగా ఆయన యిస్తాను, యిస్తాను అని నెలరోజులు త్రిప్పుకొని తరువాత అక్రమంగా ఈ చినమల్లయ్య దగ్గర తీసుకున్న 121 గొర్రెలు డబ్బు లాగుకొని ఆయనను ఆ గ్రామం నుంచి వెళ్ళగొట్టడం జరిగింది. పాపం ఆయన జై ప్రజాభవన్‌లో సామాన్యవ్యక్తులు చెప్పిన విషయాలు ముఖ్యమంత్రిగారు పింటాలనే ప్రకటనలు, ప్రచురణలు చూసి [illegible] వుదయాన్నే ఉండ్రేడాపికి వచ్చి వుదయపల్లిలో పోలీసులు చేసిన

re : Cheating of a shepherd of Thotigunta Village, Ramayampet taluk, Medak district by one Sri Rajireddy and beating by the Police at jai praja Bhavan Subsequently.

విధంగానే యిక్కడ కూడా పోలీసులు ఆ చినమల్లయ్యను కొట్టి ఆయన పీపు చదును చేసారు. అయన వచ్చింది ఎందుకంటే ముఖ్యమంత్రి ఆయన గోడు విని ఆయన పోగొట్టుకున్న గొర్రెలు డబ్బు ఇప్పించేదానిలో న్యాయం చేకూరుస్తారని అనుకున్నారు. ఆయన గొంగళీ కప్పుకొని సామాన్యమైన విధంగా ముఖ్యమంత్రి గారిని కలుసుకొనేందుకు వెడితే ఆయనకు ముఖ్యమంత్రిగారితో మాట్లాడే అవకాశం యివ్వకపోగా ఆయన పీపు చదును చేసారు ఈ పోలీసువారు. కాని అక్కడ ముఖ్యమంత్రిగారిని చూడడానికి చాలామంది పెద్దలకు మాత్రం అవకాశం దొరుకుతుంది. ఆ తరువాత ఇక్కడ ఆయన ప్రతిపక్ష సభ్యులతోనూ, అధికార పక్ష సభ్యులతోనూ ఇప్పటి ముఖ్యమంత్రిగారు భవనం గారితోనూ కూడా చెప్పుకోవడానికి ప్రయత్నం చేసారు. కాని భవనం వెంకట్రామ్ గారిని చూడడానికి పర్మిషన్ వచ్చిందో లేదో తెలియదుకాని ఇప్పుడు ఆయనకు రక్షణ కల్పించడానికిగాను యీ 829 నోటీసును యిచ్చినప్పుడు ఎట్టాగో స్పీకర్‌గారు దానికి దయతో పర్మిషన్ యిచ్చారు. ఇపుడు మేము చెప్పినదంతా విని ఆ సామాన్య మానవుడికి న్యాయం చేకూర్చేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందో లేక మహారాజుకు చెప్పుకుంటే మరి రెండు దెబ్బలు వెయండి అని చెప్పినట్లు ఆయనను యింకా శిక్షిస్తారో, లేక ఆ చినమల్లయ్యకు రక్షణ కల్పిస్తారో, అతను పోగొట్టుకున్న సొమ్ముకు పరిహారం ఎంత యిస్తారో మేము వేచి చూడవలసివుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు యీ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని ఆ గొర్రెల కాపరికి న్యాయంచేసి పరిహారం అందేలాచూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్షా ఒకప్రక్క గొర్రెలను మోసము చేసి ఆ చినమల్లయ్య వద్ద లాగివేసుకున్నారు. ఇక్కడకు వచ్చి చెప్పుకుంటే వినే నాధుడు లేడు. ఆయన వద్దనుంచి ఏ విధమైన ఫిర్యాదు కూడా తీసుకోలేదు. పోరుమంటూ ఆ గొర్రెల కాపరి జై ప్రజాభవన్ వద్దకు వెళ్ళాడు. అతను చాలా అమాయకుడు. ముఖ్యమంత్రి గారి యింటి వద్దకు వచ్చిన మనిషిని కొట్టడం ఎందుకు జరిగిందో అర్థం కావడంలేదు. ముఖ్యమంత్రి గాది వద్దకు ఎంతోమంది సంఘ వ్యతిరేక శక్తులు, యీ ఎసంబ్లీలో ఆరోపణ చేయబడిన సిమెంటు కుంభకోణంకు సంబంధించిన వారు ముఖ్యమంత్రిగారి యింటికి వచ్చినపుడు వారికి ఇంటర్వ్యూ దొరుకుతూ ఉంటే యీ ఇందిరా గాంధీ స్వంత నియోజకవర్గం అయిన మెదక్ జిల్లా రామాయంపేటలో అంజయ్యగారి నియోజకవర్గంలో ఉంటున్న ఒక మనిషిని పోలీసువారు విచ్చలవిడిగా కొడితే వినే నాధుడు కూడా లేడా ? మనము గవర్నమెంటుకు ఏమైనా ప్రాస్తే అది చెత్తబుట్టలో పడేస్తారు. అందువల్ల యీ సామాన్య మానవుడికి తమ కష్టాలు చెప్పుకోవడానికి ఏమ్మిగి

re : Cheating of a shepherd of Thotiguta Village, Ramayampet taluk, Medak district by one Sri Rajireddy and beating by the Police at jai praja Bhavan subsequently.

చేయాలో తెలియడంలేదు. ఇపుడు యీ గొర్రెల కాపరి కూడా ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఈనాడు పేపరు వారి దగ్గరకు నేనే పంపడం ఆ విషయం పేపర్లో రావడం కూడా జరిగింది. ఈనాడు ప్రతి పక్షాల మందరమూ కూడా మీ దృష్టికి తీసుకువచ్చి 329 ప్రకారం నోటీసుకు తమరు దయతో అనుమతి యిచ్చారు. ఆఫీసువారు యీ నోటీసుమీద ఇండివిడ్యుల్ ప్రాబ్లమ్ అని వ్రాసి త్రోసిపుచ్చినా మేము చేయగలిగింది ఏమీలేదు. కాని అధ్యక్షులవారు దయతో అనుమతించారు కాబట్టి ముఖ్యమంత్రిగారి దృష్టికి యీ సభలో తీసుకు రాగలిగాము. నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే యీ గొర్రెలకాపరి విషయంలో సమగ్రమైన విచారణ జరిపించి అతనికి న్యాయం చేకూర్చాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :- గౌరవసభ్యులు చెప్పిన విషయాలు మరల నేను చెప్పకుండా ముఖ్యవిషయాలు మాత్రం మనవిచేస్తాను. మెదక్ జిల్లా రామాయం పేటలోని జంగంపల్లి చినమల్లయ్య అనే గొర్రెల కాపరికి గవర్నమెంటువారు బ్యాంకుల ద్వారా అప్పులు యిచ్చారు. ఎన్. ఎఫ్. డి. ఏ. స్కీము క్రింద సెంట్రల్ బ్యాంకు వారు యీ అప్పు యిచ్చారు. దానితో కొన్ని గొర్రెలు కొన్న మూడు సంవత్సరముల క్రిందట నిజామాబాదు జిల్లా దోమకొండ తాలూకా లచ్మాపూర్ వెళ్ళినపుడు రాజారెడ్డిగారి దగ్గర పెట్టాడు. తరువాత ఆ ఆమాయకపు గొర్రెల కాపరిని మోసము చేసి తన్ని, డబ్బు గొర్రెల యివ్వకుండా వెళ్ళగొట్టడం జరిగింది. తన్ని తరిమేసిన తరువాత ఆ విషయాన్ని ఆ చినమల్లయ్య జిల్లా కలెక్టరుకు, జిల్లా పోలీసు సూపరెంటెండెంటుకు అర్జీ పెట్టుకుంటే దానిమీద ఏమీ ఎక్షన్ లేదు. తరువాత యీ విషయంలో నిజామాబాదు జిల్లా కలెక్టరు మెదక్ జిల్లా కలెక్టరుకు ఒక డి.ఓ లెటరు కూడా వ్రాసారు. అట్లా వ్రాస్తే నిజామాబాదులో ఉన్న జిల్లా పోలీసు స్టేషన్‌లో రాజారెడ్డి గారివద్ద కొంతమొత్తం డబ్బు తీసుకొని యీ కేసు పైకిరాకుండా యింకా ఎక్కడా యీ విషయంలో ఫిర్యాదు చేయకుండా ఉండే విధంగా దొంగ సంతకాలు చేయించుకున్నారు. ఇంకా ఏమేమి తికార్డులు దొంగవి సృష్టించారో తెలియదు.

ఈ గొల్ల అతనిని దెబ్బలుకొట్టి బ్లాంక్ పేపరు మీద సంతకాలు తీసుకొన్నారు. 10-40 a. m. ఇతనికి స్మృతిరేకగా ఏమేమి రికార్డ్స్ సృష్టించుకొన్నారో తెలియదు. మూడు సంవత్సరాలనుంచి అర్జీలు తిరిగి, యిక్కడ తిరిగి ఎక్కడా న్యాయం జరగకపోయింది. అందుకు తాను పెద్దాపురం దగ్గరకు వెళ్ళారు. అప్పుడున్న జిల్లా పరిషత్ చైర్మన్ దగ్గరకు

re : Cheating of a shepherd of Thotigunta Village, Ramayampet taluk, Medak district by one Sri Rajireddy and beating by the Police at jai praja Bhavan subsequently.

వెళ్ళారు. ఆ జిల్లాలో వున్న అనేకమంది నాయకుల దగ్గరకు వెళ్ళారు. తాను వెళ్ళని ప్రదేశం లేదు. ఇవన్నీ జరిగినాక జై ప్రజాభవన్‌ది మరొక చిత్రం. అంజయ్యగారు వారం రోజులలో ముఖ్యమంత్రి పదవి నుంచి దిగబోతున్నారు. ఈ గొల్ల ఆయన సరాసరి అంజయ్యగారి దగ్గరకు వెళ్ళారు. అంజయ్య గారికి మెమొరాండం ఇచ్చారు. ఇచ్చిన తరువాత అంజయ్యగారు నేను చూస్తాను పొమ్మన్నాడు. చూస్తా పొమ్మన్నాడు గదా అని సంతోషంతో బైటికి రాగానే పోలీసు వారు పట్టుకొన్నారు. పోలీసు వారి ఆక్షేపణ ఏమిటంటే గొంగడి వేసుకొన్న గొల్లవాడివి, నా పర్మిషను లేకుండా నీవు ముఖ్యమంత్రి దగ్గరకు సరాసరి ఎట్లా పోయినావు అని. ముఖ్యమంత్రి దగ్గరకు పోకముందు దెబ్బలు కొట్టలేదు. ముఖ్యమంత్రిని కలిసి వచ్చిన తరువాత దెబ్బలుకొడితే దెబ్బలతో మా దగ్గరకు వచ్చారు. కాళ్లు చేతులు విపరీతంగా వాచినాయి. ఇంకానయం వదలిపెట్టారు. ప్రాణం తీయలేదు. ఇక్కడ యిన్‌వాల్వ్ అయిన విషయాలు ఏమంటే- ప్రభుత్వం ఎన్. ఎఫ్. డి. ఎ. క్రింద పీకర్ సెక్షన్ను యొక్క ప్రయోజనాల కోసం ఇచ్చిన గొర్రెలను ఒక భూస్వామి అపహరించితే జిల్లా కలెక్టర్‌లాంటి వారు కూడ ఇంటరెస్ట్ తీసుకొన్నప్పటికి, ఆయన ఈ కేసును బుక్‌చేసి ఆ పేదవాడికి న్యాయం చేయలేనటువంటి అశక్త గవర్నమెంటు వున్నదా ? లేక బుద్ధి పూర్వకంగా భూస్వాములకు ఈ సహాయం చేయదలచుకొన్నారా ? మూడు ఏళ్ళ నుంచి, నాలుగు ఏళ్ళ నుంచి కేసు ఈ రకంగా పెండింగ్‌లో వుండడానికి కారణం ఏమిటి ? రికార్డ్ మీద కేసు పెండింగ్‌లో ఉన్నట్లు లేదు. అన్నీ క్లోజ్ చేసి పారేసారు. ముఖ్యమంత్రిని చూసివచ్చిన తరువాత దెబ్బలు కొట్టడం ఏమి పద్ధతి. - జరం అంతా రావచ్చు, పోవచ్చు నన్నారు. వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు స్మగ్లర్లు.. డోపిడివాళ్ళు, గూండాలు పోవచ్చు. చీఫ్‌మినిష్టర్ ముందే వారి పార్టీ వారు ఒకరితో ఒకరు కత్తులతో పొడుచుకున్నా ఫరవా లేదు. అంటువంటి వారికి అనుమతి వుంటుంది. గొల్లవాడు పోయి తన కష్టాలు చెప్పుకోవడం నేరం అయిపోయిందా ? ఇది చాలా తీవ్రమైన విషయం. సిగ్గుచేటు అయినవిషయం. దీనిమీద సమగ్రమైన విచారణ జరిపించండి. అతని గొర్రెలు 121 గాని, 120 గాని ఎన్ని అనేది విచారణ జరిపించండి. ఎన్. ఎఫ్. డి. ఎ. నుంచి యిచ్చిన తరువాత ఎన్ని పిల్లలు కలిగాయి. ఎంత వృద్ధి అయింది. ఇతర సాక్ష్యాలు కూడ తీసుకొని అతనికి ఇవ్వవలసిన గొర్రెలు యివ్వండి. నగదుగా అపహరించిన డబ్బును యిప్పించండి. అతను కాపలా కాసిన దానికి జీతం ఏదైతే ఉన్నదో అది యిప్పించండి. భవిష్యత్‌లో ఆలాంటిది జరగకుండా ఇటువంటి దుర్మార్గానికి తెరబడ్డటువంటి పోలీసు ఎవరైతే ఉన్నారో వారి మీద యాక్షన్ తీసుకోండి.

re : (2). Cheating of a shepherd of Thotigunta village, Ramayampet taluk, Medak district by one Sri Rajireddy and beating by the Police at Jai Praja Bhavan subsequently.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :- అధ్యక్షా, క్రొత్త విషయాలు ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. జిల్లా కంట్రోల్ సెల్‌లో కూడ ఈ సమస్య వచ్చినది. నేను మెంబర్‌గా ఉన్నాను. ఈ సమస్య రెండు సంవత్సరాల నుంచి వస్తు న్నది. చాల బలహీనవర్గాల వారు, ఆట్టడుగున ఉన్నటువంటి పేదవారు, అతనికి మెదక్ ఇండియన్ బ్యాంకు అప్పు యిప్పించారు. 121 గొఱ్ఱెలు యిప్పించారు. ఆయన గ్రామం తునిగండ్ల. ఆ ప్రక్కనే లక్ష్మీదేవి పల్లె వున్నది. అది నిజామాబాద్ జిల్లాలో దోమకుండి తాలూకాలో వున్నది. పరపతి యిప్పించిన గొఱ్ఱెలు తీసుకొని మేపేటందుకు లక్ష్మీదేవిపల్లె పోయారు. అక్కడ స్థానికంగా ఉన్న భూస్వామి రాజిరెడ్డిగారు తమ దగ్గర ఉన్న 30 గొఱ్ఱెలు కూడ ఈ గొల్లవానికి మేపమని అప్పజెప్పారు. ఆయన నెల, నెలా 15 రోజులు 30 గొఱ్ఱెలు, 121 గొఱ్ఱెలు మేపారు. చివరకు నేను వెడతాను 30 గొఱ్ఱెలు రెండు నెలలు కాపలా కాశాను కొన్ని పైసలు యిప్పించండి అని అడిగారు. అడిగిన పాపానికి 121 గొఱ్ఱెలు కాజేశారు. ఆ గ్రామం నుంచి వెళ్ళగొట్టేశారు. వెంటనే పోలీసు సబ్-యిన స్పెక్టర్‌కు వ్రాతపూర్వకంగా రిపోర్ట్ యిచ్చారు. స్థానికంగా వున్న పోలీసు సబ్-యిన స్పెక్టర్ ఈ అప్లికేషన్ అబద్ధమైన అప్లికేషన్ అని ఆయన రిపోర్ట్ వ్రాశారు సంగారెడ్డి వచ్చి జిల్లా కలెక్టరుకు, ఎస్. పి. గారికి యిచ్చారు. నేనే తీసుకు పోయి అప్లికేషన్ యిచ్చాను. ఈ విధంగా అన్యాయం జరిగింది అని చెప్పాను. కంట్రోల్ యింట్ సెల్‌కు కూడ పర్సనల్‌గా లెటర్ వ్రాశాను. దానిమీద యింతవరకు విచారణ లేదు. భర్యాలు లేవు. అది మాజీ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం. మాజీ ముఖ్య మంత్రి నియోజకవర్గంలో యింత అన్యాయం జరుగుతూ ఉంటే, యింత దౌర్జన్యం జరుగుతూ ఉంటే అడిగేవారు లేరు. విచారణ చేసేవారు లేరు. జై ప్రజా భవన్‌కు పోతే ఆయనను పట్టుకొన్నారు. కనీసం విచారణ చేసి భర్యాలు తీసుకొనే అధికారం పోలీసువారు రెండు గంటలు నిర్బంధించి విపరీతంగా దెబ్బలు కొట్టారు. ఆ దెబ్బలు నేను స్వయంగా చూశాను. ఇండివిడ్యుయల్ కేసు అని రెండుమార్లు రూలు 329 క్రింద యిస్తే కొట్టేశారు. మళ్ళీ పర్సనల్‌గా పోయి యిండివిడ్యుయల్ సమస్య కాదు. ఈనాడు పేదవర్గాల మీద బలహీనవర్గాల మీద భూస్వామ్య శక్తులు దాడిచేస్తున్న సమస్య అని చెప్పిన తరువాత అడ్మిట్ చేసుకొన్నారు. ఇప్పుడున్న చీఫ్ విజిలెన్స్ డైరక్టర్‌గారు విచారణ చేయించి ఒక అధికారిని పంపించి వాస్తవ విషయాలు తెలుసుకోవాలి. ఉన్నతమైన అధికారిని పంపించండి. విచారణ చేయించండి. 121 గొఱ్ఱెలు అపహరించిన రాజిరెడ్డిగార్లపై తర్యాలు తీసుకోవాలి. బ్యాంక్ నుంచి లోన్ యిప్పించాము. ఆ బ్యాంక్‌వారు వచ్చి క్రమశిక్షణా రాహిత్యం చేస్తున్నారు. తమరి ద్వారా వచ్చి వివిధ మర్యాదలకు [illegible]

re : (2) Cheating of shepherd of Thotigunta village, Ramayampet taluk. Medak district by one Sri Rajireddy and beating by the Police at Jai Praja Bhavan subsequently.

తున్నారు. ఈ చర్యల గురించి ప్రత్యేకమైన అధికారిని పంపించాలని ముఖ్యమంత్రి గారితో మనవిచేస్తున్నాను.

Sr. B. Machinder Rao :- Ramayampet is not the Prime Minister's Constituency.

శ్రీ బి. వెంకట్రామ్ :- రామాయంపేట ప్రైమ్ మినిస్టర్‌గారి నియోజకవర్గం కాదని వెంకయ్యనాయుడుగార్కి యిన్‌ఫర్మేషన్ యిస్తున్నారు

That point can be noted by Mr. Venkaiah Naidu.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :- నోటెడ్. దానిని విత్‌డ్రా చేసుకుంటున్నాను. ఇందిరాగాంధీ రాజ్యంలో అనేది డ్రూడ్ చేయండి.

శ్రీ బి. వెంకట్రామ్ :- గౌరవ సభ్యులు చాలసేపు చాల వివరాలు చెప్పారు. జైప్రజాభవన్‌కు వచ్చిన గొల్లవాడిని పోలీసులు కొట్టారనేది విషయం. ఎందుకు కొట్టారు? ఒక మాట మాత్రం మనవిచేస్తాను. నాకు అర్థం అయినంతవరకు మాజీ ముఖ్యమంత్రి గారు ఔదవారు ఎవరు వచ్చినా ఆయన అందరినీ రిసీవ్ చేసుకోవడం, వారికి తగిన సమాధానం యివ్వడం కూడ ఆయన చేస్తూ వచ్చేవారు. ఆయనలో కూడ పొరపాటు లేదు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వచ్చేటప్పుడు అనే విషయం కూడ గౌరవసభ్యులు చెప్పారు. ఆయన ఎప్పుడూ కూడ ఆలాంటి విషయాలలో పొరపాటు చేయలేదు. నేను కూడ అదే చెపుతున్నాను. నేను ఎవరు వచ్చినా కూడ తప్పకుండా వెంటనే వారు చెప్పినది వినడం జరుగుతుంది. అది ఎందుకు జరిగిందనే లోతుకు పోలేను. పోలీసులు కొట్టడరే అనే విషయం.

50 a.m. ఈ విషయంలో సమగ్రంగా ఎంక్వయిరీ చెయ్యడానికి ఏమీ ఇబ్బంది లేదు, అభ్యంతరం లేదు, గౌ. సభ్యులకు కూడా ఒకవైపు విషయం మాత్రమే తెలిసి వుండవచ్చు విఠల్ రెడ్డిగారు ఆ ప్రాంతం నుంది వచ్చారు కాబట్టి రెండు వైపులా వారికి తెలిసి వుండివచ్చు, మిగతా వారికి ఒకవైపు స్టోరీ మాత్రమే తెలిసి వుండవచ్చు, దీనిపై తప్పకుండా, వివరంగా ఎంక్వయిరీ చేస్తాము. ఎవరైనా పొరబాటు చేసి వుంటే తప్పకుండా. దానిపై చర్య తీసుకుంటాము, తగిన న్యాయం చేస్తామని మనవిజేస్తున్నాను. ఈ విషయంలో ఇంకా వివరాలు నేను యీ సమయంలో చెప్పడం అనవసరం...

re : (2) Cheating of a shepherd of Thotigunta village, Ramayampet taluk, Mdeak district by one Sri Rajireddy and beating by the Police at Jai Praja Bhavan subsequently.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- దీనికి మీ సమాధానం ఏమిటి ?

శ్రీ బి. వెంకట్రాం :- నా వద్ద వున్న సమాచారం ప్రకారం, యిది మరొక రకంగా వున్నది. I don't like to reveal that, because it will reflect upon the enquiry. I don't like to go into those details. I will enquire into the matter. వారు నాకు యిచ్చిన సమాచారాన్ని బట్టి-ఇతను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి లోన్‌తీసుకున్నాడు గొర్రెలు తీసుకున్నాడు. రాజారెడ్డి వద్దకు వెళ్లాడు అతని వద్ద జీతానికి వున్నాడు. అతని గొర్రెలు, ఇతని గొర్రెలు కలిపి చూడమన్నాడు. కొద్దిరోజులు పనిచేసి ఇతను చెప్పకుండా వెళ్ళిపోయాడు. మళ్ళీ రాజారెడ్డి వద్దకు వచ్చాడు కొన్నాళ్ళకు. ఆడిగితే నీ గొర్రెలు నువ్వు తీసుకోమన్నాడు రాజారెడ్డి అతని గొర్రెలను ఐడెంటిఫై చెయ్య మన్నాడు. మళ్ళీ వెళ్ళి ఆరునెలల వరకు అతను తిరిగి రాలేదు ఆరు నెలల తరువాత వచ్చినా, అతను గొర్రెలు ఐడెంటిఫై చెయ్యలేదని వారు చెబుతున్నారు. అందులను, ఆ డిటెయిల్స్ లోకి నేను వెళ్లడం లేదు. అతను మాజీ ముఖ్యమంత్రిగారివద్దకు వెళ్ళడం వాస్తవం. ఆయన వివరంగా యితను చెప్పినది వినడం వాస్తవం. బయటకు వెళ్ళిన తరువాత పోలీసులు కొట్టారని వారు చెబుతున్నారు. వారేమి చెప్పినా, వారు చెప్పిన సమాచారానికి తప్పకుండా విలువ యివ్వవలసిందే నేను తప్పకుండా ఈ విషయంలో ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఇప్పుడు అక్కడ గొర్రెలు వున్నాయా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అవన్ని చూపబడతాయి, షెపర్డ్స్ విషయంలో మీకువున్న ఆదుర్దా ప్రభుత్వానికి కూడా వుంది.

శ్రీ బి. వెంకట్రాం :- షెపర్డ్సుపై ఆదుర్దా వుండబట్టే బ్యాంకులద్వారా లోన్సు యిప్పించడం, గొర్రెలు యిప్పించడం జరిగింది. మామూలు పరిస్థితులలో గొర్రెల కాపర్లకు బ్యాంకువారు ఎప్పుడూ ఇవ్వలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పరుండా ఎంక్వయిరీ జరిపిస్తామన్నారు. సంతోషం. నేను చెప్పేది - ఇప్పుడు మేము ఒక ఆరోపణ చేశాము. నోటీసు ఇచ్చాము. దానికి వారు అవగా అనేగా ఒక రాజుగారు ఉన్నట్లుగా కథ చెబుతున్నారు. అట్లా అయితే యెట్లా ? ఆయన లోన్ తీసుకున్నాడు.

re : (2). Cheating of a shepherd of Thotigunta village, Ramayampet taluk. Medak district by one Sri Rajireddy and beating by the Police at Jai Praja Bhavan subsequently.

గొర్రెలు తీసుకున్నాడు, ఆయన గొర్రెలు ఈయన గొర్రెలు కలిపాడు, నీ గొర్రెలు నువ్వు తీసుకో అంటే ఆరు నెలల దాకా రాలేదుఅని చెబుతున్నారు. ఈ విషయమై హైదరాబాదు వరకు వచ్చిన వాడు తన గొర్రెలను తాను తీసుకోమంటే ఆరు నెలల వరకూ రాలేదని సమాధానం పంపితే ముఖ్యమంత్రిగారు యిలా నమ్ముతున్నారు ?

శ్రీ బి. వెంకట్రాం :- ఇక్కడవున్న సమాచారం ప్రకారం - రాజారెడ్డి నీ గొర్రెలు నువ్వు తీసికెళ్ళమని చెప్పాడని వుంది. అది నిజం కావచ్చు, కాకపోవచ్చు.

శ్రీ గొతు లచ్చన్న (సోమ్‌పేట) :- నేనుకూడా ఒక విషయం చెబుతాను. అది కూడా చిన్న తరవాత ముఖ్యమంత్రిగారు అన్నిటికి ఒకేసారి సమాధానం చెప్పవచ్చు వారు ఎంక్వయిరీ చెయిస్తామన్నారు. సంతోషం, నీ గొర్రెలు నువ్వు తీసికెళ్ల అని రాజారెడ్డి అంటే ఇతను ఆరు నెలలవరకు వెళ్లలేదన్నట్లుగా వుంది వారి సమాధానం. రాజారెడ్డి రూ. 800 లు, 121 గొర్రెలు తీసుకున్నాడని వుంది. అది, దాని విలువ వారి నుండి వసూలు చెయ్యడం ఒకటి, వసూలు చేసి, ఆ సెంట్రల్ బ్యాంకు అప్పు నివారణ చెయ్యాలి. లోన్ తీసుకుని గొర్రెలు కొన్నాను. మేపుకోడానికి దొరవద్ద వున్నానని ఆతనే చెబుతున్నాడు. రాజారెడ్డి ఆతన్ని మోసం చేసినట్లు రుజువైతే ఆతనిపై చీటింగు కేసు పెడతారా ? 'మీరు ఆతన్ని పోలీసు వారు కొట్టారని అంటున్నారు. మీ మాటలకు విలువ యివ్వవలసిందే, కొట్టారో లేదో విచారణ చేయిస్తాం అంటున్నారు ముఖ్యమంత్రిగారు. పోలీసు వారు ఈ విషయంలో హై హాండెడ్‌గా బిహేవ్ చేసింది, లేనిదీ కూడా ఎంక్వయిరీ జరపాలి. కనీసం ఈ కంప్లైయింట్ పెట్టుకున్న వారికి నోటీసు యిచ్చి, ఎంక్వయిరీ జరిపిస్తే ఆయన రుజువు చేసుకుంటాడు. డిపార్ట్‌మెంటల్‌గా ఎక్స్‌పార్టీ ఎంక్వయిరీ జరిపించి - ఏంక్వయిరీ జరిపించాము. దేర్ ఈజ్ నో కేస్ - అని తీర్పుయిచ్చే పాతపద్ధతి కాకుండా, కంప్లైయింట్ యిచ్చిన వారికి నోటీసు యిచ్చి, రుజువు చేసుకోడానికి అవకాశం ఇచ్చే విధంగా ఎంక్వయిరీ కండక్ట్ చేస్తారా ?

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి : అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తాను. ఆరు నెలల వరకు అతను గొర్రెలను తీసుకు పొమ్మన్నా రాలేదన్నట్లుగా ముఖ్యమంత్రిగారు తమ సమాధానం చదువుతున్నారు. ఆ సమాధానం తప్పు. మళ్ళి విచారణ జరిపిస్తామన్నారు ముఖ్యమంత్రిగారు, అందుకు వారికి నా ధన్యవాదాలు ఇస్తే, ఆ విధంగా ఎంక్వయిరీ జరపడానికి ఒక ఉన్నత అధికారిని పంపించి

re : (3) Indefinite fast by the lecturers of Polytechnic colleges

లని నేను కోరుతున్నాను. ఇది ఎందుకు చెబుతున్నానంటే-ఇంతకు ముందు విచారణ జరిపిన వారు నిజామాబాద్ యస్.పి. గారు. వారు తప్పుడు రిపోర్టు యిచ్చారు. అందు వలన; ఉన్నత అధికారిని పంపించండి. వారికి గొర్రెలు తిరిగి ఇప్పించండి.

శ్రీ బి. వెంకట్రాం: నేను చెప్పేది వినే ఓపిక లేకపోతే చాలా కష్టమవుతుంది. నేను ఒక విషయం మనవిచేస్తున్నాను - వెంకయ్యనాయుడుగారు ఒక సూచన కూడా చేశారు. ముఖ్యమంత్రి తన ఇంటికి వచ్చే వారిని జాగ్రత్తగా చూడమని, తప్పకుండా అలాగే చూస్తాము. దొంగలు వస్తూ వుంటారు. దొరలు వస్తూ వుంటారు, ఎవరిని ఎట్లా చూడాలో అట్లాగే చూస్తామని మనవిచేస్తున్నాను. నేను గొప్పలు చెప్పడం కాదు-ఇటీవల పత్రికలలో కూడా మీరు చూసి వుంటారు కర్నూలు నుంచి ఒక వికలాంగుడు వస్తే అతనికి వారం రోజుల్లోనే ఒక సైకిల్ షాపు పెట్టుకోవడానికి అవకాశం కలిగించడం జరిగింది. అలాగే, ఒక ట్రైబిల్ వచ్చినప్పుడు భూస్వామి ఇబ్బంది పెడుతున్నాడంటే ఒక వారం రోజుల్లోనే అతని ప్రాబ్లం కూడా సాల్వ్ చెయ్యడం జరిగింది. ఇటువంటి విషయంలో ఎవ్వరూ వెనకాడేది లేదు. ఒక గొర్రెల కాపరి విషయంలో, అతను బాగుపడాలనే వుద్దేశ్యంతో ప్రభుత్వం అతనికి లోన్ యిప్పించి, సహాయం చేసింది. ఆ తరువాత అతనికి అన్యాయం జరిగింది అన్నప్పుడు తప్పకుండా దానిపై విచారణ జరిపిస్తామని మనవిచేస్తున్నాను. ఉన్నతాధికారా, కాదా? అనేది కాదు, ఎవరైతే న్యాయంగా విచారణ చేస్తారని అనుకుంటామో వారిని పంపిస్తాము. నోటీసు-329 క్రింద - కాంపెన్సేషన్ గురించి లచ్చన్నగారు అడిగారు - ఈ విషయంలో, యీ సందర్భంలో నేనేమీ ఎస్యూరెన్స్ ఇవ్వకూడదు. ఎంక్వయిరీ తరువాత తగిన న్యాయం తప్పకుండా చేస్తాము. ఇప్పుడు ఆ గొర్రెలు అమ్మేశాడని రిపోర్టు వుంది. ఎంతవరకు అది కరెక్టు అనేది ఎంక్వయిరీ తరువాత మనకు తెలుస్తుంది. అవసరమైతే విచారణ రిపోర్టు సభ ముందు వుంచడానికి నాకు అభ్యంతరం లేదు. ఈ విషయంలో విచారణ జరిపించి, న్యాయం చేకూర్చడానికి తప్పక ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

re :- (8) Indefinite fast by the lecturers of Polytechnic colleges. 11-00 a.m.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- నేను ఎక్కువగా చెప్పను. ఇదివరలో భవనం వెంకట్రామరెడ్డిగారు, కేశవరావుగారు, ప్రభాకరరెడ్డిగారు, హయగ్రీవాచారిగారు పాలీటెక్నిక్ కళాశాలల లెక్చరర్ల డిమాండ్లకు సంబంధించి ఒక అంగీకారానికి వచ్చినట్లు గత సంవత్సరం మే నెలలో తెలియజేసారు. ఆ ఒప్పందాన్ని అమలు చేయనందున వాళ్లు నిరాహారదీక్ష చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం జోక్యం చేసుకుని చర్చలు జరిపి, ఒప్పందాన్ని అమలుజేసి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని కోరుతున్నాను.

re : (4) Irregularities in the conducting Medical Examinations in the Osmania University.

శ్రీ టి. హయగ్రీవాచారి :- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్య ఉపాధ్యాయ సంఘంవారు ప్రభుత్వ పాలి-టెక్నిక్‌లలోని డిమాన్‌స్ట్రేటర్లు, అసిస్టెంటు లెక్చరర్ల ఉద్యోగాలను రద్దుచేసి వాటికి బదులుగా లెక్చరర్ల ఉద్యోగాలను మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా సబార్డినేటు సర్వీసులోని కొన్ని ఉద్యోగ వర్గాలను ఏకీకృతం చేయడానికి సంబంధించి 1981 మే నెల 6, 8 తేదీలలో కుదిరిన ఒప్పందాన్ని అమలుచేయడానికి సూత్రప్రాయంగా నిర్ణయించడమైంది. ఉపాధ్యాయులు తలపెట్టిన నిరవధిక నిరాహారదీక్ష 24-9-1982వ తేదీన విరమించారు. ఒప్పందానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలో జారీ చేయబడుతాయి.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : ఒప్పందాన్ని అమలు చేయాలని వారి ఆందోళన. ఉత్తరువులు జారీచేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారు ? మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటి ?

శ్రీ టి. హయగ్రీవాచారి : 15 ఏప్రిలు లోపల జివో ఇస్యూ చేస్తామని చెప్పాం. ఆ విధంగా ఇస్యూ అవుతుంది.

re :- (4) Irregularities in the conducting Medical Examinations in the Osmania University.

శ్రీ పి. జనార్దన రెడ్డి (కమలాపూర్) : ఈ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పడిపోవడానికి పరీక్షల నిర్వహణ విధానం ఒక కారణం. మొన్ననే ఎన్.ఎన్.సి. పరీక్షా పత్రం ఒకటి పత్రికలలో బైటకు వచ్చింది. అట్లాగే ఇంటర్మీడియటువి. మెడికల్ ఎగ్జామినేషన్సుకు సంబంధించి కూడా థియరీ పేపర్లు బైటకు వస్తాయేమో. ప్రాక్టికల్స్ జరుగుతున్న సందర్భంలో ప్రొఫెసర్లకు విపరీతంగా టెలిఫోను కాల్స్ రావడం, ప్రెషర్స్ రావడం జరుగుతోంది. దీనిపై స్టూడెంట్సు ఎసోసియేషన్సు పిటిషన్లు పెట్టడంకూడా జరిగింది. ఈ దేశంలో ఏ పరీక్షలు సరిగా జరగడం లేదు. మెడికల్ స్టూడెంట్సును ప్రశ్నలు అడిగే సందర్భంలో ఎటువంటి ప్రశ్నలు అడుగుతున్నారంటే—

Who is Gabbar Singh ? Whether he is a hero or a villian? Who is Hippie ? Whether hippies are more in Eastern countries or Western countries ? What are the Eastern countries and Western countries ?

re : (4) Irregularities in the conducting Medical Examinations in the Osmania University.

ఇవి ఐదవ సంవత్సరం విద్యార్థిని అడిగేవి. డబ్బు ఇచ్చిన కాండిడేట్సుకు ఇటువంటి ప్రశ్నలు వేసి పంపివేస్తారు. కాపిటలిస్టు సిద్ధాంతం మీద జరుగుతున్నాయి పరీక్షలు. రెండు మూతు లక్షల రూపాయిలకు ఎడ్మిషన్లు ఇప్పిస్తున్నారు ఇందిరాగాంధీ ప్రభుత్వంలో. పరీక్షలు ఎట్లా ఉంటున్నాయంటే ఇంటర్మీడియటు నుంచి రవ సంవత్సరం వరకు మెరిటోరియస్ స్టూడెంట్సు ఫెయిల్ అవుతున్నారు. పరీక్షలలో అక్రమాలు జరుగుతున్నట్లు వైద్య విద్యార్థుల ఆరోపణలు పత్రికలలో వచ్చాయి. ఒక ప్రొఫెసరు ఈ పరీక్షలు నేను జరుపలేను, వచ్చే సంవ్సరం దీనికి రాజీనామా చేస్తాను అని పత్రికల వారితో చెప్పినట్లు వచ్చింది. మంత్రిగారు పెద్ద మనిషి, వారికి కష్టం కలిగించడం నా ఉద్దేశం కాదు కాని ఇటువంటివి జరుగకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : గబ్బర్ సింగు ఎవరో విద్యార్థులకు తెలియదు, మీకూ మాకూ తెలియదు, మంత్రి గారు తెలియచేస్తారా? ఇటుపంటి చెత్త ప్రశ్నలు ఎందుకు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : శాసన సభకు ఇంకా ముఖ్యమైనవి ఉన్నాయి. ఇటువంటి చెత్త విషయాలు శాసన సభలో చెప్పకుండా పోతే మంచింది.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు : చెత్త విషయాలు బైటకు రావడానికే మనం ఉన్నది ఇక్కడ.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వికల్ రెడ్డి గారు గొర్రెలవాళ్ళ మీద 45 నిమిషాలు తీసుకున్నారు

Sri M Venkaiah Naidu : It shows his concern for the common man, for the poorest among the poor.

Sri A Madan Mohan : Nc irregularities in the conduct of M.B.B.S (Final) Examintions which commenced from 8. 2. 1982 have been brought to the notice of the Osmania University or Government and there is no report of such irregularities either from the Chief. Superintendent or from the Examiners. The results of the Examination have not been Published.

శ్రీ ఎ. మదనమోహన్ : కొంతమంది విద్యార్థులు ఫెయిలైనామని ప్రత్యేకంగా ఎగ్జామినర్సు యొడల మిస్‌కండక్ట్ చేసినట్లు తెలిసింది. అట్లా వార్తలు ఏమీటంటే- ప్రిన్సిపాల్ వద్దకు పోయి చొక్కా పట్టుకొని చింపిన మాట ఇప్పుడే తెలిపింది. ఈ

re:- Message received from
the Chairman of Legislative Council

తీరుగా విద్యార్థులు అధికారాలు తమ చేతిలో చిక్కించుకొని చేస్తున్నారంటే ఏ వ్యవస్థలో ఐనప్పటికి దీనిని టాలరేట్ చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా అవినీతి ఉంటే నా దృష్టికి తెస్తే చర్య తీసుకోడానికి వెనుకాడేది లేదు. కాని ఈ విధంగా అసభ్యంగా ప్రొఫెసర్ల యెడల ప్రవర్తిస్తే ఫెయిల్ చేసారని శారీరక బలం ప్రయోగిస్తే పెద్దలైన ప్రొఫెసర్లయెడల ఎటువంటి గౌరవం లేకుండా వ్యవహరిస్తే అట్టి విద్యార్థులను డిపార్టుమెంటు కాని ప్రభుత్వం కాని మన్నించదు. ప్రొఫెసర్ల పొరపాట్లు ఉంటే నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకుంటాం. ఇటువంటి అల్లరి మూకలను ప్రోత్సహించ వద్దనిప్రతిపక్షం వారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : ఎవరు ఎవరి బొక్కా పట్టుకున్నారో మాకు తెలియదు. పేపరులో పడిన వార్త ప్రకారం గౌరవనీయులైన మదనమోహన్ గారి పార్టీ నాయకులు, కేంద్ర మంత్రి అయిన శివశంకర్ గారి కుమారుడు దీనికి నాయకత్వం వహించినట్లు తెలుస్తున్నది. వాళ్ళకి వాళ్ళు ఇవ్వదలచుకున్న సలహా ఇవ్వవచ్చును. I never mentioned about the students. I am not supporting them also. We are trying to bring out certsin irregularities. You make an enquiry and set right things.

ప్రతిపక్షం వారు బాధ్యతరహితంగా విద్యార్థులు ఏమి చేసినప్పటికి సపోర్ట్ చేస్తామనే అపవాదు వేయవద్దు. మాకు అటువంటి ఉద్దేశం లేదు. ఎవరైనా ఉంటే వారి పక్షంలో ఉన్నారు. వారి సంగతి వారు చూసుకోవాలని చెబుతున్నాను.

శ్రీ ఎ. మదనమోహన్ :- గౌరవ సభ్యులను నేను అభినందిస్తున్నాను.

ANNOUNCEMENT

Re : Message Received from the Chairman
Legislative Council.

Mr.Deputy Speaker:- I received a message from the Chairman, Andhra Pradesh Legislative Council and the same is as follows:

"In accordance wtth Rule 145 (5) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Predesh Legislative Council, I return herewith a copy of the Andhra Pradesh Appropriation Bill, 1982 (L. A. Bill No. 5 of 1982) which was passed by the Andhra Pradesh Legislative Assambly at its sitting held on 29th March, 1982 and transmitted to Legislative Council for its recommendation, duly

re : Message received from the
Chairman Legislative Council.

signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the Said Bill.

Yours faithfully,
(Sd.) Chairman,
Andhra Pradesh Legislative Council.

BUSINESS OF THE HOUSE

11.00 a.m.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఇక్కడ సిమెంటు కుంభకోణము పైన చర్చ జరిగింది. మాకు పైల్స్ చూపిస్తామని ముఖ్యమంత్రిగారు అన్న ప్రకారము పైల్సు చూపించారు. మా అభిప్రాయాన్ని ఈ సభలో ప్రస్తావించకముందు ఒక సమావేశాన్ని వారు ఏర్పాటు చేస్తామన్నారు. మాట్లాడుకొన్న తరువాత ప్రకటన చేస్తామని అన్నారు. సమావేశాలు ముగియబోతున్నాయి. కాబట్టి ఆలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు యిక్కడ వున్నారు కాబట్టి వారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. దానిని వారు చెబితే మంచిది.

శ్రీ బి. వెంకట్రామ్ :- ముందు వారు కలవాలనా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- మా అభిప్రాయాన్ని చెప్పాము.

శ్రీ బి. వెంకట్రామ్ :- సుందరయ్యగారు ఒక అరగంట ముందు నన్ను కలిసి వారందరూ సమావేశమవుతారని చెప్పారు. ముందు వారు సమావేశమై మాట్లాడుకొనడము అయిన తరువాత మాట్లాడుదాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఎప్పుడు కూర్చొని మాట్లాడుదామని అడుగుతున్నాను.

Sri B. Venkataram : What about our work here ? I have so many notices to be answered here.

Sri M. Venkaiah Naidu : After your notices here, the Chief Minister might invite us.

Sri B. Venkataram : Sir, this need not be mentioned here. Soon after my work is over, they might meet me. After that, even tomorrow, I can tell the action we intend to take.

వారు కలవాలని అంటే అగాను—

శ్రీ ఎం. వెంకయ్య :- 11 గంటలకు గాని, 12 గంటలకు గాని మాకు వీలునుబట్టి అవతల వారము నిర్ణయించుకోవచ్చు.

re : Short supply of water to irrigate the lands in Mahaboobnagar District under the Rajoli Banda Diversion Scheme.

Sri B. Venkataram :- That they can personally discuss. It need not be spoken here like this. Let us maintain some propriety about it.

Mr. Deputy Speaker:- We shall now take up the Calling Attention matters.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE :

re : Short supply of water to irrigate the lands in Mahaboobnagar District under the Rajoli Banda Diversion Scheme.

శ్రీ బి. వెంకట్రాం :- రాజోలిబండ మళ్లింపు పథకం 1958-లో పూర్తి అయింది. తుంగభద్ర నదిపైన కర్నాటక రాష్ట్రిమందలి రాజోలిగ్రామం వద్ద 2690 అడుగుల ఆనకట్ట కట్టివున్నారు. ఈ ఆనకట్ట ఎడమవైపు నుండి 89 మైళ్ళ పొడవుగల కాలువ పారుతున్నది. ఈ కాలువ, కర్నాటక రాష్ట్రంలో 5879 ఎకరాలకు, మహబూబ్ నగర్‌జిల్లా గద్వాల ఆలంపురం తాలూకాలోను కర్నూలు జిల్లా కర్నూలు తాలూకాలోను కొన్ని గ్రామాలకు మొత్తం మీద 87,500 ఎకరాలకు పారుదల ఆవుతున్నది. రాష్ట్రాల పునర్, విభజనానంతరం, పోస్ట్ వర్క్స్, ప్రధాన కాలువ మొదట 2642 మైళ్లు, 1 నుండి 12 వరకు గల పంపిణీ కాలువలు కర్నాటక రాష్ట్రానికి వెళ్లాయి. ప్రధాన కాలువ మిగిలిన భాగం, 12-ఎ నుండి 81/40 వరకు పంపిణీ కాలువలు మన రాష్ట్రానికి వచ్చాయి. మన రాష్ట్రంలో 87,428 ఎకరాలకు ఈ క్రింది రీతిగా పారుదల ఆవాలని ప్రతిపాదించారు.

మాగాణి	35,127.00 ఎకరాలు
ఆరుతడి	47,769.00 ఎకరాలు

ఏఁాది పొడుగున పారుదల 4,602.00

ఇప్పటి వరకు సగటున 54,500 ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చింది.

re: Short supply of water to irrigate the lands in Mahaboobnagar District under the Rajoli Banda Diversion Scheme.

ప్రధాన కాలువ 7-00 అడుగుల ఎఫ్ ఎస్. డి. డిశ్రైనుతో 1090-00 వద్ద ఆనకట్ట తయపులవద్ద ప్రధాన తూముల వద్ద 850 క్యూసెక్కులు నీరు విడుదల కావలసి వున్నది. కాగా దాదాపు 852 క్యూసెక్కులు మాత్రమే పారుతున్నది. 850 క్యూసెక్కులు పారడానికి ప్రధాన కాలువ ప్రవాహపు లోతు 8.8 అడుగులు ఉండాలి. దీన్ని సాధించడం అసంభవం. కర్నాటక రాష్ట్రంలోని హెడ్‌వర్క్‌కు అధిపతిగా వున్న గిల్జెన్‌గుర్ లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి వెళ్ళి, కర్నాటక ప్రభుత్వం నెలకొల్పిన గెజీంవద్ద నీటి మట్టం కొలతలను మన యింజనీర్లు తీసుకున్నారు. కర్నాటక భూభాగంలోని కాలువలో సైఫన్ వద్ద హెడ్‌లేనట్లు కనుగొన్నారు. మన రాష్ట్ర సరిహద్దుల్లో తక్కువ సరఫరా జరగడానికి ఇది కూడ ఒక కారణం. అంచనా చేసిన విడుదలకు, వాస్తవంగా అవుతున్న విడుదలకు వ్యత్యాసం వుంది. దీని కారణంగా మన సరిహద్దులోని విడుదలల్లో తరుగుదల వున్నది. ఫలితంగా ఆలస్యంగా నాట్లు వేయడం, చిట్టచివరి పొలాలకు సరఫరాలు తగ్గుతున్నది. 1980 లో ఆంధ్రప్రదేశ్, కర్నాటక ఇంజనీర్లు ప్రధాన తూముల వద్ద జరిగిన ఉమ్మడి తనిఖీలో, ఆనకట్ట తలుపు ఎత్తును పెంచడం ద్వారా రెగ్యులేటరు ముందు భాగాన 0.80 ను-డి 1.00 రకు హెడ్‌ను ఎత్తు పెంచడం అవసరమని భావించారు. ఇందువల్ల అయ్యే ఖర్చును ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక ప్రభుత్వాలు భరించాల్సి వుంటుంది. 1980 లో, కర్నాటక ప్రాంతంలో 5879 ఎకరాలు సాగుకావలసి వుండగా మొత్తం 7 వేల ఎకరాలు సాగు అయి నివేదించబడింది కర్నాటక రాష్ట్రమందలి రాజోలిబండ మళ్ళింపు పథకం వ్యవస్థ నిర్వహణను ఆ రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నది. మన వాటా విరాళాన్ని ఆ రాష్ట్రానికి జమకడుతున్నాం. రెండు రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్ల స్థాయిలో చర్యలు జరిగాయి. ఆ సందర్భంగా కొన్ని అభివృద్ధి పనులు సూచించబడ్డాయి. ఈ పథకానికి చెందిన మన భూభాగంలోని కొన్ని పనుల్ని చేపట్టాల్సివుంది. ఇందుకోసం రూ. 2కోటి లక్షల అంచనా వేశారు. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ పనులకు నిధి కొంత ప్రధాన ఆటుంకంగా తయారయింది. అయినప్పటికీ, ఈ పనులు నిర్వహించే నిమిత్తం నిధులు సంపాదించడానికి కృషిచేస్తున్నాము.

40వ డిస్ట్రిబ్యూటరీలోని ఆ-ఎ సబ్ డిస్ట్రిబ్యూటరీ క్రింద గల ఒక శ్రేతు గద్వా లంతో వున్న ప్రాంతమును, జూరాల ప్రాజెక్టు నీళ్ళకు చెందివ్వ మహబూబ్‌నగర్ ఇంజనీయరు, రాజోలి బండ మళ్ళింపు పథకానికి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును చెలి

re : Short supply of water to irrigate the lands in Mahaboobnagar District under the Rajoli Banda Diversion Scheme.

గ్రాం ఇచ్చి, నిరాహారదీక్ష చేశారు. 5-ఏ సబ్ డిస్ట్రిబ్యూటరీ లోనికి నీరు వదిలిన తరువాత 2 రోజులకు ఆ దీక్షను మాన్పించారు. మరే విధమైన నిరాహారదీక్ష ఈ రాత్రి దృష్టికి రాలేదు.

పోలీసు, రెవెన్యూ అధికార్ల సహాయంతో వంతులవారి విధానాన్ని పెట్టించడం ద్వారా ఇప్పుడు చిట్టచివరి మాగాణికి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పథకం ప్రాంతంలో పరిస్థితి ప్రశాంతంగా అదుపులో వుంది.

పైన వివరించిన పరిస్థితుల దృష్ట్యా, మన ప్రభుత్వం ఈ విషయాన్ని చేపట్టి ఈ వ్యవస్థ కట్టుదిట్టంగా పనిచేసేటట్లు చూడడానికి చర్య తీసుకొంటున్నారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :- ఈ ప్రాజెక్టుక్రింద వున్న రైతుల అవస్థ చాల దయనీయముగా వుంది. దీనిక్రింద 87500 ఎకరాల ఆయకట్టు వుండే 50,000 ఎకరాలకు నీరు సరఫరా అవుతున్నది. దాదాపు 37,500 ఎకరాల ఆయకట్టుకు నీటి సరఫరా లేక వ్యర్థముగా పడి వుంది. బోర్డరులో గేజ్ మెయింటెయిన్ చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు అన్నారు. 50,000 ఎకరాలకు నీటి సరఫరా కూడ చాల అధ్వాన్నముగా వుంది. 1980 లో నేను ఒక కాల్ అటెన్షన్ యిచ్చాను. అప్పుడు ఏ పరిస్థితి వున్నదో యిప్పుడూ అదే పరిస్థితి వుంది. అప్పుడు బాగారెడ్డిగారు మేజర్ యిర్రిగేషన్ మంత్రిగా వున్నారు. వారు ఒక అస్యూరెన్సును కూడ యివ్వడం జరిగింది. క్రెస్ట్ ఒక అడుగు రెయిజ్ చేస్తామన్నారు. కెనాల్స్ స్ట్రెంథెన్ చేస్తామని అన్నారు. హెడ్‌వర్క్స్ కర్నాటక కంట్రోల్‌లో వుండడమువల్ల వారు సరిగా కో ఆపరేట్ చేయుడములేదని, తుంగభద్ర బోర్డు మాదిరి ఇండిపెండెంటు ఏజన్సీకి అప్పగించడము మంచిదని నిర్ణయం తీసుకొవడం జరిగింది. పరిస్థితిలో మార్పు లేదు. ఆంధ్రప్రదేశ్-కర్నాటక రైతులు నీరు ఆందక తల పగులకొట్టుకొంటున్నారు; ఈ పరిస్థితినుంచి ఆక్కడి రైతులను కాపాడాలి. వ్యర్థముగా వున్న 37,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందివ్వడమే కాకుండా వున్న అయకట్టు 50 వేల ఎకరాలకు నీరు సక్రమముగా యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వుంది. మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌ముందు నిరాహారదీక్ష చేస్తున్నారు. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్ :- వారు చెప్పినట్లుగా హెడ్ ఒక అడుగు పెంచవలసిన అవసరము వుంది. కాలువలు మరమ్మత్తు చేసి తగిన విధంగా, సక్రమముగా నీ

re : Acute Problem of Drinking Water in Twin Cities

అందేలా చేయవలసిన అవసరము వుంది. కర్నాటక ప్రాంతములో ఎక్కువ వుంది. 6900 ఎకరాం ఆయకట్టు వారికి వుంది వారికి వున్న సౌకర్యంవలన 7000 ఎకరాం ఆయకట్టువరకు సేద్యము చేస్తున్నారు. సైఫన్ హెడ్ విషయములోను, అనకట్ట ఎత్తు పెంచడములోను చర్య తీసుకొనవ సిన అవసరం వున్నది. ఇన్వెస్టిగేట్ చేయడం జరిగింది. 2.86 కోట్ల ఖర్చుతో పూర్తిచేయాలనే ఉద్దేశ్యము వుంది. నిధుల కొరతవలన జరగలేదు. వైతుల సౌకర్యాన్ని మనస్సులో పెట్టుకొని తగిన చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

2. ACUTE PROBLEM OF DRINKING WATER IN TWIN CITIES

Minister for Municipal Administration

(Smt. B. Sarojini Pulla Reddy):-

At present the supply of water to twin cities is a little over 60 Million Gallons per day excluding the water supply to Industries. This works out to 24 gallons per head per day as against 40 gallons for a city like Hyderabad. The per capita supply of water is less in certain localities. To augment this, reservoirs are under construction to improve pressures which will increase the quantity of water.

2. At present twenty service reserviors are taken up for construction. Simultaneously, old pipelines are being replaced by new pipes of a larger diameter.

3. A programme of installing boosters has been taken up to improve pressures. Eighteen boosters have been installed.

4. Where there is no pipe system, water is being supplied through 16 tankers. Besides, there are about 900 bores which are in use. Due to depletion of ground water, certain bores drilled in 1973, are not working The Public Health and Municipal Engineering Department has set up a separate [redacted] maintenance of bores.

5. In case of break down, people can send their complaints o the nearest service reservior. Centralised complaint cells have been set up one at Narayanaguda and the other at Marredpally. pecially for summer. In case of interruption of power supply the

re : Acute Problem of Drinking Water in Twiu Cities

officials of the Electricity Board are responding to the request of the Public Health and Municipal Engineering Department for restoration of supply promptly. At Pattancheru, the Electricity Board has set up two boosters at my request. Due to this, the supply on the Manjira System has improved. There is no acute shortage of water anywhere in the twin cities. If any instance is brought to notice of the public Health and Municipal Engineering Department, the same will be attended to promptly.

6. The public Health and Municipal Engineering Department, has already taken up Manjira phase III for execution. Besides, major sources like Krishna and Godavari are proposed to be tapped and investigation has already been taken up.

7. In all localities, Government have sanctioned public stand posts. During the last three years, 750 public stand Posts have already been erected.

8. As the Honourable Members are aware, the Municipal Corporation of Hyderabad, Hyderabad Water Works and Electricity Board have taken up a massive programme for improving slums. Arrangements have been made for supply of water to 130 slums out of 450 slums. water will be released to these slums in the next few days. There will be no dearth of water in the slums.

Sir, I hall-mention that in few of slums of Sri Amanullah Khan's constituency, these have been taken up.

1. Gopal Krishna Temple—completed.
2. Kanchanbagh —completed
3. Bandla Guda —in progress
4. Fatima Owaisi Nagar —in progress
5. Hafiz Baba Nagar —in progress.

re : Acute Problem of Drinking Water in Twin Citees

شری امان اللہ خان۔ ابھی محترمہ نے کہا ہے کہ (۶۰) ملین گیالن پانی حیدرآباد کو سپلائی کیا جارہا ہے۔ اور فی کس (۲۴) گیالن پانی مل رہا ہے۔ یہ بات غلط ہے۔ آپ کو معلوم ہونا چاہیئے کہ لوگوں کو ۶۔۶ میل سے پانی لانا پڑرہا ہے۔ آپ نے یہ بھی کہا تھا کہ (۱۶) ٹینکرس کے ذریعہ پانی سپلائی کیا جارہا ہے۔ یہ (۱۶) ٹینکرس کافی نہیں ہوسکتے۔ جو پبلک نل ہیں۔ ان میں پانی آنے کا سوال ہی پیدا نہیں ہوتا۔ ۲۴ گھنٹوں میں (۵) منٹ ہی پانی دیا جاتا ہے۔ جو بورویلس لگائے گئے ہیں۔ ان میں ایک بورویل بھی کام نہیں کررہا ہے۔ میری کانسٹی ٹیونسی کے تعلق سے آپ نے جو کہا۔ مغل پورہ ریزروائرس اور بارکس ریزروائر تیار کئے گئے ہیں۔ یہ ریزروائرس شروع ہی نہیں کئے گئے ہیں۔ ایک سال پہلے سے یہ کاروائی چل رہی ہے۔ اور یہ لانگ رینج معاملہ ہے۔ پانی کے مسئلہ کو حل کرنے کے لئے جنگی بنیادوں پر کام کرنا چاہیئے۔ یہ جو کہا گیا کہ (۹۰۰) بورویلس لگائے گئے ہیں غلط ہے۔ ۵۰۰ بورویلس لگائے گئے ہیں اور ان میں سے ایک بورویل بھی کام نہیں کررہا ہے۔ آپ ہاوز کو مس گائیڈ کررہے ہیں۔

شریمتی بی سروجنی پلا ریڈی۔ میں خواب میں بھی۔ ہاوز کو مس گائیڈ کرنے کا خیال نہیں کرسکتی۔ مجھے یہ معلوم ہے کہ پانی کی قلت ہے۔ فی کس (۲۴) گیالن پانی کے حساب سے پانی سپلائی کیا جارہا ہے۔ لیکن بعض مقامات پر مشکلات ہیں لیکن آپ کی کانسی ٹیونسی میں تو پانی کافی سپلائی ہورہا ہے۔ البتہ سلس کے مقامات پر پانی کی قلت ہے۔ لیکن جہاں تک ہوسکے پانی کی سپلائی کی کوشش کیجارہی ہے

شری امان اللہ خان۔ آپ لانگ رینج پروگرام کی بات کہہ رہے

re : Acute Problem of Drinking Water in Twin Citees

ہیں ۔ کہ ایک ایک کانسٹی ٹیونسی میں (۵۰) (۵۰) بورویلس لگائے جائینگے لیکن بعد میں کہینگے کہ بجٹ نہیں ہے ۔ چیف منسٹر صاحب یہاں موجود ہے اگر وہ اعلان کردیں کہ دونوں شہروں میں بورویلس لگانے کے لئے رقم دیجائیگی تو مناسب ہوگا ۔ آپ نے کمپلنٹ سل گوشہ محل سے نکال کر نارائن گوڑہ منتقل کردیا ۔ اس میں بلاوجہ ایک لاکھ روپیہ خرچ ہوگیا ۔ . . . . . .

شری بی سروجنی پلا ریڈی جس مقام کے تعلق سے بھی آپ کو شکایت ہیں آپ سے ساتھ چلنے کے لئے تیار ہوں ۔

شری امان اللہ خان : چیف منسٹر صاحب یہاں پر ہی موجود ہیں آپ ان سے کہہ سکتے ہیں ۔

شری بی ۔ سروجنی پلا ریڈی ۔ یہ ٹھیک ہے کہ سٹی میں پانی کا اچھا انتظام ہونا چاہیئے لیکن ایک دم ہر کانسٹی ٹیونسی میں (۵۰) بورویلس لگانے کے لئے کروڑوں روپیہ درکار ہونگے ۔ اتنا پیسہ کہاں سے لائینگے ۔

شری امان اللہ خان ۔ یہ پینے کے پانی کا مسئلہ ہے آپ پانی سپلائی نہیں کرینگے تو بہت مشکل ہوجائیگی ۔

re : Acuth Problem of
Drinking Water in
Twin Cities.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి : అధ్యక్షా, అమానుల్లాఖాన్‌గారు చెప్పింది నిజమే. అందులో సత్యం వుంది. సిటీలో యిబ్బంది వుంది.

మిస్టరు డిప్యూటీ స్పీకరు : ఆ న్సిటిలో సత్యం వుంది. నీటి ఎద్దడి వుంది. వాకౌటింగు మీద చేయాలి.

(Sri G. K. Samara Simha Reddy rose up)

Mr. Deputy Speaker:- I cannot permit the Chief Minister to answer your question.

Smt. B. Sarojini Pulla Reddy:- Hon-member Sri S. Narasimha Reddy is getting the maximum benefit.

(Interruptions)

Mr. Deputy Speaker:- There should be proper method in the House.

శ్రీ వి. వెంకటరామ్ : అధ్యక్షా, ఒకరు లేచినప్పుడు మరొకరు లేచి మాట్లాడుతూ వుంటే మాచేవారు ఏమి అనుకుంటారనే విషయం అర్థం చేసుకోవాలి. ఒక గౌరవ సభ్యులు మాట్లాడుతూ వుంటే ఆయన చెప్పేది అర్థం కాదు, వినపడదు, విన పడకపోతే సరిగా సమాధానం చెప్పలేరు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు: నోటీసు మీద సంతకం చేసినవారందరూ మాట్లాడు తామంటారు.

శ్రీ వి. వెంకటరామ్: ఈవన్ టెన్, ఒకరి తరువాత ఒకరు మాట్లాడవచ్చు. ఇద్దరు ఒకేసారి లేచి మాట్లాడటం వల్ల యీ సమస్య మీద వారికి యింటరెస్టు వుందా లేదా అనిపిస్తుంది. అది మంచి పద్ధతి కాదు. ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిందే అందరం ప్రజల గురించే ఆలోచన చేస్తున్నాము. ప్రొవైయిడ్ మేంబెర్ చేస్తే బాగుంటుందని నా వుద్దేశము. ఆయన ఉర్దూలో మాట్లాడారు.

I could not follow.

అందులోను అమానుల్లాఖాన్‌గారు చాలా స్పీడుగా మాట్లాడుతారు. ఒవాసీగారి మాడులేషను వేరుగా వుంటుంది. వారు చాలా స్పీడుగా మాట్లాడుతారు. మునిసిపల్ శాఖామాత్యులు గారు అందరిని సంప్రదిస్తారు. సిటీకి సంబంధించినంతవరకు డ్రింకింగ్ వాటరు ప్రాబ్లం గురించి తప్పకుండా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటాము ఎంత,

re : (3) Power shortage in Chittoor and Kurnool

చర్చకు చేయాలో అంతవరకు చేస్తామని మనవిచేస్తున్నాను. అంత ఆందోళన పడవలసిన అవసరం లేదు.

The maximum we can do in this regard, we will try.

re : (3) Power shortage in Chittoor and Kurnool.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో లోడు అభివృద్ధి చెందటం, వ్యవసాయదారులకు ఎక్కువ సంఖ్యలో కనెక్షన్లు ఇవ్వడం, జిల్లాకి చిట్టచివరగా వుండటంవలన ఈ జిల్లాలో వోల్టేజి తక్కువగా వుంటున్నది.

2. చిత్తూరు జిల్లాలో వోల్టేజిని అభివృద్ధి చేయటానికి వ్యవసాయ సంఘాల ప్రతినిధులతోను, పారిశ్రామిక సర్వీసుల వినియోగదారులతోను చిత్తూరు జిల్లా ప్రజాప్రతినిధులతో ఆంధ్రప్రదేశ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులు వరుసగా 20-2-1982 8-8-1982 తేదీలలో చర్చలు జరిపారు. వోల్టేజి స్థాయిలను మెరుగుపరచటానికి ఈ క్రింది సూచించిన విధంగా వ్యవసాయ ఫీడర్లకు రోస్టరు పద్ధతి ప్రవేశపెట్టేందుకు అంగీకరించబడింది.

(ఎ) పగటి సమయంలో ఉదయం 6 గం.ల నుండి 18 గంటలవరకు ప్రధానంగా వ్యవసాయ లోడ్లకు విద్యుత్తు అందజేసే 11 కె. వి. ఫీడర్లకు నిర్ణీత వేళలకు ఏర్పాటు చేయడం.

(బి) 18 గం నుండి 22 గంటలవరకు లైటింగులోడ్ మాత్రమే ఇవ్వడం.

(సి) 22 గంటల నుండి తరువాతి రోజు ఉదయం 8 గంటలవరకు అందరు వినియోగదారులకు నిరవధికంగా సరఫరా చేయడం.

3. పై ఏర్పాటులతో వ్యవసాయదారులకు 9-8-1982 తేదీ నుండి పగలు 8 గం.లు రాత్రి సమయంలో 8 గం.లు (రోజుకు 16 గం.లు) సరాఫరా వుంటుంది. ఫీడర్ల మార్పు గురించి ప్రముఖంగా ప్రచారం చేయడం జరిగింది. గ్రామాలలో కరపత్రాలు పంచిపెట్టడం కూడా జరిగింది.

re : Power Shortage in
Chittoor and Kurnool

4. చిత్తూరు జిల్లాలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగుపరచటానికి ఈ క్రింది పనులు చేపట్టటం జరిగింది:-

(1) ఆంధ్రరాష్ట్రీ నెల్లూరు-విజయవాడ 220 కెవి లైన్ తో సూళ్లూరు పేటవద్ద ఒక 100 ఎంవిఏ/220/132 కెవి ట్రాన్స్‌ఫార్మరును నెలకొల్పటం, ఈ పని 4/82 చివరి నాటికి పూర్తికాగలదని భావించబడుతున్నది.

(2) 132 కెవి రేణిగుంట పుత్తూరు లైను. పుత్తూరువద్ద 132/33 కెవి సబ్-స్టేషను. ఈ పని 4/82 చివరినాటికి పూర్తిచేయాలని ఉద్దేశించబడింది.

(3) 132 కెవి చిత్తూరు-పలమనేరు లైను, పలమనేరు వద్ద 132/33 కెవి సబ్-స్టేషను ఈ పని 1/82 చివరినాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించబడింది.

(4) 132 కెవి కలికి-మదనపల్లి లైను మదనపల్లి వద్ద 132/33 కెవి సబ్-స్టేషను ఈ పని 8/83 చివరినాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించబడింది.

(5) అన్నూరు, కొత్తపల్లివద్ద 32/11 కె.వి సబ్ స్టేషన్లు త్వరలోనే పూర్తి కాగలవు.

(6) చిన్నపందూర్, బెరెడ్డిపల్లి వద్ద 33/11 కె. వి సబ్‌స్టేషన్లు పనిని 1982-83 సంవత్సరంలో చేపట్టటానికి ఉద్దేశించబడింది.

5. పై వాటికి అదనంగా, వోల్టేజిని మెరుగుపరచుకోవటానికి వ్యవసాయ వినియోగదారులకు తగిన కెపాసిటర్లు నెలకొల్పుకోవలసిందిగా వ్యవసాయ వినియోగదారులను బోర్డు కోరింది. కాని వారి నుండి తగినంత ప్రోత్సాహం లభించలేదు. దీని దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు కెపాసిటర్లను నెలకొల్పి వాటి ఖరీదును 25 నెలవారీ సులభ వాయిదాలలో తిరిగి రాబట్టుకోవడానికి అంగీకరించింది. ఇప్పుడు వినియోగదారులు ముందుకు వచ్చి కెపాసిటర్లు తీసుకుంటున్నారు. అందువల్ల వోల్టేజి ఇంకా మెరుగుపడు తుంది.

6. కర్నూలు జిల్లాకు సంబంధించి నంద్యాల ప్రాంతంలో మాత్రమే తక్కువ వోల్టేజి వుంటున్నది. విద్యుత్ సరఫరా మెరుగుపరచటానికి పాణ్యం నుండి నంద్యాల

re : Power Shortage in Chittoor and Kurnool

వరకు 182 కె. వి. లైను వేయటానికి ప్రణాళిక సిద్ధంచేసి అమలు ఒరుపబడుతున్నది. ఈ 182 కె. వి. లైనును 88 కె. వి. వద్ద చార్జిచేసి నంద్యాల లోడును పాణ్యంనుండి సరఫరా చేయాలని మొదట ఉద్దేశించబడింది. ఈ లైను నిర్మాణం 1982, ఏప్రిల్ మధ్యనాటికి పూర్తి కాగలదని భావించబడుతున్నది. పై ఏర్పాటులతో నంద్యాల ప్రాంతంలో వోల్టేజి మెరుగుకాగలదని భావించబడుతున్నది.

7. పరిస్థితిని వెంటనే మెరుగుపరచటానికిగాను ఉదయం, సాయంకాలం రద్దీ వేళల్లో 118 కె. వి. ఫీడర్లకు నిర్దిష్టవేళలు ఏర్పాటుచేసి పగటిపూట ఫీడర్లను 8 గంటలు కనీస సరఫరా వుండేటట్లు చేయటం జరిగింది.

8. నందికొట్కూరు, ఆత్మకూరు ప్రాంతాలలో వోల్టేజి మెరుగుపరచడానికిగాను రోజుకు రెండు గంటల చొప్పున ఫీడర్లను నిర్దిష్ట వేళలు ఏర్పాటు చేశారు.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి:- అధ్యక్షా, పగటి పూట పూర్తిగా ఎగ్రికల్చర్ యూస్ కొరకు కరంటు దొరకటం లేదు. మధ్యలో కట్ చేస్తున్నారు. పగటిపూట పూర్తిగా యిస్తున్నామన్నారు. పల్లెటూళ్ళకో ఆసలు రావడం లేదు.

మిస్టరు డిప్యూటి స్పీకరు :- మంత్రిగారు దీర్ఘకాలిక చర్యలు తీసుకుంటున్నారు

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి :- దీర్ఘకాలిక చర్యలు గాకుండా త్వరగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. బావులనుండి నీళ్లను పంపు చేయడానికి, మోటార్లు కాలిపోకుండా వుండేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, తమకు తెలుసు నేను ఈ నెల 10 వ తేదీన తిరుపతిలో వినియోగదారుల సమావేశమును జరిపాను. గౌరవ సభ్యులు వెంకటేశ్వర చౌదరి గారు హాజరు కాలేదు. హాజరు అయివుంటే తెలిసేది. అవ్వడు చెప్పడం జరిగింది. పగటి పూట కోల్ రోస్టర్స్ పెట్టి పవరు సప్లయి చేస్తున్నారు. ఎక్కడెక్కడ ఏ ఏ గ్రామాలకు ఏవిధంగా ఇచ్చేది కరపత్రాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. వోల్టేజి యెక్కువ చేయడానికి ముఖ్యమైనటువంటి 220 లైనుకు నూళ్ళూరుపేట వద్ద డ్రాప్ పెట్టి రేణిగుంటను కనక్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. యెంత త్వరగా అయితే అంత త్వరగా చేస్తాము. 45 రోజుల్లో కావాలని పదియవ తేదీనాడు చెప్పడం

re : Extension of facilities to govt. employees retiring voluntarily on par with employees retiring on attaining superanuation.

జరిగింది. ఏప్రిల్ 15 లోపల పూర్తి చేయమని చెప్పడం జరుగుతుంది. దాని ద్వారా వోల్టేజి ఇంప్రూవ్ కావడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను.

(4) Extension of facilities to govt. Employees retiring voluntarily on par with employees retiring on attaining Superanuation.

శ్రీ కోన ప్రభాకరరావు :- ఇందులో రెండు విషయాలు ఉన్నాయి. ఒరిజినల్‌గా 55 సంవత్సరాల లోపల చాలా కమ్యూట్ చేసుకుంటే మెడికల్ ఎగ్జామినేషను అక్కర లేదని ఒక మార్పు చేసాము. అయితే ఈమధ్య సెంట్రల్‌గవర్నమెంటు ఎంప్లాయీస్‌ను తర్వాతవాటికి కూడా వర్తించేట్లు ఏవో మార్పులు తెచ్చారని అంటున్నారు. అది తెలుసుకొని చేస్తాము. 1/3 ఆఫ్ ది పెన్షను కమ్యూట్ చేసుకోవడానికి సౌకర్యాలు ఉన్నాయి. హామీలుగా సూపరాన్యుయేషనుమీద రిటైర్‌అయ్యేవారికీ వర్తించేట్లు చూడమని చేసాము. తరువాత మళ్ళీ దీనిని వాలంటరీ రిటైర్‌మెంటు చేసినవారికి కూడా వర్తించేట్లు చేయాలని అడుగుతున్నారు. అయితే దానిలో కొంత చిక్కు ఉంది. పూర్తిగా వారి సర్వీసు ప్రభుత్వానికి వినియోగించకుండా యుక్తవయసులోనే, 20 సంవత్సరాల సర్వీసుతోనే రిటైర్ అయి ఇతరత్రా ఉద్యోగం సంపాదించుకొని అక్కడ, ఇక్కడ లాభం చేసుకునేప్పుడు వారికి సహాయం చేయాలా, అక్కరలేదా అనేది ఆలోచించాలి లేకపోతే ఆయన ఒక అఫిడవిట్ ఇచ్చి వేరే సర్వీసులో లేను అని అంటే వారికి కూడా ఇది వర్తించేట్లు చేయడానికి ప్రయత్నం చేస్తాము. దీనిని ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :- మంత్రిగారు చెప్పినట్లు ఇందులో రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి. మెడికల్ ఎగ్జామినేషను నుంచి ఎగ్జంప్టు చేసే విషయం ఆలోచిస్తామని అన్నారు, సంతోషం. అది వెంటనే అమలు చేయండి. రెండవది-కమ్యూటేషను విషయం వచ్చేప్పటికి బాగా వయసులో ఉండి ఇంకొకచోటికి వెళ్ళి పెన్షన్ లాభం పొందాలని మా కోరిక కాదు. పైగా ప్రభుత్వ ఉద్యోగాన్ని అంత తేలికగా వదలుకొని వాలంటరీ రిటైర్ కారు. దానికి మీరు ప్రొసీజరు ఏమి పెడతారని కాదు. 55వ సంవత్సరంలో రిటైర్ అయిన తరువాత ఇతర పనులు చేసుకొని లాభం పొందుతున్నట్లు

re : Extension of facilities to govt. employees retiring voluntarily on par with employees retiring on attaining Superanuation.

పంటివారు ఉన్నారు అది కూడా దృష్టిలో ఉంచుకోండి. మన రాష్ట్రంలో ఇంకొక కొత్త సిస్టం పెట్టారు, సంతోషం. 70 సంవత్సరాల వయసు వచ్చిన వారికి పెన్షను రివైజు చేస్తున్నారు. దానివల్ల కొంత లాభం వస్తున్నది. ఆ లాభం వారికి కూడా ఇవ్వండని చెబుతున్నాము 60వ సంవత్సరంలో రిటైర్ అయినవారు ముసలివారు కాదు. వారు చేసే పని చేసుకొని లాభం పొందుతున్నారు. ఆర్థికంగా వారిని కూడా ఒక రకంగా చూడవలసిన అవసరం లేదు. అది ఇద్దరికి వర్తిస్తుంది. అటువంటి రిస్ట్రిక్షను ఇంపోజు చేస్తే ఇద్దరికి చేయండి. ఒకరికి చేసి ఇంకొకరిని వదిలిపెట్టడం భావ్యం కాదు మీరు చెప్పిన కాంప్లికేషన్సు ఏమీ లేవు. అది ఇమేజినరీ అవుతుంది. అందుచేత దయచేసి అది చేసి ఏప్రిల్ నెలలోపల అది అమలులోకి వచ్చేట్లు చేయండి. అటువంటి హామీని మంత్రిగారు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కోన ప్రభాకర రావు : ఇవన్నీ హామీలు లేకుండానే చేస్తారు అతను రెస్టారేషను అడిగే రోజుకు వేరే ఉద్యోగం చేస్తున్నాడా లేదా అనేది తెలుసుకోవాలి నేను ఉద్యోగం చేయడం లేదు, ఖాళీగా ఉన్నాను అని ఎఫిడవిట్ ఇస్తే సరిపోతుందని నేను అనుకొంటున్నాను. దానిమీద చర్చలు జరుగుతున్నాయి. ఒక నెలలో క్లీయర్ కట్‌గా ఆలోచనకు రావడానికి అవకాశం ఉంది.

శ్రీ పి. జనార్థన రెడ్డి : ఆర్థికశాఖామాత్యులు ఆ స్టేట్‌మెంటు చేయడం చాలా సంతోషం. నెల రోజులలో చేస్తామని అన్నారు, సంతోషం. వాలంటరీగా రిటైర్ అయ్యేవాడిని ఎంత ఎంకరేజి చేస్తే అంత మంచిది. యువకులకు, ఉద్యోగం లేనివారికి ఉద్యోగం కల్పించిన కీర్తి కూడా ప్రభుత్వానికి వస్తుంది. దానిని దృష్టిలో ఉంచుకొని రిటైర్ అయ్యేవారికి బెనిఫిట్సు ఇస్తే ప్రభుత్వానికి నష్టమేమీ లేదని మనవిచేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE

1, Amendments issued to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963.

SRI MAJJI TULASIDAS: With your Permission, on behalf of the Chief Minister, I beg to lay on the Table:

In compliance with the requiremets of clause (5) of article 320 of the Constitution of India amendments issued to the Andhra Pradesh public Service Commission Regulations, 1963 under the proviso to clause (3) of the article and Published in the following notifications:—

1. G. O. Ms. No. 504, G. A. (Ser. A) Department dated 22-9-1981.

2. G. O. Ms. No. 651, G. A. (Ser. A) Department dated 15-12-1981.

3. G. O. Ms. No, 658, G. A. (Ser. A) Department dated 16-12-1981.

Mr. Deputy Speaker : Papers laid.

2. Copy of the notification issued in G. O. Ms. No. 408, Irrigation and Power (Projects Wing) dt. 13-10-1981.

Sri N, Janardhan Reddy · I beg to lay on the Table :

a copy of the notification issused in G. O. Ms. No. 408, Irrigation and Power (Projects Wing) dated 13-10-1981 in which any service connected with the works of Srisailam Hydro Electric Project has been declared as Essential Service under sub-clause (v) of clause (a) of sub-section (1) of section 2 of the Andhra Pradesh Essential services Maintenance Act, 1971.

Mr. Deputy Speaker: Paper laid.

3. Copy of the 38th Annual Report of M/s. Hyderabad Allwyn Metal Works Limited for the year 1979-80.

Sri M. Baga Reddv: I beg to lay on the Table :

a copy of the 38th Annual Report of M/s. Hyderabad Allwyn Metal Works Limited for the year 1979-80 together with the Audit

Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with section 619 A(3) of the Companies Act, 1956.

Mr. Deputy Speaker: Papers laid.

4. Copies of the amendments to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970.

Dr. Y. S. Rajasekhara Reddy: I beg to lay on the Table:

copies of the amendments to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970, issued in following notifications, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

G.O.No. and Date	Date of Publications in the Gazette.
1. G. O. Ms. No. 1659, Revenue dated 5-11-1981.	29-12-1981
2. G. O. Ms No 1904, Revenue. dated 23-12-1981.	28-1-1982
3. G. O. Ms. No. 1941, Revenue 31-12-1981.	11-2-1982

5. Copy of the amendment to the Andhra Pradesh Distillery Rules 1970 issued in G. O. Ms. No. 1528 Revenue dt. 3-10 1981.

Dr. Y. S. Rajesekhora Reddy: I beg to lay on the Table: a copy of the amendment to the Andhra Pradesh Distillery Rules1970 issued in G.O. Ms No.1528 Revenue dated 3-10-1981 and published in the rules supplement to Part-II of the Andhra Pradesh Gazette dated 5th November; 1981, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act. 1968.

Mr. Deputy Speaker: Papers laid.

6. Copy of the amendment to the Municipal Gorporation of Hyderabad (payment of fee to standing Counsels) Rulee, 1964 issued in G:O. Ms, No. 966 M.A., dated 24-8-1981.

Sri A. Madan Mohan: I beg to lay on the Table, on behalf of the Minister for MuniciPal Administration:

a copy of the amendment to the Municipal Corporation of Hyderabad (payment of fee to standing Counsels) Rules, 1964 issued in G. O. Ms. No. 966, M. A., dated 24-8-1981 and published at pages 133-134 in Part-I of Rules Supplement of Andhra Pradesh Gazette dated 17-9-1981, as required under sub-section (3) of section (3) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955,

7. Copy of the amendment to the Municipal Corporation of Hyderabad tender Rules, 1970 issued in G. O. Ms. No. 973, M. A., dated 27-8-1981.

Sri A. Madan Mohan: I beg to lay on the Table on behalf of the Minister for Municipal Administration.

a copy of the amendment to the Municipal Corporation of Hyderabad tender Rules, 1970 issued in G.O.Ms. No. 973 M.A., dated 27-8-1981 as required under sub-section (3) of section 585 of the Hyderabad Municipal Coporation Act. 1955.

8 Copy of the Muncipal Corporation of Hyderabad Employees Subordinate Service Rules, 1980 issued in G.O. Ms. No. 1105, M A., dated 30-9-1981.

Sri A. Madan Mohan : I beg to lay on the Table, on behalf of the Minister for Municipal Administration :

a copy of the Municipal Corporation of Hyderabad Employees Subordinate Service Rules, 1980 issued in G.O. Ms. No. 1105, M.A,, dated 30-9-1981 and published at pages 169-175 in Part I to Rules Supplement of the Andhra Pradesh Gazette dated 5-11-1981, as required under sub-section (3) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955.

9. Copy of the amendment to rule 9 of the rules relating to the appointment and payment of fee to the Standing Counsels

engaged by the Municipal Corporation of Hyderabad issued in G.O.Ms. No. 1251, M.A., dated 1-12-1981.

Sri A. Madan Mohan : I beg to lay on the Table, on behalf of the Minister for Municipal Administration :

a copy of the amendment to rule 9 of the rules relating to the appointment and payment of fee to the Standing Counsels engaged by the Municipal Corporation of Hyderabad issued in G O. Ms. No, 1251, M.A., dated 1-12-1981 and published at pages 1-2 of the part to rules supplement of the Andhra Pradesh Gazette dated 7-1-1982 as required under sub-section (3) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955.

10. Copies of amendments issued to the Hyderabad Municipal Corporation (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1964, the Municipal Corporation of Visakhapatnam (Payment of Conveyance Allowance to Councillors) Rules 1981 and the Municipal Corporation of Vijayawada (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1981.

Sri A. Madan Mohan : I beg to lay on the Table, on behalf of the Minister for Municipal Administration :

copies of amendments issued to the Hyderabad Municipal Corporation (Payment of Conveyance Allowance to Councillors) Rules. 1964, the Municipal Corporation of Visakhapatnam (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1981 and the Municipal Corporation of Vijayawada (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1981 issued in G.O. Ms. Nos. 140, 141 and 142 M.A., dated 20-2-1982 aud published at pages 1-2 of the Rules Supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette No. 5 dated the 25th February, 1982, as required under sub-section (3) of section 585 of the Hyderabad Municipal Corporations Act, 1955.

Mr. Deputy Speaker : Papers laid.

11. Copy of the Special Order made by the State Gavernment in G. O. Ms. No. 554, Irrigation and power Department dated 24-11-1981.

Sri N. Chandrababu Naidu : I beg to lay on the Table :

a Copy of Special Ordar made by the State Government in G. O. Ms. No. 554, Irrigation and power

re : Electrification of Girijanwadas and Girijana hamlets of villages already electrified without reference to the remunerativeness of the schemes.

Department dated 24-11-1981, under the proviso to Clause (5) of article 871-D of the Constitution of India, as required by clause (6) of artible 371-D of the Constitution of India.

MR. Deputy Speaker : Paper laid.

PAPER PLACED ON THE TABLE

re : Electrification of Girjjanwadas and Girijan hamlets of villages already electrified with reference to the remunerativeness of the Schemes.

Sri N Janardhan Reddy : I Place on the Tables :

a Copy of the Statement in respect of electrification of Girijanwadas and Girijan hamlets of Villags already electrified without reference to the remunerativeneness of the Schemes, in Pursuance of the assurance given while answering LAQ No.4548 on 17-11-1981.

MR. Deputy Speaker : Paper placed.

GOVERNMENT BILL

The Andhra Pradesh Appropriation (Vote On-Account) Bill, 1982 (L.A. BILL No 6 of 1982).

Sri Kona Prabhakar Rao : I beg to move :

That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1982 be taken into consideration.

MR. Deputy Speaker : Motion moved.

re : Electrification of Girijanwadas and Girijan hamlets of villages already electrified without reference to the remunerativeness of the schemes.

11-50 a.m. శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :- ఈ ఎప్రోప్రియేషన్ బిల్లు అనేది చట్టరీత్యా మనకు సాగిపోతున్న ఆచారము. నిజంగా మనం ఈ ఆచారాన్ని సవరించుకొని ఇది మిన్ ఎప్రోప్రియేషన్ బిల్లు అని సవరించుకుంటే మంచిదని నా వుద్దేశం. ఇది ఏదో నేను మాటరరసకు అంటున్న విషయంకాదు. బడ్జెట్‌లో వున్న ఎలాట్‌మెంట్సు అన్ని కూడా ఆఖరునిమిషం దాకా ఖర్చుపెట్టుకోలేక ఈ డబ్బుఖర్చు కాలేదు కాబట్టి సప్లిమెంటరీ గ్రాంట్సు క్రింద గ్రాంటు చేస్తున్న ఎమౌంటుని చిత్తశుద్ధితో ఖర్చు చేసే ఆచారము ఈ గవర్నమెంట్‌కి లేదని లక్షన్నర సార్లు చెప్పడం జరిగింది. అందువల్ల ఇది మిన్ ఎప్రోప్రియేషన్ అనడం చాల ఉచితమైన మాట. మేము రాజ్యసభ ఎన్నికల సంచర్భంగా ముఖ్యమంత్రిగారు ఏమి అన్నారు అంటే క్రాస్ ఓటింగ్ జరిగింది అన్నారు. ఈ క్రాస్ ఎక్కడ జరిగింది. రూలింగు పార్టీ నాయకత్వంలోనే ఈ క్రాస్ జరిగింది. మొదట మా అభ్యర్థులు 5 గురే అని చెప్పారు. నామినేషన్ అయ్యే సమయానికి మరొకరిని ఇండిపెండెంటుని బలపరుస్తారేమో అన్నారు. విత్‌డ్రాయల్ టైము వచ్చేసరికి 6 వ సభ్యుడు కూడా ఉన్నాడు అన్నారు. మరి దానికి ఆయుకట్టు యొక్క ఆర్థిక బలము కారణమో లేక ఏమి కారణమో గౌతు లచ్చన్న కంటే మన ఆర్థిక మంత్రిగారికే బాగా తెలుసు. ఎన్ని లక్షలు ఖర్చు అయిందో వాకు తెలియదు. ప్రతి పక్షం తరపున మేము డిప్యూటేషను వెళ్ళి మీరు 6 వ కాండిడేటును పెట్టకండి క్రాస్ ఓటువల్ల పోతారు అని అన్నాము. పెట్టము అన్నారు. సరే వారి హృదయం విశాలమైంది అని మేము అనుకున్నాము. తరువాత అది పొరబాటు అని ఆర్థమయింది. 6 వ అభ్యర్థి 48 ఓట్లు వచ్చి మొదటి కౌంటులో గెలిస్తే మిగతావారు బాబుల్ రెడ్డిగారి సెకండు ఓటు తోను మూడవ కౌంటులోను గెలిచారు. మిగతావారు 6 కౌంటులో పాయింటు 4 తో అతికి బయట పడ్డారు. మీ కాంగ్రెస్ పార్టీలో ఏ డిసిప్లిను లేకుండా అన్ని హద్దులు దాటిపోయి కాంగ్రెస్ పార్టీలో కల్లోలము వచ్చింది దానికి కాంగ్రెసు శాసన సభ్యుల తప్పు అంటారా? అందుచేత ఈ రాజ్యసభ ఎలక్షన్సు మీకు కనువిప్పుగా ఉండాలి. ఈ ఓట్ ఆన్ ఎక్కౌంట్ ఇప్పుడు ఎందుకు పెడుతున్నారు ఏమి అవసరం వచ్చింది అంటే నేను మొన్ననే వచ్చాను అని ఆర్థిక మంత్రిగారు అంటున్నారు అసలు ఇది ఫుల్ బడ్జెట్‌గా ఎప్పుడో తయారయినదే ఫుల్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి తయారుచేసిన ఉపన్యాసమే గవర్నరుగారి ప్రసంగంలోకూడా ఫుల్ బడ్జెట్ అనే చెప్పించారు. మనందరిని 9వ తేదీకి పిలిచారు ఫుల్‌బడ్జెట్ సెషను కొనకు. కాని అకస్మాత్తుగా ఆది ఇంపోస్ట్‌పోయింది. ఇక్కడ

re : Electrification of Girijanwadas and Girijan hamlets of villages already electrified without reference to the remunerativeness of the schemes.

నాయకత్వం మారిపోయింది. ఏమన్నా అంటే అవి మా పార్టీ విషయాలు అంటారు. 6 1/2 కోట్ల ప్రజలను పరిపాలిస్తున్న రూలింగు పార్టీ యొక్క విషయాలు మీ పార్టీ సంగతులు ఆలోచించకపోతే ఇక ఎవరి సంగతులు ఆలోచిచమంటారు ? ఆరు కోట్ల ప్రజలకు మీ మీద మీ పార్టీమీద దృష్టి వుంటుంది. మీరు 6 కోట్లమందిని సక్రమంగా పరిపాలిస్తున్నారా లేదా అని చూడడానికి ప్రతి ఒక్కరికి హక్కు ఉన్నది. అంధ్రదేశ చీటికి మాటికి మా పార్టీ వ్యవహారాలు అనే మాట మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఆకస్మాత్తుగా మేము మధ్యంతర ఎన్నికలు పెట్టదలచుకున్నాము అని చెప్పి ఈ ఓట్ ఆన్ ఎకౌంటు పెట్టవచ్చు కదా. మీ మంత్రివర్గం కూర్చుని ఎప్పుడైనా నిర్ణయం చేసుకోవచ్చు కదా. మీరు చేయదలచుకున్నది చిత్తశుద్ధితో చెప్పకుండా మసిపూసి మారేడు కాయ చేయడమెందుకు ? ఇవి కల్లబొల్లి రాజకీయాలు తప్పదు రాజకీయాలు అని ఆర్థికమంత్రిగారికి తెలుసు. వారు యుక్తి యుక్తంగా ఏదో నేను క్రొత్తగా వచ్చి నాను కాబట్టి ఇది అంటున్నారు. అయితే ముఖ్యమంత్రిని యెందుకు మార్చారు ? తరువాత 4 సంవత్సరాలలో ముగ్గురు ముఖ్యమంత్రులని ఇచ్చారు. ఇది మనకు మూడవ స్వీకరుని ఎందుకు ఇవ్వరు ? ఇప్పటికి ఆరు నెలల నుండి ఏక్టింగు స్వీకరుగానే ఎందుకు ఉంచాలి. మీకు కావలసినంత మెజారిటీ వుంది కదా. అటువంటప్పుడు మీరు ఏక్టింగు స్వీకరుతోనే పరిపాలన నడిపించుకుంటాము అంటే అది ఆరుకోట్ల మందికి అవమానము కదా ? ఎందుకు ఈ అవసవ్యమైన పరిస్థితి ? అంజయ్యగారి నాయకత్వం విఫలమయిందని మార్చారా ? ఆధిష్టానవర్గం చర్య మీరు క్రమశిక్షణతో ఒప్పుకున్నారు ? ఒప్పుకుంటాము. ఏమిటి అందులో ఏమి నిజం వున్నది ?

(Sri K. Govind Rao in the Chair)

అంజయ్యగారి మంత్రివర్గం మార్పు చేస్తూ అంజయ్యగారిని మార్చాయిస్తే మిగిలి 12-00 noon
నది అంతా సక్రమమైనదా ? అది సమిష్టి బాధ్యత కాదా అని నేను అడుగుతున్నాను. అంజయ్యగారి మంత్రివర్గంలో యెవరు పోయారు ? యెవరో అరువు తెచ్చుకున్న వారిని పంపించి వేశారు. అందులోను యిప్పుడు క్రొత్త మంత్రివర్గంలో సీనియర్ల పరుకు యెవరివి ? వారంతా యీ మంత్రివర్గంలో స్థానాలే. అంటే వాళ్ళ చూస్తే [illegible]

re : Electrification of Girijanwadas and Girijan hamlets of villages already electrified without reference to the remunerativeness of the schemes.

యీ తతంగం ఏమిటి? ఏ మంత్రులు యెప్పుడు వెళ్ళిపోతారో అన్నది యీ 8 కోట్ల మందికి తెలియదు. ఈ మంత్రులు 151 ప్రమాణాలు చేశారు.ఈ రూలింగ్ పార్టీకి కావలసినంత మెజారిటీ ఉంది. అది చాలదని సుమారు 90 మందిని అదువు తెచ్చుకున్నారు. అదంతా కల్తీ చేసుకున్నారు. అంతా కలగాపులగం అయిపోయి యీ బోటు బరువు అయిపోయి తికమకలాడుతున్న విషయం మాట్లాడదలచుకోలేదు. ఏది యేమైనా నేను మనవిచేసేదేమిటంటే వారికి యింత పెద్ద మెజారిటీ ఉంటూ యెక్కడ నుంచియో నాయకత్వం విషయం నిర్ణయించడం యేమిటి? జవహర్‌లాల్ నెహ్రూగారు స్వర్గలోకంలో ఉన్నారో యెక్కడ ఉన్నారో కాని వారు నాయకత్వం యెన్నిక పార్టీ సభ్యులచే నడిపించే పద్ధతి సాగించారు. సీక్రెట్ బేలట్ లేక యేదైనా అనండి ఆ పార్టీలోనే యెన్నిక పద్ధతిని సాగించారు. కాని యీనాడు యింధిరాగాంధీగారి నాయకత్వాన దీనిని అంతా నామినేషన్ తప్ప మరొకటి జరగడం లేదు. ఈ నామినేషన్‌లో కూడా చిత్రవిచిత్రమైన నామినేషన్, ప్రభాకరరావుగారు అవుతారని, జనార్ధనరెడ్డిగారు అవుతారని వీరందరూ కష్టాలు పడుతూ ఉంటే ఆకస్మాత్తుగా భవనం వెంకట్రామరెడ్డిగారు వచ్చినారు. వెంకట్రామరెడ్డిగారు అంటే తప్పు యేమో వెంకట్రామ్ అన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత రెడ్డి అన్నది తీసివేసుకున్నారు. ఇదిపరకు అది వారు తీసివేయడానికి ఒప్పుకోలేదు...

శ్రీ ఎ. మదన్‌మోహన్ :- అది కాదు. వారు యింతకు ముందే ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు "నన్ను వెంకట్రాం అని పిలవండి. వెంకట్రామరెడ్డి అని పిలవద్దు అని చెప్పడం జరిగింది."

శ్రీ గౌతు లచ్చన్న :- ఎప్పుడు చెప్పినారో నాకు తెలియదు. అప్పుడు గెజిట్ నోటిఫికేషన్ రాలేదు. ఇప్పుడు వెంకట్రాం అని పిలవండి వెంకట్రామరెడ్డి అని పిలవవద్దు అని యిప్పుడు గెజిట్ నోటిఫికేషన్ జరిగిందన్నది సభా నాయకులకు స్పష్టంగా తెలిసింది నగ్నసత్యం. మాజీ ముఖ్యమంత్రిగారు యేమన్నారంటే "నేను రెడ్డి కుటుంబంలో పుట్టినాను" అని పదే పదే అనేక సభలలో, మన శాసన సభలోను, బయట సభలలోను చెప్పినారు. ఆయన చెప్పినా అంజిరెడ్డి అని యెందుకు పిలవలేదు? వీరేమో రెడ్డి అనే పదము తీసివేసుకున్నాను, వెంకట్రాం అని పిలవమని యీ కులతత్వంతో

re : Electrification of Girijanwadas and Girijan hamlets of village already electrified without reference to the remunerativeness of the schemes.

యీ బిరదులు తీసివేయాలనే ఒక సూచన, యీ ప్రతిపాదనలో ఉండడం అనే సూచనను సంలోషిస్తాము కాని తలలు బోడులైనా తలుపులు బోడులు కావు. కనుక యీ మార్పులో యేమి ఉన్నదో తెలియదు. ఆయన రెడ్డి అని చెప్పుకున్నా ఆయన చెప్పింది కాకుండానే ఆయనను యింటికి పంపించి వేశారు. ఈయన యిప్పుడు చెప్పుకుంటున్నారు. సంతోషమే. దీనికంటె ముఖ్యమైన విషయం అతి చిన్న మంత్రివర్గం యేర్పాటు చేస్తానని అన్నారు కదా. ఇప్పుడు యేర్పాటు చేసింది అతి చిన్న మంత్రివర్గమా ? ఈ మంత్రివర్గం యింకా విస్తరణ జరుగుతుందని మొన్న అధికారికంగా ప్రకటించినారు. అది యెంతవరకు పెంచుతారో తెలియదు. 16 పోర్టుఫోలియోలు దగ్గర పెట్టుకొని వ్యవహారం చేస్తున్నారు. ఇప్పుడు మధ్యంతర యెన్నికలు జరుపుతారా ? లేదా ? చెప్పండి. మధ్యంతర యెన్నికలు జరగవు అంటే ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. "నేను కౌన్సిల్ సభ్యత్వం నుంచి ముఖ్యమంత్రిగా వెలాయించడం యిష్టం లేదు. నేను యేదైనా ఒక శాసన సభ నియోజకవర్గం ఉప యెన్నిక పెట్టుకుని శాసన సభ్యుడిగా యెన్నుకోబడడానికి సిద్ధంగా ఉన్నాను" అని ముఖ్యమంత్రిగారు ప్రకటించినారు. కాని అది అయినా చేస్తారా ? చెప్పరు. ఈ ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెటు విషయం అందరికీ తెలిసిందే. పోలవరం ప్రాజెక్టు గురించి యేమి చెప్పినారు ? పోలవరం ప్రాజెక్టు గురించి ఓట్-ఆన్-ఎక్కౌంట్ బడ్జెట్టు యేమైనా ప్రతిపాదన ఉందా ? అది జరపదలచుకున్నారా ? విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రుల హక్కు అని ఉద్యమాలు పెట్టి అనేకమంది బలి అయిపోతే ఆ విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీగురించి ఏలేశ్వరం ప్రథమ దశ అది అతిగతి లేకుండా నడుస్తూ ఉంటే, అది రెండవ దశ ప్రారంభం అయ్యేసరికి పోలవరం ప్రాజెక్టు లేనిదే రెండవ దశ ప్రారంభం కాదన్నది యీ ప్లానింగ్‌లో ఉన్నప్పుడు పోలవరం ప్రాజక్టు గురించి వోట్-ఆన్-ఎక్కౌంట్ బడ్జెట్టులో యేమి శ్రద్ధ చూపించినారు ? రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకోలేదని చెప్పడానికి పోలవరం ప్రాజెక్టు పట్ల వారు చూపిన ఉపేక్ష కదా అని అడుగుతున్నాను. ముఖ్యంగా మనవిచేసేదేమిటంటే యీనాడు ఉన్నటువంటి ఆంధ్రజాతి గౌరవం కాపాడాలి. వారికి కావలసినంత మెజారిటీ ఉంది. మా ప్రతిపక్షం యేమి విమర్శించినా ప్రతిపక్షం కాబట్టి విమర్శిస్తోందని అనుకోవద్దు. మంచి పనిచేస్తే శభాష్ అంటాము. వారు వారుచేసిన తప్పుడుపనులు లోకానికి చూపించి వారిని హెచ్చరించడానికి ప్రతిపక్షం ఉంది. వారికి కావలసినంతమంది భజనపరులు ఉన్నారు. ఇప్పుడు భజన చేయడానికి సైఫల్ స్టేజ్‌కు ఎచ్చింది. రాజ్యసభ యెన్నికలలో యీ 294కో 28 మంది ప్రతి

re : Electrification of Girijanwadae and Girijanawadas village already electrified without reference to the remunerativeness of the Schemes.

పక్ష అభ్యర్థికి ఓటు చేస్తే 58 ఓట్లు వెలిడ్ ఓట్లు, ఒక యిన్ వేలిడ్ ఓటు మొత్తం 58 వచ్చినాయి. అంటే యీ అధికార పక్షంలో వున్న విశాల భావం యెంత పర్సంటేజ్ పెరిగిందో స్పష్టంగా తెలుస్తున్నది. అభినందిస్తున్నాను. ఎందుచేతనంటే పెరుగుదు విరుగుదు కొరకేనని మన పెద్దలు చెప్పింది తథ్యం అనే మాట మనకు తెలిసినదే కదా. నిజానికి వారికి, వారి మిత్రులకు కొంత జాగ్రత్తగా ఉండండి, కుర్చీలో కూర్చున్నంత మాత్రాన గొప్పవారు కాదు అనేది ఒక షాక్ ట్రీట్‌మెంటు అధికారంలో ఉన్నవారు తప్పులు చేయవలసిన అవసరం మాకెల్ల వచ్చింది అనుకోలేదు. ఈ 4 సంవత్సరములల్లో వారు 151 ప్రమాణాలు చేశారు. ఇందులో మాజీ మంత్రుల సభ పెడితే అధికార కాంగ్రెసు పార్టీ వారికి మెజారిటి ఉంటుందేమో అంటే మెజారిటీ ఉంటుంది. అది నా ఉద్దేశ్యం కాదు. అది స్పష్టమైన నిర్ణయం. ఒక మాజీ మంత్రి అటువంటి మహాసభ పెడితే వారికి సభ్యత్వం దొరుకుతుంది, యింకా మంత్రులను పెంచుకుంటాము, అది యిస్తాము, యిది యిస్తాము, కార్పొరేషన్ సంగతి నేనే చెప్పడం కాదు అధికార పార్టీ సభ్యులు కూడా యీ కార్పొరేషన్‌ను కరప్ట్ కార్పొరేషన్లు తప్ప మరొకటి కాదని యీ సభతో తమ ఎదుటే యిక్కడ సెలవు యిచ్చారు; అది 72కు పెరిగింది. ఇంకా యెంత పెరుగుతుందో తెలియదు. మన ముఖ్యమంత్రి గారు దానిని తగ్గిస్తామన్నారు. ఆయన దానిని తగ్గించడానికి ముందే ఆయన తగ్గిపోయే రోజులు ముందుకు వస్తాయి యేమో కాని అధికార పార్టీలో యెవరు గట్టిగా కేకలు వేస్తే వారికి ఒక కార్పొరేషన్ చైర్మన్‌షిప్. అది పొలిటికల్ రీహెబిలిటేషన్‌కు పనికి వచ్చింది. అన్ ఎంప్లాయ్‌మెంట్, అధికార పార్టీ పొలిటికల్ పర్సన్స్‌కు ఎంప్లాయిమెంట్ ఫెసిలిటీ దీనివల్ల యీ విధంగా దౌర్భాగ్య పరిస్థితి మన దేశంలో ప్రజల సొమ్ము పంచుకొని తినడమే. కార్పొరేషన్స్‌లో కరప్షన్ గురించి చాలామంది ప్రతిపక్ష సభ్యులే కాకుండా అధికార పార్టీ సభ్యులు కూడా మాట్లాడారు. దీనిమీద చీమకుట్టినట్లు ఉందా ? నేను ముఖ్యంగా మనవిచేసేది యేమిటంటే పి.డబ్ల్యు.డి. విషయం తీసుకోండి. సరిగా వర్షాలు ప్రారంభం అయితే కాని సిల్ట్ క్లియరెన్స్ ప్రోగ్రాము ప్రారంభం కాదు. కాని సిల్ట్ క్లియరెన్స్ పని వేసవి కాలంలో చేయాలి. వర్షాకాలంలో చేయరు. మామూలుగా తుఫానులు వచ్చినా లేకపోతే కరువు కాటకాలు వచ్చినా యీ కరువుకాటకాలను, తుఫాను బాధితులకు యిచ్చిన సహాయ నిధి యెవరు తింటున్నారు? శ్రీకాకుళం జిల్లాలో రూ. 52 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిందనేది ఫిర్యాదులు వారికి రాలేదా? దానిమీద విచారణ చేశారా?

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982.

అందులో ఎరిగేషన్ కు సంబంధించి 15 లక్షల రూపాయలు పూర్తిగా అది చేయమంటే చక్కెమెంట్ కు వారకము. ఎర్రాలు ఎచ్చినాయి కాబట్టి చేసిన పనికి కొలతలు వేయడానికి వీలులేదు. 12-10 p n

వర్షములో పని ప్రారంభించడం జరిగింది. ఒక విషయాన్ని సభా నాయకులు గమనించాలి. దీనిని సీరియస్‌గా ఆలోచించాలి. విశాఖపట్టణము జిల్లా ఎలమంచిలిలో ఈనెల 2 వ తేదీన 52/81-82 న చెండర్స్ కాల్‌ఫార్ చేశారు వర్క్స్‌కు. 4 లక్షల రూపాయలు మంజూరు చేశారు; 2 వ తేది నాడు. ఈ రోజు 80 వ తేది. రేపు 81 వ తేది అపుడే చెక్కులు ఇస్యూ జరుగుతున్నాయని నాకు స్పష్టంగా తెలిసింది. పని మాత్రం జరగలేదు. రైతులు కలెక్టరుదగ్గరకు వెళ్ళి పనులు జరగలేదని గోలపెడుతున్నారు. ఇది 4 లక్షలే,కోట్లుగురించి ఎవరూ పట్టించుకోలేదు. ఈ 44 లక్షల గురించి నీవు ఎందుకు మాట్లాడుతావని అంటారా? ఇది మంత్రిగారు వెరిఫయిచేసి, విచారణ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీకాకుళము జిల్లా వెనుకబడిన జిల్లా. 1978 నుండి అక్కడ ఎన్నో ఇండస్ట్రీయల్ యూనిట్స్‌ని మంజూరు చేశారు. చెప్పమంటే సుమారుగా 111 ఇండస్ట్రీస్‌ని శ్రీకాకుళముజిల్లా అభివృద్ధి క్రింద మంజూరు అయినట్లుగా అధికారికంగా ఈ రోజు టేబుల్‌మీదకు వచ్చింది. శ్రీకాకుళము జిల్లాలో యెన్ని వున్నాయి? శ్రీకాకుళము జిల్లా పేరుతో లై సెన్స్ తీసుకోవడం యెందుకు? మరొక జిల్లాకుఇబ్బంది చేయడం, అక్కడి పెట్టించడం ఎందుకు? ఇది అంతా ఒక ప్లాన్ ప్రకారంగా, లంచగొండితనంతో వ్యాపారము చేసుకోడానికి చేస్తున్న పచ్చి దుర్మార్గము కాదాయని అడుగుతున్నాను? ఒకరి పేరు చెప్పడం, మరొకరి పేరుతో తినడం జరుచున్నది. 111 ఇండస్ట్రీస్‌ని నిజంగా పెట్టివుంచే, శ్రీకాకుళముజిల్లా భూమండలములో వుండవలసిన అవసరముండేది కాదు. స్వర్గలోకములోకి వెళ్ళివుండేది. సిమెంటు అవకతవకలు మొదట ఆల్ ఇండియా లెవెల్‌లో వుండి, తిరిగి కాస్త బొంబాయి రేవులో ఐయిట పడింది. అక్కడే కాదు. బెంగుళూరులో కూడా వుందని అన్నారు. చివరకు హైదరాబాదులోకి ప్రాకింది. ఈవిధంగా ఈ నాడు ఇంత దౌర్భాగ్యపు పరిస్థితి ఎందుకు వచ్చింది: ఏ దేశములో ఎక్కడ ఏ విషయంలో చూచినా లంచగొండితనం స్పష్టంగా కనబడుతున్నది. ఈ ప్రభుత్వానికి ఏమి అవసరము వచ్చినా, ఒక్కొక్కక్క డిపార్ట్‌మెంటల్ హెడ్‌కు 10 లక్షం రూపాయలు వసూలు చేయమని ఆదేశాలు ఇవ్వలేదా? మీకు 10 లక్షలు వసూలుచేసి అక్కడి ఆఫీసర్లు అపఖ్యాతిపాలు కావాలా? వసూలుచేసినదానిలో వారు కొంత పంచుకొని తింటే తప్పా? మీ నిత్యజీవనంలో ఇది ఒకటి అవునా కాదా?

లంచగొండితనం నివారిస్తాము, ఋజువుచేస్తే రాజీనామా చేస్తామని మాత్రం ఈజీగా అంటారు. సాక్ష్యము యిచ్చేవారు ముందుకు వచ్చి చెప్పరని మీకు తెలుసు. ఎవరయినా చెబితే, వారు ఈ లోకములో వుండరు. నీతి నిజాయితీతో పనిచేసే అధికారిని మీరు బ్రతుకనీయరు కదా ? ఒకచోట నుండి మరొకచోటకు మార్చుతూ సంవత్సరానికి వంద సార్లు బదిలీ చేస్తారు. వాని భార్యా పిల్లలు ఏడ్చినా వాడు చావవలసిందే. అదేవిధంగా ఒక ప్రభుత్వ యంత్రాంగములో ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసరుపై ప్రేళ్ళుపెట్టి చూపించే అవకాశము ఇచివరకు వుండేదాఅని ఆడుగుతున్నాను ? ఈనాడు ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లలో మంచి ఆఫీసరు ఎక్కడ వున్నాడా అని వెతుక్కోపలసి వచ్చింది. అందరూ దొంగలని నేను అనను. ఎక్కువ మంది దొంగలున్నారు. కాదని అంటారా ? ఎక్కువ మంది దనిపైనాగాని ఆరోపణ చేస్తే, పబ్లిక్ ఎంక్వయిరీ పెట్టి, పరిశీలించండి. తప్పని తేలితే, తప్పుచేసిన వానికి 0 సంవత్సరాలు కఠిన శిక్ష వేయండి. అవిధంగా మీ యాక్ట్‌ని అమెండ్ చేయండి. ఎవరినైనా రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేస్తే, అది వాస్తవమని తెలిస్తే, క్రిమినల్ పద్ధతిలో ప్రాసిక్యూట్ చేయండి. 10 సంవత్సరాలు కాదు 20 సంవత్సరాలు అయినా శిక్ష వేయండి. ఎవరయినా సాక్ష్యము చెప్పాలంటే ముందుకురారు. ఈ రోజు చెరకు విషయం తీసుకొంటే, రశీదులో ఒక అమౌంటు వేస్తే, అందుకు తక్కువగా యిచ్చే అమౌంటు వుంటుంది. మరిదీన్ని చెప్పేటందుకు ముందుకురారు. కరప్షన్ కంట్రోల్ చేయాలంటే నా సలహా ఒకటే. మీరు ఒక జుడిషియల్ సెల్ నొకదానిని పెట్టండి. ఎలాంటి పొలిటికల్ కన్సిడరేషన్, సింపతీస్‌కు తావులేకుండా చేయాలి. కంప్లయింట్ చేసిన వానికి నోటీసు యిచ్చి, ఆ కంప్లయింట్‌ను సబ్‌స్టాన్సియేట్ చేయడానికి అవకాశము యివ్వండి. ఋజువు చేయని వానికి ప్రాసిక్యూట్‌చేసి, 10 సంవత్సరాలు శిక్ష వేయండి. నాకేమీ అభ్యంతరమేమీ లేదు. వూరికమాటలంటే చాలదు, చేతల్లో చూపాలి.

(Mr. Deputy Speaker in the Chair)

ఈ కార్పొరేషన్స్‌కు ఎలాట్ చేసిన డబ్బు చైర్మన్‌లకు, డైరెక్టర్లకు సరిపోవడం లేదు. ప్రజల సొమ్ము పంచుకోడానికి పెట్టారా ఈ కార్పొరేషన్స్ ? లోటు బడ్జెటు అన్నారు బడ్జెటులో తప్పుడు పద్ధతి జరుగుతున్నది. ఒక కొత్త టెక్నిక్ ప్రారంభించారు ఉదాయము 10 లక్షలు చూపి, 18 లక్షలు కనబరచడం ప్రారంభించారు. స్టిక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా దీన్ని భర్తీ చేస్తామని అంటారు, అన్ని పన్నులు బడ్జె లో ఎపరు. బడ్జెటు అయిపోయిన తరువాత ఒక్కొక్క డిపార్టుమెంట్ పన్నులు పెంచడ పాం.ధిస్తారు. ప్రజాస్వామ్య సాంప్రదాయాన్ని, పార్లమెంటరీ సాంప్రదాయాన్ని ఈ దొడ్డిదారిన పట్టించి, దాన్ని మంట గలుపుతున్నారు. దొంగమార్గంలో

బడ్జెటు అయిన తరువాత పన్నులు పెంచుతున్నారు. ఈ పద్ధతి పోవాలి. ఏవైనా పన్నులు వేయదలచుకొంటే డిపార్ట్‌మెంటల్ హెచ్చ్ ద్వారా ఒక నెలకో రెండు నెలలకో ఒక నోటిఫికేషన్ యివ్వండి. రైల్వే బడ్జెటు కూడా పెంచారు. మన స్టేట్ గవర్నమెంటులో కూడా పెంచే పన్నులు అనేకముున్నాయి పన్నులను దొడ్డిదారిన పెంచడం పోవాలి. మీరు బ్యాక్‌వర్డ్ జిల్లాలను ప్రకటించారు. బ్యాక్‌వర్డ్ జిల్లాలలో మీరిచ్చిన ప్రోగ్రాములో ఎక్కడ ఏవిధంగా అమలు జరిగాయో చూపండి. వెనుకబడిన జిల్లాల పేరుతో తెచ్చిన లైసెన్సులు దుర్వినియోగము చేస్తున్నారు. దీనినిగురించి పరిశీలన చేయుటకు ప్రభుత్వము అంగీకరిస్తుందా ? ఒక పేరుతో లైసెన్సు తీసుకొని, మరొకరు దానివల్ల లాభము పొందుతుంటారు. ఏ ప్రాంతానికి ఏ స్కీము వస్తుందో ముందుగానే తెలుసుకొనేటందుకు కొంతమంది పొలిటికల్ ఏజెంట్స్ వుంటారు. వారి ద్వారా తెలుసుకొని, స్కీము గురించి నోటిఫికేషన్ రాకముందే దరఖాస్తులు పెట్టుకొని సిద్ధంగా వుంటారు. ఈ విధంగా తప్పుడు త్రోవన వచ్చే పద్ధతిని మాన్పించాలి. ఈనాడు తప్పుడు పద్ధతులు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చింది, మంచినీటి కొరత ఒక హైదరాబాదులోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చింది. బోరింగువెల్ త్రవ్వడానికి డబ్బు మంజూరు అవుతుంది. ఆక్కడ బోర్ వేయరు. ఆ డబ్బు ఎవరి జేబులోకో పోతుంది. ఇప్పటివరకు వేసినటువంటి బోరింగులలో 80 పర్సెంటు ఫెయిల్ అయినవే, రిపేర్స్ లేవు. మీ డిపార్టుమెంట్ వారే ఒప్పుకుంటున్నారు. మీ రిపోర్టులోనే వుంది. వాటర్ టేబుల్ బాగా పెరిగిన చోట కొంతవరకు బోరింగులు పని చేస్తున్నాయి. వాటర్ టేబుల్ చాలా దిగువన వున్నచోట బోరింగులు పని చేయడం లేదు. బోర్‌వెల్స్ వల్ల డబ్బు వృధా అవుతున్నది.

గ్రామాలలో మంచినీటి విషయంలో ప్రొటెక్టెడ్ వాటర్ స్కీముకు మీ డిపార్టు 12-20 p.m.
మెంటువారు యిచ్చిన సంఖ్యకే ప్రభుత్వం ఎంకరేజ్‌మెంటు యివ్వడంలేదని అంటున్నారు. ప్రభుత్వం అయితే ఎవరైతే వారికి సహాయపడతారో వారికోసమే ఒక స్కీమును కనిపెడుతున్నారు. అది ప్రభుత్వంలోని వారికి అలవాటు అయిపోయింది. ఎందుకంటే సోంపేట తాలూకాలో యిపుడు మంచినీటికి ప్రజలు పడుతున్న యిబ్బందులు చూస్తే తెలుస్తుంది. ఒక కుటుంబంలోని మనిషి రెండు మైళ్ళదాటి మంచినీరు తేవడానికి నీరు ఉండే ప్రాంతానికి వెళ్ళివావడానికి అతనికి ప్రత్యేకం సరిపోతున్నది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండుమూడు రజితోత్సవాలు చేసుకున్న తరువాత కూడా యీనాటివరకూ మంచినీరు గ్రామాలలో అందని పరిస్థితి ఉన్నదంటే మన పరిపాలన ఏ విధంగా, ప్రోగ్రసివ్‌గా ఉన్నది తెలియడానికి యీ నీటి సప్లయి లేని గ్రామాలు విదర్శనంగా ఉన్నాయి ఇకపోతే చదువు విషయంలో ఆశ్రమ పాఠశాలలు పెడుతున్నాము. వయోజన విద్యా కేంద్రాలు కూడా పెడుతున్నాము.

కాని పల్లెటూరులలో యీ పారశాలలు లెక్కలలో మాత్రమే ఉన్నాయి. గ్రామాలలో అయితే వాటి సైన్‌బోర్డులు కూడా కనపడడంలేదు ఎపుడయినా విద్యా శాఖకు సంబంధించిన ఇనిస్పెక్టర్లు ఇనిస్పెక్షన్‌కు వస్తారని తెలిస్తే ఏ పదవుల పాఠశాలో కొంతమంది విద్యార్థులను ఉండి ఇన్‌స్పెక్షన్స్ అయిన తరువాత ఇన్‌స్పెక్టర్లవద్ద బడులు జరుగుతున్నట్లు సంతకాలు తీసుకోవడం జరుగుతోంది. ప్రాథమిక విద్య విషయంలో యీ విధంగా ఉంది. ఇకపోతే మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఇంత డబ్బు కేటాయించామని లెక్కలు చెబుతున్నారు. కాని యీ ఇరిగేషన్ స్కీములు ప్రజలకు పనికిరావడం లేదు. కాని స్కీము శాంక్షన్ అయిపోయిన తరువాత పని అయిపోయినట్లు చెక్ మెజర్ మెంట్సు తీసుకున్నట్లు వ్రాసుకొని డబ్బు యివ్వడం జరుగుతోంది. ఇది ఏమీ ఆధారం లేకుండా కాంట్రాక్టర్లకు డబ్బు యిస్తున్నట్లు కాదా ? ఇటువంటి విషయాలు ప్రభుత్వం ఎంక్వయిరీ చేయిస్తే తెలుస్తుంది. మా శ్రీకాకుళం జిల్లాలోనే ఫ్లడ్ రిలీఫ్ వర్క్స్ క్రింద మైనర్ ఇరిగేషన్‌కు 12 లక్షల రూపాయలు 15 రోజులలో తిని ఉన్నారు కాని దేశంలో యీ మైనర్ ఇరిగేషన్ విషయంలో పని ఏమీ జరగడం లేదు. డబ్బు మాత్రం ఖర్చు అవుతున్నట్లు లెక్కల్లో చూపిస్తున్నారు. దానిమీద కొంత ఎంక్వయిరీ అయినది. కొంత పూర్తి కాలేదు. అందువల్ల ఇరిగేషన్ విషయంలో చేస్తున్న పనులు ఏమీ బాగా లేదు. ఈ ఇరిగేషను స్కీముల విషయంలో ప్రతీ జిల్లాకు యింత డబ్బు కేటాయించాలని, యీ పనులు చేయాలని ఒక పాలసీ అనేది ఉంటా ప్రభుత్వానికి అని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ వచ్చినపుడు యీ రాష్ట్ర బడ్జెటు 97 కోట్లు ఉందని నాకు గుర్తు తప్పు అయితే సవరించుకోవచ్చును కాని అదే బడ్జెటు యిపుడు రెండువేల కోట్ల బడ్జెటుగా ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నది. మీరు యీ డబ్బు అంతా కూడా ప్రజలమీద పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారు. ఇంత డబ్బు వచ్చినా పల్లెటూరిలో ఒక స్కూలు బిల్డింగు లేదు. పల్లెటూరిలో ఒక హాస్పటల్ బిల్డింగు లేదు. కాగితాలమీద మాత్రం లక్షలాది రూపాయలు యీ గ్రామాలలో ఖర్చు చేస్తున్నట్లు చూపిస్తున్నారు. ఇక ఎలక్ట్రిసిటీ విషయంలో రెండురోజుల క్రితం యీ ఎసంబ్లీలోనే చర్చకు వచ్చింది. ఒక బిర్లా కంపెనీవారికి ఎలక్ట్రిసిటీ విషయంలో 6 కోట్ల రూపాయలు రాయితీ యివ్వడం జరిగింది. అదే ఎలక్ట్రిసిటీ రైతులకు సప్లయి చేసినపుడు అతను నయాపైసా కరక్టుగా కట్టకపోయినా అతని కరెంటు సప్లయి వ్యూజు తీసివేసి ఆపుచేస్తారు. ఈనాడు యిటు వంటి అవాచకాలు ఎందుకు జరుగుతున్నాయంటే కాంగ్రెసు(ఐ) పార్టీకి మెజారిటీ ఉంది. అందువల్ల వారికేమీ భయంలేదని వారి నమ్మకం కాని మీరు ఎంతోకాలం ప్రజలను మాయచేసి, అల్లకల్లోలం చేసి మభ్యపెట్టలేరు. కొంతకాలం కొంతమందే మోసము చేయగలరు. ఇపుడు రాజ్యసభ ఎలక్షన్స్‌లో బాబుల్ రెడ్డిగారికి 66 ఓట్లు వచ్చాయంటే యిపుడంతా అధికారపక్షమునుకోని పార్టీ సభ్యుల విశాలహృదయమే అందువల్లనే ఎప్పుడూ

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982.

చరిత్రలో జరగని విధంగా బాబుల్‌రెడ్డిగారు రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇకపోతే ఢిల్లీలో చూస్తే అత్తాకోడళ్ల తగాదా నడుస్తోంది. అది కుటుంబ వ్యవహారం కాదని రాజకీయంగానే యీ వ్యవహారం రాజ్యాంగబద్ధంగానే జరుగుతోంది అంటున్నారు అందువల్ల ఎవరైనా మంచి చేసినా కాని కైసు పడ్తే ఎడ్రసుకూడా చెప్పిపోతారు ఎవ్వరూ అధికారంలో ఉంటారని అనుకోవడానికి లేదు. డాక్టర్ మేల్‌కోటే చనిపోయారు. ఆయన తెలంగాణాలో ప్రజలకు చేసిన సేవకు ఆయనకు ప్రజలుచెయ్యెత్తి జైకొట్టారు జోహార్లు అర్పించారు ఆయన ఆంధ్రప్రాంతానికి అంతగా పరిచయస్తులు కారు అటువంటి ఆయన మంచివారు చనిపోయారు. అధికారం పోయిన తరువాత అయ్యగారి సొగసు చూడండి అనే పరిస్థితిని తెప్పించుకోకూడదు కాంగ్రెసు(ఐ)కి మెజారిటీ ఉంది ప్రజలు ఎన్నుకున్నారు. మా 88 సంఖ్యనుంచి ముగ్గురు మీలో కలిసిపోయారు. అంటే 28 కి తగ్గిపోయామన్నమాట. కాని యిది శాశ్వతం కాదు. మీరు అధికారంలో ఉన్న తరుణంలో ఏప్రిల్ 10నో, 15నో యీ అసెంబ్లీని డిసాల్వ్ చేయవచ్చు (నో నో అధికారపక్ష సభ్యుల నొజ్జలు) నో నో అని అధికారపక్ష సభ్యులు అంటే సరిపోదు. ఈ డిసాల్వ్ చేయడం వారి చేతుల్లో లేదు. అంతా కూడా ఇందిరా గాంధీగారి చేతుల్లో ఉంది. తరువాత సినీయాక్టర్ ఎన్. టి. రామారావు తెలుగుదేశము అనే పార్టీని పెట్టారు. ఆయన తెలుగుదేశము ఆత్మగౌరవం నిలబెడతామంటూ సంకల్పంతో ఒక పార్టీని పెట్టారు. ఆయనకు తెలుగుదేశము ప్రజలను మరమ్మత్తు చేయాలని ఉద్దేశము ఉందేమో తెలియదు అధికారపార్టీయొక్క ప్రాబల్యం, ప్రతిష్ట, సామర్థ్యము తెలుసుకున్న సినిమా డైరెక్టరు, సినిమా ఆర్టిస్టు యిపుడు రాజకీయాలలో సినిమారంగాన్ని సృష్టిస్తున్నారు, అనుకుంటా. అందువల్ల యీ ఎసంబ్లీ డిసాల్వ్ కాకముందే అధికారపార్టీ సభ్యులు తాము చేసిన తప్పులు దిద్దుకోగలిగితే ప్రజలు హర్షిస్తారని మనవిచేస్తున్నాను. ఇపుడు రాజ్యాంగ చట్టానికి విరుద్ధంగా యీ వోట్-ఆన్-ఎకౌంటును యీ సభముందుకు తీసుకువచ్చారు.

అదేమి లెక్కలేదు. అధికారంవున్నది. మీ అధికారాన్ని ఒక పేరుతో పిలవడం, ఒక పేరుతో పొమ్మనడం. చాల సంకుచితమైన, నీచాతి నీచమైన రాజకీయ విధానానికి పాలుపడడం మంచిది కాదు. ఈ వోట్ ఆన్ ఎకౌంట్ పద్ధతిని పూర్తిగా ప్రతిఘటిస్తూ శలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : లీడర్ ఆఫ్ ది హౌస్‌ను అడుగుతున్నాను. ఇంకా ఆరేడుగురు స్పీకర్స్ ఉన్నారు. ఇది లాస్ట్ సమావేశము, ధాన్స్ యిస్తోంది అని అభిప్రాయం పరిపాటి అయిపోయింది. ఏమి చేయాలి ?

The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1982.

శ్రీ ఎ. మదనమోహన్ : ఇది ఆఖరి సమావేశము అని ఎవరూ ఎక్కడా ప్రస్తావించలేదు.

శ్రీ జి. లచ్చన్న : ఈ ప్రభుత్వం ఏది కూడ చేసినది చెప్పరు, చెప్పినది చేయరు

1-30 p.m.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : అధ్యక్షా, మీతోనే చాల మంది సభ్యులు కొద్దిగా గందరగోళంలో ఉండి ఆఖరు సమావేశము ఏదైనా మాట్లాడాలంటే అని ఆంటున్నారు. ఈ వాతావరణం రాష్ట్రా వ్యాపితంగా వ్యాపించి వున్నది. ఈ శాసనసభ సమావేశంలో యిది ఆఖరి సమావేశం కావచ్చు. మే; జూన్ నెలలో ఎన్నికలు రావచ్చుననే మాట. ఏదో కారణంగా ఎన్నికలు వస్తాయంటే యిబ్బంది లేదు. ఈ శాసనసభ ఎన్నుకోబడిన నాటినుంచి ఈ నాలుగు సంవత్సరాలలో-నాలుగు సంవత్సరాలుగా నిరంతరాయంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. దానికి ముఖ్యమంత్రులుగా డా. ఎమ్. చెన్నా రెడ్డిగారు, అంజయ్యగారు, భవనం వెంకట్రామ్ గారు ఉన్నారు వీరు ఏర్పాటు చేసిన మంత్రివర్గాలు, ఏర్పాటు చేసిన కార్పొరేషన్లు, నిర్వహించిన పరిపాలన, లా అండ్ ఆర్డర్ విధానం, సాంఘిక భద్రత, సాంఘిక న్యాయం, ముఖ్యంగా బలహీనవర్గాలు, హరిజనులు, గిరిజనులు, మధ్యతరగతి పేదవారు, యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులుగా ఉన్నవారు. వీరందరికైన వీరు కల్పించిన మార్పు ఏమిటి? ఈ నాలుగు సంవత్సరాలలో ఈ రాజ్యం సాధించిన చెప్పుకోగలిగిన ప్రగతి ఏమిటంటే ముగ్గురు ముఖ్యమంత్రులు వచ్చినారు. 150 మంది మంత్రులు వచ్చారు. 70 కార్పొరేషన్స్ వచ్చినాయి, ఇంకా వస్తున్నాయి. పోతున్నాయి అనేటటువంటి డంబాచారం తప్ప ఈ నాలుగు సంవత్సరాలలో ఈ ప్రభుత్వంలో యితోధికంగా సాధించిన సమస్యల పరిష్కారం వున్నదని గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పగలిగే ముఖ్యమంత్రి, మంత్రి, శాసనసభ్యులు నాకు ఎదురుగా ఉన్నట్లయితే నేను నిండుగా ఆనందించే వాడిని. ఇవ్వాళ రాష్ట్రంలో ఉన్న జనాభాలో మూడున్నర కోట్ల జనాభా పేద ప్రజలతో కూడిన జనాభా, రోజుకు రెండు పూటలు కడుపునిండా తినడానికి నోచుకోలేని దరిద్ర జనాభా. రోజురోజుకు పేదరికం పెరిగిపోతూ ఉండే కుటుంబాలు పెరిగిపోతూ ఉంటే ఆర్థిక సమస్యలు, బలహీనవర్గాల సమస్యలు పరిష్కారం కాకుండా సతమతమవుతూ ఆలో రామచంద్రా అని గోల పెట్టే కోట్లాది జనం వైపు చూస్తే రోజు రోజుకు సంక్షోభంలో యిరికిపోతున్నాము. సమస్యలు పరిష్కారం కాదుగదా, పరిష్కరించే మార్గం కూడ కనబడలేదు. దరి కూడ దొరకడం లేదు. అని గందరగోళం పెరిగిపోతున్నది గాని సమస్యల పరిష్కారం వైపు వున్నదని ఏ మాత్రం కూడా ఈ ప్రభుత్వం ఏ మాత్రం కూడ చెప్పుకోలేనటువంటి పరిస్థితికి దిగజారినది. ఈ రాష్ట్రంలో

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982.

ఈ నాలుగు సంవత్సరాలలో పూర్తిగా విఫలం అయింది. దిగజారిపోయింది; ప్రజల దృష్టిలో పతనం అయిపోతున్నదని చెప్పడానికి నేను సాహసించక తప్పదు ఈ కాంగ్రెస్ పార్టీకి బలం వున్నది ఒక జాతీయ పార్టీగా ఉండి యావద్భారత దేశంలో బలం ఉంది. ఇందిరాగాంధిగారి యొక్క పలుకబడి, ఆమె యొక్క చారిస్మా, దేశ వ్యాప్తంగా చక్కని అవకాశాలు ఉండి డబ్బులు ఉండి కోట్ల కొలది ప్రజలు క్రమ చేయడానికి తయారుగా ఉండి యిన్ని వనరులు ఉన్నప్పటికి అసమర్థంగా, అర్థరహితంగా బాధ్యతా రహితంగా తమ పదవులను పట్టుకొని ప్రేలాదే దృష్టితో లేక తమ నిరంకుశాధికారాన్ని చెలాయించుకుందామనె దృష్టితో, సంకుచితమైన పార్టీ స్వార్థాలు, వ్యక్తిస్వార్థాలు, ప్రజలను మరచిపోవడాలు, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేకపోవడం వల్లనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పూర్తిగా విఫలం అయిపోయిందని ఆరోపణ చేయడానికి యిది సముచితమైన సమయమని అందరూ అన్నట్లే బహుశ : యికముందు సమయం సభలో రాకపోవచ్చుకని ఖచ్చితంగా నిర్ద్వందంగా ఖండించ దలచుకొన్నాను. సిన్న ఫైనాన్స్ మినిష్టర్‌గారు చెప్పారు. చాల సంతోషంగా విన్నాను. ఈ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు సాగక పోవడానికి ఏదో బలహీనత వున్నది. ఒక గేదెను యిచ్చాము ఒక గొఱ్ఱెను యిచ్చాము. ఇంకా ఏదో యిస్తున్నాము, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అతనికి తన యొక్క స్టేక్ అందులో ఉండాలి. అలా ఉంటే తప్ప యిది ముందుకు పోయేటట్లుగా లేదు అని చెప్పారు. వారి యొక్క ఆలోచనలో కొంత లోతుకు పోయి తడిమినందుకు నేను అభినందిస్తున్నాను. కీలకమైన విషయాన్ని పట్టుకోక తప్పదు ప్రణాళికా ప్రగతిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న సందర్భంలో అనేక సబ్సిడీలు సహాయక చర్యలు చేస్తున్న సందర్భములో ఎంత చేసినప్పటికి తరుతాత లెక్క తీసుకుంటే సున్నకు సున్న హళ్ళికి హళ్ళి అనే పరిస్థితి దాపురించింది అంటే దానిని లోతుకు పోయి పరిశీలన చేయవలసిన అవసరం ఎంతగానో వున్నది నేను స్వయంగా నా అనుభవంతో చూచాను. నా కాన్‌స్టిట్యుయన్సిలో కాదు నా జిల్లాలో కాదు ఇతర జిల్లాల రిపోర్ట్ కూడ చదువుతున్నాము. ఈ రాష్ట్రంలో దాదాపు రెండున్నర కోట్ల మంది దరిద్ర రేఖకు దిగువగా ఉండే ఈ బలహీనవర్గాల యొక్క రూరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలలో అనేక విధాల సహాయం చేసి, అనేక బ్యాంకులు యిచ్చి అనేక రాయితీలు కూడ యిచ్చుకుంటూ చేస్తూ ఉంటే సంవత్సరానికి రాష్ట్ర వ్యాపితంగా 25 లక్షల జనాభా దారిద్ర్య రేఖకు కాస్త పైకి ఉండాలి అని, వాస్తవమైన ఎసెస్‌మెంట్ కాకుండబ్బులు ఖర్చు అయినాయి గదా అని ఊహించుకుంటే, 45 లక్షల జనాభా క్రిందికి పోయినారు అని లెక్క వస్తున్నది. ఒక రోజు రాజశేఖర రెడ్డిగారితో చెబితే నిజమేనండి, వర్ధతి అలాగే వున్నది. నాకేమి అర్థం కావడం లేదు అన్నారు. ఇప్పుడు ఆర్థిక మంత్రి

గారు చక్కగా చెప్పారు. ఏదో విధంగా యిందులో మౌలికమైన మార్పు తేకపోతే ఈ ప్రణాళిక ఈ ప్రగతి, ఈ ఖర్చులు, ఈ బడ్జెట్‌లు ఎదో కొంత మేరపు మిగులుతుంది తప్ప నిజమైన సమస్యలు, పేదరికాన్ని పరిష్కరించి ప్రజలలో ఆత్మ సంతృప్తిని కలిపించి వారిలో ఒక యింపాక్ట్ కల్పించి మనం ముందుకు పోతున్నామనే విశ్వాసాన్ని కల్పించడంలో విఫలం అవుతున్నది. ఒక విషయం నేను మనవి చేస్తున్నాను. ఈ సిస్టమ్ మమ్మల్ని నాశనం చేస్తున్నదని ప్రజలు ఏడుస్తున్నారు. గ్రామీణ వ్యవస్థలో పటేల్ పట్వారీ సిస్టమ్, పతందారి విధానం, పట్టణాలకు వచ్చినట్టయితే వ్యాపార విధానం, హోల్ సేల్ ట్రేడర్స్ చేస్తున్నటువంటి కుంభకోణం, యింకా గ్రామ సీమలో భూస్వామ్య విధానం, భూస్వాముల యొక్క అక్రమ కబ్జాలు, లావాదేవీలు చూడండి. అర్బన్ ఏరియాలోకి వస్తే సీలింగ్ అమలులో లేకుండా పెద్దపెద్ద భూస్వాములు పెద్ద పెద్ద భూస్వాములు లక్షల కోట్ల రూపాయలు ఏ విధంగా సంపాదిస్తున్నారో చూస్తూ ఉంటే ఎందుకు అనుమతిస్తున్నారు. అర్బన్ సీలింగ్ యాక్ట్‌ను తు.చ. తప్పకుండా అమలు పరచినట్లయితే, లాండ్ సీలింగ్ యాక్ట్ వల్ల వ్యవసాయ భూముల సమస్యను పరిష్కారం చేసినట్లయితే వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు యిచ్చి, వారికి గ్యారంటీ యిచ్చినట్లయితే కొన్ని వ్యవస్థాపరమైన మార్పులు కనీసం మూడు, నాలుగు ప్రారంభించి, చేసి జయప్రదం చేస్తారనే నమ్మకం లేదు. ఏ ప్రభుత్వానికి అయినా సాధ్యం కూడా కాదు. చిత్తశుద్ధితో ప్రజాస్వామ్యం మీద విశ్వాసంతో, ప్రజల మీద అభిమానంతో ఈ దేశానికి అనేక సంవత్సరాల నుంచి జాతీయ నాయకులు చేసిన వాగ్దానాలు పరంపరను అమలుపరచాలనే చిత్త శుద్ధితో ముందడుగు వేస్తే కాంగ్రెస్ పార్టీని కాదనే అధికారం ప్రతిపక్షానికి లేదు. మిమ్మల్ని కాదనే ప్రతిపక్షం నిలవ లేదు. మీరే అలా చేయదలచుకుంటే అంతకంటె ఎక్కువ సంతృప్తి ప్రతిపక్షానికి యింకా ఎక్కడ ఉంటుంది ?

12-40 p.m.

కాబట్టి, అది జరగాలి. నేను అడుగుతున్నాను. యీ నాలుగు సంవత్సరాలలో మీరు ఏమి చేశారు ? వున్న అర్బన్ సీలింగు యాక్టును డైల్యూట్ చేశారు. తాలూకా హెడ్ క్వార్టర్సుకు వెళ్ళి చూడండి. ఒక ఎకరం నాలుగైదు వేలకు అమ్మవలసింది, యీనాడు పెరిగిన ధరలనుబట్టి నాలుగైదు లక్షలకు అమ్ముకుంటున్నారు. గజం వేలకు వేలు చొప్పున అమ్ముకుంటున్నారు. దానిని అరికట్టే శక్తి మీకు వుందా ? అరికట్టాలనే వుద్దేశం మీకు వుందా ? లేదు. మీకా వుద్దేశమే లేదు. ఈ ధరల ఒడుదుడుకులలో పేద ప్రజలు నలిగిపోతున్నారు. నాశనమైపోతున్నారు. దీనిని కంట్రోల్ చెయ్యాలనే నిజాయితీ చిత్తశుద్ధి, వుద్దేశం మీకు లేవు. ఈ అర్బన్ సీలింగ్ చట్టాన్ని డొంకదారిని వెళ్ళి నీరు కార్చేశారు. రూరల్ సీలింగు యాక్టు, అగ్రికల్చరల్ సీలింగు యాక్టు - అన్ని యీ విధంగా నీళ్లు కార్చేస్తున్నారు. వీటిని చిత్తశుద్ధితో అమలు జరిపే ప్రయత్నమే

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982

వుంటే, మరో పదేళ్ళ తరువాత ఈ ఓటర్లలో మంచి ప్రభుత్వం [illegible] ప్రయత్నం చేశారు మంచి వుద్యోగాలతో చేశారు అని ప్రజలు మెచ్చుకోవాలి అంతానం వుంటేది. ఒక్కసారి పరిశీలించండి. గత పదిహేను ఇరవైఏళ్ళలో కాంగ్రెసువారు చేపట్టిన కాని. నిజమైన భూ సంస్కరణలు ఎంతవరకు అమలు జరిగాయి. ఆస్థి సంస్కరణలు కావాలి. మౌలిక సంస్కరణలు కావాలి. కాగితంపై 20 సూత్రాలని, 25 సూత్రాలని, లేదు సరికొత్త 30 సూత్రాలని అని చాటుతూ వుంటే - ఏలిన వారు ఏమిచేస్తున్నారయ్యా అంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారు. అన్న సామెతవలె తయారవుతుంది తప్ప మీరు నిజంగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు కాదు. నేనిది రాజకీయ ఉద్దేశాలతో చెప్పడం లేదు. ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి. ఇంత పెద్ద పలుకుబడి గలిగిన నాయకురాలు ప్రపంచంలో ఎవరికి దొరికి వుండదు. ఈ దేశంలో దొరికింది. ఇందిరాగాంధీగారి నాయకత్వానికి విపరీతమైన పలుకుబడి వచ్చింది. ప్రజలు నమ్మారు. తమ చరిత్రం పోతుందనుకున్నారు. దేవుణ్ణి, వ్యక్తులను ఆరాధించే దేశమిది. ఫలితం లభిస్తుందని నమ్మారు. ఇందిరాగాంధిని నమ్మారు. నమ్మినందుకు వారిని నేను నిందించడం లేదు. మీ నమ్మకద్రోహం చేసిన నాయకత్వాన్ని నేను ఖండిస్తున్నాను. అట్లా ఖండించడం నా విద్యుక్తధర్మం. నాలుగు సంవత్సరాలుగా చేసించి ఏమిటి ? ఏమి సాధించారు ? ఇప్పుడు ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నారు తప్ప - ఇది సాధించాము, ఇది చేశాము ? అని చెప్పే స్థితిలో మీరు లేరు. దీనివల్ల, ఈనాడు పెద్దయెత్తున కాంగ్రెస్ పార్టీ పలుకుబడి ఎరోజన్ అవుతుంది. నేను భయంతో యిది చెప్పడం లేదు. నాకేమీ భయం లేదు. వాస్తవం చెబుతున్నాను. ఇదొక జాతీయ సత్యంగా చెబుతున్నాను. దీనివల్ల దేశంలో మౌలికమైన మార్పులు రావాలి కాబట్టి చెబుతున్నాను. ఈనాడు దేశంలోవున్న ఈ పరిస్థితులకు కారకులు మీరు. ఈ పరిస్థితులు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు ఒక ప్రత్యామ్నాయం ఏర్పాటు చెయ్యకపోతే, ప్రత్యామ్నాయంగా ఒక పరిపక్వమైన పరిపాలన వచ్చే ప్రయత్నం చెయ్యకపోతే ఇంక యీ రాష్ట్రం బాగువడేది లేదని గమనిస్తున్నారు. ఇవాళ తాత్కాలికంగా రాజ్యసభ ఎన్నికలలో గెలిచారనిగాని, లేక కొందరు అమ్ముడు పోయారని ఖండించడంతో పూరుకోవడం లేదు. అసలు దీని అంతటికి వెనకవున్న రహస్యం ఏమిటి ? ప్రజలను మరచిపోయి, ప్రజా సమస్యలను మరచిపోయి, ప్రజల కిచ్చిన వాగ్దానాలు మరచిపోయి స్వార్థ ప్రయోజనాలకు దిగజారి నందువలనవే పరిస్థితులు ఈవిధంగా తయారైనవని చెప్పడానికి వేరే నిదర్శనమేమీ అక్కరలేదు. మిత్రులు కోన ప్రభాకరరావు గారు - ఆర్థిక మంత్రిగారు - వారి అదృష్టానను మా అదృష్టాన యింకో పది మాసాలపాటు వారు వుండగలిగితే, మళ్ళీ బడ్జెట్ ప్రవేశ పెట్టగలిగే అవకాశం వారికి కలిగితే ఈ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని, పొలిటికల్‌గా ఈ రిపోర్ట్‌ను పైన పెడితే కేంద్రీకరించమని చేసు

చెబుతున్నాను. ఖర్చం వెంకట్రాం గారు వచ్చి కొన్నిరోజులు గడిచిపోయాయి, ఏదయినా ఒ పా సి స్టేట్‌మెంట్ యిస్తారేమోనని ఆశించాను అహుళా వారికి తీరిక దొరకలేదేమో, ఈ చిత్రాలతో, ఈ మూసుకోవడం, తెరుచుకోవడం దీనికే సమయ మంతా స ుతు దేమో వారేదో పాజిసీ స్టేట్‌మెంటు యిస్తారని, ఉద్ధరిస్తారనే, నమ్మకం లేదు మళ్ళీ ఒ సారి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కోరడం నా ధర్మం మౌలికమైన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించండి, తద్వారా మీకు ఇవ్వబడిన అధికారాన్ని సార్థకం చేసుకోండి అప్పుడే దేశానికి నిజంగా సేవ చేసిన వారపుతారని మనవిజేస్తున్నాను నేను మరొకసారి చెబుతున్నాను-ఇవాళ యీ ఎన్.ఆర్. ఇ.పి కార్యక్రమాలు-రూరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు-వీటి ద్వారా మీరు సాంఘిక న్యాయం చేస్తామంటున్నారు. వీటిద్వారా మీరేమీ చెయ్యలేరు. ఈ కార్యక్రమాల ద్వారా ఎంతో దుబారా అవుతున్నది ప్రతి జిల్లాకు, ప్రతి సంవత్సరం రెండుకోట్లు కేటాయిస్తే అంతలో పావలా వంతు కూడా ప్రజలకు సంబంధించి నిజంగా ఖర్చు కావడం లేదు. రెండుకోట్ల రూపాయలూ వృథా అవుతున్నది. లంచగొండి అధికారులు, గ్రామీణ పైరవీ కార్లు, మధ్యదళారీలు దీనిని తింటున్నారు. ప్రజలకు చేరడం లేదు. వారి ఆర్థికాభివృద్ధికి సాంఘిక న్యాయానికి తోడ్పడే పరిస్థితి లేదు. ఎందుకు చేస్తున్నారివి ? సెంటర్ 50 పర్సెంట్, స్టేట్ 50 పర్సెంట్ అని స్కీమ్స్ పెట్టి చేస్తున్నారు తప్ప, ఆచరణలు ఏమి జరుగుతున్నదో యీ స్కీమ్స్ గురించి ఇవాల్యూయేట్ చేశారా ? లేదు. ఇతర డెవలప్‌మెంటల్ కార్యక్రమాల విషయంలో కూడా యిది స్పష్టంగా కనబడుతున్నది. వీటికి పైనుంచే బ్రేక్ వేసి, ముఖ్యమైన మౌలిక సంస్కరణలు తీసుకుని, ఆ తరువాత - వారికి సబ్సిడీ కాష్ రూపంలో యివ్వకుండా కైండ్ రూపంలో - ఇళ్లు కట్టుకోవడానికి కలప యిచ్చే విధంగా కైండ్ రూపంలో యిచ్చి పనిచెయ్యాలి తప్ప మరొకరకంగా జరగదు. పట్టేడు ఇళ్ళు అన్నారు ఇదంతా పబ్లిబూటకపు ప్రచారం, లెక్కలు చూడండి, చెన్నా రెడ్డిగారి నుంచి ఇప్పటివరకూ ఒక్కొక్క జిల్లాకో మీరు చెప్పిన కోటా ప్రకారం ఏమీ జరగలేదు. మూడేళ్ల క్రిందట వేసిన ఇళ్లు ఇప్పుడు కూలిపోతున్నాయి. రూ. 400 ఇచ్చారు, ఇప్పుడు వెయ్యి రూపాయలు అన్నారు. ఆ నాలుగువందలూ పోయాయి. యీ వెయ్యి పోతాయి, కనీసం తమ స్వంత డబ్బు కొంత పెట్టుకుని, కొంత సబ్సిడీ తీసుకుని, కొంత బ్యాంకునుంచి రుణం తీసుకుని కనీసం 25 ఏళ్లపాటయినా ఇంట్లోవుండ గలిగే ఇళ్లు కట్టుకునే ప్లాన్ అయినా ఏమైనా వేశారా ? అంటే లేదు. వెయ్యి రూ.ల ఇళ్లు, రెండు వేల రూ.ల ఇళ్ళు, మూడు వేల రూ.ల ఇళ్ళు, పర్మనెంటు, సెమి పర్మనెంటు అంటూ్ట్ హరిజనులకు ఇళ్లస్థలాలు యిచ్చారా ? రైతుకు గిట్టుబాటు ధర యివ్వ గలుగుతున్నారా ? వ్యాపారులకు కంట్రోల్డు సరుకులు సక్రమంగా సప్లయ్ చేయగలుగు తున్నారా ? ఏది ముట్టుకున్నా అందులో ప్రభుత్వం వైఫల్యమే తప్ప న్యాయమైన

సక్రమమైన మార్గంలో పోవడం లేదు. ఈ ప్రభుత్వం యింక ముందుకు నడవలేదు. ప్రభాకరరావుగారికి ఎంత మంచి ఉద్దేశాలున్నప్పటికి - యిప్పటికి చాలా లేట్ అయి పోయింది. మీ ఉద్దేశాలు ఫలిస్తాయని నమ్మకం నాకు లేదు. వెంకట్రాంగారు గూడ్స్ డెలివరీ చేస్తారనే ఆశ ఎవరూ పెట్టుకోవడం లేదు. ఇటీజ్ హై టైమ్ దట్ దిస్ గవర్న మెంట్ షుడ్ గో - పరిశుభ్రమైన పరిపాలన కావాలంటె, పరిశుభ్రమైన శాసనసభ కావాలి ఇవాళ శాసన సభ్యులు అమ్ముడుపోయారంటె-అందుకు మనం తలలు వంచు కోవడం కాదు. తలలు తీసేసుకోవాలి. 100-150 మంది వరకు అమ్ముడుపోయారు. ఎందుకింత, దేనికొరకు పరిపాలన చేస్తున్నారు ? ఒక్కక్షణంకూడా ఇక్కడ కూర్చునే నైతిక పరిస్థితి లేదు. అందువలన, ఇటువంటి పరిస్థితిలో, ఒక వయెబుల్, స్టేబుల్, ఆల్టర్‌నేటివ్ యీ రాష్ట్రానికి కావాలంటే కమ్యూనిస్టు పక్షాలు, ప్రజాస్వామ్య పక్షాలు. వ్యక్తులు అందరూ కలిసి యింకేదయినా ప్రయత్నం చేసి, యీ రాష్ట్రాన్ని ఉద్ధరించ డానికి ప్రయత్నించాలి తప్ప యిక ముందు మీ బండి సాగదని, సాగనివ్వకూడదని మరొకసారి నేను మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అప్పారావు :- అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు 12-50p.m.
ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో 600 కోట్లు ఉంటే 2400 కోట్ల రూపాయలు కట్నాల బడ్జెట్ ఉంది మన రాష్ట్రంలో. ఈ వ్యత్యాసాలు ఎప్పుడు ఎట్లా పోతాయో తెలియదు. ఇండస్ట్రియల్ విషయంలో మనం ఏమి చేసినప్పటికి క్రింద గ్రామస్థులకు అందడం లేదు. ఎన్నో వ్యాధులు, సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు ఒక్కొక్క డిపార్టుమెంటు ఒక వ్యాధి. ఒక్కొక్క సబ్-రిజి స్ట్రారు ఏరియాలో భూమి ఇంతకు కొనాలని పెట్టారు. 50 వేల అందులో 30 వేల ఖరీదు ఉంది నేడు. 20 వేలు అని వ్రాసుకున్న తరువాత దాని మీద 30 వేలు, మాకు ఇంత నష్టమైనదని కోర్టుకు వెడుతున్నారు. ఇక్కడ ప్రభుత్వాలు మారుతాయి కాని అక్కడ కోర్టులలో తేలడం లేదు. గ్రామ స్థాయిలో రక్తమాంసాలు పిండే పద్ధతులే తప్ప వారికి అనుకూలమైన వాతావరణం ఎక్కడా లేదు. పంచాయతీలకు 50 శాతం రెవెన్యూ ఇస్తే తప్ప అవి స్వశక్తిపై నిలబడి గ్రామాలను పాలించలేవు. ఏ విషయం లోను శుద్ధి, అనేది, సితి అనేది లేదు. వీటినన్నింటిని సరిదిద్దే క్రొత్త ప్లాను వేయాలి. గ్రామాలలో పేదవారికి ఏ కులం వాడైనప్పటికి మూడు సెంట్లు ఇండిస్థలం ఇవ్వించాలి. ఆ విధంగా అంచనేసే బాధ్యత గ్రామంపై ఉంది. మంత్రిగారి గ్రామమైనా ఎం.పి. గారి గ్రామమైనా శాసన సభ్యుని గ్రామమైనా అవసరమైన ప్రతివాడికి ఇండ్లస్థలం ఇచ్చాం ఇంక కొరవలేదని చెప్పగలిగే గ్రామం ఒక్కటైనా ఉందా ? లేదు. ఇది నా రాష్ట్రం కాదు. భాషా మోహం, కుల మోహం, ధన మోహం నాకవసర లేదు. కష్టమని ఏడ్చినా

చేయాలనే ధ్యేయం కలవాణ్ణి. నా భావాన్ని మీరు చెప్పకుండా అణచివేస్తున్నారు. అది మీ ఇష్టం. సెలవు.

శ్రీ కె. రంగారావు :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎట్లాగూ దేశాన్ని బాగు చేయలేదు, ప్రజలకు ఉపయోగం లేదు, కనీసం మాట్లాడడానికి అవకాశం కూడా లేకుండా చేసారనే మేము దుఃఖపడేది. అటుప్రక్క కూడా కొద్దిమంది చిన్న వారున్నప్పటికి చాలామంది దేశంకోసం త్యాగంచేసిన వారున్నారు. అందరూ త్యాగంచేసినా చేయక పోయినా, ఎంతోమంది మహనీయులు, నాయకులు జైళ్ళకు పోయి, తమ సర్వస్వాన్ని కోల్పోయి, త్యాగంచేసిన ఫలితంగానే మనకు స్వతంత్రం సిద్ధించింది. ఇది అందరికి తెలిసిన విషయమే. అటువంటి స్వతంత్రాన్ని మనం ఎటువైపు తీసుకువెడుతున్నా మనేది గమనించాలి. చేనే కంచె మేస్తే రక్షణ ఎవరూ ఇవ్వలేరు. మనం వేసే ఎత్తు గడలు, చేపట్టే విధానం ప్రజలను ఎంతవరకు నైతికంగా ముందుకు తీసుకువెడుతుందనేది ఆలోచించినప్పుడు నిన్న జరిగిన రాజ్యసభ ఎన్నికల దృష్టాంతం మరచిపోవడానికి లేదు. ఆరవ అభ్యర్థిని నిలబెట్టినప్పుడే మీకు తెలుసు సంఖలతో కొంటారని. వారితోబాటు మరొకరు కొనడానికి సిద్ధంగా ఉన్నారని మీకు తెలుసు. ఎందుకు ఈ అవకాశం ఇచ్చారు? ఎందుకు జనాన్ని కరప్ట్ చేసారు? రాజ్యాన్ని కరప్ట్ చేసారు, శాసన సభ్యులను కరప్ట్ చేసారు. ఇటువంటి మీరు ఏ విధంగా మంచి రాజ్యం తీసుకురాగలరో గుండెలమీద చేయివేసుకుని చెప్పండి. ఆ కుర్చీలో కూర్చోడానికి మీకు నైతికమైన బలం ఉందా అని అడుగుతున్నాను. ఏరి మంది ఈ విధంగా చేస్తే మీకు చీమ కుట్టినట్లు లేదా? మీరు ఈ రాజ్యాన్ని పరిపాలించగలరా? మీరు నేర్చుకోవలసింది, చేయవలసింది చాలా ఉంది, ధర్మబద్ధంగా నైతికంగా నిక్కచ్చిగా ఈ దేశాన్ని పరిపాలించాలి. పెద్ద పెద్ద మాటలు చెప్పడం నాకు చేతకాదు. నేను ఎం.ఏని, బి.ఏని కాను. మీ పరిపాలన లోప భూయిష్ఠంగా ఉంది. ఆరుకోట్ల ప్రజానీకాన్ని అక్రమమైన మార్గాల్లో ఉండేట్లా మీరు ప్రోత్సహిస్తున్నారు. దీనికి నిదర్శనాలు నేను చెప్పదలచుకున్నాను. నిరుద్యోగ సమస్య ఉంది. దీనిని తీర్చాలని మీరు అభిప్రాయపడుతున్నారు. ఏ విధంగా తీర్చదలచుకున్నారు? మీ విద్యావిధానంలో ఇప్పటికే ఎన్నో లోపాలున్నాయి. ఏ విధంగా నిరుద్యోగం తీర్చగలరు? బడ్జెటులో కోటానుకోట్లు ఖర్చు అవుతున్నప్పటికి అంతా నిరుపయోగం అవుతున్నది. ఒక రూపాయి ఖర్చుచేసామంటే ప్రతి రూపాయికి విలువ, ప్రయోజనం ఉండాలి. దేశానికి ఆ ఖర్చువల్ల ప్రతిఫలం రావాలి. దుర్వినియోగం కాకుండా ఉండాలి. ఇంతకాలం ప్రయాణం చేసినప్పటికి గమ్యానికి చాలా దూరంలో ఉన్నాం. మనలోని లోపాలవల్లనే ఏమీ సంబంధం లేనివారు, నైతిక్కలాడేవారు తామే ఈ రాజ్యాన్ని పాలించవచ్చునని అనుకుంటున్నారు. ఎంతోమంది రాజకీయవేత్తలుండగా

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982.

ఎందుకు ఇట్లా అనుకుంటున్నాను? ఇంకుండి రాజీనామాలు ఇవ్వకుండా రాజీనామాలు ఇవ్వకుండగా, వారు రాజ్యం పట్టుకోవాలనే ఈహ ఎందుకు వచ్చింది? మీ పద్ధతులవల్ల, మీ నడకవల్ల, మీ ఆవిర్భావంవల్ల. ప్రతివాడికి ఈ విధమైన అభిప్రాయం కలుగుతున్నది. ఇక మా స్వంత సమస్యకు వెడతాను. రాజేశ్వరరావుగారు, లచ్చన్నగారు చెప్పారు. అంతకంటే ఎక్కువ చెప్పగలిగింది లేదు. ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేయదలచుకున్నప్పుడు అక్కడ ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నామో అది సద్వినియోగం అవుతున్నదా లేదా అనేది ప్రధానమైన సమస్య.

ఐందరు పోర్ట్ వుంది. నాదెండ్ల భాస్కరరావుగారు రేవుల మంత్రిగా వున్నపుడు 1-00 p.m.
శ్రమ తీసుకొని ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టారు. ప్రభుత్వాలు మారడమువల్ల, వారిలో వారికి తగాదాలు వుండడమువల్ల అక్కడున్న పోర్ట్ ఆఫీసర్‌ని మార్చారు కాని మరల యింతవరకు ఎవ్వరినీ వేయలేదు. అక్కడ మనిషి ఎవడూ లేరు. మనకు వచ్చే ఆదాయము పోర్ట్‌వల్ల రావడము లేదు. గొడ్లశాలలాగ పోర్ట్ ఆఫీసు తయారైనది. దీనిని కార్యశీల ముఖ్యమంత్రిగారు తీసుకొంటారా? ఎవరు తీసుకొంటారు? కోటి రూపాయలు ఖర్చు పెట్టిన చోట అజమాయిషీ చేయకుండా పరిపాలనలో వున్నారు. ఎగుమతి, దిగుమతులు చేస్తూ సరియైన ఏర్పాటు కనుక చేసివున్నట్లయితే కొన్ని వందలమందికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చు. ఆదాయం వచ్చే అవకాశము వుంటుంది. ఆదాయము వచ్చే పోర్ట్, పేరు ప్రతిష్టలు వున్న పోర్ట్. ఇప్పుడు పోర్ట్స్ శాఖ నాగేశ్వరరావుగారికి యిచ్చారు. వారు తగిన శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేయాలని మనవిచేస్తున్నాను. ఐందరు తీర ప్రదేశము. సోడా యాస్ ఫ్యాక్టరీ అక్కడ పెట్టాలని ఆందోళన వస్తే మన ప్రభుత్వము లైసెన్సు తీసుకొన్నారు. కాని యింత దాని స్వరూపము తెలియదు. ఉప్పు ఫ్యాక్టరీ పెట్టారు. ఇది ఎప్పుడు పెడతారో తెలియదు. వారిలో వారికి వున్న తగాదావల్ల సరియైన సిస్టమ్ లేకపోవుటవల్ల ఎంతసేపూ వారు తమ పదవులను నిలబెట్టుకోడానికే ప్రయత్నించుకొనడం సరిపోతోంది తప్ప ఏ సమస్యను పరిష్కరించలేకపోతున్నారు. కరణాలు, బంజరు భూముల పంపకము, జంజరు భూములను పేదవారికి పంచిపెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ప్రతిపక్షాలవారికి వుంది. అభిప్రాయము మంచిది. కాని జరిగే కార్యక్రమము ఏమిటి? స్థానికముగా వుండే పేద హరిజనుల చేతులలో భూమి వుంది. కరణాలు, రెవెన్యూ ఇనస్పెక్టర్లు ఎక్కడో దూరముగా వున్న వందో, రెండు వందలో తీసుకొని పట్టా యిస్తూ చేస్తారు. స్పెసిఫిక్ కేసులు కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లాము. భూమి సాగుచేస్తున్న పేదరైతులను భూమినుంచి కదలవద్దని చెప్పాము. ఇటువంటి ఆక్రమాలను సరిదిద్దకపోతే ఏ విధంగా వ్యాయము జరుగుతుంది. ఎవరు సరిచేస్తారు? ప్రభుత్వ భూమిని భూమిలేని పేదవారికి పంచిపెట్టలేని స్థితిలో

వున్నారు దీనికి అంతా కారకులు కరణాలు. ముఖ్యమంత్రిగారికి పిటిషన్ యిచ్చినా, తహశీల్దారుకు పిటిషన్ యిచ్చినా క్రింద గ్రామస్థాయిలో వున్న కరణానికి వెళ్లవలసినదే. మనము ఎంత కారులలో తిరిగినా, అధికారము వుందని అనుకొన్నా వారి చేతులలో కీలుబొమ్మలమే. కనుక ఆ వ్యవస్థలో మార్పు చేయడము చాల అవసరము మార్పు రాకపోతే సక్రమముగా పని చేయలేరు.

(శ్రీ సి. ఎన్. రెడ్డి ఇన్ ది చైర్)

ఇళ్లస్థలాల గురించి, మచిలీపట్నంలో బైపాస్ రోడ్ వేశారు. ఆ రోడ్ వేసే టప్పుడు అక్కడ ఇళ్ళు అడ్డము వచ్చాయి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారికి పెర్సనల్ సెక్రటరీగా వున్న ఎ. వి. ఎన్. రెడ్డిగారు కృష్ణా కలెక్టరుగా వుండేవారు. ఆ ఇళ్ళు పీకేయకుండా నేను అడ్డము వచ్చాను. ఆ ఇళ్లవారికి స్థలాలు యిస్తాము, అడ్డము పెట్ట వద్దు ఒక ప్లాను ప్రకారము రోడ్ వేస్తున్నాము అని కలెక్టరుగారు చెప్పినపుడు కాదన లేక ఒప్పుకొన్నాము. ఇళ్లు పీకివేశారు. 360 రోజులు ఆఫీసులచుట్టూ తిరుగుతున్నాను. ఇంతవరకు వారికి స్థలాలు యివ్వలేకపోయారు. ఎందువల్ల అంటే వారి విధానములో వున్న లోపమూయిష్టమువలన ఏమీ చేయలేకపోయారు. మాటలు చెప్పడము తప్ప చేతలు చేతకావు చేయదలచుకొన్నది ఒక నిర్దిష్టమైన కార్యక్రమము కావాలి. విధానములో తప్పు వుంటే సరిచేసుకోవచ్చు. భూమి ఆక్రమణదారులు వుంటే వారు వేసుకొన్న పాక లను పీకివేసి, మరొక చోట వారికి స్థలాలు చూపించకుండా వారిని రోడ్‌పైన విడిచి పెట్టేస్తున్నాము. పేదలను రక్షించే విధానము యిదేనా 8 నెలలకొకసారి మంత్రివర్గాలు మారడమువల్ల వారి స్థానాలను ఎలా కాపాడుకొనాలా అనేదానితోనే సరిపోతున్నది కాని పరిపాలనయందు దృష్టిని కేంద్రీకరించలేకపోతున్నారు.

శ్రీ పి. నారాయణమూర్తి :- కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీకి పునాదిరాయి వేశారు. సుమారు 10 కొట్లపైన ఖర్చుపెట్టారు. దానికి సమ్మర్ స్టోరేజి టాంక్ సమకూర్చాను. దాని ప్రస్తక్తి యిందులో లేకుండా పోయింది. పోలవరం ప్రాజు గురించిన ప్రస్తావన యిందులో లేదు. పరిశ్రమలు పెరిగాయి. వ్యవసాయోత్పత్తి పెరిగింది. ధాన్యసేకరణ పెరిగింది. నిల్వలు పెరిగాయి. దానితోపాటు ధరలు కూడ పెరిగాయి.

1-10 p.m. 1960వ సంవత్సరంలో వంద రూపాయం విలువచేసే వస్తువు ఈరోజు గుంటూరులో 1981 డిసెంబరుకు 508 రూపాయలకు పెరిగిందని ప్రభుత్వం తయారు చేసి జీవన వ్యయ సూచికలో తెలుపబడింది. 1980లో 40 పాయింట్లు వుంటే 1981లో 50 పాయింట్లకు పెరిగింది. ఈ విధంగా జీవన వ్యయసూచి పెరుగుతున్నది. పరిశ్రమ

లలో సంఘటితంగా వున్న కార్మికులు కరువుబత్తెం పొందటానికి అవకాశం వుంది. కాని గ్రామీణ ప్రాంతాలలో వున్న వ్యవసాయ కార్మికులు పెరిగిన జీవన వ్యయానికి తట్టుకోలేక, సామాన్యమైన అవసరాలుకూడా తీర్చుకోలేని పరిస్థితిలో వున్నారు ఈనాటి జీవన వ్యయసూచికకు అనుగుణంగా వారికి కనీస వేతనాలను నిర్ణయించే విధానాన్ని ఇంతవరకూ చేపట్టలేదు పేదప్రజల యొక్క జీవన పరిస్థితులు మెరుగుపర్చటానికి ప్రభుత్వం పూనుకోవలసి వుందని మనవిచేస్తున్నాను. గత నెలలో తూర్పు గోదావరి జిల్లాలో పౌర సరఫరా జిల్లా మీటింగు జరిగినప్పుడు కలెక్టరు ఒక సజ్జెక్టు తీసుకు వచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో మనం ఇచ్చే అరకిలో పంచదారను తీసుకోలేకపోతున్నారు. కనుక కొనుగోలు శక్తి వున్నవారికి ఇవ్వాలని ఒక సబ్జెక్టు తీసుకువచ్చారు. అంటే గ్రామీణ ప్రజానీకం అరకిలో పంచదార కూడా కొనుక్కోలేని దుస్థితిలో వున్నారని అర్థం అవుతున్నది. ఇది చాలా శోచనీయం. పౌర సరఫరా క్రింద సప్లయి చేసే ముతక బియ్యం కిలో రెండు రూపాయల ధర వుంటుంది. కనీసం పనులు లేని రోజులలో అయినా వ్యవసాయ కార్మికులకు, చిన్న వృత్తులు చేసుకొనే వారికి సబ్సిడీ రూపంలో పదిహేను ఇరవై కోట్లు ఖర్చుపెట్టి అయినా సరే వారికి పనులు లేని ఆరు నెలల కాలం చౌక బియ్యం సప్లయి చేయాలని కోరుతున్నాను. ఆ కాలంలో కనీసం కిలో ఒక్క రూపాయికి సప్లయి చేయగల్గితే పేదవారికి ఉపకారం చేసినట్లు అవుతుంది. కనుక ప్రభుత్వం ఆ విధమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను. పంచదార సప్లయి విషయంలో తమిళనాడులో వున్న హైకోర్టు డివిజనల్ బెంచి ఆదాయం మీద పంచదారను పంచడం సరైనది కాదని తీర్పు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం పంచదారను ఎలాట్ చేసినప్పుడు తలసరి 4·6 గ్రాముల చొప్పున 1981 జనాభా ప్రాతిపదికపై ఇచ్చినట్లు చెప్పారు. కేంద్రం తలసరి ప్రాతిపదికపై ఇచ్చినప్పుడు మనం ఆదాయం ప్రాతిపదికపై ఇవ్వడం సరైనది కాదు. తమిళనాడులో కూడా తలసరి ప్రాతిపదికపై పంచదార సప్లయి చేయటానికి అంగీకరించారు. కనుక మనంకూడా ఆదాయంపై ఇచ్చే అశాస్త్రీయమైన పద్ధతి మాని శాస్త్రీయమైన పద్ధతిలో తలసరి ప్రాతిపదికపై పంచదార సరఫరా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మచ్చిందర్ రావు :- అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల గురించి ప్రతిపక్షాల వారు ఏమీ మాట్లాడటం లేదు. నిత్యావసర వస్తువులను బక్కెర, బియ్యం, కిరోసిన్ మొదలైనవి గ్రామగ్రామానికి అందచేసే పద్ధతిని ముఖ్యమంత్రిగారు మొన్న ఉగాదినాడు ప్రారంభించారు. కాని ప్రతిపక్షం వారు దానిని ఐలసర్చలేదు. ల్యాండ్ సీలింగ్ విషయంలో స్పెషల్ యాక్టు తీసుకువచ్చి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి కోటి హరిజనులకు కేటాయించటానికి ప్రయత్నిస్తున్నారు.

పట్టణాభివృద్ధి సంస్థలను విజయవాడ, వైజాగులలో ఏర్పాటు చేశారు. వారికి డబ్బు కేటాయించారు. అయినా వడ్డే ఎంగారావుగారు ప్రభుత్వం ఏమి చేయటలేదని చెప్పారు. హైదరాబాదు మునిసిపల్ ఎన్నికలు త్వరలోనే జరిపిస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. తహసిల్ ఆఫీసు, సమితి ఆఫీసులను ఏర్పాటు చేశారు. వారికి డబ్బు కేటాయించారు. పేదవారికి ఇండ్లస్థలాలు ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. సోషల్, ఎకనమిక్ సర్వే 1981 లో జరిపి 18 లక్షల మందికి ఇండ్లు లేనివారిలో 9 లక్షల 78 వేల మందికి భూములు కేటాయించారు. రెండవ ప్లానులో 8 లక్షల 82 వేల మందికి ఇస్తామని హామీ ఇచ్చారు వేయి రూపాయలు ఇండ్లు కట్టించటానికి ప్రయత్నిస్తున్నారు. వారి వారి నియోజకవర్గాలలో జరుగుతున్న మంచి పనులను సమర్థించకుండా ప్రతి పక్షాలవారు విమర్శించడం మంచిది కాదని మనవిచేస్తూ వారు తమ సహకారం ప్రభుత్వానికి అందచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జయరాములు (వనపర్తి) :- అధ్యక్షా, ప్రభుత్వం ఎన్నో మంచి పనులు తలపెట్టినా క్రింద వున్న ఉద్యోగస్తులు వాటిని సక్రమంగా అమలు పరచడం లేదు. అందువల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నది నిరుద్యోగాన్ని పోగొట్టాలనేది ప్రభుత్వ సంకల్పం. దేశంలో భూమి వున్న మనిషికే బస్సు రూట్లు, అతనికే ఫ్యాక్టరీలు వుంటున్నాయి. ఒకరికే అన్ని వుండటం వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడం లేదు. కనుక ఒక మనిషికి ఒకటే వుండాలి. భూమి వున్న వారికి ఫ్యాక్టరీ వుండ కూడదు ఫ్యాక్టరి వున్నవారికి బస్ రూట్లు వుంచకూడదు. ఆ విధమైన చట్టం ఒకటి తీసుకువస్తే దేశంలో దారిద్ర్యం తొలగి నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది కనుక ప్రభుత్వం అటువంటి చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. ధనలక్ష్మమ్మ (నిడుమోలు) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం హరిజన, గిరిజన, బలహీన వర్గాల మేలు కోసం ఏమో చేస్తోందని, వారి కోసం పాటు పడుతున్న దని రేడియోల ద్వారా, ఇతరత్రా ప్రచారం చేసుకుంటున్నది. ఈ రోజు వరకూ వారు చెప్పిన ఇరవై సూత్రాలలో ఒక్కటి కూడా అమలు జరగలేదని చెప్పటానికి విచారిస్తున్నాను. ఈనాడు హరిజన గిరిజన పేదవర్గాల వారు తిండి, గుడ్డ, నీడ లేక చాలా బాధలు పడుతున్నారు. కనీసం త్రాగటానికి మంచి నీరు కూడా లేక ఇబ్బంది పడుతున్నారు దివి తాలూకా సముద్ర తీర ప్రాంతం. అక్కడి పల్లెకారులకు త్రాగడానికి మంచి నీరు లేదు. త్రవ్వుతుంటే ఉప్పునీరు వస్తున్నది. అటువంటి వారికి కనీసం మంచినీరు అయినా సరఫరాచేయలేని ప్రభుత్వం ఎందుకని అడుగుతున్నాను. ఈవాళ పేద వర్గాల వారు తిండిలేక వలస పోతున్నారు. పని లేని కాలంలో వారికి పని

కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మరచి చేస్తున్నాము పేద ఉద్ధరిస్తామని అరచేతిలో వైకుంఠం చూపించడం సరైన పద్ధతి కాదు. ఈనాడు పేదలు అవినీతికి, హత్యలకు, మానభంగాలకూ, దోపిడీలకు గురి అవుతున్నారు. పేదవారు మరీ పేదవారుగా, ధనవంతులు మరీ ధనవంతులుగా తయారవుతున్నారు. అదే పరిస్థితి నేటికీ కొనసాగుతునుంది.

ఇంకొక చిన్న విషయం. మరుగుదొడ్ల విషయం. దేశములో స్త్రీలు సగభాగం 1-20 p.m.
వున్నారు. అనేక రకాల అవస్థలు పడుతున్నారు. బస్సు స్టేషన్సులో ముక్కు మూసుకొని లోపలకు పోయే పరిస్థితి వుంది. ఏనాడు శుభ్రపరచిన పాపాన పోరు. అది చెప్పడానికి విచారిస్తున్నాను. స్త్రీ ఏలుబడి చేస్తున్న రాజ్యములో స్త్రీలకే స్థానం లేకుండా పోయిందని బాధపడుతున్నాను. ఈనాడు తూర్పు గోదావరి జిల్లాలో ఒక హరిజనుడు కొబ్బరి తోటలో - 80 సంవత్సరాలుగా పని చేస్తున్నవాడు - రెండు కొబ్బరికాయలు తీసుకొని తప్పుచేశాడని చిత్రహింసలు చేసి కొట్టి మడుగులో దూర్చి చంపివేశారు. ఆయన భార్య గతిలేక లబలబ మొత్తుకున్నా ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రక్కన వున్న పల్లెకు తీసుకువెడితే చనిపోయాడు. పోలీసువారు ఏదో సృష్టించారు. ఇంత అవినీతి, అక్రమాలు, దోపిడీలు జరుగుతూవుంటే 35 సంవత్సరాలనుండి పరిపాలన చేస్తూ బలహీన వర్గాలవారికి పేదవర్గాల వారికి హరిజనులకు గిరిజనులకు సహాయం చేస్తున్నామని చెప్పుకునే మీరు ఒకసారి వారి గురించి ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి. మోహన్‌రెడ్డి :- అధ్యక్షా, ఆర్థికశాఖ మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు గారు ప్రవేశపెట్టిన ఓటు ఆన్ ఎకౌంటును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా వారి ప్రసంగములో అనావృష్టి పోయి పరిస్థితి సంతృప్తికరంగా వుందని చెప్పారు. మా నల్లగొండ జిల్లాలో ఒక చెరువుగాని కుంటగాని నిండలేదు. మొత్తం నల్లగొండలో సాగరు కెనాల్ ప్రాంతం తప్ప మిగతా ప్రాంతం అంతా అనావృష్టికి గురి అయివుంది. దానిగురించి మెన్షన్ చేయలేదు. మీ ద్వారా వారి దృష్టికి తెస్తున్నాను. శ్రీశైలం ఎడమకాలవ గురించి మాజీ ముఖ్యమంత్రిగారు శ్రీ అంజయ్య ఆల్ పార్టీ మీటింగులో దానికొరకు మూడు కోట్లు యిస్తామని ఎనౌన్సు చేయడం జరిగింది. ఈ బడ్జెటులో దాని ప్రస్తావన రాలేదు. ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంది. ఇప్పటికే ప్రజలలో ఈ విషయమై భయాందోళనలు రేకెత్తినవి. మాకు ఎందుకు వండ్లు యివ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం చేయాలని వైస్సు మిన్విస్టరుగారి దృష్టికి తెస్తున్నాను.

The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill. 1982.

ఫెయిర్ ప్రైస్ షాప్స్ విషయం. ఈ నియోజకవర్గములో యించుమించుగా పది కిలో మీటర్ల దూరానికి ఒకటివుంది తిప్పర్తి రెవిన్యూ సర్కిల్‌లో యించుమించుగా ఒకటే షాపు వుంది. చుట్టుప్రక్కల పది కిలోమీటర్ల దూరములో వున్నవారికి సప్లయి చేయాలంటే దాదాపు నల్లగొండ వగ్గర నుండి ఆ ఫేర్ ప్రైస్ షాప్‌కు పోవలసి వుంది. కలెక్టరు గారికి రెవిన్యూ అధికారులకు అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ, సిపిలు సప్లయి అధికారులకు చేసినప్పటికీ, మేము ఏమి చేయాలి. సెంట్రల్ గవర్నమెంటు నార్మ్స్ ప్రకారము చేయాలంటారు. దాని ప్రకారం పది వేల జనాభావున్నా చుట్టుప్రక్కల గ్రామాలకు ఫేర్ ప్రైస్ షాప్స్ పెట్టడంలేదు. ఈ విషయమై తప్పకుండా ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (పెంమర్తి) :- ఆధ్యక్షా, తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు విశ్వదాభిరామ వినురవేమా అన్నారు. ఒకరి తప్పులు ఎంచునప్పుడు మన తప్పులుకూడ ఆర్థం చేసుకోవడం విజ్ఞుల లాయకు లక్షణం అనిపించుకుంటుంది ఆర్థిక శాఖ మంత్రిగారు నిన్న వారి సమాధానములో యీ ఓట్ ఆన్ ఎకౌంటు తీసుకురావడానికి దారితీసిన పరిస్థితుల గురించి బడ్జెట్‌లో ఏ యే రంగాలకు ప్రాధాన్యత యివ్వాలనే విషయాన్ని గురించి స్పష్టంగా మనవి చేయడం జరిగింది. మొట్టమొదట ఎప్రోప్రియేషను బిల్లు మీద మాట్లాడినటువంటి పెద్దలు శ్రీ ఇచ్చన్నగారు యిది ఎప్రోప్రియేషను బిల్లు కాదు మిస్సప్రోప్రియేషను బిల్లు అన్నారు. అది పొలిటికల్ మిస్సప్రోప్రియేషను. రాజకీయంగా తమకువున్న హక్కును అధికారాన్ని దుర్వినియోగం చేయడం. ఆయన ఒక విషయం మనవి చేశారు. నాలుగు సంవత్సరాలలో ఎంతమంది ముఖ్యమంత్రులు మారినట్టువంటి విషయాన్ని వారు ఎందుకు ఘటించారో. రెండు సంవత్సరాల్లో యిద్దరు ప్రధాన మంత్రులు మారినారు అన్నారు. మాకు హాస్యాస్పదంగావుందేమంటే 9 మాసాల్లో ఇద్దరు ముఖ్యమంత్రులుమారినటువంటి దౌర్భాగ్య పరిస్థితిని వారు ఎందుకు మరచిపోయారని అడుగుతున్నాము. అది స్థూలంగా పరిశీలన చేయవలసిన పరిస్థితి. వారి ప్రసంగములో ఎక్కడ చూచినా కుంభకోణం, అక్కోణం, దౌర్భాగ్యం, మన్ను మశానం, ఈ భాషలో నడిచింది వారి గంభీరోపన్యాసం. నాలుగు సంవత్సరాలలో ఏమి చేశారని అడిగారు. అత్త కోడలును, కోడలు అత్తను, సాధించిన పద్ధతిలో వారి ప్రసంగం నడిచింది తప్ప, యీ ప్రభుత్వం యీ తప్పు చేసి ది అట్లా గాకుండా యిట్లా చేస్తే బాగుంటుంది అని సలహా యిచ్చే విధంగా ఒక్క అడుగు ముందుకు వేసి చెప్పినట్లయితే అందరు హర్షించి వుండేవారు. ఈ నాలుగు సంవత్సరాలలో కొంత ప్రగతిని సాధించింది, కొంత ప్రయోజనాన్ని సాధించింది. ఏ బలహీనవర్గాలకు, హరిజనులకు గిరిజనులకు మీ పార్టీ ఆంకితం, అయ్యిందన్నివాళ్ళు

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982.

చెబుతున్నారో - వారి కొరకు మా పార్టీ అంతం అయిందని అంగీకరిస్తున్నాము. వారి కొరకు చేశాము. ఏదైనా చేయగలిగింది వుంటే యీ పార్టీ మాత్రమే చేయగలదని మనవి చేస్తున్నాను పెద్దలు రాజేశ్వరరావుగారు చాలా నుయితంగా నిర్మాణాత్మకంగా మాట్లాడుతూ మా పార్టీలో క్రమశిక్షణను కాపాడుకోడానికి, మా పార్టీ పటిష్టం చేసుకోవడం గురించి వారు కొంత ఆవేదనను, ఆందోళనను వెలిబుచ్చారు. బహుశా నేను అనుకుంటున్నాను, యీ దేశములో ప్రజాస్వామ్యం సుస్థిరంగా వుండాలనుకున్నప్పుడు ప్రజల భావాలకనుగుణంగా పరిపాలన సాగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదనే విషయాన్ని బహుశా రాజేశ్వరరావుగారు గుర్తించి ఆ రకమైనటువంటి సలహా యిచ్చారని అభిప్రాయపడుతున్నాను. But there is no other go

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- నేను చెప్పింది స్పష్టీకరించాలి. అటువంటి చక్కని అవకాశాలు, వరములు మీ చేతిలో వుండగా చేతులారా దురుద్దేశముతో జార విడుచుకున్నారన్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ : ఆ ఆవేదన వున్నందుకు అభినందిస్తున్నాను. ఇంకొరు, ఎవరు యీ పరిస్థితిని చక్కదిద్దగలని తేలిపోయింది. ఒకప్పుడు ఒక ప్రత్యామ్నాయం వుంది, ఒక అల్టర్నేటివ్ వుంది, మీరు ఒకసారి దిగండి క్రిందికి మేము ఏదైనా చేస్తామనే రోజులు పోయాయి ఒకవేళ ప్రజలు మీకు అవకాశం యిచ్చినా మేము చేయలేకపోయాము. చేయలేము అని నిరూపణ అయిపోయింది - రెండున్నర సంవత్సరాలలో-ఒక అయిదేళ్లు కాదు. ఏడు ఏండ్లు కాదు. ఎంతో త్వరలో ప్రజల హృదయాల్లో మార్పు తీసుకురాగలిగిన ఘనత మీకు దక్కింది ఈ దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన ఒక ఘటనను వారు సృష్టించారు ఈ దేశానికి ప్రధాన మంత్రి అయిన చరణ్ సింగ్‌గారు ప్రధాన మంత్రిగా పార్లమెంటులో ఒక నిమిషం కూడా కూర్చోలేని పరిస్థితిని వారొక ఆవర్యంగా ఆందించారు.

అధ్యక్షా, వారు మాకు చాలా పాఠాలు చెప్పారు. రాజేశ్వర రావు గారు ఎం ఎల్.ఎ లు అమ్ముడుపోయే దౌర్భాగ్య పరిస్థితికి దిగజారిపోయినప్పుడు ఎక్కడికి పోతున్నామన్నారు. ఇందాక చెప్పాను. అత్తకు ఎప్పుడూ కోడలిని సాధించడమే పని. కూర ఎంత బాగా చేసినా అందులో వుప్పు లేదని, కారం ఎక్కువ అయిందని సాధిస్తూనే వుంటుంది. అలాగే ఒకప్పుడు యిక్కడి నుండి మేము అందరిని తీసుకుపోతున్నారు, మనుష్యులను కొనుక్కుంటున్నారు అని చెప్పారు. ఇప్పుడు మేము అమ్ముకుంటున్నామని చెప్పారు. కొనుక్కుంటున్నామని చెప్పినప్పుడు మేము బాధపడలేదు అమ్ముకున్నారని చెప్పినప్పుడు బాధపడలేదు. అమ్ముడు అయ్యే నరుకు యిక్కడ

వుంది, అక్కడ వుంది, నీతిగా వుండే సరుకు యిక్కడ వుంది, అక్కడ వుంది. సమాజములో మంచి వున్నప్పుడే చెడు వుంటుంది. చెడు వున్నప్పుడే మంచి వుంటుంది. ఒకటి మాత్రం స్పష్టంగా మనవి చేస్తున్నాను ఆర్థిక రంగములో గాని సాంఘిక రంగములో గాని రాజకీయ రంగములో కూడా యివాళ నైతిక విలువలు కొరవడుతున్నాయనే విషయాన్ని ఏ ఒక్క రాజకీయ పార్టీ విస్మరించడానికి వీలులేదు.

1-30 p.m. విలువలు పెంచడానికి అందరం ప్రయత్నం చేయాలి. నిజమే. ఒక సీటు పోయిందంతమాత్రాన ఇది ఘన విజయమని ఎవరైనా భావిస్తే అది పొరపాటని మనవి చేస్తున్నాను. ఇది కేవలం వ్యక్తులు గెలవడమే కాదు, రాజకీయాలు ఏ స్థాయికి దిగజారుతున్నాయో ఆర్థం అవుతున్నది, గొంగళిలో అన్నం తింటూ వెంట్రుకలు ఉన్నాయని బాధపడినట్లు ఉంది. అవినీతి గురించి ఆక్రందనలు వెలుబుచ్చుతున్నారు. ఓట్లు కొనుక్కున్నవారు అమ్మినటువంటివారికన్నా, అమ్ముడుపోయినవారి కన్నా దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారుతున్నారు. ఈ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనే తపన ఈనాడు కొత్తగా బాధ్యతల్ని తీసుకున్నటువంటి ఆర్థికమంత్రిగారి ప్రసంగంలో ప్రస్ఫుటంగా కనిపించింది. ఇది ఆఖరి సమావేశమని చాలామంది గౌరవ సభ్యులు అపోహ పడుతున్నారు. మీరు ఎన్నికల గురించి సరదా పడితే మాకేమి అభ్యంతరం లేదు. ఇందాక ముఖ్యమంత్రిగారు అడిగారు. ఉపఎన్నికలలో నేను పోటీ చేస్తానని అన్నారు. మూడు ఉపఎన్నికలు చూసారు. రేపు వచ్చే ఎన్నికల ఫలితాలు కూడా మనం చూస్తాము. ఈ వేళ పరిపాలనలో మేము ఉన్నాము, అధికారంలో మేము ఉన్నాము. మేము ఏవో తప్పులు చేసామని, ప్రజలు ఈ పార్టీ పట్ల వ్యతిరేకంగా ఉన్నారని మీరు అనుకుంటే అది పగటి కల అని మనవి చేస్తున్నాను. పాఠశాలకు వెళ్ళి పాఠాలు బ్రోసినటువంటివారి దగ్గర తప్పులు ఏమైనా పట్టుకోగలరు. స్కూలుకు వెళ్ళి పలకమీద పలకపుల్ల పెట్టకుండా బొటనవ్రేలు నోటిలో పెట్టుకొని కూర్చున్నవాడు ఏమి చేస్తున్నాడో చూసేడిటువంటి పద్ధతులలో ఉన్న విద్యార్థి దగ్గర ఏమి దొరుకుతుంది. పరిపాలనా యంత్రాంగం కొన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పుడు లోపాలు ఉంటాయి. ఈవేళ ఐ.ఎ.ఎస్. వాతిలో ఎవరైనా మంచివారు ఉన్నారా అని వెతుక్కోవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. పరిపాలనా యంత్రాంగం అసమర్థత అయిపోయి, అవినీతి అయిపోయి పాలకులు అవినీతి పాలై పోతే ఇక ఎవరితో చెప్పాలి అన్నారు మీకు ఎవరిమీద నమ్మకం ఉంది. అవినీతి సర్వత్రా వ్యాపించింది, ఇది ఎలాగ బాగుచేయాలని మీరు ఒక్కరే ఆలోచిస్తున్నారనుకుంటే మాకుకూడా ఆ ఆలోచన ఉంది. మాకు కూడా అవినీతి ఎక్కడ ఉందో తెలుసుకోవాలనే కోరిక ఉంది. ఈవేళ నేను ఒకవిషయం మనవిచేస్తున్నాను. ఈవేళ ప్రతిపక్షనాయకులను గౌరవించి మీఅమూల్య

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982.

మైన సలహాలు తీసుకొని ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోవాలి, ఈరాష్ట్ర ప్రజల తాలూకు భావాలకు ప్రతిబింబంగా నిలవాలనే సద్భావం, ఆత్మవిశ్వాసం, చిత్తశుద్ధిఉన్నటు వంటి ప్రభుత్వం ఉంది. మీరు చిత్తశుద్ధిలేదని అన్నారు. లక్ష్యశుద్ధిలేదని అన్నారు. మీకు అప్పగిస్తే ఏమి చేస్తారు ? ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని నడిసముద్రంలో ముంచడం తప్ప ఏమీ చేయలేరు. ఏమి చేయగలిగినా ఈ ప్రభుత్వమే చేయగలుగుతుందని మనవిచేస్తున్నాను. ఈనాడు సామాన్య ప్రజలు దేనికోసమైతే బాధపడుతున్నారో దానికి అనుగుణంగా ఆర్థిక భారాలు ప్రయోజనాలు పెట్టుకోవాలి. తల దాచుకొనడానికి నిలువ నీడ లేనటు వంటి ఎంతోమంది నిర్భాగ్యులకు గృహ నిర్మాణ కార్యక్రమాలకు నిధుల కొరత అని ఆగడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. నిత్యావసర వస్తువులు సామాన్యులకు అందు బాటులో ఉండే పద్ధతిగా అవసరమైతే సబ్సిడైజ్ చేసి అయినా పంపిణీ చేసే కార్య క్రమానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షు లకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సైదయ్య :- అధ్యక్షా, మెదక్ జిల్లా గజ్వేలు తాలూకాలో రాచకట్టకు 8 లక్షల రూపాయంతో పని ప్రారంభించారు. ఆ కాంట్రాక్టరు మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు నుంచి లేబరును తీసుకొని వచ్చి ఆక్కడ కట్ట పోయిస్తున్నాడు. అక్కడ దీనివల్ల 400 ఎకరాలు మునిగిపోతాయని మా కలెక్టరు గాయత్రమ్మగారు దానిని క్యాన్సిల్ చేసారని తెలిసింది. మొన్న కాంట్రాక్టరు వచ్చి ఆ విషయం చెప్పాడు. నాగార్జున ప్రోజక్టు క్రింద ఎన్ని గ్రామాలు లేసిపోయాయో మనకు తెలుసు. అదే విధంగా సింగూరు ప్రోజక్టుక్రింద, పోచంపాడు ప్రోజక్టుక్రింద ఎన్నిగ్రామాలు లేసిపోతున్నాయో కూడా మనకు తెలుసు. అటువంటప్పుకు 400 ఎకరాలు మునిగిపోతాయని దానిని క్యాన్సిల్ చేయడం మంచిదికాదు. కనుక ఈ పని ఐండ్ కాకుండా ప్రభుత్వం చూడాలని మనవిచేస్తున్నాను. గజ్వేలు తాలూకా వెనుకబడిన ప్రాంతం. అక్కడ బస్ స్టాండు లేదు. ఆ బస్‌స్టాండు దగ్గర లాట్రిన్స్ ఏమీ లేక ముఖ్యంగా స్త్రీలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అందుచేత అక్కడ బస్ డిపోను ఏర్పాటుచేసి కావలసిన మరుగుదొడ్డను కట్టించవలసిందిగా కోరుతున్నాను. గజ్వేల్‌లో మొన్న ఒక కాలేజీ ఇచ్చారు. అదే విధంగా బైలగూడెంలో ఒక కాలేజి ఇచ్చారు. ఆ రెండుచోట్ల కూడా బిల్డింగ్సు లేవు. అచ్చట బిల్డింగ్సు కట్టించాలని కోరుతూ చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నా అధ్యక్షుల వారు టైములేదనుటవలన సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కోవ ప్రభాకరరావు :- అధ్యక్షా, నేను ఎక్కువ మాట్లాడకుండా ఒకటి, రెండు విషయాలు మాత్రం చెబుతాను. గౌరవ సభ్యులందరికీ నా మనవి ఒక్కటే. ప్రజాస్వామ్యం చక్కగా వుడవాలన్నప్పుడు ప్రభుత్వ పక్షంవారు ప్రతిపక్షాల ఎంత

అవసరమో అది ప్రతిపక్షాలు కూడా సంపాదించుకోవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో ఆ రెండూ తప్పకుండా ఉండవలసిన ఉపాంగములు. ఆ రెండు సక్రమంగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమవుతుంది. 20, 30 సంవత్సరాలనుంచి అసెంబ్లీలో జరిగిన చర్చలు కనుక మీరు చదివితే ఒక విషయం తెలుస్తుంది. అప్పుడు ప్రతిపక్షాలవారు ఏమేమి చెప్పారో అవే ఇప్పుడు మీరు చెబుతున్నారు. చెప్పిన వారి పేర్లలో మార్పు ఉంటుంది తప్ప విషయాలు మాత్రం ఒక్కటే. గోబెల్సు ప్రోపగాండ అనేది ఒకటి ఉండేది. ఒక విషయం అసత్యమైనా 00 సార్లు చెబితే సత్యం అవుతుందని, ఆ విధంగా 100 సార్లు గోబెల్సు చెబితే చివరకు ప్రజలు నమ్మడం మానివేసారు, ఇప్పుడు అదే పరిస్థితి వస్తున్నది.

దీని వల్ల మాకు ప్రమాదం కాదు. ప్రజాస్వామ్యానికి ప్రమాదమని చెబుతూ ఉన్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- 5 సంవత్సరాల క్రితము మీరు ప్రతిపక్షంలో ఉన్నారు.

1-40 p.m.

శ్రీ కోన ప్రభాకరరావు :- లేను, నేను ఎప్పుడూ లేను. అది గడిచి చాల రోజులు అయింది. ఒక పదింటిలో నాలుగు అయినా సాధించి ఉంటాము. అసలు ఏదీ సాధించలేమ అనడంతో, వారి కంటికి కనపడేది కూడా సాధించలేదు అనేప్పటికి వారు మిమ్మల్ని నమ్మడం మానేస్తున్నారు. నేను నిన్న చెప్పాను. కౌన్సిలులో కూడా ఇదే విషయాన్ని చెప్పాను. నేను కొత్త పంథాలో పోవాలి అని అనుకుంటున్నాను. అంటే కాదు ప్రజాస్వామ్యంలో పాలకపక్షానికి ప్రతిపక్షానికి ఉండవలసినటువంటి ప్రత్యేక మైనటువంటి సంబంధ బాంధవ్యాలు ఆంధ్ర రాష్ట్రంలో కల్పించి చూపిద్దాము. దానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. మనం ఇద్దరము కలిసి ఈ రాష్ట్రాన్ని సరి అయిన మార్గంలో నడపడానికి ప్రయత్నం చేద్దాము. దానికి మిమ్ములను ఆహ్వానిస్తున్నాను. మంచి పేరస్పెక్టివ్ సజెషన్స్ మీ దగ్గరనుంచి తీసుకోవాలని నేను ఆశ పడుతున్నాను. దానికి మిమ్ములను ఆహ్వానిస్తున్నాను.

శ్రీ కొరటాల నరసింహారాయణ :- ఇంతకుపూర్వం కూడా అనేక సందర్భాలలో నిర్మాణాత్మంగా వ్రాతపూర్వకంగా వ్యవసాయ భూముల విషయం, భూసంస్కరణం విషయం నిర్దుష్టంగా ఇవ్వమని ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చెన్నారెడ్డిగారు అడిగితే రాజేశ్వరరావుగారు ఏజ్ లాయర్ డ్రాఫ్టు చేసి మేము అందరము చర్చించి సమిష్టిగా ఇచ్చాము, వారు ఏమన్నారు అంటే తప్పకుండా వీటిని మేము తీసుకువస్తాము మీరు చూడండి అన్నారు. ఆయన పోయారు. ఆయన తరువాత ముఖ్యమంత్రి అంజయ్యగారు

The Andhra Pradesh Appropriation
(Vote on Account) Bill, 1982

వచ్చారు. ఆయన పోయారు మరొకరు వచ్చారు. వీరికి కూడా ఆ సవరణలు వేస్తే పోగా ఏమైనా ఇంకా ప్రోగ్రెస్ ఉంటుందని ఇక్కడ ఉన్నవారికి తిరిగి వాటిని సీలింగుకి కూడా వస్తున్నాయి. మా నిర్మాణాత్మక సూచనలకి, మావైపునుంచి చెప్పాన్ను ఈ రూపములో ఉన్నది. ఏమి చేయాలి మేము.

We are prepared to give constructive suggestions. Are you prepared to discuss and implement them.

Sri Kona Prabhakara Rao: Thank you, Sir, but I never expected this sort of interruption from the Leftist party. Anyway I hope I would get that cooperation which I hope have seeking and I request you now to allow me to go to the second stage of the Bill.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- ఎప్పుడు ఇదే నిర్మాణాత్మకముగా మంత్రులు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. మా సవరణలను వారి వివరణ అంతే.

Chirman : The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1982 be taken into consideration."

The motion was adopted.

Chairman: The question is :

"That Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Kona Prabhakara Rao: Sir, I move:

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1982 be passed"

Chairman : Motion moved.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- ఇప్పుడే ఆర్థిక శాఖామాత్యులు సూచన ప్రాయంగానే చాలా కొత్త కొత్త ప్రతిపాదనలు ప్రతిక్షేపించడానికి మేము ఆలోచిస్తూ ఉన్నాము, ప్రతిపక్షాల సహాయం అవసరం అని అన్నారు. ఇంత ఆలస్యంగా అయినా మీకు సంపూర్ణ సహాయం చేయడానికి తయారుగా ఉన్నాము. దయచేసి ఆ కొత్త పోకడలు, కొత్త ప్రతిపాదనలు ఏవో తొందరగా తెలియజేయండి.

శ్రీ ఎం వెంకయ్య నాయుడు :- ప్రభుత్వం ఏమి చేయబోతోందో ఆర్థిక మంత్రిగారు తీసుకోబోయే క్రొత్త విధానాలు ఏమిటో చెబితే దానిమీద మేము సహకరించడానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయడానికి వీలుంటుంది. ప్రతి ఆర్థికమంత్రి ఇట్లా చెబుతూనే ఉంటారు తరువాత క్రొత్త ఆర్థిక మంత్రి సభకు వచ్చే పరిస్థితి జరుగుతుంది. ఆ పరిస్థితి ప్రభాకర రావుగారికి రాకూడదని నేను ఆశిస్తున్నాను. మేము సహకరించడానికి సిద్ధముగా ఉన్నాము. ప్రజలకు మీ మీద నమ్మకం పోయింది అంటున్నారు. అది ఉందో లేదో రేపు తెలుస్తుంది మీ పార్టీవారికే మా మీద నమ్మకం ఉందని రుజువు అయింది.

When they believe in us how can they say people have no confidence in us.

Chairman: The question is :

That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1982 be passed.

The motion was adopted and the Bill was passed.

Chirman: The House now stands adjourned till 4 p. m. to-day.

(The House then adjourned to meet again at 4 p. m.)

The House Re-assembled at 4-12 p. m, with Hon. Deputy Speaker in the Chair.

Statutory Resolution:-

The Hyderabad Metropolitan Water Supply and Sewerage Ordinance, 1982 (Ordinance No 7 of 1982.

Government Bill - and

The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982 (L.A. Bill No. 4 of 1982)

Sri M. Omkar: Sir, I beg to move :

"This House disapproves the Hyderabad Metropolitan Water Supply and Sewernge Ordinance, 1982 (Andhra Pradesh Ordinance No. 7 of 1982) promulgated by the Governor on 7th March, 1982."

Mr. Deputy Speaker: Resolution moved.

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

The Minister for Municipal Administration: (Smt. B. Sarojini Pulla Reddy) :- Sir, I beg to move :

"That the Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982 be taken into consideration."

Mr. Deputy Speaker : Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ : ఇంతవరకు ఒక సామెత వాడుకలో ఉంటూ ఉండేది. అడేమిటంటే అయ్యగారి గుర్రానికి అన్ని అపళకునాలే. ఇప్పుడు అమ్మగారి గుర్రానికి అన్నీ ఆటంకాలే అన్నట్లుగానే తొలి ఆటంకం గురించి నా నోటితో ప్రస్తావించడం బాగుండదు. ప్రారంభించినాము కాబట్టి బండి సాగవలసినదే. అసలు యిప్పుడు ఆర్డినెన్స్‌ను తీస్కువచ్చినప్పుడు రెండు విషయాలు దృష్టిలో ఉంచుకోవాలి. 128 క్లాజ్‌లు, 86 ప్రింటెడ్ పేజీలతో యింత పెద్దది వారు ఆర్డినెన్స్ రూపములో హడావిడిగా తీసుకురావడం మా నెత్తిన రుద్దడం, చర్చించమని చెప్పడం యే విధంగా చూసినా సమర్థనీయం కాదు. నిజానికి వారి యొక్క పరిభాషలో యిది చాలా ఉపయుక్తమైనది. ప్రయోజనకరమైనదని అనుకున్నప్పుడు ఒక రెగ్యులర్ ఫారమ్‌లో ఒక బిల్లును తీసుకువచ్చి తగినంత టైము యిచ్చి దాని ప్రకారంగా ఆలోచించడానికి వీలుండేది. అట్లా కాకుండా ఆర్డినెన్స్ రూపములో దీనిని మా నెత్తిన రుద్దడం అంటే మొదటి నుంచి చెబుతూ వస్తున్నటువంటి విషయాలు మరల మాకు చెప్పక తప్పదు. కానన సభ్యుడు తనకు ఉన్న అధికారాన్ని కించపరుస్తూ ఒక నియంతృత్వ ధోరణిలో పోయేటటువంటి పోకడ మాత్రమే. అంటే ఆర్డినెన్స్‌ను పాస్ చేయడానికి వారి చేతిలో ఉన్న విచక్షణా యుతమైన అధికారాన్ని దుర్వినియోగపరచుకోవడం తప్ప మరొకటి కాదు. దీనిలో ఉన్న విషయాలకు వచ్చేప్పటికి వారేమి చెబుతున్నారంటే 1954 సంవత్సరపు హైదరాబాదు సిటి వాటర్ సప్లయి యాక్టును అట్లాగే హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ యాక్టు 1955ను చాదాపు యీ రెండింటిని క్రోడీకరిస్తూ ఒకటిగా చేస్తున్నారు. అదే రకంగా పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటుకు, మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటుకు ఉన్న అధికారాలు అన్నిటినీ కూడా యిప్పుడు యీ బోర్డు చేతిలో ఒక బాడిలో పెట్ట బోతున్నారు. దానితో బాటు రెంట్ కంట్రోల్ యాక్టుకు సంబంధించిన కొన్ని ప్రొవిజన్స్ దీనిలో జతపరుస్తున్నారు. అంటే చాలా విస్తృతమైనటువంటి విశాలమైనటువంటి అనేక ప్రయోజనాలను కల్గించాలని తలపెట్టిన యీ బిల్లును యే విధంగా ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడం యెట్లా సమర్థనీయమో వాకు అర్థం కాలేదు. అంతేకాకుండా ఆర్థికమైన అంశాలను చూసినప్పుడు సుమారు 10 కోట్ల రూపాయలు యీ అప్పు కాను

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

సేకరించనున్నది అంటే ప్రస్తుతం నీటి పన్నులు ద్వారా వస్తూ ఉంటే: 3 కోట్ల రూపాయలు, రేపు మంజీరా నీటి పథకానికి రెండవ దశ పూర్తి అయితే 6 కోట్ల రూపాయలు వరకు పెరుగుతుందని ఆ తర్వాత డ్రయినేజ్ శిస్తు అటు ప్రాపర్టీ టేక్స్ కాని దీనికి బదిలీ చేయడం వీటి అన్నిటికి వస్తుందని దాని ఖర్చు అది నిర్వహించుకుంటుంది స్వయంపోషకంగా ఉండగలగుతుందనే అవగాహన కూడా యిచ్చారు. సరే అది యెంత వరకు స్వయంపోషకంగా ఉంటుందిా లోటులో ఉంటుందా? అది వేరే విషయం. కాని సర్వత్రా వినవచ్చే అపవాద ఉంది. ఏదైనా ఒక కార్పొరేషన్ యేర్పాటు చేయబోతున్నది, లేక యేదైనా ఒక బోర్డు యేర్పాటు చేయబోతున్నది అంటే దానిలో కొంత మంది సభ్యులు, ఒక చైర్మన్ ఉండబోతున్నారు. ఆ చైర్మన్‌కు ఒక మంత్రి హోదా, ఒక కారు, ఒక జండా దానికి తగినట్లు అట్టహాసంతో ఉంటున్నాయి. మంత్రి హోదా దొరకని వారిని తృప్తిపరచడానికి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయడానికి వీటిని కూడా సాధనాలుగా పాలకవర్గం ఉపయోగిస్తున్నదనే విషయం జగత్‌విదితమే. దీనిని అందరూ సమర్థించడానికి చూసినా అది సమ్మతమైనది కాదు. ఇన్ని అవాంతరాలలో యిప్పుడు ఆర్డినెన్స్ తర్వాత వారికి ఉన్న అధికారాలు పురస్కరించుకొని బిల్లు రూపములో పెట్టారు. ఈ బిల్లులో ఉన్న అంశాలను నేను ఒక్కొక్కటి పరిశీలించి చూస్తాను. మొదటి విషయం యేమిటంటే యీ బిల్లులో శాసన సభ సభ్యులకు శాసనమండలి సభ్యులకు పార్లమెంటు సభ్యులకు బోర్డులో కాని సహకారం సంఘంలో కాని ఉండడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు.

నిజంగానే పంచాయితీ సమితులలోనూ, జిల్లా పరిషత్తు చైర్మన్ పదవులకు ఇటువంటి వాళ్ళనందరిని వుంచకూడదంటే పట్టుపట్టి వారిని ఉంచారు. వాళ్ళ గడువును 15 రోజుల నుండి, 6 నెలలు, అటుతరువాత సంవత్సరానికి పొడిగించారు. మునిసిపల్ లిమిట్స్‌లో వున్న సభ్యులే ఈ బోర్డులో వుండడానికి గాని, అదే రకంగా సహకార సంఘాలలో వుండడానికి ఎలా అనర్హులవుతారో అర్థము కావడం లేదు. ఈబోర్డును వారితో ఏర్పాటు చేస్తున్నారు. ముగ్గురికి తగ్గకుండా, మించకుండా చేస్తున్నారు. ఈ బోర్డు క్లాజు (2) ప్రకారంగా అది వాస్తవానికి చెప్పాలంటే కేవలము పాలక పక్షము వారు తమ అనుయాయులను నింపుకోడానికి దారితీసే విధంగా వుంటుంది. పేరుకు ప్రభుత్వమని పిలిచినప్పటికి అది ప్రభుత్వమును నడిపే రాజకీయ పార్టీలని అర్థమవుతుంది. అధేనిధిగా కన్‌సల్టేటివ్ కమిటీలను పెట్టి, అందులోని సభ్యులెవరని వారు కూడా కేవలము ఏదో ప్రభుత్వోద్యోగస్తులుతప్పామిగతా అనధికారులంతా పాలక పక్షానికి సంబంధించిన వాళ్ళుగా వుంటున్నారు. కనీసము గత అనేక సంవత్సరాల నుండి వివిధ సందర్భాలలో మనం

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

చర్చించుకొంటూ పంచాయితీ సమితీలు ఎచ్చినా, జిల్లా పరిషత్తు ఎ ఎచ్చినా, సివిల్ సప్లయిస్ సహా సంఘాలు వచ్చినా, మునిసిపాలిటీలు వచ్చినా, లేకపోతే ల్యాండు సీలింగు ఆర్డర్సు అమలుజరిపే సహా సంఘాలు వచ్చినా, ఏమని ఆలోచించుకొన్నామంటే అఖిలపక్ష కమిటీలను పెట్టాలని అనుకొన్నాము. మీరుచేసే ఈ బిల్లులో అన్నిపార్టీలకు సంబంధించిన రాజకీయ ప్రతినిధులను ఎందుకు ఉంచకూడదు ? అలాపెడితే న్యాయంగావుంటుంది. దానివల్ల ఎక్కడయినా పొరపాట్లు జరిగితే, ఒక పార్టీ ప్రతినిధి కాకపోయినా, మరొక పార్టీ ప్రతినిధి అయినా జోక్యము కలుగజేసుకోవడానికి, దేనినైనా అరికట్టేదానికి వీలుంటుంది. అట్లాగే పట్టణాభివృద్ధికి నీటి సరఫరా దాని విషయంలో గాని, పారిశుధ్య విషయంలో గాని, మురికినీటిని బయటకు తీసివేసే విషయంలో గాని, దానికి సంబంధించిన అండర్‌గ్రవుండ్ డ్రెయినేజి అమలు జరిపే విషయంలోగాని ఏవైనా లోపాలు జరిగితే వాటిని బయట పెట్టడానికి వీలుంటుంది. బోర్డులో గాని, సలహా సంఘాలలో గాని, రాజకీయ పార్టీకి సంబంధించిన ప్రతి నిధి వుండడం చాలా అవసరము. అదేరకంగా బోర్డు చైర్మన్ గాని, సహా సంఘ చైర్మన్ గాని ఇపుడు మీరు బిల్లులో ప్రవేశపెట్టిన దానిప్రకారంగా బోర్డు చైర్మనే సలహా సంఘ చైర్మన్‌గా వుంటారని అన్నారు. దానికి అభ్యంతరము లేదు కాని చైర్మన్ కలెక్టరు ఎన్నిక పద్ధతి ఏమిటి ? ప్రతి రాజకీయ పార్టీయొక్క ప్రతినిధిని ఒక్కొక్క సంవత్సరము వుండేటట్లుగా మీరు చేయండి. మునిసిపల్ కార్పొరేషన్స్‌లో మేయర్స్‌ను సంపత్సరానికి ఒకసారి ఏవిధంగా మార్చుతున్నారో ఈ బోర్డుకు కూడా అదేరకమైనా అవకాశమివ్వండి. దానివల్ల సమస్యయము, రాజకీయంగా అంచెరి సహకారము ఏర్పడటానికి వీలుంటుంది. దానివల్ల పరిపాలన సమర్థవంతంగా వుండటానికి వీలు ఏర్పడుతుంది. ఇక్కడ క్లాజు 28లో ఒక విషయం చెప్పారు. మీటర్సు గాని, పైపులు గాని ఇంటిలోపల గాని, బయట గాని వున్న వాటిమీద అధికారము ఏదయితే వుందో క్లాజు 28 ప్రకారంగా బోర్డు వారికి వుంటుంది. బాగా వుంది. రిపేర్స్ చేసే బాధ్యత, మెయింటినెన్ చేసే బాధ్యత ఇంటి ఓనర్స్ మీద పెడుతున్నారు. క్లాజు 24 లోనూ, 28 లోనూ అదేరకంగా నిర్దేశిస్తున్నారు. నీటికి వదలు కంట్రోల్ మీకు వుండాలి. రిపేర్స్ చేసే బాధ్యత, మెయింటెనెన్స్ చేయవలసిన బాధ్యత మీదే. అంటే రిపేర్స్ చేసేబాధ్యత మీకువదలి, వాటిమీద మీరు కంట్రోల్ కొని ఓనర్స్‌కు యివ్వాలని కాదు నా ఉద్దేశము. ఈనాడు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు మీటర్సు వారు ఎక్కడ పెట్టినా చెడిపోతే వాటిని బాగుచేసే బాధ్యత డిపార్టుమెంటు వారు తీసుకొంటున్నారు. ఎక్కడయినా ఉద్దేశపూర్వకంగా ఎవరయినా చెడగొట్టితే కొంచెమనంగా చెడగొట్టినకి, ఇతరవిధాలున్నాయి. వాటిని శిక్షించవచ్చు కాని ఉద్దేశపూర్వకంగా ఇరిటివాళ్ళెవరూ చెడగొట్టరు. ఇంట్లో వున్నా, బయట వున్నా వాటి మెయింటెనెన్స్, రిపేర్స్ బాధ్యత బోర్డు వారు తీసుకొన్నట్లయితే సమంజసంగా

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

వుంటుంది. ఓనర్స్‌పైన వదిలిపెట్టడం బాగులేదు. క్లాజు 80లో ఒక విషయం నాకు ఆర్థము కాలేదు. అందులో

Private Water supply for domestic consuption.

(1) The Water Supply Engineer may, on application by the owner or occupier of any building, arrange, in eccordance with the regulations, to supply water thereto for domestic consumption and use. అని హెడ్డింగ్ పెట్టారు.

(2) It shall not be lawful for the owner of any dwelling house which may be constructed or reconstructed after the coming into force of this Chapter to occupy it or cause or permit it to be occupied until he has obtained a certificate from the Board that there is provided [within, or within a reasonable distance of, the house such supply of wholesome water as appears to the Board to be sufficient for the domestic consumption and use of the inmates of the house.

ఆ తరువాత క్లాజు (8)లో కొన్ని వివరాలున్నాయి. మాకు ఆర్థము కావడంలేదు. ఇక్కడ Private water supply for domestic consumption.

అన్నపుడు మీకు బోర్డు క్రింద వున్న వాటిని ఏమైనా ప్రయివేటు వాటికి దాటలు పరచబోతున్నారా ? లేక బోర్డు యాజమాన్యము క్రింద వున్నప్పటికి కూడా ప్రయివేటు వారిమీద తమ స్వంతంగా ఏర్పాటు చేసుకోవచ్చా ? ఆ క్లాజు కన్‌ఫ్యూజన్‌గా వుంది. క్లాజు 80 సబ్ క్లాజు 1, 2, 8 చాలా గందరగోళంగా దారితీసే విధంగా వుంది. స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

క్లాజు 81 లో మీరు నీరు తోటలకు వాడరూడదని ఎవరాలు యిచ్చారు బాగా వుంది. "తోట" అంటే నిర్వచనం ఏమిటి? నాలుగు పూల చెట్లు వేసుకొంటాడు నాలుగు ఆకోక చెట్లు వేసుకొంటాడు అవికూడా గార్డన్ క్రింద వస్తాయా? కాబట్టివీదయినా కొంతస్థలాన్ని ఒక సెంటో, రెండు సెంట్లో, లేక 8 సెంట్లోకొంత నిర్ణయించి, అంతకు మించి వుంటే తోట క్రింద వస్తుందని, అంతకు లోపల వుంటే తోట క్రింద రాదని స్పష్టంగా చెప్పవలసిన అవసరముంది. తోట అన్న పదానికి ఇంత పరిమితిలో స్థలం వుండాలి అని స్థలానికి కొంత పరిమితి పెడితే బాగుంటుంది.

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

అదే విధంగా క్లాజు 47 లో ఈ మీటర్లు. పైపులు వాటియొక్క మెయింటెనెన్స్, రిపేర్స్ కూడా చేసే బాధ్యత ఇంటి యజమానులమీద పెడుతున్నారు. ఇదివరకే చెప్పాను. బోర్డే బాధ్యత తీసుకోవలెనని అది చాలా అవసరమని చెప్పాను.

క్లాజు 51లో కొన్ని విషయాలు చాలా ఆభ్యంతరకరంగా వుంటున్నాయి. 51లో ఒకచోట ఏదయినా ఒక ఇల్లు అనాక్రమితంగా వుంటే దానికి నీరు సరఫరా కట్ చేస్తామని అన్నారు. అనాక్రమితంగా అంటే అంతవరకు దానికి ఏమీ అభ్యంతరము వుండదు అనుకోండి. ఒక నెల రోజులు పైగా అనాక్రమితంగా వుంటే కట్ చేయాలనే అవసరముంటుంది. ఎందుకంటే నెలరోజులు అనేది రీజినబుల్ పిరియడ్. ఎందుకనగా ఒకసారి ఇళ్లు ఖాళీ అయితే, కొత్త కిరాయదారు రావటానికి కొంత టైం పడుతుంది. కొన్ని సందర్భాలలో ఇంటి యజమానే ఊరు వదలిపెట్టి బయటకు వెళ్ళినపుడు తిరిగి రావటానికి 15 రోజులు అయినా పట్టవచ్చు.

కొత్తగా యిళ్ళు కట్టినప్పుడు గవర్నమెంటువారు గాని, పి.డబ్ల్యూడి. వారు గాని 4-30 p, m హవుసింగ్ బోర్డువారు గాని వాటిని ఎలాటు చేయడంలోకొంత టైము అవసరం ఉంటుంది. అయితే యీ టైము పరిమితి లేకుండా ఉంటే బాగుండదు. కాబట్టి యిలా యిళ్ళు ఎలాటు చేయడంలో జాప్యం జరుగుతున్నందువల్ల యీ మునిసిపాలిటికి చాలా నష్టం వస్తున్నది. దానిమీద దానికీ సంబంధించిన అధికారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా సబ్ సెక్షన్ 1 క్లాజు టెన్ : 51 : లో ఒకభాగం ఏమిటంటే

Provided that the Board shall not cut off the supply of water unless notice of not less than three days has been given to the owner or occupier of the premises, except in cases involving contamination of water supplies, where no such notice need be given.

అన్నారు. ఈ మూడు రోజులు అనేది బాగుండదు. కనీసము 7 రోజులు అయినా పెడితే బాగుంటుంది. ఎందుకంటే నోటీసు సర్వు చేయడంలోనే కాలం వారించుకు పోతుంది. అదే రకంగా బోర్డుకు చెల్లించవలసిన డబ్బు యింటి యజమాని చెల్లించాలా లేక ఇంటిలో ఉన్న కిరాయదారులు చెల్లించాలా అన్నప్పుడు గవర్నమెంటు ఎప్పుడూ స్పష్టంగా ఎవరు చెల్లించాలి అనేది మెన్షన్ చేయాలి. ఇప్పుడు ఉన్న ఆచారం ప్రకారం వాటర్ మీటర్ ఎర్పాటు చేసుకునేవాడు యింటి యజమాని. వాటర్‌ను ఎంత కంజమ్షన్ చేస్తాడో అంతా కూడా బోర్డుకు కట్టేది కిరాయదారు. తరువాత రిపెర్స్, స్ట్రక్చర్స్‌లో మార్పు వుంటే వాటిని యింటి యజమాని భరించవలసి వుంటుంది. ఈ విషయాలను

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

బిల్లులో ప్రభుత్వం ఎక్కడా స్పెసిఫై చేయలేదు. అందుచేత అది క్లియర్‌గా స్పెసిఫై చేయాలి. అలా చేయకుండా సెక్షన్ 51 సబ్ సెక్షన్ క్లాజు సి లో ఏమి వ్రాసారంటే

(c) if any charges or any other sum due for water or for the cost of making connection or the hire of a meter or the cost of carrying out any work or test connected with the water supply which is chargeable to any person by or under this Act is not paid within fifteen days after a bill for such charges or sums has been presented or served:

అనే రకంగా అంటున్నారు ఈ చార్జీలను ఇంటి యజమాని నుండి కాని కిరాయిదారుడు నుండి కాని ఎవరిదగ్గర పిలైతే వారి దగ్గర వసూలు చెయ్యాలని అంటున్నారు. దీనితో పాటు ఇంటి యజమాని కిరాయిదారుడుని మోసము చేయకుండా ఉండవలసి ఉంటుంది. హైదరాబాదు సిటిలో ప్రతి పట్టణంలో కూడా మనకు యిటువంటి మోసాలు కనపడుతున్నాయి. యజమాని కిరాయిదారుని ఏడిపించడానికి యీ బోర్డుకు చెల్లించవలసినవి ఏమీ యివ్వకుండా ఏడిపిస్తూ ఉంటాడు. ఈ విషయంలో రెంటు కంట్రోలు యాక్టు క్రింద ఏమి ఉన్నదంటే యజమాని ఆ యింటికి చేయించవలసిన రిపేర్లు చేయించకపోతే కిరాయిదారుడు చెల్లించే రెంటులో ఆ రిపేర్సు మొత్తం మినహాయించుకోవచ్చునని ఉంది. సెక్షను 108 లో యీ విషయాలు చెప్పారు. సబ్ సెక్షను 2 లో యీ విధంగా వ్రాసారు.

"Any amount recovered from an occupier instead of from an owner under sub-section (1) shall, in the absence of any contract between the owner and the occupier to the contrary, be deemed to have been paid to the owner.

ఓనర్ అడేరకంగా సెక్షన్ 104 లో ఏమి చెప్పారంటే

Whenever the owner of any land or bnilding fails to execute any work which he is required to execute under this Act or any rule or regulation made thereunder, the occupier, if any, of such land or building may, with the approval of the Board, execute, the said work and be

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

shall, subject to any contract between the owner and occupier to the contrary, be entitled to receover from the owner the reasonable expenses incurred by him in the execution of the work and may deduct the amount thereof from the rent payable by him to the owner.

అని స్పెసిఫిక్‌గా చెప్పడ జరిగింది కనుక సెక్షను 51 క్రింద కూడా వసూలు చేస్తున్న వాటికి యిదే రకంగా సెక్షను 103, 104 వాటికి వర్తించేట్లు ఎక్కడా కూడా సబ్ సెక్షనులో లేదు కాబట్టి యీ విషయంలో ఒక ప్రత్యేకమైన ప్రొవిజోను పెట్టి అయినా ప్రత్యేక సదుపాయాలు కలుగజేయాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే బాగా వివాదగ్రస్థమైన ఆలస్యము ఏమిటంటే యీ బోర్డు క్రింద వర్చే పనులను నిర్వహించడానికి కాంట్రాక్టులు ఏ కాంట్రాక్టరుకు యివ్వాలి అనే ప్రొసీజరు విషయం.

నేను యీ కాంట్రాక్టులు యివ్వడం విషయంలో ఒక ముఖ్యమైన సంగతి చెప్పదలచుకున్నాను. ఈ బిల్లులో ఉన్న ఉత్తమ లక్ష్యాలు అమలుజరపడం మంచిదే. ఇవుడు డబ్బును సమకూర్చుకోవడానికి యీ బోర్డుకు పూర్తి అధికారాలు యిస్తున్నాము. ఈ బోర్డు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలనుంచి, బ్యాంకులనుంచి, ప్రజలనుంచి అప్పులు తెచ్చుకునే అధికారము యిచ్చేరు. అట్లా అప్పురూపంలో డబ్బు తీసుకొని తిరిగి డబ్బు చెల్లించే బాధ్యత కూడా వారిమీదే పెడుతున్నారు. కాని యీ బోర్డు వారు తీసుకోబోయే పనులు మాత్రము 10 కోట్ల రూపాయలు కాదు నరికాదు 100 కోట్ల రూపాయల వరకూ ఉంటాయి. అటువంటపుడు యీ అప్పుతెచ్చిన డబ్బు యావత్తూ పక్షపాతంతో కూడిన కాంట్రాక్టు పనులకే యివ్వడం జరుగుతోంది. అసలు ఖర్చు అయ్యేదానికంటే ఎక్కువ ఎస్టిమేటు వేయడం అట్లా ఎక్కువ డబ్బును ఆ కాంట్రాక్టరు మిగతావారు పంచుకోవడం అదేరకంగా కాంట్రాక్టర్లు సమర్థవంతంగా పనిచేయకపోతే పనులు చెడిపోవడం మరల వాటికి రిపేర్లు పేరుతో అతి త్వరలోనే కొత్త కాంట్రాక్టు యివ్వడానికి చెందర్లు పిలవడం వారికి యివ్వడం వచ్చిన వారికి యివ్వడం యిట్లా యిది ఒక్క సుడిగుండంలాగా అనంతంగా జరుగుతూ పోతూ ఉన్నది. దానిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియదు. అదివరకు మునిసిపల్ కార్పొరేషన్ బిల్లులో కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ చెందర్ల స్క్రీనింగ్ సిస్టమ్ పెట్టి చెస్టు ప్రీ క్వాలిఫికేషన్ చెండరుఅనేది పెట్టారు. అట్లాంటి సిస్టమ్ ఉంటే అవినీతి పెరగడానికి వీలు ఉంటుందని చెబుతూ వచ్చాను. ఇక్కడ మంత్రిగారు పరిశీలించవలసింది ఒకటి ఉన్నది. ఇక్కడ వ్యక్తిగతంగా మంత్రిగారి బాధ్యతా, సెక్రటరీగారి బాధ్యతా లేక ఉన్నతోద్యోగస్థుల బాధ్యతా అనేది కాదు. వ్యక్తులుగా జవాబు చెప్పడం మాత్రమే. మీరు ప్రీ క్వాలిఫికేషన్ చెండర్స్

re : The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982.

ఎన్ను కోబడిన వారిలో రంగదాసుగారు ఒకరు. ఆయన పనులు అన్నీ కూడా ఎక్కడా కంప్లీటు చేయలేదు. అయినా ఇంకా కోట్లకొంచీ రూపాయల పనులు ఆయనకు యిస్తూ పోతున్నారు. పైగా ఆయనకు అనేక రకాల సమర్థించుకుంటూ అఫిడవిట్లు కోర్టులలో దాఖలు చస్తూ వస్తున్నారు. మీ రూల్సు అన్నికూడా ఆ కాంట్రాక్టరు విషయంలో ధిక్కరిస్తూ పోతున్నారు. అన్ని పనులూ రంగదాసుకు యిచ్చేందుకుగాను పనులు యివ్వడంలో కాలయాపన కూడా చేస్తున్నారు. నేను ఎవరినీ సైట్ చేయడం లేదు. నాకు ఎవరూ చుట్టాలు లేరు. నా పార్టీవారికి కూడా కాంట్రాక్టర్లుగా తీసుకురావడానికి చుట్టాలు లేరు. కాని హైదరాబాదులో యీ రంగదాసుగారు ఒక్కరేనా కాంట్రాక్టరు. మచ్చ లేకుండా పనిచేసే కాంట్రాక్టర్లు యింక ఎవరూ లేరా ? మీ స్పెసిఫికేషన్స్ ప్రకారంగా పైములో పూర్తిచేసి యిచ్చే కాంట్రాక్టర్సు లేరా ?

4-40 p.m.

వారు మాత్రం పనులు తీసుకొని పనులు వేయడానికి అర్హులు కారు. వారు ఒక్కరే హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో వున్న పనులన్ని చేయగలుగుతారా ? ఆయనగారికి ఎన్ని కోట్ల మంది సిబ్బంది ఉన్నది ? ఎన్ని యంత్రాలు ఉన్నాయి. ప్రభుత్వాన్ని మించినటువంటి సత్తా ఈ కాంట్రాక్టర్ రంగదాస్‌కు వున్నదా ? దీనిలో మనకు అర్థం అవుతున్నది ఏమి ? ఇంచులో పెద్ద కుంభకోణం వున్నది. అతను అయితేనే ప్రభుత్వం వారు అడ్డగోలుగా చేసుకొన్న ఏస్టిమేట్స్‌లో అతనికి పోవలసిన భాగం పోయి మిగిలిన భాగం వారికి యిస్తారు. అతని ద్వారా అయితేనే మునిసిపల్ కార్పొరేషన్ లేకపోతే ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్న బోర్డ్ డబ్బును కాజేయడానికి వీలు అవుతుందనే వుద్దేశ్యం తప్ప నాకు యిందులో ఏమి అవుపడడం లేదు. ప్రభుత్వం యిచ్చే టెండర్స్ చోట నిష్పాక్షికంగా ఉండి అర్హతను బట్టి యివ్వండి. రూల్సు ప్రకారంగా టెండర్స్ కాల్‌ఫర్ చేయండి, ఎవరైతే పనిచేయరో, అసమర్థులో, మోసం చేస్తారో అటువంటి వారిని కఠినంగా శిక్షించండి. వారిని జైలుకు పంపండి. వారి ఆస్తులను జప్తు చేయండి. వారి యిళ్లను జప్తు చేయండి. అంతకన్న కఠినమైన శిక్షలు, చర్యలు తీసుకోడానికి అధికారం కావాలంటే శాసనసభ ముందుకు అవసరమైన సవరణలతో రండి. ముక్తకంఠంతో మంజూరు చేస్తాము. ఆటుకంటి అవినీతి పనులు శిక్షించడానికి ఎంతకు అయినా అధికారం యివ్వడానికి సిద్ధంగా ఉంటాము. దురదృష్టం ఏమంటే - ఆ విధంగా రాకుండా డబ్బును ఏవిధంగా రాబట్టుకోవాలనే పద్ధతితో ప్రి క్వాలిఫికేషన్స్ టెండర్స్ అనే సిస్టమ్ పెట్టారు. అది కూడ ఈ బోర్డ్‌లో వర్తింప చేయబోతున్నారు. అది చాల ప్రమాదకరంగా ఉంటుంది. అట్లా జరగడానికి వీలు లేకుండా చేయాలని కోరుతున్నాను. బిల్లులో యిప్పుడు నేను చెప్పిన అవకతవకలన్నీ సవరించడానికి అవసరమైన సవరణలు చేశాము. వాటిని చర్చనీయాంశంగా చేయకుండా

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

మంత్రిగారు ఒప్పుకుంటే బాగా ఉంటుంది. వారికి మెజారిటి వున్నది. ఆ ప్రకారంగా వస్తుంది. ఇంత శీఘ్రమైన బిల్లును సమగ్రంగా చర్చించడానికి ఎలాంటి అవకాశం లేనిదిగా హడావుడిగా ఆర్డినెన్స్ రూపంలో తీసుకువచ్చిన పద్ధతి మాత్రం చాల అప్రజాస్వామికమైనది. దీనికి వారు ఏదో కుంటిసాకు చెప్పవచ్చు. ఆలస్యం అయితే అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థనుంచి డబ్బు రాబట్టుకునే అవకాశాలు పోతాయి అని. ఇవ్వాళనే జ్ఞానోదయం కలిగిందా ? నాటి నుంచి ఎటుపోయింది ఈ జ్ఞానం ? 1978 నుంచి మంత్రి పదవిని దేపట్టి మంత్రిగా కొనసాగుతున్నారు. 1978 నుంచి లేకపోవటం ... (ఇంటరప్షన్) 1978 నుంచి సరోజిని పుల్లారెడ్డిగారు లేకుండినా ఆ శాఖకు మంత్రి లేకుండిరా ఎవరు ఉన్నారు అనేది ముఖ్యంకాదు. గవర్నమెంట్, డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తున్నది ? అప్పుడు లేకపోవటం ఆలోచన ఈవ్వాళ వచ్చినట్లుగా సమర్థించుకోడానికి వీల్లేకపోవటం కుంటి సాకు తప్ప మరొకటి ఏమికాదు. ఈ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించి వుంచాలని మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మచ్చీందర్‌రావు :- అధ్యక్షా, ఈవాళ హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సివరేజ్ ఆర్డినెన్స్‌ను బిల్లుగా ప్రతిపాదన చేసినందుకు మంత్రి వర్యులను అభినందిస్తున్నాను. ఆనాడు హైదరాబాద్ ప్రభుత్వంలో సిటి వాటర్ వర్క్స్ సెపరేట్ డిపార్టుమెంట్‌గా ఉండి నిర్వహించేవారు 1956 వ సంవత్సరంలో వాటర్ సప్లయ్ యాక్ట్ తెచ్చిన తరువాత పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్‌వారే వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌ను నిర్వహించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కోరినది, ప్రభుత్వం యివ్వకపోగా ఈ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి- ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. ఇంటనగరాలు, సికింద్రాబాద్ హైదరాబాద్ వాటర్ సప్లయి విషయం తప్ప జరుపుతున్నాము. సిటి కార్పొరేషన్స్ నాకు సిటి అసెంబ్లి సభ్యులుగాని ముఖ్య మంత్రిగారితో, మంత్రిగారితో సెపరేట్ మీటింగు పెట్టుకొని చర్చించడం జరుగుతున్నది. అవసరమైన వున్నది, ప్రత్యేక పద్ధతిలో వాటర్ సప్లయ్ లేదని తెలుసు. అప్పోజిషన్ పక్షంలోకూడ అన్నారు. మంచి మంచి హోటళ్ళలో, యింద్లతో ఎమ్. ఎల్. ఎ వారందరితోకూడ సీట్లలేవని ఇందువల్ల ప్రత్యేకపద్ధతిలో వేయాలి అని చెప్పారు సెకండ్ స్టేజ్ ఆఫ్ మంజీరా వచ్చిన తరువాత సెపరేట్ బోర్డ్ పద్ధాటుచేయాలని నిశ్చయించారు. మేము ప్రత్యేకంగా సెపరేట్ బోర్డ్ చేస్తున్నారు. వాటర్ వర్క్స్ సప్లయి మునిసిపల్ [illegible] సికింద్రాబాద్ అన్నారు.

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

చేయాలి. బోర్డ్‌కు అధికారం యిచ్చి వాటర్ సప్లయి చేస్తున్నారు. మెట్రోపాలిటన్ వాటర్ విషయం కూడా వాటర్ బోర్డ్ తీసుకొని నిర్వహిస్తే మంచిగా ఉంటుంది. సిటి కన్న అధికంగా కంటోన్‌మెంట్ అక్కడ రేట్ కన్‌సంప్షన్ వున్నది సిటిలో ఉన్న ప్రజలంతా ఒక్కటే. అందరికి ఒకటె రేట్ ఆఫ్ కన్‌సంప్షన్ యివ్వాలి అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ బిల్లులో కన్‌సల్‌టేటివ్ కమిటి 12 ఎ.

The Government shall constitute a Consultative Committee consisting of members of the Board and such other persons, being not less than three and not more than nine, the Government may appoint after consultation with such representatives or bodies, representing the following interests, as the Government think fit.....

కన్‌సల్‌టెటివ్ కమిటిస్ గురించి ఆ విధంగా చెప్పారు తరువాత, ముఖ్యమైన విషయం గురించి చెప్పవలసివుంది. మూడు నెలలకు, ఆరు నెలలకు కూడా బిల్లు సక్రమంగా రావడం లేదు. దీనిని తయారుచేసి పంపించడంలో ఒక పద్ధతి వున్నట్లు లేదు సర్వెంట్సు వెళ్ళి బిల్లు కడితే - ఎంతో ఎరియర్స్ చూపిస్తున్నారు. లెడ్జర్ బుక్స్‌లో కట్టినవి రాస్తున్నారో లేదో తెలియడం లేదు. కాసన సభ్యులకు ఎంతో ఎరియర్స్ వున్నట్లు బిల్లులో చూపిస్తున్నారు. బిల్లు చూపించి, తీసుకువెళ్ళి స్వయంగా వెళితే, లెడ్జర్సు చూస్తే అప్పుడు సరిచేస్తున్నారు. ఓంకార్‌గారు చెప్పినట్లుగా బిల్లింగ్ చేసేటప్పుడే సక్రమంగా చెయ్యాలి. అలాగే, ఈ బిల్లు పోస్టు చేస్తారా, లేక బిల్లు కలెక్టర్స్ ద్వారా పంపుతారా, దీని దెలివరీకి ఒక పద్ధతి లేదు. అలాగే బిల్లు కలెక్షన్‌కు సంబంధించి కూడా కలెక్షన్ పాయింట్స్ సెపరేటుగా ఏర్పాటు చెయ్యాలి. కార్పొరేషను ఆఫీసుకుపోయి కట్టడం కష్టం, ఈ బోర్డు వచ్చిన తర్వాత కొన్నిచోట్ల ట్వీన్ సిటీస్‌లో పాయింట్స్ ఏర్పాటు చేసి బిల్లు కట్టించుకోవడానికి ప్రారంభించాలని నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. 4-50 p, m.

ఇంక, వాటర్ ఇల్లీగలు కనెక్షన్స్‌కు సంబంధించి కూడా చెప్పాలి. ఇల్లీగల్‌గా బిల్డింగ్సు కన్‌స్ట్రక్షన్ జరుగుతున్నది. ఇటువంటి ఇళ్ళలోను, ఇతరత్రాకూడా ఇల్లీగల్ కనెక్షన్స్, ఎక్‌స్ట్రా కనెక్షన్స్ నడుస్తున్నాయి. పైప్ లైన్ 4 ఇంచెస్ చెయ్యడం. హాఫ్ ఇంచ్ దానిన ఒక ఇంచ్, రెండు ఇంచ్స్ చెయ్యడం. యీవిధంగా మెయిను గవర్నమెంటులైను నుంచి కూడా తీసుకుని వేసుకోవడం జరుగుతున్నది. దీనిని పరిశీలించాలి. ఈ సమస్యను పరిష్కరించాలి ట్వినుసిటీసులో నీళ్ళు రాని ప్రదేశాలున్నాయి. అక్కడి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, నీళ్ళు వచ్చేటట్లు ఈవిధంగా

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

ఇల్లీగల్ కనెక్షన్లతో నీరు చాలా వృథా అవుతున్నది. ఎపార్ట్‌మెంట్స్ ఇప్పుడు ఎక్కువగా వస్తున్నాయి. అక్కడ రెండు ఇంచెస్ లైనును 4 ఇంచెస్ చేస్తున్నారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరు గారికికూడా తెలుసు. దీనిని గట్టిగా పీనలైజ్ చేస్తే అప్పుడు వారికి భయం వుంటుంది. దీనిని పరిశీలించి, యీ సమస్యను పరిష్కరించడానికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇంక డ్రైనేజి విషయం. ఇంటనగరాలలో సివిక్ సెన్సు లేదు. బొంబాయి, మద్రాసు, ఢిల్లీ వంటి నగరాలలో కుళ్ళిన, మురుగు పదార్థాలు డస్ట్‌బిన్సులో వేస్తారు, మురుగు నీరు పోయే చోట మాత్రమే మురికి పదార్థాలు వేస్తారు. ఇక్కడ అట్లాకాదు, ఇష్టం వచ్చినట్లుగా, రోడ్లపైన, ఎక్కడపడితే అక్కడ వేస్తూ వుంటారు. దీనికొరకు ఈ బోర్డు ద్వారా స్పెషల్ ఇనస్పెక్టర్సును నియమించి పరిస్థితిని బాగు చెయ్యాలి. సిస్టమాటిక్ చెయ్యాలి, డ్రైనేజికి సంబంధించి కూడా ఇల్లీగల్ కనెక్షన్స్ వున్నాయి. పెద్ద బిల్డింగ్సులో కనెక్షన్స్ లేకపోయినా, వారు ఇల్లీగల్‌గా తీసుకుంటున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్‌ను మెన్‌యూజ్ చేస్తున్నారు. దీనిని సక్రమం చెయ్యాలి. అలాగే యీ బోర్డు ద్వారా యీ ఫెసిలిటీని కంటోన్‌మెంటు ఏరియాకు కూడా విస్తరింప జెయ్యాలి. మంత్రిగారు కంటోన్మెంటు ఏరియాలో వుంటారు. వారికి తెలుసు. అక్కడ మంచినీళ్ల దొరకవు వారు కూడా బోర్‌వెల్‌నే వుపయోగిస్తారు. డ్రైయినేజ్ లేదు. ఈ ఫెసిలిటీస్ అన్నింటికి సంబంధించి కూడా కంటోన్మెంటు ఏరియాను ఇంక్లూడ్ చెయ్యాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంక, చెండర్సు విషయమున్నది. చెక్నికల్ పర్సన్స్‌ను కన్‌సల్ట్ చేసి, బ్లూప్రింట్స్ తయారుజేసి, షెడ్యూల్సు ప్రకారం రేట్లు తయారుజేసి చెండర్సు పిలవడం జరుగుతూ వుంటుంది. అక్కడక్కడ కొంతమంది కాంట్రాక్టర్సు అనకతవకలు చేస్తూ వుండవచ్చు. నిశితంగా పరిశీలిస్తూ, షెడ్యూలు ప్రకారం వారు పనిచేస్తున్నది లేనిదీ ఎప్పటికప్పుడు గమనిస్తూ అవకతవకలు చేసినప్పుడు పీనలైజ్ చేస్తే యిని తగ్గడానికి అవకాశముందని రంగదాసు అన్నారు ఇప్పుడు వున్నది ఓపెన్ చెండర్ సిస్టమ్. ఎవరయినా వెయ్యవచ్చు. అందరికీ అధికారం వుంది. చెండర్సులోగాని, ఆ తరువాత గాని అవకతవకలు జరిగితే దానిని ఆపివెయ్యవచ్చును. అట్లా ఆపివేసిన షర్క్స్ వున్నాయి. ఉదాహరణకు సాలార్‌జంగ్ పుత్లీబౌడి, మార్కెట్ కాంప్లెక్స్ అట్లా ఆపి వేయబడ్డాయి. అందువలన, దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా పని సక్రమంగా జరిగేందుకు ఆలోచించాలి. ఇప్పుడు వైజాగ్, విజయవాడ పట్టణాలలో మేయరు ఫస

re : The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982.

వులు ప్రతిపక్షాలకు చెందినవారికి యిచ్చాము. మేయర్సుగా వారే గెలిచారు. ఏ పార్టీ వారు వచ్చారనేది గాక, పట్టణాల అభివృద్ధి అంతా కలిసి, బెండర్సు సక్రమంగా పిలిచి, పనులు చెయ్యవలసి వుంది. పనులలో ఆవకతవకలు ఎందుకు వస్తున్నాయో, పనులు మధ్యలో ఎందుకు ఆగిపోతున్నాయో పరిశీలించాలి. మెటీరియల్ షార్ట్ సప్లయ్ వుందా, లేక ఇతర కారణాలున్నాయా, పరిశీలించాలి. మనమందరం ప్రభుత్వంతో సహకరించి, యీ పనులు సక్రమంగా జరగడానికి, తద్వారా పట్టణాలు అభివృద్ధి కావడానికి తోడ్పడాలని కోరుతూ, యీ బిల్లును నేను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు : అధ్యక్షా, నేను యీ బిల్లుపై పెద్దగా మాట్లాడదలచుకోలేదు, ఒకటి రెండు విషయాలు మంత్రిగారి దృష్టికి, సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. మిత్రులు మల్కింద్రరావుగారు నాకంటే ఫాస్ట్‌గా మాట్లాడారు ఆయన, విశాఖ, విజయవాడ పట్టణాలకు మేయరు పదవులు యిచ్చాము, చక్కగా చేసుకోండి అంటున్నారు ప్రజలు మీకు బాగా గుణపాఠం చెప్పారని, మమ్మల్ని గెలిపించారని ఆ విధంగా, ప్రజలు ఎన్నుకోవడం ద్వారా రావడం జరిగిందనే విషయం తెలుసుకోవలసిందిగా వారికి చెబుతున్నాను.

నేను మంత్రిగారు తెచ్చిన యీ బిల్లును స్వాగతిస్తున్నాను, స్థూలంగా యిందులో వెలిబుచ్చిన అభిప్రాయాలతో భేదాభిప్రాయం లేదుగాని, మిత్రులు ఓంకార్ గారు చెప్పినట్లుగా - మేమందరం షీలయ్యేదేమంటే - ధీనిలో వున్న ఆర్జెన్సీ ఏమిటి ? ఇంతకు ముందు శాసనసభ సమావేశమైంది ; ఇప్పుడు మళ్ళీ జరుగుతున్నది, ఇందులో ఆర్డినెన్సు ద్వారా దీనిని తీసుకురావలసిన ఆర్జెన్సీ ఏమిటి ? అదేమిటో చెబితే అర్థం చేసుకునే వారము. బాత్‌రూంకు పోవాలన్నా ఆర్డినెన్సు ఎందుకు ? ఏదో ప్రమాదం వస్తున్నది, లాస్ అయిపోతుంది, అటువంటి తప్పనిసరి పరిస్థితులలో హౌస్ మీట్ కావడం లేదు కాబట్టి మేము ఆర్డినెన్సు తీసుకువచ్చాము అని వారు సంజాయిషీ చెబితే దానిని సపోర్టు చెయ్యకపోయినా అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి దానికి కూడా ఆర్డినెన్సు తీసుకువచ్చి ఇది ఆర్డినెన్సుల రాజ్యం అని మీకు వున్న పేరును కన్‌ఫర్మ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారా ? అని నేను అడుగుతున్నాను. సరోజినీ వుల్లారెడ్డిగారు విద్యావంతులు, వారికి ప్రజాస్వామ్యంపై నమ్మకం వున్నట్లుగా మేం అనుకుంటున్నాం ; అలాంటి వారి అధ్వర్యంలో యిలాంటి పనులు ఎందుకు జరుగుతున్నాయో నాకు అర్థం కావడం లేదు. బోర్డు, కన్‌సల్టేటివ్ కమిటీస్ గురించి, కాన్‌స్టిట్యూట్ చెయ్యడం గురించి ఎంత చక్కగా పెట్టారంటే - వాళికి రేపు అవసరమైతే వారి మనుషులతో - యస్ మన్‌తో

re : The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982.

పూర్తిగా నింపుకోవడం కోసం - చేతులు ఎత్తమంటే చేతులెత్తే వారితో, కాళ్ళెత్తమంటే కాళ్ళెత్తే వారితో, ఇంకా వీటయినా ఎత్తమంటే అదిఎత్తే వారితో నింపుకోడం కోసం...

శ్రీ బి. టి. ఎల్ ఎన్. చౌదరి ; ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ 'కాళ్లు ఎత్తశం' అనే పదం వారు వాడడం సరియైనది కాదు దానిని తొలగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : తప్పేమిటి ? అది అన్ పార్లమెంటరీ కాదు.

శ్రీ బి. టి. ఎల్ ఎన్. చౌదరి : అది ఇండీసెంట్ టర్మ్...

10 p.m.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు : ఇండీసెంట్ అయితే వొమిట్ ఇట్ బౌట్ సైడ్ జరుగుతున్న విషయం చెబుతున్నాను నేను. ఎలక్ట్రిసిటీ బోర్డు కేపాసిటర్లు పెట్టాలంటే వాటిని రైతుల డబ్బుతో పెట్టాలని చెబితే దానికి వారుచేతులు ఎత్తారు. చెన్నారెడ్డి గారు రైతులతో డబ్బుతో పెట్టడం కాదంటే మరల దానికి చేతులు ఎత్తారు. ఈ ధోరణిలో నడుస్తున్నది. కన్సల్టేటివ్ కమిటీలలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉండాలని సవరణ తీసుకురావాలి. డివరెంట్ షేడ్స్ ఆఫ్ ఒపీనియన్ ఉన్న వారిని లెజిస్లేటర్లను కార్పరేషన్లో గ్రూపు లీడర్లను ఇటువంటి వారు ఇందులో లేకుంటే ఇది సరిగా పనిచేయడం కష్టం. అక్కడ ఉండే ఎలెక్షెడ్ బాడీకి వీటిపై ఏ విధమైన కంట్రోలు, సూపర్విజింగ్ అథార్టీ పెట్టలేదు. డైరెక్టేజీ, మంచి సీటి సప్లయివంటి వాటిపై కార్పరేషనుకు సూపర్విజన్ ఉండవలసిన అవసరం ఉంది కదా ఈ విషయం ఎందుకు ఆలోచించ లేదు ? బిల్లులో ఇటువంటి అవకాశం ఎందుకు ఏర్పరచ లేదో తెలియదు. కాంపోజిషనుకు సంబంధించి ఒకటి రెండు క్వాలిఫికేషన్లు పెట్టారు. అనుభవం ఉన్న వారిని వేస్తాం అన్నారు. బాగానేఉంది. అక్షరాలు రాని వారిని విసిగా వేసే రోజులలో ఇందులో మంచి వారినే వేస్తారని అనుకోడం కష్టం. మంచి వారినే వేస్తారా అని అశమానించడంలో ఏ మాత్రం పొరపాటు లేదనుకుంటాను. ఏ కండిషన్సు ఫుల్‌ఫిల్ చేయాలో మంత్రి గారిని చెప్పమనండి. కన్సల్టేటివ్ కమిటీలో రాజకీయ పక్షాల ప్రతినిధులు లేకపోతే కనీసం కార్పరేషనులో ఎలక్ట్ అయిన రాజకీయ పక్షాల ప్రతినిధులైన ఉండాలి. అందరిని గవర్నమెంటు ఎన్-మెన్‌తో నింపడం మంచిది కాదు. మేము ఆ విధంగా చేస్తామా అని మంత్రి గారు అనుమానం వ్యక్తం చేయవచ్చు. విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంటు అథార్టీని కాన్‌స్టిట్యూట్ చేసారు. అందులో శాసన సభ్యులనే వేస్తున్నాం, రాజకీయాలు లేవు అన్నారు. విశాఖపట్టణం నగర నియోజక వర్గం శాసన సభ్యుడైన ఎస్ ఎస్ ఎస్ రెడ్డి గారికి అందులో మెంబరుగా స్థానం లేదు.

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

ఆయనను ఈ రోజున ప్రజలు మేయరుగా ఎన్నుకున్నారు అనుకోండి. విశాఖపట్టణం నగర నియోజక వర్గానికి శాసన సభ్యులైన వారిని అందులో మెంబరుగా వేయరా? ఇంతకంటె పక్షపాత దృష్టికి తార్కాణం కావాలా? విజయనగరం వారిని ఇంక్లూడ్ చేసారు, విశాఖపట్టణాన్ని వదిలివేసారు. ప్రజలు గుర్తించారు ఆయన్ను విశాఖపట్టణం మేయరుగా చేసారు. మా ఎప్రెహెన్షన్స్ నిజమని గతంలో జరిగిన సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఈ రోజుకు విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంటు అథార్టీకి ఛేర్మెన్‌ను వేయలేదు. ఆ బోర్డు పని చేయడం లేదు. ఆఫీసరు చేతుల్లో ఉంది. ఇట్టి పరిస్థితులలో స్పెసిఫిక్‌గా నిర్దేశం లేకుండా ఫలానా కేటగరీ వ్యక్తులను నామినేట్ చేయబోతున్నాం అని చెప్పకుండా ఇష్టం వచ్చిన వారిని వేసుకుంటామంటే ఇది పొలిటికల్ రీహాబిలిటేషనుకు మాత్రమే ఉపయోగపడుతుందని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. హైదరాబాదు నగర పాలక సంస్థకు కూడా ఇందులోనే ఉండాలి. ఈ రోజున ఎన్నికలు జరుగకపోవచ్చు. తరువాత జరుగవచ్చు. వారికి ఇందులో ప్రమేయం ఉండాలి. మేము వారిని కన్‌సల్ట్ చేస్తాం అన్నారు. వారి అభిప్రాయం గణనలోనికి తీసుకోవాలని ఎక్కడా లేదు. ఈ విషయం మంత్రిగారు గుర్తించి సరైన సవరణ తీసుకురావాలని కోరుతున్నాను. ఇలాంటి బోర్డును ఏర్పాటు చేయడం విషయంలో ఎవరికి ఎటువంటి అభిప్రాయభేదం లేదు. దీనికి మేము స్వాగతం ఇస్తున్నాం. ఇంతకు ముందే చెప్పినట్లు, అర్డినెన్సు ద్వారా తీసుకు రావలసిన అవసరం ఎందుకు వచ్చిందో తెలియచేస్తే బాగుంటుంది.

శ్రీ ఎల్. ఈశ్వరరావు (గుంటూరు) :- అధ్యక్షా, హైదరాబాదు సికిందరాబాదు పట్టణాలకు మంచినీటి సరఫరా మురుగు పారుదలకు బోర్డు ఏర్పాటుచేసే చట్టం ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. మంచినీటి కరువు తీరినప్పుడే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలకు అవసరమైన మంచినీటి సమస్యను పరిష్కారం చేయవలసివుంది ఈ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు సరోజిని పుల్లారెడ్డి గారిని అభినందిస్తూ దీనిని గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం వంటి మిగతా పట్టణాలకు కూడా వర్తించేట్లు ఆంధ్రప్రదేశ్ మొత్తానికే ఇటువంటి బోర్డును ఏర్పాటుచేస్తే బాగుంటుంది. గుంటూరు పట్టణానికి సంబంధించి చిన్న విషయం చెబుతాను. 950 లక్షల ఖర్చుతో మంచినీటి పథకానికి మంత్రిగారి అధ్యక్షతన శంకుస్థాపన చేసారు. రెండు సంవత్సరాలైనది. కాస్ట్స్ పెరగడంవల్ల ఈనాడు 15 కోట్లను పెరిగే పరిస్థితి వుంది. రెండు సంవత్సరాలలో 950 లక్షల నుంచి 15 కోట్లను పెరిగింది. ఇంకా కొంత కాలం జరిగితే 25 కోట్లు అవుతుందని అంటున్నారు. ఇంత ఖర్చు

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

మునిసిపాలిటీ భరించాలంటే, మునిసిపాలిటీ ఫండ్సు నుంచి 25 కోట్లు ఖర్చు చేయాలంటే వ్యయప్రయాసలతో కూడిన విషయం. మునిసిపల్ ఏరియాలో పరిశ్రమలు పెరగాలన్నా, ఏ అభివృద్ధి జరగాలన్నా, మంచినీటి సమస్య తీర్చవలసివుంది. విజయవాడ, విశాఖపట్టణం ఒకానొకప్పుడు గుంటూరు కంటె చిన్న పట్టణాలు. అవి ఈనాడు కార్పొరేషను స్థాయికి చేరుకున్నాయి. వరంగల్లుకు అర్బన్ డెవలప్‌మెంటు బోర్డును ఏర్పాటు చేసుకున్నాం. విశాఖపట్టణానికి ఏర్పాటు చేసుకున్నాం. మంచినీటి కొరత తీర్చే పథకాలు అమలుచేసినప్పుడే పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు పెరగటానికి కూడా అవకాశంవుంది. అప్పుడే నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ మొత్తానికి సమగ్రంగా పరిశీలించి మంచినీటికి మురుగు నీటికి ఒకే బోర్డును ఏర్పాటుచేసి అత్యవసరమైన పథకాలను అందులో ఇంక్లూడ్ చేసి రాష్ట్ర ప్రభుత్వమే వ్యయం భరించి పూర్తి చేయవలసివుంది. ఉదాహరణ చెప్పాలంటే, హైదరాబాదు పట్టణానికి మంచినీటి సమస్య పరిష్కారం కావడం వల్లనే పరిశ్రమలు పెరగడానికి అవకాశం ఏర్పడింది. మిగతా మునిసిపాలిటీలలో అదే పరిస్థితి కల్పించాలి. డ్రైనేజి సమస్య పరిష్కారానికి ఒక బోర్డు మేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. గుంటూరు పట్టణ అభివృద్ధికి బోర్డు ఏర్పాటు చేయవలసిన
5-10 p.m. అవసరం వుంది. గుంటూరు అంటే మంచినీటి కొరత అని అందరికి తెలుసును. ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి కొరత వుంది. రెండు సంవత్సరాలైనప్పటికి పథకం ముందుకు పోలేదు. దీనిని తొందరగా పూర్తిచేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. అనేకచోట్ల నీటి కొరతవుంది దీనిని సమగ్రంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని పరిష్కరించవలసి వుంది. మునిసిపాలిటి నిధుల నుంచి చేయాలన్నా ఇంకా పన్నులు పెంచి చేయాలన్నా సాధ్యమయేది కాదు. రాష్ట్ర ప్రభుత్వం నిధుల రూపంలో భరించి ఈ పథకాలను చేపట్టవలసి వుంది. ఆంధ్రప్రదేశ్ మొత్తానికి బోర్డు యేర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :- అధ్యక్షా, ఒకటి రెండు విషయాలపై మాత్రమే నేను మాట్లాడుతాను. మురుగునీటి పారుదల కార్యక్రమాలను మంచినీటి పథకాలను రెంటిని సమన్వయం చేసి వాటి పరిష్కారానికి ఒక బోర్డును వేయడం విషయంలో ఎవరికి ఎట్టి అభ్యంతరం లేదు. ఇది హైదరాబాదు, సికిందరాబాదు నగరాలకు సంబంధించిన బిల్లు. దీనిని పీకేమిల్‌గా తీసుకుంటున్నాం అనిపిస్తుంది. మన్నకున్న వనరులతో మంచిచెడ్డలతో సంబంధం లేకుండా ప్రారంభించడం, తరువాత విపరీతంగా

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

ఖర్చులు పెరగడం, దాని ఫలితంగా అమలులోనికి రాకపోవడం మనం చూస్తున్నాం. మంచినీటి పథకాలకు మురుగు నీటి పథకాలకు ఒక కో-ఆర్డినేటెడ్ ప్లాన్ ప్రకారం ప్రయారటీ యిచ్చి త్వరగా అమలుచేయడానికి రాష్ట్ర వ్యాపితంగా విస్తృతమైన ప్రాతిపదిక మీద సమగ్రమైన బోర్డు వుండవలసిన అవసరం వుంది. ఆరకంగా విస్తృతమైన ప్రాతిపదిక మీద కాకుండా హైదరాబాదు - సికిందరాబాదు నగరాలకే ప్రస్తుతం పరిమితం చేస్తున్నారు. దీనిని ఇంకా విస్తృతంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనికి వ్యతిరేకంగా మేము చెప్పడం లేదు కాని దీనితో మీరు ప్రారంభం చేసినప్పటికి విస్తృతమైన ప్రాతిపదిక మీద అన్ని మునిసిపాలిటీలకు సమగ్రమైన బోర్డు రూప కల్పన చేసుకుంటే మంచిది. అయితే కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ బోర్డుకు సంబంధించిన ఇందులోవున్న వాటిపై మాకు తీవ్రమైన అభ్యంతరం వుంది. ఈ బోర్డు ప్రభుత్వం చేత నామినేట్ చేయబడుతుంది. ఇందులో ముగ్గురి నుంచి ఏడు మంది వరకు ఉండవచ్చు. ముగ్గురి విషయమై క్వాలిఫికేషన్సు చెప్పారు.

One shall be a person who has experience of and has shown capacity in commercial matters and administration; then, another member shall be a person with wide experience in the field of public health engineering with reference to water supply, sewerage and sewage disposal and industrial wastes; the third member shall be a person who has experience of accounting and financial matters in a public utility undertaking, preferably a water supply or sewage disposal undertaking.

ముగ్గురి విషయం చెప్పారు. తక్కిన నలుగురి విషయం ఏమీ చెప్పలేదు. తప్పకుండా వత్తిడి వస్తుంది. సరోజిని పుల్లారెడ్డి గారు అవును అనుకున్నా కాదనుకున్నా, ఏడు మందిని వేయవలసి వస్తుంది. మినిమం నంబర్‌తో ఎప్పుడూ కన్‌ఫైన్ కారు. ఈ పరిస్థితులలో కొన్ని విషయాలు గుర్తు చేయవలసి ఉంటుంది. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ విషయంలో కాని అనేక ఇతరమైన ఆటోనమస్ కార్పరేషన్స్ విషయంలో కాని ఆర్టిజి, ఎలక్ట్రిసిటి బోర్డు వంటి వాటి విషయంలో కాని మన అనుభవం ఏమిటి ? అన్ని మంచి చెడ్డలు విచారించి చేస్తున్న: నియామకాలేనా ? విజయవాడ నగర అభివృద్ధి సంస్థకు నిన్న మొన్నటి వరకు అధ్యక్షులుగా ఉన్న వారు ఆంధ్ర ప్రదేశ్‌లో పెద్ద కంట్రాక్టరు. లక్షలకు లక్షలు సంపాదించిన మల్టి-మిలయనీర్ విజయవాడ, గుంటూరు, తెనాలి మహా నగరాల అభివృద్ధికి అమరావతి అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని వేశారు రేపు ఇందులో కూడా అలాంటి వారినే వేయరని హామీ ఏమిటి ? పేర్లు చెప్పాలంటే చాలా ఉంటాయి. ఏడుమందిలో ముగ్గురు పోతే నలుగురు ఇలాంటి వారే ఉంటారు. అందువల్ల మిగిలిన

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

నలుగురికి కాంట్రాక్టులు ఇవ్వడానికి క్వాలిఫికేషన్లు కూడా నిర్దిష్టంగా పెట్టండి హైదరాబాదు-సికింద్రాబాదు నగరాలలో మంచి సిటి వసతుల అభివృద్ధికి ముఖ్యంగా సీవరేజి పారుదల ఏర్పాట్లకు ఈ బోర్డు ఉద్దేశించబడింది కదా. దీనిపై ఏ రకమైన అజమాయిషీ కాని సేకాని భాగస్వామ్యం కాని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు అవసరం లేదా ? ఈ రోజున ఎన్నికలు జరుగకుండా స్పెషల్ ఆఫీసరు పరిపాలన చేస్తూండవచ్చు. అది శాశ్వతం కాదు కదా ఇక ముందు ఎన్నికలు రావచ్చు. అంతవరకు స్పెషల్ ఆఫీసరే రిప్రెజెంటిటివ్‌గా ఉంటాడు అందులో. సమగ్రమైన అధికారాలతో ఏర్పడిన స్టాట్యూటరీ బాడీ ఐనప్పుడు అందులో అజమాయిషీ చేయడానికి పట్టణ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే మునిసిపల్ కార్పొరేషనుకు ఒకరిద్దరు అందులో ఉండే అవకాశం ఉండాలి. ఇది ప్రధానమైన విషయం. ప్రజలచేత ఎన్నుకోబడి ఇదే పరిధులలో పని చేసే సంస్థకు ఏ విధమైన ప్రాతినిధ్యం ఇందులో ఇవ్వకుండా ఒక నామినేటెడ్ బాడీ ఈ పథకాలను అమలు చేయాలంటే సరైన పద్ధతి కాదు. ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పీరియన్స్, కమర్షియల్ ఎక్స్‌పీరియన్స్, ఎకౌంటింగ్ ఎక్స్‌పీరియన్స్ ఈ రకమైన పేర్లతో బ్యూరెక్రసీ చేతుల్లో దీనిని పెట్టడం జరుగుతున్నది. ఎప్పుడో చేతులు కాలిన తరువాత ఆకులు వెదికే కార్యక్రమం కాకుండా ప్రభుత్వం ఈ విమర్శను దృష్టిలో పెట్టుకుని ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరేషనుకు ఇందులో ప్రమేయం ఉండాలని మిగిలిన మెంబర్లను ఎలాంటి వారిని నియమించేది స్పష్టంగా చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :- అధ్యక్షా, ఈ బిల్లు తేవడం అనేది మంచి పని అని మా అభిప్రాయం, ఏ పట్టణానికైనా మంచి సీవరేజ్ వర్క్స్ ఏర్పాటు చేసినప్పుడే అక్కడి ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడతాయి. ఇందులో ఎవరికి ఎలాంటి సందేహం అక్కర లేదు. ఆ రీత్యా దీనిని మంది చట్టంగానే భావిస్తున్నాం. అయితే దీనిని తీసుకువచ్చిన విధానం అభ్యంతరకరంగా ఉంది. ఇంత మంచి చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంగా తీసుకురావడం అనేది ప్రజా స్వామ్య పద్ధతులకు వ్యతిరేకమనే విషయం స్పష్టం చేస్తున్నాను. ఆర్డినెన్స్ అనేది అత్యవసరమైన పరిస్థితులలో తీసుకునే పిన్ ఆఫ్ లెజిస్లేషన్. దీని విషయంలో అటువంటి అత్యవసర పరిస్థితి ఏమి ఎర్పడింది ? ఇంతకు ముందే యోచించి తీసుకురావచ్చును కదా. ఎంపెక్-మన రాష్ట్రంలోని మునిసిపాలిటీలు ముందుకి రావాలని చెప్పవచ్చు. అక్కడ ఏమి చేస్తే ప్రజారోగ్యం, మురుగు పారుదల మెరుగు అవుతుందనేది ఆలోచించి అందుకు అవసరమైన సమగ్రమైన చట్టం తెచ్చి ఉంటే ఇంకా ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందని నా భావన. బోర్డు కాన్‌స్టిట్యూట్ చేసే విధానం కూడా సరిగా చెప్పలేదు మునిసిపల్ కార్పొరేషన్ అనేది ఎన్నుకోబడిన

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

సంస్థ. మంచి నీటి సరఫరా విషయం మురుగు నీటి పారుదల విషయం కార్పొరేషనుకు పెత్తనం ఆవసరం లేదా ? ఎన్నుకోబడిన కార్పొరేటర్లకు ఈ విషయమై బాధ్యత లేదా ? నీటి విషయమై తమ్ము ఎన్నుకున్న ప్రజల ప్రయోజనాలను తీర్చే కృషి వారు చేయనక్కర లేదా ? వారెవ్వరికి ఇందులో స్థానం లేదు. ఎన్నుకోబడిన కార్పొరేషనును ఈ నామినేటెడ్ స్టాట్యుటరీ బాడీ అధిగమిస్తుందా లేదా ? అధికమిస్తుందని స్పష్టంగానే కనిపిస్తుంది. అధిగమిస్తే ప్రజాస్వామిక విధానానికి వ్యతిరేకం కాదా ? మనం మొత్తం బోర్డు, కార్పొరేషన్ల ద్వారా పరిపాలన చేసే పద్ధతికి తయారు అవుతున్నామంటే అది వేరు. అది కాదు కదా మనం డెమాక్రెటిక్ సెటప్‌లో పరిపాలన కొనసాగిస్తున్నాం. దీనిని విశ్లేషించి చెప్పాలని కోరుతున్నాను. కార్పొరేటర్లకు ఇందులో బాధ్యత కల్పిస్తే బాగుంటుంది. లేకపోతే బోర్డును ఈ విషయాలన్నీ చెప్పేవారెవరు ? జనమా ? జనం చెబితే వినే నాధుడు లేడు కదా. శాసన సభ్యుడు చెబితేనే వినడం లేదు. తప్పనిసరిగా కార్పొరేటర్లను ఇందులో భాగస్వాములను చేయడం అవసరం, భావ్యం.

ఫైవ్‌న్షియల్ మెమొరాండంలో 5-20 p.m.

"The proposed Board will also have power to levy rates fees, rentals and other purposes and to vary them from time to time in order to provide sufficient revenue to the Board."

అని వుంది. పేదవాడు మోయగలిగిన బరువు వున్నదా లేదా అని నామినేటెడ్ మెంబర్ ఆలోచించడు. ఎన్నుకోబడిన మెంబరు అయితే వేసిన రేట్స్, ఫీజ్, రెంటల్స్ ఆన్నీ సక్రమముగా వున్నాయా లేవా అనేవి ఆలోచిస్తాడు. మోయగలిగిన వాడికి మోయగలిగినంత అనే పద్ధతిలో వుండాలికాని అందరకూ ఒకే పద్ధతిని వేయడం న్యాయం కాదు. సోషల్ జస్టిస్‌కు ఏ మాత్రం అనుగుణంగా వుండదు. బోర్డును గవర్నమెంటు నియమిస్తుంది. అది పొలిటికల్ పార్టిగా వుండరాదు. ఇప్పుడున్న కార్పొరేషన్స్ అన్నీ పొలిటికల్ బాడీస్‌గా మారిపోతున్నాయి. తమిళనాడులో, బెంగుళూరులో సంవత్సరానికి ఒకరు సంవత్సరానికి ఒకరు మారే పరిస్థితి వున్నది. బోర్డులో రిక్‌గ్నైజ్డ్ పార్టీస్‌లో వున్నవాడికి బై రొటేషన్ ఇస్తే బాగుంటుంది. అందువల్ల ఆ చైర్‌మన్ అలా చేశాడు. ఈ చైర్‌మన్ ఇలా చేశాడని ప్రజలు చెప్పుకోటానికి అవకాశం వుండి కనుక వారు పోటి పడి పని చేయటానికి వీలుంటుంది. ప్రజలకు కూడా ఉపయుక్తంగా వుంటుంది. దీనిలో 20 కోట్లు అన్నారు కాని అవి ఎక్కడ్నుంచి తెస్తారో చెప్పలేదు. బోర్డులు, కార్పొరేషన్స్ వేయడం, ఆ తరువాత జీతాలు లేకుండా

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

వుండటం మనం చూస్తూనే వున్నాము. కాంక్రీట్‌గా ఒక విషయం చెప్పతలచాను. ఇరిగేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.దానిలో వుండే సిబ్బందిని తగ్గించారు.ఇరిగేషన్ కార్పొరేషన్ అండర్‌గ్రౌండ్ వాటర్ తీసి రైతాంగానికి అందచేయాలి కాని కార్పొరేషన్ వద్ద డబ్బు లేదు కాబట్టి సిబ్బందిని తీసివేస్తున్నామని అన్నారు. ఏ విధంగా ఈ బోర్డుకు 20 కోట్లు ఇస్తామని చెబుతున్నారు? ఏ విధంగా సేకరించి ఇస్తారో తెలియచేయాలి. డబ్బు లేని బోర్డు బ్లాక్ బోర్డుగానే మిగిలిపోతుందనేది దృష్టిలో పెట్టుకోవాలి. మేము ఏదైనా ప్రశ్న అడిగినప్పుడు అది సాట్యూటరి బాడి అని చెబుతారు. ఈ బోర్డుపై ప్రభుత్వానికి వున్న అధికారం ఏమిటో చెప్పాలి. వారు వేసే పన్ను ఇబ్బందిగా వున్నప్పుడు దానిని సవరించే హక్కు మీకు వున్నదా అని అడుగుతున్నాము. ప్రజలకు ఉపయుక్తంగా లేని పనులను సక్రమంగా చేయించటానికి మీరు ఏ చర్యలు తీసుకుంటారో అర్థం కావడం లేదు. కన్సల్టేటివ్ కమిటి అనేది రూలింగ్ పార్టీకి అనుకూలంగా వుండే వారితో నింపటానికి వనికివస్తుంది. అధ్యక్షా, మంత్రిగారు నాలుగు విషయాలకు స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఒకటి, కార్పొరేషన్ సాట్యూటరీ బాడికి వున్న ఔచిత్యత, హక్కు ఏమిటి ? రెండు. గవర్నమెంటు నామినేట్ చేసేది కాబట్టి ఒక్క రాజకీయ పక్షానికే కాకుండా రొటేషన్ పద్ధతిలో దీనిని కొనసాగించి ప్రజాస్వామికానికి న్యాయం కలుగచేస్తారా ?

మూడు. దీనిలో 20 కోట్లు పెట్టుబడి పెట్టదలచుకున్నారు. దానిని ఎక్కడ నుండి తీసుకువస్తారు?

నాలుగు. బోర్డు ప్రజాస్వామికం మీద ఎక్కువ బరువు వేస్తే మీరు జోక్యం చేసుకొని ప్రజల ఇబ్బందులను ఏ విధంగా పరిష్కరిస్తారు?

మరొక ముఖ్య విషయం. ఎన్నుకోబడిన బాడీకి, నామినేటెడ్ చేయబడిన బాడికి వివాదం వస్తే పరిష్కారం చేసే మార్గం ఎక్కడా దీనిలో కనపడటం లేదు. ఎలా పరిష్కరిస్తారు? వీటికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. హైదరాబాదు, సికింద్రాబాదులో గల 20 లక్షల జనాభాకు బోర్డు ఏర్పాటు చేయడం ఉపయుక్తమే. ప్రతి మునిసిపాలిటి చరిత్ర అందరకూ తెలుసు. నీటి సప్లయి సరిగా వుండదు. మురుగు నీరు పోవడానికి సౌకర్యాలు వుండవు. ప్రొటెక్టివ్ వాటర్ ఇస్తే ప్రజలు ఏభయివంతులు ఆరోగ్యంగా వుంటారు. ఇవన్నీ చూడటానికి రాష్ట్ర మొత్తంకు ఒక బోర్డు వేసి దానికి 50 కోట్ల రూపాయలు కేటాయించాలి. ప్రజల ఆరోగ్య పరిస్థితిని

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

పెరుగు పరచటానికి. మురికి నీరు పోయి శుభ్రంగా వుంచటానికి, మురికి వాడలలో వున్న పేద ప్రజానీకం ఆరోగ్యాన్ని కాపాడటానికి ఈ బిల్లు తోడ్పడాలనీ, తోడ్పడు తుందనీ ఆశిస్తూ నా ప్రశ్నలకు మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి (విశాఖపట్టణం) :- అధ్యక్షా, ఈ బిల్లు సమంజసముగా వుంది. కాకపోతే మిత్రులు చెప్పినట్లుగా అక్రమ పద్ధతికి తీసుకుపోతే తప్ప. కాని ఈ కాంగ్రెసు వారికి పుచ్చకాయల దొంగ అంటే భుజాలు తడుముకునే అలవాటు అయిపోయింది రంగదాసు అనే కాంట్రాక్టరు వున్నాడు. కాంట్రాక్టులలో చెండర్సు పెట్టే పద్ధతిలో అక్రమాలు చేస్తున్నారని చెబితే విశాఖపట్నములో విజయవాడలో ఏమి చేస్తున్నారని మచ్చీందర్‌రావుగారు భుజాలు తడుముకున్నారు. ఈ రంగాదాసు గురించి ఓంకారు గారు నాలుగు రోజుల క్రిందట మాట్లాడారు. మంత్రిణిగారు సమాధానం చెబుతూ ఆయన ఎవరో తెలియదనడం తప్ప అసలు కంట్రాక్టరు అవునా కాదా అనే విషయం ఆలోచన చేయడం లేదు. చెండరు పద్ధతి ఎలా వుందో ఓంకార్ గారు అనుభవం వుండి చెప్పివుంటారు. బాధ్యతగల వ్యక్తిగా చెప్పి వుంటాడు. చెండర్సు యిచ్చేప్పుడు కొన్ని చెండర్సును ప్రక్కకు పెట్టి వేస్తాడని చెప్పారు ఓంకార్‌గారు. కాని మచ్చీందర్‌రావుగారు చెప్పారు గాబట్టి నేను చెప్పవలసిన అవసరం వుంది. నేను మేయరు అయిన తరువాత మా కార్పొరేషనులో ప్రక్కకు పెట్టే పద్ధతి లేకుండా ఓపెన్‌గా పెట్టే పద్ధతి పెట్టాము. కావాలంటే మంత్రిణిగారు ఎంక్వయిరీ చేయవచ్చు. ఇప్పుడు ఇక్కడ బోర్డు పెట్టారు. ఈ బోర్డును ఎటానమస్ బాడీ అంటున్నారు. దానికి ఎంతవరకు అధికారాలు వుంటాయో ఆలోచన చేయాలి అవి లేనప్పుడు ఎందుకు ఈ బోర్డు : ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వం వద్దకుపోతే ప్రభుత్వం చేసే పని చాలా ఇబ్బందితో వుంటుంది. కాబట్టి ఇది అనవసరం అయిపోతుంది. మునిసిపల్ కార్పొరేషన్స్ ఎటానమస్ బాడీసు అని చెప్పారు. కాని ఒక చిన్న పని చేయాలంటే మేయరుకు కార్పొరేషనులో ఏ పవర్ వుండదు. ఒక ఐట్రోతును వేసే అధికారం వుండదు. ప్రతి దానికి మంత్రిణిగారివద్దకు పరుగెత్తాలి. మంత్రిణిగారి పలుకే బంగారం అయి పోయింది. ఆమెతో ఇంటర్‌వ్యూ దొరకడం కష్టం. టెలిఫోనులో మాట్లాడడానికి వీలు లేదు. యింటికి రావాలా అంటే వద్దు అంటారు. సెక్రటేరియట్ వెడితే రెండు నిమిషాలు మాట్లాడుతారు. 5-30 p.m.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :- ఎన్. ఎన్. ఎన్. రెడ్డిగారు ఏమి చెబుతున్నారు సర్. ఏమి అన్యాయం. వున్న పదులు అన్నీ చేయించుకుంటూ వుంటారు. ఎన్నోసార్లు

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

వస్తారు, రావద్దు అన్నాను అంటే ఎప్పుడైనా రాత్రి అయి ఆలస్యం అయితే ఆనవచ్చు. I give him all respect and he must not say like that. రావద్దు అనలేదు, అందులో ఎన్. ఎన్. ఎన్. రెడ్డిగారికి చెబుతానా ?

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి :- నేను రాత్రి పూట ఎవరి వద్దకు వెళ్ళను. అసలు మంత్రుల యిండ్లకు వెళ్ళే అలవాటు నాకు లేదు.

Smt. B. Sarojini Pulla Reddy : Only when it is not convenient, I might have said. But that is not right. Of all the people should Sri N. S. N. Reddy say that ?

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి :- చాలా బాధతో చెబుతున్నాను. వాటరు బోర్డు పెట్టారు మంచిదే, కాని విశాఖపట్నం సంగతి ఆలోచించాలి. దానిగురించి మాట్లాడాలంటే మంత్రిణి గారు రెండు నిమిషాలు టైము యివ్వరు. అయిదు పాయింట్లు వుంటే రెండు పాయింట్లు మాట్లాడుమంటారు. ఎం. ఎల్. ఎ. గా వున్నప్పుడు మాట్లాడనిచ్చారు, కాని మేయరు అయిన తరువాత ఏమి జరిగిందో తెలియదు గాని ఒక్కవిషయం మాట్లాడడానికి అవకాశం యివ్వరు. నేను చెప్పేది ఒక వుదాహరణ, ఏడు నెలలు అయింది ఎపాయింటుమెంటు కమిటీ వుందా విశాఖపట్టణానికి ? రూల్సు వున్నాయా ? వంద పోస్టులువుంటే ఒక పోస్టు వేయగలిగామా ? మంత్రిణిగారికి ఎన్నిసార్లు చెప్పినా చేశారా ? అందుచేత బోర్డులు పెట్టినప్పుడు వాటికి సంపూర్ణమైనటువంటి అధికారాలు యివ్వకపోతే యిబ్బంది అవుతుంది. మిగతా మునిసిపాలిటీలలో త్రాగడానికి మంచినీరు లేని పరిస్థితి వుంది. విశాఖపట్నములో గాని భీమునిపట్నములోగాని - ఈ డ్రైనేజ్ సివరేజ్ బోర్డు పెడుతున్నారు. కనీసం దానిని విజయవాడ, విశాఖపట్నములకు ఎక్స్‌టెండు చేస్తే కొంతవరకు బాగుంటుంది. అది కూడ అధికార రీత్యా. మంత్రిణిగారు హైదరాబాదులో వున్నారు గాబట్టి తప్పకుండా కొంతవరకు స్వార్థం వుండవచ్చు, అభ్యంతరం లేదు. హైదరాబాదుకు సుమారు రెండుకోట్లు వాటరుసప్లయికొరకు గ్రాంటు చేశారు. 20 లక్షలు హైదరాబాదుకు గ్రాంటుచేశారు సైక్లోన్ మెజర్స్‌క్రింద. కాని విజయవాడ, విశాఖపట్నము లకు ఒక్కరూపాయ యిచ్చారా, లేదు. అక్కడి ప్రజలు బాధపడుతున్నారు. నీటికి యిబ్బంది పడుతున్నారు. అయితే యిలాంటి బోర్డులు వేస్తున్నప్పుడు సంపూర్ణమైనటు వంటి అధికారాలు లేకపోతే బోర్డు వల్ల ప్రయోజనం వుండదు. రెండవ విషయం, పూల సుబ్బయ్యగారు చెప్పారు. ఎలక్టెడ్ బాడీసు వుండవచ్చు. వాటికి సంబంధిం

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

లేకుండా ప్రక్కకు త్రోసివేసి రిప్రజంటేటివ్స్ కార్పొరేటర్సు నుండి లేకపోతే కష్టం, వారికి గాకుండా మిగిలినవారికి ఏమి తెలుస్తుంది ? ఎక్కడో వుండే మనుష్యులను వేస్తే హైదరాబాదు సికింద్రాబాదు సంగతి ఏమితెలుస్తుంది అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులకు- యివాళ కార్పొరేషను ఎన్నికలు లేవు - యీ ప్రభుత్వం వున్నంతవరకు ఎన్నికలు జరిపించరు- కనీసం 25 శాతం యీ బోర్డులో లేకపోతే కష్టం అవుతుంది. ఎందుకంటే అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలో మునిసిపల్ కార్పొరేషను నుండి యిద్దరు ముగ్గురు సభ్యులను వేస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు బోర్డు ట్రస్టులో కార్పొరేటర్సును వేస్తున్నారు. అలాంటప్పుడు వారికి మంత్రిణిగారు స్థానం ఎందుకు యివ్వలేదో తెలియదు. తప్పకుండా వారికి స్థానం కల్పించాలని కోరుతున్నాను.

ఉకపోతే మంచి నీటి పథకాలు చాలా అవసరం. వాటిలో చాలా లూప్‌హోల్స్ వున్నవి. పాత పైపులైన్సు వుంటున్నవి. హైదరాబాదులోని దోమలగూడ ప్రాంతములో మంచినీటికి చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి హైదరాబాదులో వుంది. అప్పుడప్పుడు ఎం ఎల్ ఎస్ క్వార్టర్సులో యిబ్బంది వుంది. అందుకని పాత పైపులను మార్చవలసిన అవసరం వుంది. హైదరాబాదు నగరాన్ని తప్పకుండా అభివృద్ధి చేయండి. ఈ పథకాలను మిగతా మునిసిపల్ కార్పొరేషన్సుకు విస్తరించాలి ఒక విషయం. ఇలాంటి పథకము విశాఖపట్నములో వెంటనే చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఉక్కు-ఫ్యాక్టరీకి మంచినీటి అవసరం వుంటుంది, ఇలాంటి బోర్డు అవసరం. రైవాడ నుండి మంచినీటి యిస్తామన్నారు, ఆ పథకం యింతవరకు అమలు చేయలేదు. సెంట్రలు గవర్నమెంటుకు పోలేదు, ప్రాజక్టు జూలైతో పూర్తి అయిపోతుంది. కాని ఫీఫ్ యింజనీరు వద్దనే ఎస్టిమేట్సు వున్నవి. మంత్రిణిగారి చేతిలో వుంది, దానిని చేయకపోవడం వల్ల 14 టి యం సి నీరు ఉస్తామన్నది యింతవరకు నిర్ణయం జరుగకపోతే యిబ్బంది కలుగుతుంది. అందుచేత నేను మనవి చేసేది - యీ బోర్డుకు సంపూర్ణమైనటువంటి అధికారాలు యిచ్చినప్పుడే పని జరుగుతుంది. ప్రతిది ప్రభుత్వ కంట్రోలులో సెక్రటరీ కంట్రోలులో అంచే యీ బోర్డు అనవసరం. ఈ బోర్డుకు డబ్బు ఎక్కడినుండి వస్తుందని అడిగారు ఎవరో - ఇలాంటి బోర్డు వుంటేనే గాని - ఎటాచ్‌మెంట్ షాడీ వుంటేతప్ప - ఎల్ ఐ సి వారు అప్పులు యివ్వరనేది హైదరాబాదు కార్పొరేషనుకు తెలుసి వుంటుంది, దాని గురించే యీ బోర్డు పెట్టడం జరిగింది. సమంజసము. మంత్రిణిగారు, మీరు బోర్డు పెట్టేప్పుడు ప్రతిసారి మీ చుట్టూ సెక్రటరీ చుట్టూ తిరిగేట్లు చేయకండి. వారికి యిచ్చే టటువంటి అధికారం వారికి యిస్తే పని చేయడానికి అవకాశం వుంటుంది. అది లేకుండా "చేస్తే మంచిది కాదు. సరోజినీ పుల్లారెడ్డిగారు నియంతగా గాకుండా - నేను నియంతను

re : The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982.

కాదు అని చెబుతారు కొంత డెమొక్రటిక్ సిస్టమ్‌లో పోతే, యితరులు ప్రతిపక్షాలవారు వచ్చారని అల్లరి చేసే పద్ధతిలో గాకుండా వారికి సహాయం చేసే మార్గాలు చూస్తే వారు మంచి పేరు తెచ్చుకుంటారని మనవి చేస్తూ యీ బిల్లును సపోర్టు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. ధనలక్ష్మీవతి : అధ్యక్షా, రాష్ట్రవ్యాపితంగా కూడా ప్రజలు మంచినీటి విషయంలో ఆందోళన చెందుతున్నారు. అనేక చోట్ల ముఖ్యంగా డ్రైనేజ్ లేక మురికి నీరు పొంగి రోడ్లమీదకు వచ్చి ఈగలు, దోమల బాధ ఎక్కువ అవుతున్నది ఆర్థికంగా వెనుకబడిన బలహీనవర్గాలవారికి దోమతెరలు వుండవు. ఆ దోమలు, కీటకాలు తినుబండారాల మీద వడి వారిని లేనిపోని అనారోగ్యానికి గురి చేస్తున్నాయి అందుకని తప్పనిసరిగా డ్రైనేజ్ లేని చోట ఆ సౌకర్యం కల్పించాలి. బీదప్రజలు మురికి కాలవ చుట్టు యిండ్లు కట్టుకుంటున్నారు వారికి స్థలం ఏర్పాటు చేయాలి. స్థలం లేకపోవడం వల్ల ఆ మురికి కూపాల్లో వుంటూ వాసన, కుళ్ళు, జబ్బుతో బాధపడుతున్నారు. అనారోగ్యానికి గురి అయితే వారికి ఆసుపత్రి సౌకర్యాలు సరైన పద్ధతిలో లేవు. కాబట్టి అన్ని విధాల పేదలు చాలా బాధలు పడుతున్నారు గౌరవనీయ పుల్లారెడ్డిగారు అన్ని విధాల యింటలిజెంటు, చురుకుగా పని చేస్తారని పేరు పొందిన మంత్రిణిగారు యీ పేదవర్గాలకు నీటి సరఫరా చేస్తూ మురికి కాలవలవల్ల దోమల బాధలకు గురి గాకుండా చూడాలి, వారిని ముందుకు తీసుకుపోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

Smt. B. Sarjini Pulla Reddy: I am grateful to all the hon Members for their most valuable suggestions. Especially, I am grateful to the hon. Lady member who understands the common man's difficulties, Being a lady, I can assure you that a lady will have a soft corner.

5-40 p.m.

The present Bill is a simple and non-controversial. The main concept of the Bill is to bring two services viz., Water Supply and Drainage, under one agency and constitute a Board for the purpose. This is not a new concept. It is on the Bangalore pattern which has been functioning since 18 years. Sri Omkar said that the Bill is absolutely bulky and contains 129 sections. All of them deal with procedural matters, in regard to the constitution of Board, its functions and maintenance of accounts and regulation of water supply and drainage system.

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

The Ordinance has also been clear. Hon.member Sri Venkaiah Naidu was speaking of the Ordinance. I want to show the urgency. This Ordinance was also cleared by four ministries. This is not an ordinary thing, I want to say. The four Ministries of Government of India are : Roads and Housing Ministry, Ministry of Health, Ministry of Law and Ministry of Home. So this has been scrutinised thoroughly before we brought it to this Assembly. I can tell you I don't know who is this Rangadas.

రంగదాసుగారి సంగతి మళ్ళీ చెబుతున్నారు.

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి :- రంగదాసు అనే కాంట్రాక్టరు అసలు మునిసిపాలిటీలో ఉన్నాడా లేదా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లా రెడ్డి : ఈ రంగదాసు అనేవారు మునిసిపల్ కాంట్రాక్టరుగా ఉన్నారో లేదో నాకు తెలియదు. నేను ఒక మీటింగు పెడతాను. I can certainly arrange a meeting. Let Mr. Venkaiah Naidu be there, though he has not made any complaint. Let there be Mr. Omkar and Mr. N. S. N. Reddy. మీరు అన్ని విషయాలు థరోగా డిస్కస్ చేయండి.

If there is any cause of suspicion, you can again bring it to the Floor of the House. I really feel very disappointed.

మీరు ఆ విధంగా మాట్లాడితే మనసుకు బాధ కలుగుతుంది.

Why should a person be honest when even honest person is also accused. This really sometimes makes us feel sad.

డబ్బు వసూలు చేస్తున్నారని అంటున్నారు.

Believe me, I may not be able to contest the next elections. It is a fact. All that glitters is not gold.

If you want to go for election, lot of money is required. I don't know how a number of people like you

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

are contesting the elections, including this side or that side. The elections are beyond my imagination. So don't drive the honest people also to desperateness. It is my personal request to you and with all sincerity at my command, I am telling you.

శ్రీ ఎన్. ఎన్. ఎన్ రెడ్డిగారు విశాఖపట్టణంలోని వాటర్ స్కీర్సిటి గురించి చెప్పారు వారు నా దగ్గరకు వచ్చినప్పుడు నేను వారి కష్టసుఖాలు వినలేదని, వారి ప్రాబ్లమ్సును నేను పరిష్కరించలేదని అంటున్నారు. వారు రోల్ ప్లే చేస్తున్నారు. వారిని విడిగా అడిగి తెలుసుకుంటే నిజం చెబుతారు.

I am always available. But during the time when I was preoccupied I might have said "I may not be available". But I never give room like that. As a matter of fact I believe in healthy democracy. But what is wrong if official members are there from B. J. P. or any other party? As a matter of fact that is a healthy democracy. It survives if there are people from all parties. I believe strongly in that principle.

Sri M. Venkaiah Naidu:- How does the Minister explain about the omission of Mr. N. S. N. Reddy from Vizag Urban Development Authority? He was M.L.A. at that time?

Smt. B. Sarojini Pulla Reddy: You can ask. He knows. I am shortly convening a meeting including the Principal Secretary of I & P Department and Special Secretary etc., to expedite Rayawada Canal to provide extra water to Vizag. I am taking interest and you can also ask all my officers. This I am telling to Sri N. S. N. Reddy.

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డిగారికి నేను ఒక విషయం మనవిచేస్తున్నాను.

This Board will certainly have all the autonomy it should have. It needs to be given time. It need not come to the Government. That I can assure you.

శ్రీ ఓంకార్‌గారు మీటర్లు సప్లయి విషయం చెప్పారు.

This is being examined separately in the case of Hyderabad Water Works. After studying other cities also where such a system exists i.e., the Boards, this Board will certainly adopt those procedures which are found good.

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

Regarding gardens nobody is going to be affectcd.There will be some sort of procedure, where they would say this is a uommercial garden and they are cultivating so much of land in the bungalow and all that. Nobody will say that this is a commercial thing.

Regarding water connections, if it is unoccupied, they know the connection is cut off. When the house is locked, we always charge minimum charges.

Sri Poola Subbaiah: In that case in the Act if the "Gardén" is defined, it will be sufficient.

Smt. B. Sarojini Pulla Reddy:- Later on if it is found neces- 5-50 p.m.
sary, we will do. As you know 15 day's time already is there. The second notice is for 3 days.

Regarding tenders, pre-qualification tenders are not going to be applied for this Board. That is my opinion. Ordinary Tenders system will be adopted in this Board.

As I said, at present the water supply system in the Twin Cities of Hyderabad and Secunderabad is under the control of public health. Funds are provided by the State Government for the capital works and maintenance in the State Budget. The Sewage Scheme system is under Municipal Corporation. Funds are provided by the Municipal Corporation by obtaining loans from the State Government and L. I. C. etc. The reasons for formation of the Board are these. As a matter of fact, lot of consultations have been made on this. Since two basic services are under the control of different independent organisations, the concurrent development of Board services have become difficult. The revenues derive from water supply sysoem are credited to the general revenues of the State Government, and the expenditure on the various works is linked up with the budgetary allocations approved by the Government, keeping in view the plan allocation of the State Government. Thus the development of water supply and sewage services in any particular area are not progressing hand-in-hand. The Municipal Corporation naturally goes according to the priorities. The City growth is tremendous. A need has arisen for developing the basic amenities like water supply and sewage. Whenever we are approaching the LIC, or the World Health Organisation or the World Bank, they say "You must have a separate Board" within the

re : The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982.

limited allocations of the plan. That is why we thought of having this Board. As a matter of fact, even earlier two World Bank Missions have visited the State and held discussions with the State Government officials including the Chief Secretary and the Ministers. During these discussions, it was said that certain organisational changes in the set up are necessary for attracting investment of external agencies like World Bank etc. The State Government has appointed Administrative Staff College of India as consultants for examining the existing set up and suggesting modifications. Even the L.I.C. have been expressing very often that they would like to deal with a single agency for the disbursement and repayment to Water Supply and Sewage Boards. They feel that granting loans, they should function as an autonomous water supply Board for twin cities of Hyderabad and Secunderabad and for providing sufficient operation in the maintenance of water supply. We have also been thinking of having a Board, as a matter of fact, for the entire State. But the Secretaries Committee suggested that first of all, the necessities of the twin Cities of Hyderabad and Secunderabad be dealt with and later on with the experience gained, we would think of the statewide Board. We can wait for six months to see how this Board functions. Later on we will certainly take up in a better way.

As I said, we have taken the pattern of Bangalore. It has been functioning very successfully.

Mr. Machidher Rao spoke of the Cantonement to be included in the Board area. This can be done later with the sanction of the Cantonement Board. We cannot do ourselves.

Sri Iswara Rao : Stated that we should have a Statewide Board. Sir, the Secretaries Committee suggested that with the experience in the Twin Cities we will certainly take up Statewide Board.

Some hon. members raised about officials and non-officials on the Board. On the Board four more vacancies are there. Already it is there that M. L. As and M.L.Cs. cannot be members. That was clarified in this. Certainly we will have Municipal Corporators from all the parties. That is what I want to clarify. This Board has a tremendous capacity. I can assure you that ordinary tender system will be adopted by this Board.

re : The Hydcrabad
Metropolitan Watei Supply
and Sewerage Bill, 1982.

Mr. Omkar is were, I will have a meeting in my Chambers with Special Officer, Chief Engineer. Mr. Omkar, Mr. Venkaiah Naidu and other members interested in the Rangadas affair. They can go into the affair and discuss thoroughly. I assure that they can have a look at it since it has a lot of importance.

I am grateful to all the members who said that they would welcome this Board Mr. Omkar, now being covinced, he would certaily agree with us. I request you all with all the humility at my command to pass this Bill unanimously.

శ్రీ ఎం. ఓంకార్ :- దురదృష్టము ఈ ఎసంబ్లీ ఆఖరు రోజులు రావడం వారు నలుగురు వచ్చి మీద పడే వరకు ఆటం ఇటు తిరిగేప్పుడికి మీరు సహకారం ఇచ్చేప్పుడు నేను లేనందుకు క్షమాపణ చెప్పు కుంటున్నాను. కాని అది విచిత్రమైన గతి పట్టించి. అటు తిరగటం ఇటు తిరగడం సరిపోయింది. నాకు ఒకటి రెండు క్లారిఫికేషన్సు కావలసి ఉన్నది. మొదటిది, అన్ని రాజకీయపక్షాలకు ఈ కన్‌సల్‌టేటివ్ కమిటీలోను బోర్డు లోను ప్రాతినిధ్యం కల్పిస్తారా ? రెండవది లోకల్ ఎం. ఎల్. ఏ. లు కన్‌సల్‌టేటివ్ కమిటీలో ఎందుకు ఉండకూడదు ? మూడవది మీటర్లు గాని పైపులు గాని ప్రైవేటైజేషన్‌లో గాని, ప్రైవేటైజేషన్ లేకుండా గాని కంట్రోలు బోర్డుకి ఉండాలి అంటున్నారు. మెంటెనెన్సు రిపేర్లు కూడా మీ మీదనే ఉండాలి. మీరు ఎట్లాగూ వాటర్ టాక్సు వేస్తున్నారు. దీనికి సంబంధించి కూడా వేస్తే వేయండి కాని బాధ్యత మీ మీదనే ఉండాలి. కాని ఓనరు మీద పెడితే అది ఆచరణ సాధ్యం కాదు. చాల చిక్కులు ఉంటాయి. కన్‌సాలిడేటెడ్‌గా వేయండి. మరి దీని గురించి మీరు ఏమి హామీ ఇచ్చారు ? ఇంకొకటి, ఇంటి యజమాని ఇవ్వనప్పుడు కిరాయిదారు ఇచ్చినప్పుడు సెక్షను 108, 104 క్రింద మీరు ఏదైతే ప్రొవైజు చేశారో దానిని సెక్షన్ 81 కి వర్తించేట్లుగా అవసరమైన మార్పు చేయాలి. అది కాంపిక్వెన్షియల్ ఎరేంజిమెంటు, దానిని గురించి కూడా మీరు ఏమి హామీ ఇస్తున్నారు ? పోతే మున్సిపల్ కార్పొరేషనుకి ఈ బోర్డులో వాయిస్ ఏమి ఉంటున్నది ? దీనిని మీరు ఎట్లా కోఆర్డినేట్ చేస్తున్నారు ? ఈ విషయాలు కొద్దిగా చెప్పండి. సరే ప్రిక్వాలిఫికేషన్ రెండరు అని, ఇదివరకు జరిగిన రంగాదాసు విషయంలోను వారు చెప్పారు, దానిని పరిశీలిద్దాము. దానికి నాకు ఏమీ అభ్యంతరము లేదు, మిగతా వాటిని గురించి ఏమి చెబుతారు ?

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి : ఈ మెయిన్ బోర్డులో నలుగురు ఉంటారు. దాంట్లో మున్సిపల్ కౌన్సిలర్స్ ఫ్రమ్ ఆల్ సైడ్స్ అని చెప్పాను. అది వారిని తృప్తిపరచవచ్చు ఎం. ఎల్. ఏస్ కన్‌సల్‌టేటివ్ కమిటీస్‌లోనికి తప్పకుండా తీసుకుంటాము.

re : The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982.

శ్రీ ఎం. ఓంకార్ :- మున్సిపల్ కౌన్సిలులో అన్ని రాజకీయపక్షాలకు అన్నారు. అది వారు మున్సిపల్ కౌన్సిలరుగా ఎన్నిక అయితే. ఒకవేళ అన్ని పక్షాలవారు కౌన్సిలర్లుగా ఎన్నిక కాకపోతే. సి. పి. ఎం. ఎవరూ కౌన్సిలర్‌గా ఎన్నిక కారనుకోండి. కీడెంచి మేలెంచాలి. అందుకని కేటగారికల్‌గా ఒక ఎస్యూరెన్సు ఇవ్వండి. పోనీ బోర్డులో ఆ నిర్ణయం తీసుకుంటే నేను అంగీకరిస్తాను. బోర్డు వచ్చేప్పటికి అల్లా అన్ని రాజకీయ పక్షాలు అంటే అర్థము చేసుకోవచ్చు. కాని కన్‌సల్‌టేటివ్ కమిటీలో కూడా అదే రిజిడిటీ ఉంటే ఎట్లా?

శ్రీ పూల సుబ్బయ్య :- ఇప్పుడు మనకు ఎసైన్‌మెంటు కమి వగైరాటి ఉన్నాయి. దాంట్లో రికగ్నైజుడు పార్టీస్‌కి మనం ఇస్తున్నాము కదా. ఆ విధంగా ఈ కనుసల్‌టేటివ్ కమిటీలో అన్ని రికగ్నైజుడు పార్టీలకు ఇవ్వడం అనేది న్యాయంగా ఉంటుంది. దీనిని ఆలోచన చేస్తారా ?

శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి : ప్రస్తుతం అది కష్టం. తరువాత చూస్తాము.

Later on, though it is not an assurance, certainly I will get it examined.

శ్రీ ఎన్.ఎన్.ఎన్. రెడ్డి : మంత్రిగారు చక్కగా సమాధానాలు చెబుతారు. ఆమె సమాధానాలు చెబితే ఎవరూ మాట్లాడలేరు. కాని అఫిషల్స్ నాన్-అఫిషల్స్ అని చెప్పారు. ఈ మంత్రిగారు అదే స్థానంలో ఉండకపోవచ్చు. ఆమెకు ప్రమోషన్ రావచ్చు. అఫిషయల్స్ నాన్ అఫిషియల్స్ అన్నప్పుడు అక్కడే మీరు లోకల్ ఎం. ఎల్. ఏస్. కూడా కార్పొరేటర్స్ అనే మాట ఉంటే నమ్మకం కుదురుతుంది. కాని నేను ఎస్యూరు చేస్తున్నాను అంటే తరువాత పొర్టుఫోలియోస్ మారవచ్చు. ఏమైనా కావచ్చు. అన్ని రాజకీయ పార్టీలు అని నేను అడగనుగాని లోకల్ ఎంఎల్ఎస్‌ని అనే మాట ఉంటే బాగుంటుంది.ఆలోచన చేయమని నేనుమంత్రిణిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎల్. ఈశ్వరరావు:- పార్టీ రహితంగా ఎన్నికలు జరుగుతున్నప్పుడు ఆ విధంగా ఎట్లా వస్తుంది ?

12.00 p.m.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి:- నేను యిదివరకే చెప్పినాను. కేటగారికల్ ఎస్యూరెన్స్ యివ్వడం కష్టం కాని We will certainly examine. I am not denying that.

re : The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

నాన్ ఆఫీషియల్ అంటే కన్సల్టేటివ్ కమిటీలో ఎం.ఎల్.ఏలు కేటగారికల్‌గా హైపోథేటికల్‌గా ఫలానా పార్టీ అని చెప్పలేను.

We will examine that issue also.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఎగ్జామిన్ అన్నారేమిటి ?

Smt B. Sarojini Pulla Reddy:-When I say 'examine', unless I am also thinking that point, I don't say. I want to clarify.

అట్లాగే యివ్వండు యీ మీటర్స్ గురించి చెప్పినారు.

Bangalore Board is now taking up the responsibility for meters. We study and provide in the Rules

అనే మాట నేను ఓంకార్‌గారికి మనవిచేస్తున్నాను. అట్లాగే In sub-section 51, the owner and occupier shall be severally liable for payment of dues. Therefore Sections 108 and 104 need not be applied అన్నది వారికి మనవిచేస్తున్నాను.

As I said, again coming back to the Consultative Committees, all shades of parties members, we will certainly try to accommodate. I don't think, now there is any more objection.

ఓంకార్‌గారు కోఆపరేట్ చేసి దీనిని యేకగ్రీవంగా పాస్‌చేస్తే యీ హవుస్‌కు కీర్తి దక్కుతుందని మనవిచేస్తున్నాను. ఇంకా మన ఎస్. ఎస్. రెడ్డిగారు చెప్పినారు. యీ ప్రమోషన్‌లు, డిప్రమోషన్‌లు I am a great believer in destiny and God.

ఎంత కాలం ఉంటామో అంత కాలం ప్రజలకు బాగా సేవ చేయాలనే అభిప్రాయంతో వచ్చినాము.

Power is like a light. It just comes and goes. Nobody should think of clinging on. That is my view.

re :- The Hyderabad
Metiopolitan Water Supply
and Sewerage Bill, 1982,

Mr. Deputy Speaker :- She has been so generous.

Sri P. Subbaiah :- It is not a question of generosity. It is the question of how best we can help the poor, the people at large.

ఇప్పుడు అది కాదు. కార్పొరేషన్ యెన్నుకున్న బాడీ, యిదేమో స్టేట్యూటరీ బాడీ గవర్నమెంటుచే నామినేట్ చేసే బాడీ. ఈ రెండూ కూడా సమన్వయం చేసుకునే పరిస్థితి యిక్కడ యే చట్టంలో నాకు కనపడలేదు. దీనిని గురించి మేము అడిగితే మంత్రిగారు ఆ విషయాన్ని చెప్పకుండా పోయినారు. అయితే డబ్బు రాబట్టుకోవడానికి కార్పొరేషన్ సహాయపడాలని చెబుతున్నారు. కార్పొరేషన్‌కు ఆర్థిక వనరులు లేనప్పుడు పనిచేయలేకుండా పోతోందో, అందువల్ల అది డెన్యుక్టిక్ ఫంక్షనింగ్ యెట్లా అవుతుందో అర్థం కాకుండా ఉంది. అన్నిటికంటే ముఖ్యమైనది ఒక్క రూ 20 కోట్లు, ఇక్కడ యేమీ లేదు. ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం యెక్కడ నుంచి యెట్లా అన్నది ఉంది. మనము బోర్డులు యేర్పాటు చేస్తున్నాము ఇది అందరికి తెలిసినదే. ఫైనాన్సెన్ లేకుండా బోర్డులు ఉండడం నిరర్థకం వాసనలేని పుష్పంలాంటిది. అందువల్ల ఆర్థిక వనరులు యీ రూ. 20 కోట్లు యెక్కడ నుంచి అయినా ప్రపంచ బ్యాంకు నుంచి అయినా మరి యెక్కడ నుంచి అయినా యెందుకు యేర్పాటు చేయడం లేదు? పైగా దీనిలో ఫైనాన్షియల్ మెమోరాండంలో ఒక విషయం చెప్పబడింది. దీనిని వారు యెట్లా పరిష్కారం చేస్తారో తెలియడం లేదు

The proposed board will also have power to levy rates fees, rentals and other purposes from time to time in order to provide sufficient revenue to the Board.

మరి వారు వాటర్ సప్లయి, అట్లాగే రెంటల్స్ వగైరాలు యేర్పాటు చేయాలన్నప్పుడు కార్పొరేషన్‌లో ఉండే వారు ఎన్నుకోబడ్డ కార్పొరేటర్స్ నిమిత్తం లేకుండా వేస్తే ఎట్లా న్యాయంగా ఉంటుందో, సమన్వయం ఏమిటో స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రమౌళి (చీరాల) :- ఇందులో సెల్ఫ్ ఎంప్లాయిడ్ సెక్టార్‌కు ఏవిధమైన రాయితీలు కల్పించడానికి వాటర్ సప్లయి ఇచ్చేటట్లు లేదు. ముఖ్యంగా వారి కాళ్ళమీద వారు నిలబడి యే ప్రభుత్వ వుద్యోగం ఆశించకుండా డాక్టర్లు డిస్పెన్సరీస్ రన్ చేసుకుంటే వారికి తక్కువ రేట్లకు వాటర్ సప్లయి ఏర్పాటు చేస్తారా?

re:- The Hyderabad
Metropolitan Water Supply
and Sewerage Bill, 1982.

శ్రీమతి వి. సరోజినీ పుల్లారెడ్డి :- కన్సల్టేటీవ్ కమిటీలో ఉంటారు కాబట్టి Corporation people will participate:

అనే మాట చెప్పవలసిన అవసరం లేదు.

The Commissioner of the Corporation will also be here You need not have any doubt.

మేము క్రెమండస్ ఎమౌంట్ రాబట్టాలని, వేరియస్ ఆర్గనైజేషన్ నుంచి రాబట్టాలని ఇంక్లూడింగ్ ప్రపంచ బ్యాంకు నుంచి రాబట్టాలని ఉద్దేశం.

We have specific consultations with the World Bank About the funds you need not have any doubt. We have been consulting a number of them. We have as a matter of fact consulted a number of them. We have consul ted the technical experts. Even Robert Macnamara was contacted.

అనే మాట ప్రపంచ బ్యాంకు వారితో కాంటాక్ట్ చేస్తానని మనవిచేస్తున్నాను.

Ab.ut the funds you need not have any doubt.

చక్రపాణిగారు చెప్పింది I have t. get it examined.

శ్రీ ఎం. ఓంకార్ :- నేను ఈ స్టేట్యూటరీ రిజల్యూషన్ క్రెన్ చేయడం లేదు. ఎందుచేతనంటే రేపు ఎమెండ్‌మెంట్స్ వస్తున్నాయి దీనిమీద క్లాజ్ వారి చర్చకు తీసుకుంటున్నాము కదా.

శ్రీ ఎన్. యస్. ఎన్. రెడ్డి :- మంత్రిగారు దీనిని క్రెస్టేజ్‌గా తీసుకోవద్దు అని మనవి చేస్తున్నాను మా తరుపునుండి, సుబ్బయ్యగారు, ఓంకార్‌గారు తరుపునుండి ఒక విషయం కోరుతున్నాము, కమీషనర్ గవర్నమెంటు ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేటర్స్ లేకుండా యీ యాక్టు ఎందుకు ? మున్సిపల్ కార్పొరేటర్స్‌కు స్థానం లేకుండా ఈ యాక్టు వుండాలని చెబితే కమీషనరు వుంటారని మినిష్టరుగారు చెబితే కమీషనర్ గవర్నమెంటు ఆఫీసరు.

శ్రీమతి వి. సరోజినీ పుల్లారెడ్డి :- కనసల్టేటివ్ కమిటీలో కార్పొరేటర్సు ఉంటారని చెబుతున్నాను.

re :- The Hyderabad
Metropolitan Watter Supply
and Scwerage Bill. 1982.

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి :- మున్సిపల్ కార్పొరేషను నుంచి కార్పొరేటర్లు అక్కడ బోర్డులో మెంబర్స్‌గా వుంటే చాలా మంచిది. లేకపోతే కార్పొరేషనుకు సంబంధం లేకుండా ఈ యాక్టు పెడితే ఎవరికోసం పెట్టారు ? కార్పొరేటర్స్ ఏ పార్టీ వారు అయినా వారు దీనిలో వుండాలని మంత్రిగారు దీనికి రేపటి వరకు టైము వుంది కనుక మరల ఇంకొకసారి ఆలోచించాలి.

శ్రీ పి. సుబ్బయ్య :- కనసల్టేటివ్ కమిటీ అని అంటే కార్పొరేటర్స్ కూడా వస్తారని మంత్రిగారు అన్నారు.

The Government shall constiture a Consultative Committee consisting of members of the Board and such other persons, being not less than three and not more than nine.

అంటే ఎవరు ? వారి క్వాలిఫికేషను ఏమిటన్నది నిర్ధారణ చేయలేదు కార్పొరేటర్లు యిందులో వుంటారనేది

Ipso facto it cannot be done.

It cannot be a ipso facto decision

కాబట్టి స్పష్టంగా కార్పొరేటర్స్ కూడా వుంటారని అమెండ్‌మెంట్ వస్తే అప్పుడు డెమక్రటిక్ కంటెంట్ ఉంటుంది; లేకపోతే యీ బోర్డు కార్పొరేషన్‌కే ఎన్నుకోబడిన వారిని అణగద్రొక్కి వారి యిష్టం వచ్చినట్లు పెత్తనం చెలాయించే పరిస్థితి వస్తుంది. అందువల్ల మంత్రిగారు దీనిని ఆలోచిస్తారా?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి : వారు లాస్ట్ పేరాగ్రాఫ్ చదవ లేదు.

Representing the following interests, as the Government think fit, namely, the Municipal corporation of Hyderabad.

They are telling that how do we take it for granted that it is going to be a democratic body or the Municipal Corporators will be there.

re:- Message from the Chairman,
Legislative Council.

That doubt they need not have.

శ్రీ ఎం. ఓంకార్ : మంత్రిగారికి మనవిచేసేదేమిటంటే తొందరపడి యెందుకు సమాధానం చెబుతారు, రేపు యీ బిల్లు మీద క్లాజ్ వారీ చర్చ తీసుకుంటున్నాము. వారు వ్యాఖ్యానం చేస్తే నేను ఉన్నది ఉన్నట్లు చెప్పవలసి ఉంటుంది. వారు అన్ని రాజకీయ పక్షాలకు ప్రాతినిధ్యం యివ్వక పోయినా కార్పొరేటర్లను అన్ని పార్టీల నుంచి తీసుకోవడం అనేది రెండు రకాలుగా పొలిటికల్ రిప్రజంటేషన్‌కు ఉపయోగపడుతుంది, ఎలక్టెడ్ రిప్రజంటేషన్‌కు ఉపయోగం ఉంటుంది. ఆ ప్రకారంగా వోయన్ ఉంటుంది. మున్సిపల్ కార్పొరేషన్ కన్‌సల్టేటివ్ బాడీలో

Representatives of all political parties should be accommodated. I am not Pressing my Resolution. మంత్రిగారు ఓపికగా ఆలోచన చేయవచ్చు. టైము ఉంది కదా. రేపు క్లాజ్‌వారీగా తీసుకుందాము.

Mr. Deputy Speaker: Now the question is:

That the Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1982 be taken into consideration.

The motion was adopted.

ANNOUNCEMENTS

re: Message from the Chairman, Legislative Council.

Mr. Deputy Speaker: I received the following message from the Chairman, Andhra Pradesh Legislative Council and it is as follows:

MESSAGE

"In accordance with Rule 127 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1982 (L. C. Bill No. 4 of 1982) as passed by the Legislative Council on Tuesday, the 30th March, 1982 and signed by me for concurrence of the Assembly.

Yours faithfully,
(Sd.) S. M. Shah,
Chairman,
Andhra Pradesh Legislative Council.

re : 2) Election of Members to various Zonal Railway Users' Consultative Committees.

Mr. Deputy Speaker: I am to announce to the House that the following members have been declared elected to the Committee mentioned against their names :

1.	Sri Pydi Srirama Murthy	Zonal Railway Users' Consultative Committee of South Eastern Railway Calcutta.
2.	Sri D. Kondala Rao	Divisional Railway Users' Consultative Committee of South Eastern Railway, Waltair.
3.	Sri B. Rama Rao	Zonal Railway Users' Consultative Committee of Southern Railway, Madras.

; p.m. Mr. Deputy Speaker: Now the House stands adjourned till 8-30 a. m. tomorrow the 31 st March, 1982.

(The House then adjourned to meet again at 8-30 a. m. on Wednesday, the 31 st March, 1982).

Vol. III
Book No. (4)

31st March, 1982.
(Wednesday)
10 Chaitra, 1904 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

Pages

1. Oral answers to questions. 447

Business of the House 519

2. Matters under rule 329:

(1) Sanction of loan by the Chairman, A. P. Muslim Waqf Board and maladministration of the Board. 525

(2) Giving 3 acres of Barytes Mines to Private mine owners. 533

(3) Need to construct primary school at Moghalpura. 546

(4) Closure of Sri Venkatachalapathi Mills. Tirupathi. 551

3. Statement by the Minister for Revenue:

Re: Opening of new Registration Offices and certain changes is stamp duty. 556

Business of the House. 558

4. Papers laid on the Table. 561

(Contd. on 3rd Cover)

Printed by the Director of Printing, Government of Andhra Pradesh,
at sahaja Printers Hyderabad.
1987

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Tenth Day of the Eleventh Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Wednesday the 31st March, 1982

The House met at Half-past Eight of the Clock
(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

ABOLITION OF DIRECTORATE OF PUBLIC GARDENS

31—

*8836 Q—Sri G. Mallikarjuna Rao (Gurzala) — Will the Minister for Agriculture be pleased to state:

(a) Whether there is any proposal with the Government to abolish the Directorate of Public Gardens ·

(b) if so the reasons therefor ; and

(c) the alternative employment provided to the existing to employees ?

The Minister for Agriculture (Sri Ch. Venkata Rao) :

(a) & (b) With a view to exploit fully the potential [illegible] in the State for development of Horticulture a new [illegible] styled as 'Department of Horticulture' has been [illegible]tuted Since the functions of the Department of Government Gardens form part of hroticulture, it has been merged with the above new department without however disturbing the existing staff.

(c) Does not arise

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఈ పబ్లిక్ గార్డెన్సులో డైరెక్టరేట్ లేకుండా ఉండడం మంచిది. ఎందుకంటే యీ పబ్లిక్ గార్డెన్సులో పబ్లిక్ ఎల్డింగులు చాలా వచ్చాయి. పోతే యీ డైరెక్టరేటులో ప్రస్తుతము వున్న ఉద్యోగస్థుల సర్వీసులు, సీనియారిటీ విషయంలో ఏవిధంగా కొనసాగుతుంది ?

శ్రీ సి. హెచ్. వెంకటరావు :- ఆ ఉద్యోగస్తుల పొజిషన్ యిపుడు ఎట్లాఉందో అట్లాగే కొనసాగుతుంది.

SEIZING OF PADDY AND RICE AT BHIMADOLU RAILWAY STATION BEING SMUGGLED TO TAMILNADU

f92—

*9001 Q;- Sri Ch Vittal Reddy Narsapur :- Will the Minister or Labour and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that paddy and rice worth Rs 75 housand, which was being smuggled to Tamil Nadu by Sri Pabbi setti Satyanarayana and Sri Nama Murthy of Karamchedu was seized at Bhimadolu Railay Station in West Godavari District on 14-11-1981 ; and

(b) if so, the action taken against the said smugglers ?

శ్రీ జి. వెంకటస్వామి :- (కార్మిక, పౌరసరఫరాల శాఖ మంత్రి)

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- 75 వేల రూపాయలు విలువగల వడ్లు బియ్యం సీజు చేసినట్లు అన్ని పేపర్లలో ప్రకటించింది. అందుమ్మల ఈ 75 వేల రూపాయల విలువగల ధాన్యం బియ్యం ఎవరు కాజేసారు. ఎంతిగాం సమాధానంలో నా మొదటి ప్రశ్నకు లేదు అని సమాధానం యిచ్చారు.

శ్రీ జి వెంకటస్వామి :- క్వశ్చన్‌లో మొదటిదానికి సమాధానం లేదు అని చెప్పానంటే దానికి కారణం క్వశ్చన్‌లో ఏ పేర్లు గల వారి సరుకును పట్టుకోలేదు. కాని 14-11-81 వ తేదీన 280 బస్తాల పొడి 500 బస్తాల బియ్యం రవాణాను భీమడోలు రైల్వేస్టేషన్ వద్ద పట్టుకోవడం జరిగింది. కాని బుక్ చేసిన వారి పేర్లు మాత్రం గొట్టిపాటి గోపాలకృష్ణ మరియు కాలసాని వాసుదేవరావు. కాని వాళ్ళను ఎంక్వయిరీ చేసినప్పుడు వాళ్ళు డినై చేయడం జరిగింది దీనిమీద అక్కడ తహశీల్‌దారు కూడా ఎంక్వయిరీ చేయడం జరిగింది. దానిమీద తహశీల్‌దారు కూడా డినై చేశారు. అందువల్ల ఆ సరుకును సీజ్ చేయడం జరిగింది. అది ఇంకా కలెక్టరు విచారణలో ఉంది

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- సీజ్ చేసిన ధాన్యం, బియ్యం ఎన్ని క్వింటాల్స్ ఉంటుంది ? ఆ సరుకు మొత్తము విక్రయించిన తరువాత దానిని ఏ ఫండ్స్‌లో జమ చేస్తారు ?

శ్రీ జి. వెంకటస్వామి - ఈ కేసు జాయింటు కలెక్టరు విచారణలో ఉంది కాబట్టి సరుకు ఆయన కష్టడీలోనే ఉంది. అంటే ఆ మొత్తమును గవర్నమెంటు ఫండ్స్‌లో జమచేయడం జరుగుతుందని అర్థం చేసుకోవాలి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- ఆ సరుకును ఎ చట్టం క్రింద సీజ్ చేసారు? ఎవరైతే రవాణా చేసారో వారిమీద క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి వీలు లేదా?

Sri G Venkataswamy :- Transactions were considered fictitious Thus Clause 4(1) of A P. Rice Procurement Levy and Restoration of the Sale Order, 1967 read with Sec 7 and 9 of the Essential Commodities Act, 1955. .

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- క్రిమినల్ యాక్షన్ ఏమి తీసుకుంటారో చెప్పలేదు.

శ్రీ జి. వెంకటస్వామి :- జాయింటు కలెక్టరు నిర్ణయం తరువాత ఆటోమెటిక్‌గా యాక్షన్ తీసుకోబడుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- కారంచేడుకి చెందిన శ్రీ పబ్బిశెట్టి సత్యనారాయణ, శ్రీరామమూర్తి గార్లను అరెస్టు చేసిన మాట వాస్తవమా? వారికి ఈ కేసుతో సంబంధం ఉందా? లేకపోతే ఈ కేసులో ఎవరికి సంబంధం ఉంది?

శ్రీ జి వెంకటస్వామి :- ఆ ఇన్‌ఫర్‌మేషన్ ఇపుడు నాదగ్గరలేదు గౌరవ సభ్యులు అడిగితే తెప్పిస్తాను.

DISCRIMINATION IN ALLOTMENT OF ESSENTIAL FOOD ARTICLES ON THE BASIS OF INCOME

93—

*8977 Q.-Sri S. Chandramouli (Chirala) :- Will the Minister for Labour and Civil Supplies be pleased to state

(a) whether it is a fact that Ration Card system has been evolved for allotment of essential food articles on the basis of income,

(b) if so why there is difference in alloting more quota to a person residing in town than that of a person residing in a village, though the income of both is same; and

(c whether there is any proposal to allot equitable distribution to all persons without discrimination and irrespective of their area of residence and economic condition?

శ్రీ జి. వెంకటస్వామి -

(ఎ) అవునండీ.

(బి) వాడకం అలవాట్లు, కొనుగోలు శక్తి స్థాయి తరగతి తరగతికి భిన్నంగా వుంటాయి, అందుచేత, వివిధ వర్గాలకు కేటాయింపుల విషయంలో తేడా వుంటుంది.

(సి) ప్రస్తుత పంపిణీ ఏర్పాట్లు సమంజసంగానే వున్నాయి. వాస్తవానికి అవసరమైన తరగతుల వారికి సాధ్యమైనంత మేరకు క్రమ ప్రాతిపదికపై బియ్యం, కిరసనాయిలు వంటి అత్యవసర సరకు పంపిణీ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రమౌలి (చీరాల) :- గ్రామవాసులకు గవర్నమెంటువారు ఏదో సహాయం చేస్తామని, వారిని దృష్టిలో పెట్టుకుంటామని చెప్పి ఆ పాలిసీకి విరుద్ధంగా యీ పట్టణాలలోనికి వారికి ఎక్కువ క్వాంటిటీ ఆఫ్ రేషన్స్ యివ్వడం అంటే గ్రామవాసులను రెండవ వర్గము వారిగా చేయడమే అవుతుంది కదా? ఈ గ్రామాలలోని వారికి తక్కువ కోటా రేషన్స్ ఎందుకు యిస్తున్నారు? ఇందులోని అవకతవకలను, ఒడుదుడుకులను సరిచేసి అందరికి యీ రేషన్ యిక్వల్ డిస్ట్రిబ్యూషన్ చేస్తారా? అంతే కాకుండా గ్రామాలలోని పేదవారి సహాయార్థం అవకాశం ఉంటే యింకా ఎక్కువ యివ్వడానికి పర్మిషన్ మంత్రిగారు యిస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి :- దీనిలో మార్పులు చేయాలని ప్రభుత్వం దృష్టిలో ఉంది. రేషన్ డిస్ట్రిబ్యూషన్ జిల్లాలవారిగా చేయడం జరగుతోంది ఒక వ్యక్తికి ఒక కె. జి. నుండి 5 కె జి మాగ్జిమమ్ రేషన్స్ యివ్వడం జరుగుతోంది.

రూరల్ ఏరియాలో ఉండేటువంటి వారికి పర్ హెడ్ ఆర కేజి, మాక్జిమమ్ 8 కె. జి. లు యిస్తున్నారు వేరే జిల్లాలలో కొంత సమానంగా కూడ ఎరేంజ్‌మెంట్ చేసుకుంటున్నారు. కిరోసిన్, బియ్యం, చక్కెర ఉగాది పండుగనాడు నుండి విలేజ్ లెవెల్‌కు తీసుకుపోయే ఏర్పాటు చేశాము. అక్కడ ఉండే విలేజర్స్‌కు రెండు లీటర్స్ స్టాట్యుటరిగా యివ్వాలనే నిర్ణయం జరిగింది. వారికి అందిస్తాము. 1977 సెన్సెస్ ప్రకారం మగర్ 20 వేల టన్నులు కోటా యిస్తున్నారు సరిపోదు. గవర్నమెంట్ ఆఫ్ యిండియాలో యింకా ఎంత ఎక్కువ కావాలని కోరాము. కిరోసిన్ 41.000 కిలో లీటర్స్ యిస్తున్నారు. దానిలో కొరత లేకుండా సప్లయి జరుగుతున్నది రెండు లీటర్స్ పర్ ఫామిలి యిచ్చే విధానాన్ని గట్టిగా గ్రామానికి పంపించే ప్రయత్నం ఈ మధ్య ఉగాదినాడు ప్రారంభించాము. అందులో సక్సెస్‌ఫుల్ కాగలము అని అనుకుంటున్నాను.

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనపర్తి) :- మా జిల్లాలో ఆర కేజి. చక్కెర యిస్తున్నారు. 15 మంది సభ్యులు ఉన్న కుటుంబానికి ఆర కేజి. అయిదుగురు ఉన్న కుటుంబానికి ఆరకేజి యిస్తున్నారు. ఇంకా తాలూకా హెడ్ క్వార్టర్స్‌కు, గ్రామాలకు వ్యత్యాసం కనిపిస్తున్నది. వ్యత్యాసం లేకుండా టౌన్స్‌కు వి జెన్‌కు డిస్ట్రిబ్యూట్ చేసే పతిపాదన వున్నదా?

శ్రీ జి. వెంకటస్వామి :- జిల్లా లెవిల్‌లో పాత కమిటీలు పనిచేయడం లేదు. క్రొత్త కమిటీలు వేస్తున్నాము యిక్కడ్డూడింగ్ అపోజిషన్ మెంబర్స్ వారు సక్రమంగా పనిచేస్తున్నదో లేదో చూచి తెలియజేయమని ఉంటుంది గ్రామాలకు ఆర్బన్ ఏరియాకు డిఫరెన్స్ వున్నది అంటే-పర్ చేజింగ్ పవర్ గ్రామాలలో ఉండే బీద జనానికి ఉండి చక్కెర కొనగలరా అని చూసి నిర్ణయం చేసుకొని ఈ ఎరేంజ్‌మెంట్ చేసుకొన్నారు. క్రొత్త కమిటీలు వచ్చిన తరువాత జిల్లా మొత్తంగా ఎకనమిక్ సర్వే చేసుకొని వారి పర్ చేజింగ్ పవర్ చూసుకొని మనకు వచ్చే షుగర్ ఎట్లా డిస్ట్రిబ్యూట్ చేయాలనేది అక్కడ ఉండే కలెక్టరు నిర్ణయం తీసుకుంటారని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. అమృతరావు (తాడికొండ) :- న్యూ ఎం.ఎల్.ఏ క్వార్టర్స్ నుంచి అనేక మంది ఎమ్.ఎల్.ఏ లు రేషన్ కార్డ్స్ కోసం దరఖాస్తులు పెట్టడం జరిగింది వాటిని పరిశీలించకుండా పెండింగ్‌లో పెట్టి ఉన్నారు దానిని గమనించి దరఖాస్తులు పంపించిన వారికి రేషన్ కార్డ్స్ యివ్వడానికి శ్రద్ధ తీసుకుంటారా?

శ్రీ జి వెంకటస్వామి :- క్రొత్తగా వింటున్నాను. ఏదైనా ఉంటే చూస్తాను

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి) :- పట్టణాలలో ఎంత జనాభాకు ఒక షాప్ పెడతున్నారు? పల్లెటూళ్ళలో రెండు వేల జనాభాకు ఒక షాప్ అనేది వున్నది అంతకు ఎక్కువ పెట్టకూడదని ఆర్డర్ ఉన్నదని చెపుతున్నారు. దీనివల్ల యిబ్బందులు జరుగుతున్నది. పంచాయితీలో మూడునాలుగు గూడేములు పెట్టి మైలు మైల్నర దూరం ఉండే పల్లెలు ఉన్నాయి 500 జనాభాకు ఒక షాప్ పెట్టే విధంగా పల్లెటూళ్ళలో ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి :- సభ్యులు చెప్పినది నిజమే. 500 ఫామిలీస్‌కు ఒక షాప్ అని నిర్ణయం బ్లాక్ మార్కెట్ చేసినందువల్ల కొన్ని క్లోజ్ చేసినందువల్ల, కొన్ని ట్రాన్స్‌ఫర్ చేసిన దానివల్ల కొన్ని షాప్స్‌కు ఎక్కువ ఉండవచ్చు. 2000 పాప్యులేషన్‌కు ఒక షాప్ అన్నారు. అలా కాకుండా షాప్స్ ఎక్కువ చేయకలరా అని వారి ప్రశ్న. మొత్తం దేశంలో సిస్టమాటిక్‌గా 28 వేల షాప్స్ పెట్టగలిగాము ఎప్పుడు ఉండే షాప్స్ యింకా పెంచమనే దానిపైన యింతకుముందే మనవి చేశాను. ఆ కమిటీ

ఆలోచన చేసి ఎంత పాపులేషన్‌కు ఒక షాప్ ఉండాలనే నిర్ణయం తీసుకోవాలి. కోఆప రేటివ్ సొసైటీస్‌కు ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నాము. అది లేకుండా యిండివిడ్యు యల్‌కు యివ్వాలనే నిర్ణయం తీసుకొనడం జరిగింది.

